సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+32 పేజీల ఆదివారం అనుబంధం వెల: ₹ 7.00

సంపుటి: 16
సంచిక: 80

ఆదివారం 11-6-2023



'సామాన్యులకు వైద్యం ఏనాడూ ఖరీదుగా ఉండకూడదు. అందుకే అందరికీ ఆరోగ్యశ్రీ'



SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



SWASTIK Mirch Store

మీ టేస్ట్ బడ్స్‌ని కూడా
పాడేలా చేసే నాణ్యత

స్వస్తిక్ కారం పొడి తయారవటంలో ఉత్తమమైన
మిరపకాయలే ఉపయోగపడేలా, మీ రుచిమొగ్గలు
కూడా గొంతు కలిపే విధంగా రంగు, రుచి, ఘాటుతనాల
మాధుర్యం కోసం సునీత ఉపద్రష్టగారు
మా మిరప మొక్కలకి పాటలు పాడి వినిపిస్తారు!

Since 1959

SWASTIK SPICES



A-గ్రేడ్ ఎగుమతి నాణ్యత

చేతులతో ఎంపిక చేసిన
మిరపకాయల నుండి
మాత్రమే తయారుచేయబడింది.

ఆన్‌లైన్‌లో కొనండి www.swastikspices.com

మమ్మల్ని ఫాలో అవండి: /Swastik spices /swastik.spices

Also available at bigbasket / Supermarkets / Kirana Stores


సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 7.00 | సంపుటి: 16 | సంచిక: 80

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | BANGALORE | CHENNAI | DELHI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



'ఆర్థిక అసమానతలు తొలగకపోతే రాజకీయ స్వాతంత్య్రానికి అర్థం లేదు'



మరో 280 పరుగులు..

వరల్డ్ టెస్టు చాంపియన్‌షిప్ విజేతగా నిలిచేందుకు టీమిండియా చివరి రోజు మరో 280 పరుగుల లక్ష్యాన్ని ఛేధించాల్సి ఉంది.

వివరాలు 12లో ▶



స్వియాటెక్‌దే 'ఫ్రెంచ్' కిరీటం

పోలాండ్ స్టార్ స్వియాటెక్ మూడోసారి ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్‌ను దక్కించుకుంది. ఫైనల్లో ముకోవా(చెక్ రిపబ్లిక్)పై గెలిచింది.

వివరాలు 12లో ▶

ఉద్దానానికి ఊపిరి

కిడ్నీ వ్యాధికి శాశ్వతంగా చరమగీతం పాడేలా ప్రభుత్వం చర్యలు

రూ.700 కోట్లతో చేపట్టిన మంచి నీటి పథకం ట్రయల్ రన్‌కు సిద్ధం

- ఖర్చుకు వెనకాడకుండా ఏడాది పొడవునా నీటి సరఫరాకు ప్రాధాన్యత
- 100 కి.మీ దూరంలోని హిర మండలం నుంచి నీటి తరలింపు
- నదుల కింద, కొండలను తొలిచి భూగర్భ పైపులైన్ నిర్మాణం
- 1,047 కి.మీ పొడవునా పైపులైన్
- 2050 నాటికి పెరిగే జనాభాకు అనుగుణంగా ప్రాజెక్టు నిర్మాణం
- మాటలకే పరిమితమైన గత చంద్రబాబు ప్రభుత్వం
- ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రాజెక్టు పూర్తి చేసిన సీఎం వైఎస్ జగన్
- త్వరలో ప్రారంభానికి సిద్ధం



శ్రీకాకుళం జిల్లా మెళియాపుట్టి వద్ద నీటిని శుద్ధి చేసేందుకు ఏర్పాటు చేసిన ఫిల్టర్ బెడ్‌లు

ఇన్నాళ్లూ నిరాశ, నిస్పృహలకు లోనైన ఉద్దానం ప్రాంతంలో ఇప్పుడు కొత్త ఆశలు చిగురించాయి. పురాణాల్లో చెప్పినట్లు.. గంగను ఆకాశం నుంచి భూమి మీదకు తీసుకొచ్చేందుకు భగీరథుడు చేసిన యత్నాలను తలపిస్తూ.. వైఎస్ జగన్ ప్రభుత్వం ఎక్కడో వంద కిలోమీటర్ల దూరాన ఉండే హిరమండలం రిజర్వాయర్ నీళ్లను ఈ ప్రాంతానికి తీసుకొచ్చేందుకు చేపట్టిన పనులు చూసిన ఈ ప్రాంత వాసుల్లో మనకూ మంచి రోజులు వస్తున్నాయన్న ధీమా మొదలైంది. మరోవైపు.. కిడ్నీ బాధితులకు చేరువలోనే వైద్య సేవలు అందించడానికి సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి, కిడ్నీ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటుతో కొండంత భరోసా కలుగుతోంది. వెరసి కిడ్నీ సమస్యకు ఒక శాశ్వత పరిష్కారం దొరుకుతోందనే నమ్మకం, ధైర్యం, సంతోషం కనిపిస్తోంది. దాదాపు 40 ఏళ్లుగా తీవ్రంగా ఇబ్బంది పెట్టిన మహమ్మారి పీడ అతి త్వరలో విరగడవుతోంది. ఉద్దానం స్వేచ్ఛా వాయువులు పీల్చుకునే సమయం ఆసన్నమైంది.

2లో

అమెజాన్ అడవిలో.. 40 రోజులు

అమెజాన్ భీకరారణ్యంలో పాపం.. నలుగురు పసివాళ్లు.. చిక్కుకున్నారు. అందరూ 'హోప్' వదిలేసుకున్న తరుణంలో 40 రోజుల తర్వాత మృత్యుంజయులుగా తిరిగొచ్చారు.



మే 1న చిన్న విమానం అడవిలో కూలి పోయింది. తల్లి, పైలట్, గైడ్ చనిపోయారు. 16న విమాన శకలాలను సైన్యం గుర్తించింది.



పిల్లలు లేకపోయేసరికి.. బతికే ఉన్నారని భావించి ఆపరేషన్ హోప్ పేరిట గాలింపు చేపట్టారు.





దారిలో వారి అడుగుజాడలు, పాలసీసా కనిపించాయి. దీంతో విస్తృతంగా గాలించారు.



చివరికి 40 రోజుల తర్వాత వారిని కనిపెట్టారు. ఆస్పత్రికి తరలించి.. చికిత్స అందిస్తున్నారు.



పాపం పసివాళ్లు.. ప్రపంచాన్నే అబ్బురపరిచారు

- వివరాలు 6లో

ఏపీ అభివృద్ధికి కేంద్రం సంపూర్ణ మద్దతు

- శ్రీకాళహస్తి సభలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా
- రూ.1,680 కోట్లతో ఎయిమ్స్ అభివృద్ధి.. 8,744 కి.మీ జాతీయ రహదారుల నిర్మాణం
- తిరుపతిలో ఐఐటీ, ఐసర్ ఏర్పాటు
- పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో 23 లక్షల ఇళ్లు
- బీజేపీకి ఒక్క అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి.. ప్రధాని మోదీ పాలనలో సుస్థిరాభివృద్ధి
- ఇంటింటికీ వెళ్లి ఈ ఘనతలను వివరించాలని పిలుపు



సాక్షి, తిరుపతి: ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ మద్దతు ఇస్తోందని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా స్పష్టం చేశారు. రహదారులు, ఇళ్లు, పలు సంస్థల నిర్మాణాలకు ఎంతగానో ఆర్థిక సాయం చేస్తోందన్నారు. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణంలోని బేరివారి మండపం వద్ద శనివారం సాయంత్రం నిర్వహించిన సంపర్క్ అభియాన్ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మంగళగిరిలో రూ.1,680 కోట్లతో ఎయిమ్స్‌ను అభివృద్ధి చేశామని తెలిపారు. ఇదే విషయాన్ని మన్ కీ బాత్‌లో ప్రధాని కూడా చెప్పారంటూ గుర్తు చేశారు. రాష్ట్రంలో 8,744 కి.మీ జాతీయ రహదారుల నిర్మాణంతో పాటు రూ.300 కోట్లతో తిరుపతి రైల్వేస్టేషన్‌ను

మిగతా 2వ పేజీలో ▶

బెడ్రూమ్ నుంచి బాత్రూమ్ వరకు



- అమెరికా రహస్య పత్రాలను గుట్టలు గుట్టలుగా దాచిన ట్రంప్
- అభియోగాలతో పాటు ఫొటోలు కోర్టుకు దాఖలు

6లో

ఎన్సీపీకి వర్కింగ్ ప్రెసిడెంట్లు



- తన కుమార్తె, ఎంపీ సుప్రియా సూలేతో పాటు ప్రఫుల్ పటేల్‌ను ఎన్సీపీ కార్యనిర్వాహక అధ్యక్షులుగా శరద్ పవార్ ప్రకటించారు.

- వివరాలు 6లో

మరింత ఆకర్షణీయంగా యూనిఫామ్



- జగనన్న విద్యా కానుకలో విద్యార్థికి మూడు జతల చొప్పున అందజేత
- 39,95,992 మందికి అవసరమైన క్లాత్ సరఫరా.. ఒకటి, రెండు తరగతుల బాలికలకు చొక్కా, గౌను
- 3,4,5 తరగతులకు చొక్కా, స్కర్టు
- 1-7 తరగతుల బాలురకు చొక్కా, నిక్కర్
- 8,9,10 తరగతులకు చొక్కా, ప్యాంట్

5లో

రైతులకు ఉచితంగా ఇస్తే తప్పా రామోజీ?

ఫ్యాక్ట్‌చెక్

రైతుల కోసం వైఎస్ జగన్ ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాలు, చేపట్టిన కార్యక్రమాలు విప్లవాత్మకమని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు వెల్లువెత్తుతుంటే.. రామోజీ మాత్రం తప్పుడు రాతలతో దుష్ప్రచారం చేస్తున్నారు. తాజాగా వ్యవసాయ విద్యుత్ సర్వీసులకు అమర్చనున్న స్మార్ట్ మీటర్లపైనా 'ఈనాడు' మరో తప్పుడు కథనాన్ని అచ్చేసింది.



2లో

NECC | Venkobb Chicken

సూచించిన నేటి గుడ్లు & చికెన్ విజయవాడ జోన్ ధరలు

గుడ్డు రిటైల్ ధర ₹ 72 డజన్	ఫారం దగ్గర లైవ్ బర్డ్	166 కిలో	డ్రెస్డ్ స్కిన్‌తో	273 కిలో
	రిటైల్ లైవ్ బర్డ్	188 కిలో	స్కిన్‌లెస్	310 కిలో





క్లుప్తంగా...

రేపు పల్నాడు జిల్లా క్రోసూరుకు సీఎం జగన్

సాక్షి, అమరావతి/క్రోసూరు: ఈ నెల 12న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పల్నాడు జిల్లా క్రోసూరులో పర్యటించనున్నారు. సోమవారం ఉదయం 9 గంటలకు తాడేపల్లిలోని నివాసం నుంచి బయలుదేరి క్రోసూరుకు చేరుకుంటారు. ఏపీ మోడల్ స్కూల్ వద్ద పెదకూరపాడు నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి పనులకు సీఎం జగన్ శంకుస్థాపన చేస్తారు. అనంతరం బహిరంగ సభలో పాల్గొని జగనన్న విద్యా కానుక కింద విద్యార్థులకు కిట్లు అందజేస్తారు. ఆ తర్వాత అక్కడి నుంచి బయలుదేరి తాడేపల్లిలోని నివాసానికి చేరుకుంటారు.

నేడు విశాఖకు అమిత్ షా

ఏడాదిన్నర తర్వాత రాష్ట్రానికి రాక

సాక్షి, అమరావతి/విశాఖపట్నం: దాదాపు ఏడాదిన్నర తర్వాత కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాష్ట్ర పర్యటనకు వస్తున్నారు. ఆదివారం విశాఖపట్నం పర్యటనకు వస్తున్నారు. కేవలం 4 గంటల పాటు మాత్రమే ఆయన పర్యటన కొనసాగనుంది. నరేంద్ర మోదీ ప్రధానిగా కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా బీజేపీ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమాలలో భాగంగా అమిత్ షా విశాఖ వస్తున్నారు. ఆదివారం సాయంత్రం 5.50 గంటలకు చెన్నై నుంచి విశాఖపట్నం ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారని.. తిరిగి రాత్రి 9.30 గంటలకు బయలుదేరి ఢిల్లీ వెళతారని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేటుకూరి సూర్యనారాయణరాజు తెలిపారు. విశాఖపట్నం జిల్లా పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన 6 -7 గంటల మధ్య పాల్గొంటారని.. 8-9 గంటల మధ్య విశాఖపట్నం జిల్లాకు చెందిన 500 మంది పార్టీ శక్తి కేంద్రాల ఇన్‌చార్జిల సమావేశానికి హాజరవుతారని వెల్లడించారు. పార్టీ ముఖ్య నేతలతో ప్రత్యేకించి సమావేశం నిర్వహించడం వంటివి పర్యటనలో లేకపోయినప్పటికీ.. విరామ సమయంలో రాష్ట్ర తాజా రాజకీయ అంశాలపై ముఖ్య నేతలతో అమిత్ షా మాట్లాడే అవకాశం లేకపోలేదని పార్టీ వర్గాలు వివరించాయి.

ఏపీ పీజీ సెట్‌కు 88.76 శాతం హాజరు

ఏయూ క్యాంపస్ : ఏపీ పీజీ సెట్ 2023 పరీక్షలు శనివారం ప్రశాంతంగా ముగిశాయి. ఈ నెల 6వ తేదీ నుంచి 15 సెషన్స్‌లో జరిగిన పరీక్షలకు మొత్తం 88.76 శాతం హాజరు నమోదైంది. చివరి రోజు పరీక్షల సెట్ కోడ్‌ని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ ఎంపిక చేశారు. 22 సబ్జెక్టులకు రాష్ట్ర వ్యాప్తంగా 36 పరీక్ష కేంద్రాలలో పరీక్షలు జరిగాయి. మొత్తం 27,073 మంది హాజరయ్యారు.

ఉద్దానానికి ఊపిరి

రూ.700 కోట్లతో చేపట్టిన మంచి నీటి పథకం ట్రయల్ రన్‌కు సిద్ధం



హిరమండలం రిజర్వాయర్ వద్ద మంచినీటి పథకం నిర్మాణం



పంపు సెట్ల కోసం నిర్మించిన భారీ కట్టడం

ఉద్దానం ప్రాంతం నుంచి
మేడికొండ కోటిరెడ్డి, వడ్డే బాలశేఖర్ :

శ్రీకాకుళం జిల్లా ఉద్దానం ప్రాంతంలో ప్రజలు కిడ్నీ వ్యాధి బారిన పడి అల్లాడుతుంటే గత ప్రభుత్వాలు మాటలతో మభ్యపెడితే.. వైఎస్ జగన్ ప్రభుత్వం చిత్తశుద్ధితో వేసిన అడుగులు ఫలితాలివ్వడానికి సిద్ధమయ్యాయి. నాలుగు దశాబ్దాల తరబడి అపరిష్కృతంగా ఉన్న నీటి సమస్యను పరిష్కరించడానికి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా బాధ్యతలు చేపట్టిన వెంటనే.. పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు రూ.700 కోట్లతో సమగ్ర రక్షిత మంచినీటి పథకం మంజూరు చేశారు. ఈ ప్రాజెక్టు ప్రస్తుతం ప్రారంభోత్సవ దశకు చేరింది. హిరమండలం నుంచి తాగునీటిని తరలించే ప్రక్రియలో ఉపయోగించే నీటి మోటార్లకు మూడు, నాలుగు రోజుల్లో ట్రయల్ రన్ మొదలవ్వనుంది. ఉద్దానం నుంచి వంద కిలోమీటర్లకు పైగా దూరం ఉండే హిరమండలం రిజర్వాయర్ నుంచి నీటిని తరలించడానికి రెండు సబ్ స్టేషన్ల నిర్మాణం కూడా పూర్తయింది. ఇందులో హిరమండలం వద్ద ఏర్పాటు చేసిన సబ్‌స్టేషన్‌కు గత (మే) నెల 24వ తేదీనే విద్యుత్ సరఫరా ప్రక్రియ పూర్తయింది. హిరమండలం రిజర్వాయర్ నీటిని అక్కడికి 32 కిలోమీటర్ల దూరంలో ఉండే మెళియపుట్టి మండల కేంద్రం వద్దకు తరలించి.. శుద్ధి చేయడానికి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఫిల్టర్ బెడ్‌ల కేంద్రం సిద్ధమైంది. ఇక్కడ నీటిని శుద్ధి చేసిన అనంతరం ఆయా ప్రాంతాలకు తరలించడానికి మరో సబ్ స్టేషన్ నిర్మాణం కూడా ఇప్పటికే పూర్తయింది. దానికి ఈ నెల 15 నాటికి విద్యుత్ సరఫరా పూర్తవుతుందని అధికారులు వెల్లడించారు. ఆ తర్వాత ఉద్దానం ప్రాంతానికి తాగునీటి తరలింపు ప్రక్రియ మొదలు పెట్టడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ పథకంలో భాగంగా రెండు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో వివిధ గ్రామాల్లో మొత్తం 571 ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించారు.

దీర్ఘకాలిక ప్రయోజనాలే లక్ష్యం

ఉద్దానం ప్రాంతంలో అక్కడి భూగర్భ జలాలనే తాగునీటిగా ఉపయోగించడం వల్ల కిడ్నీ వ్యాధులు ప్రబలుతున్నాయనే వాదన ఉంది. ప్రజల్లో కూడా ఇదే విషయమై ఆందోళన ఉంది. అయితే ఇప్పుడు కూడా ఆ ప్రాంతంలో కొన్ని మంచినీటి పథకాలు ఉన్నా.. అవి ఎక్కువగా స్థానికంగా బోర్లు వేసి సరఫరా చేసేవే. మరోవైపు.. తక్కువ ఖర్చుతో ఉద్దానం ప్రాంత సమీపంలో ఉండే బహుదా, మహేంద్ర తనయ నదుల నుంచి రక్షిత నీటి సరఫరాకు అవకాశం ఉన్నా, వేసవిలో ఆ నదులు ఎండిపోతే ప్రజలు బోరు నీటిని తాగక తప్పదని జగన్ సర్కార్ ఆ ప్రతిపాదనను మొదట్లోనే పక్కన పెట్టింది. ఏడాది పొడవునా నీరు అందుబాటులో ఉండేలా ఖర్చు ఎక్కువైనా సరే వెనుకాడకుండా హిరమండలం రిజర్వాయర్ నుంచి నీటి తరలింపునకు పూనుకుంది. ఉద్దానం ప్రాంతానికి ఏడాది పొడవునా టీఎంసీ కన్నా తక్కువ నీరే అవసరం ఉంటుంది. హిరమండలం రిజర్వాయర్ కనీస నీటి మట్టం 2.67 టీఎంసీలుండటం వల్ల ఉద్దానం ప్రాంతానికి నీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బంది ఉండదు.



కొత్తగా నిర్మించిన వందల కొద్దీ ఓవర్ హెడ్ ట్యాంకులలో ఇది ఒకటి

జగన్ ప్రభుత్వ 'భగీరథ' యత్నం

హిరమండలం రిజర్వాయర్ నుంచి ఉద్దానం ప్రాంతానికి నీటి తరలింపు అషామాషీ కాకపోయినా ప్రభుత్వం పట్టుదలగా పనులు చేపట్టి పూర్తి చేసింది. ఈ ప్రక్రియలో ఏకంగా 1,047 కిలోమీటర్ల పొడవునా భూగర్భ పైపులైన్ల నిర్మాణం చేశారు. రోజూ 8.40 కోట్ల లీటర్ల మేర తాగునీరు ఆ భూగర్భ పైపు లైను ద్వారా వెళ్లేలా పనులు చేపట్టారు. కేవలం రిజర్వాయర్ వద్ద ఏర్పాటు చేసిన రెండు భారీ మోటార్లు ఒక్కొక్కటి నిమిషానికి 28 వేలకు పైగా లీటర్ల నీటిని పంపింగ్ చేయగలవు. ఈ నీరు ఎగుడు దిగుడు కొండలు, మైదాన ప్రాంతాలు దాటుకుంటూ.. మధ్యలో మరే మోటార్ల అవసరం లేకుండా 32 కి.మీ. దూరంలోని మెళియాపుట్టి శుద్ధి కేంద్రానికి చేరతాయి. అత్యవసర సమయాల్లో ఉపయోగించడానికి మూడో మోటార్‌ను అదనంగా ఏర్పాటు చేశారు. నీటి తరలింపు మార్గంలో వంశధార నది ఉండటంతో నదీ గర్భంలో దాదాపు అర కిలోమీటర్ మేర పైపు లైన్ నిర్మాణం చేశారు. కొన్ని చోట్ల కొండలను తొలిచి పైప్‌లైన్ వేశారు. ఒక్కసారిగా 73 మీటర్ల ఎత్తుకు.. ఆపై 50 మీటర్లు దిగువకు.. మళ్లీ 147 మీటర్ల ఎత్తున ఉండే కొండపైకి.. మళ్లీ దిగువకు ఇలా పైప్‌లైన్ నిర్మాణం చేపట్టారు. మరోమాటలో చెప్పాలంటే భగీరథ యత్నమే చేశారు. ఈ ప్రాజెక్టు త్వరలో అన్ని పనులు పూర్తి చేసుకుని సీఎం చేతులమీదుగా ప్రారంభోత్సవానికి సిద్ధమవుతోంది.

కరోనా లేకుంటే ఇప్పటికే అందుబాటులోకి..

ఉద్దానం ప్రాంతంలో కంచిలి, ఇచ్ఛాపురం, కవిటి, సోంపేట, పలాస, వజ్రపుకొత్తూరు, మందస మండలాల్లోని గ్రామాల పరిధిలో కిడ్నీ సమస్య ఉంది. ఈ మండలాల్లో 7,82,707 మంది జనాభా నివసిస్తుంటారు. 1980 దశకం నుంచి ఉద్దానం ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న ఈ సమస్యకు అసలు కారణం ఏమిటన్నది ఇంత వరకు స్పష్టంగా నిర్ధారణ కానప్పటికీ.. ఆ ప్రాంత ప్రజలు తాగునీటి అవసరాలకు అక్కడి భూగర్భ జలాలు వినియోగించడం ఒక కారణం కావొచ్చనే నిపుణుల అనుమానాల మేరకే జగన్ ప్రభుత్వం నివారణ చర్యలు మొదలుపెట్టింది. పలాస, ఇచ్ఛాపురం అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని రెండు మున్సిపాలిటీలతో పాటు 807 నివాసిత గ్రామాలకు సురక్షిత తాగునీటి సరఫరాకు ఉద్దేశించి ఈ మంచినీటి పథకానికి సీఎం జగన్ 2019 సెప్టెంబర్ 6న శంకుస్థాపన చేశారు. భవిష్యత్ అవసరాలను పరిగణనలో ఉంచుకుని 2050 నాటికి ఆ ప్రాంతంలో పెరిగే జనాభా అంచనాతో పౌరులు ఒక్కొక్కరికి రోజుకు వంద లీటర్ల చొప్పున ఏడాది పొడవునా ఈ పథకం ద్వారా రక్షిత మంచి నీరు సరఫరా చేసేలా ప్రభుత్వం ఈ పథకాన్ని డిజైన్ చేసింది. భవిష్యత్‌లో శ్రీకాకుళం జిల్లాలోని పాతపట్నం, మెళియాపుట్టి మండలాల పరిధిలో 170 నివాసిత ప్రాంతాలకు కూడా ఈ పైపులైన్ ద్వారా తాగునీరు అందించే అవకాశం ఉంది. ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన తర్వాతి సంవత్సరంలోనే కరోనా వ్యాప్తి మొదలైంది. ఈ నేపథ్యంలో లాక్‌డౌన్ విధింపు, మరుసటి ఏడాది కూడా రెండో దశ కరోనా వ్యాప్తి కారణంగా ప్రపంచమే స్తంభించిపోయింది. ఈ ప్రభావం మంచినీటి ప్రాజెక్టు, కిడ్నీ రీసెర్చ్ సెంటర్, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల నిర్మాణంపైనా పడింది. ఈ సమస్య లేకుంటే ఇప్పటికే ప్రజలకు అందుబాటులోకి వచ్చి ఉండేది.

బాబు, పవన్.. మాటలతోనే సరి

గత చంద్రబాబు ప్రభుత్వం ఉద్దానం సమస్య పరిష్కారం పూర్తిగా పక్కన పెట్టిందనే చెప్పాలి. 2014లో టీడీపీ అధికారంలోకొచ్చాక తొలి మూడేళ్లు ఈ సమస్యను పరిష్కరించేందుకు ఒక్క చర్యా చేపట్టలేదు. చివరి ఏడాది 2018లో కేంద్ర పరిశోధన సంస్థ ఐసీఎంఆర్, జార్జ్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ హెల్త్ సంస్థలతో ఉద్దానం కిడ్నీ సమస్యపై పూర్తి స్థాయి అధ్యయనం చేయిస్తామని ప్రకటించారు. అదీ ప్రకటనకే పరిమితమైంది. మిత్రపక్షంగా ఉన్న జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ 2018 మే లో ఒకట్రెండు రోజుల పాటు శ్రీకాకుళం జిల్లాలో దీక్షలంటూ హడావుడి చేశారు. ఆ తర్వాత అప్పటి సీఎం చంద్రబాబుతో సమావేశమై ఆ సమస్యను వదిలేశారు.

ఉద్దానం చెంతకు ఆధునిక వైద్యం
- రేపటి సంచికలో

కిడ్నీ రోగులకు వరం వాటర్ గ్రిడ్



ఉద్దానం ప్రాంతంలో ఉన్నటువంటి 20 వేల మంది అన్ని రకాల కిడ్నీ రోగులకు వాటర్ గ్రిడ్ వరంగా మారబోతుంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే పలాసలో కిడ్నీ రీసెర్చ్ సెంటర్, రూ.700 కోట్లతో వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. సుమారు 232 గ్రామాలకు ట్యాంకులు ఏర్పాటు చేసి, ఇంటింటికీ కుళాయిల ద్వారా నదీ జలాలు అందించనున్నారు. ఇదే జరిగితే భూగర్భంలో ఉన్నటువంటి సిలికాన్ కారణంగా కిడ్నీ వ్యాధులు వస్తున్నాయనే అనుమానాలు సైతం తొలగిపోతాయి. ఈ పథకం ప్రారంభం కావడం ద్వారా సీఎం వైఎస్ జగన్ మరింత మంది ప్రజల గుండెల్లో నిలిచిపోతారనడంలో ఎలాంటి సందేహంలేదు.
– రాపాక చిన్నారావు, గొల్లమాకన్నపల్లి, పలాస మండలం

మహిళలకు పాట్లు తప్పుతాయి



పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీతో పాటు పలాస నియోజకవర్గంలో అనేక గ్రామాలకు తాగునీటి సమస్య ఉంది. వాటర్ గ్రిడ్ ప్రారంభం అయితే మహిళలకు పాట్లు తప్పుతాయి. ఇంటికి కావాల్సిన తాగునీరుతో పాటు అదనంగా ఇచ్చే నీరు వాడుకలకు సరిపోతుంది. ప్రస్తుతం మున్సిపల్ ట్యాంకర్, పంట పొలాలు, బావులపై ఆధారపడి జీవిస్తున్న వారే అధికం. ఎప్పుడు పథకం ప్రారంభం అవుతుందా అని వెయ్యి కళ్లతో చూస్తున్నాం. ఇప్పుడు ఆ రోజులు వచ్చాయి. వంశధార నది నుంచి వచ్చే తాగునీరు ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరుస్తుంది. పల్లెల్లో తాగునీటి కోసం అనేక కొట్లాటలు, గొడవలు జరుగుతున్నాయి. రూ.20 ఇచ్చి క్యాన్ కొనుగోలు చేయాలంటే అందరికీ కుదరదు. సీఎం జగన్ చర్యల వల్ల ఈ కష్టాలన్నీ తప్పుతాయి.
– దున్న నిర్మల, మొగిలిపాడు, పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ

రైతులకు ఉచితంగా ఇస్తే తప్పా రామోజీ?

నిబంధనలకు అనుగుణంగానే స్మార్ట్ మీటర్ల టెండర్ల ప్రక్రియ

- బిడ్ నిబంధనలు, పాల్గొన్న సంస్థల వివరాలన్నీ బహిరంగం
- ఒక్కో సర్వీసుకు అనుబంధ పరికరాలకు పన్నులతో కలిపి రూ.13,334
- ఇంత తక్కువకే కొంటుంటే తట్టుకోలేక 'ఈనాడు' తప్పుడు రాతలు
- యూపీతో పోలికకు పొంతనే లేదు.. అక్కడన్నీ సింగిల్ ఫేజ్ మీటర్లే
- అక్కడ పట్టణ ప్రాంతాల్లోని ఇళ్లలో ఏర్పాటు.. ఇక్కడ పొలాల్లో..
- వాస్తవాలు దాచి రూ.37,072 ఖర్చు అంటూ దుష్ప్రచారం
- విద్యుత్ పంపిణీ నష్టాల తగ్గింపు, పారదర్శకత కోసమే స్మార్ట్ మీటర్లు

సాక్షి, అమరావతి : ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చున్నది చంద్రబాబు కాదు కాబట్టి.. వైఎస్ జగన్ ప్రభుత్వం చేసే ప్రతి మంచి పనిలోనూ రామోజీరావుకు చెడే కనిపిస్తుంది. పనిగట్టుకుని ప్రతి పథకాన్ని, ప్రతి పనిని తప్పుపట్టడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. వాస్తవాలకు మసి పూసి 'ఈనాడు'లో నిత్యం తప్పుడు కథనాలు వండివార్చుతున్నారు. రైతాంగం కోసం ప్రస్తుత ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాలు, చేపట్టిన కార్యక్రమాలు విప్లవాత్మకమని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు వెల్లువెత్తుతుంటే.. రామోజీకి మాత్రం 'రామా' అంటే కూడా బూతు పదంలా వినిపిస్తుండటం దుర్మార్గం. రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రతి పనినీ తప్పుబట్టడమే పనిగా పెట్టుకుంది 'ఈనాడు'. తాను మోస్తున్న పచ్చ పార్టీ చేయని మంచిని ఈ ప్రభుత్వం చేస్తుంటే చూసి ఓర్వలేకపోతోంది. ఎన్నిసార్లు వాస్తవాలను కళ్లకు కట్టినట్టు అధికారులు వెల్లడించినా, వాటన్నిటినీ పెడచెవిన పెట్టి గుడ్డి రాతలు రాస్తోంది. తాజాగా వ్యవసాయ విద్యుత్ సర్వీసులకు అమర్చనున్న స్మార్ట్ మీటర్లపై 'షిర్డీ సాయికే.. స్మార్ట్‌గా ఇచ్చేశారు' శీర్షికతో శనివారం మరో తప్పుడు కథనాన్ని అచ్చేసింది. ఈ మీటర్లకు సంబంధించిన టెండర్ల ప్రక్రియ పూర్తి పారదర్శకంగా, అన్ని నిబంధనలకు అనుగుణంగా సాగిందని విద్యుత్ పంపిణీ సంస్థ(డిస్కం)లు స్పష్టం చేశాయి. శాస్త్ర సాంకేతికతపై అవగాహన లేమితో ఈనాడు రాసిన కథనం వెనుక దాగిన అసలు నిజాలను వెల్లడించాయి. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.

ఆరోపణ: ఒక్కో స్మార్ట్ మీటరు వ్యయం రూ.37,072.28

వాస్తవం: ఇంత కన్నా పచ్చి అబద్ధం మరొకటి లేదు. గతంలో కోవిడ్-19 విపత్కర పరిస్థితుల్లో టెండర్ల అంచనాలను రూపొందించారు. ఇంధన శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశాల ప్రకారం ఆ టెండర్లను రద్దు చేశారు. ఆ తర్వాత హెచ్చు తగ్గులను పరిశీలించి ప్రస్తుత ధరల ప్రకారం ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించారు. ప్రభుత్వ అనుమతితో గ్లోబల్ టెండర్ల ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించారు. దేశంలోని ప్రతి గుత్తేదారు పాల్గొనే అవకాశం కల్పించారు. ఈ ప్రక్రియలో పాల్గొన్న అందరిలో ఎల్-1 గా శ్రీ షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ సంస్థ నిలిచింది. టెండర్ ప్రకారం.. ఒక్కో వ్యవసాయ విద్యుత్ సర్వీసుకు అనుబంధ పరికరాలకు రూ.11,188.82 మాత్రమే. పన్నులతో కలిపి రూ.13,334.83 వ్యయంతో మీటరు బాక్స్‌తో పాటు పీవీసీ వైరు, ఎంసీబీ, కెపాసిటర్, ఎర్తింగ్ పరికరాలను ఏర్పాటు చేస్తారు. దీనివల్ల ఆర్‌ఎస్‌ఎస్ ద్వారా 60 శాతం గ్రాంటు రూపంలో డిస్కంలకు సమకూరుతుంది.

ఆరోపణ : యూపీలో అదాని సంస్థ కోట్ చేసింది రూ.10 వేలే

వాస్తవం: ఉత్తరప్రదేశ్ విద్యుత్ పంపిణీ సంస్థ మధ్యాంచల్ విద్యుత్ వితరణ్ నిగమ్ ఒక్కో మీటర్‌కు రూ.10 వేల చొప్పున 75 లక్షల స్మార్ట్ మీటర్ల సరఫరా, నిర్వహణకు అదాని సంస్థకు కాంట్రాక్టు ఇవ్వడం వాస్తవమే. అయితే అవి సింగల్ ఫేజ్ మీటర్లు. వీటి కంటే త్రీ ఫేజ్ మీటర్ ధర రూ.3 వేలు నుంచి రూ.4 వేలు ఎక్కువ. పైగా ఇవన్నీ పట్టణ ప్రాంతాల్లోని గృహాలకు ఏర్పాటు చేసేవి. పైగా ఎటువంటి అనుబంధ పరికరాలు లేవక్కడ. ఏపీలో అలా కాదు. సుదీర్ఘ విస్తరణ కలిగిన వివిధ ప్రదేశాల్లో ఉన్న మొత్తం అన్ని పంపుసెట్లకు దీర్ఘకాల మన్నికకు త్రీ ఫేజ్ స్మార్ట్ మీటర్లతో పాటు అనుబంధ పరికరాల (మీటర్ బాక్స్, పీవీసీ వైరు, ఎంసీబీ, ఎర్త్ స్పైక్, కెపాసిటర్)ను కూడా ఏర్పాటు చేయనున్నారు. అలాంటప్పుడు ఈ రెండు రేట్లను ఒకే విధంగా ఎలా సరి పోల్చి రాస్తారు రామోజీ? మహారాష్ట్రలోని పట్టణ ప్రాంతాల్లో స్మార్ట్ మీటర్ల కోసం ఒక్కో మీటరును ఏడున్నరేళ్ల పాటు నెలకు రూ.200.96గా బిడ్ ఖరారైంది. వాటిలో 80 శాతం సింగిల్ ఫేజ్ మీటర్లు. 20 శాతం మాత్రమే త్రీఫేజ్ మీటర్లు వున్నాయి. ఏపీలో మొత్తం త్రీ ఫేజ్ మీటర్లు. అయినప్పటికీ మన రాష్ట్రంలో 93 నెలల కాల వ్యవధికి నెలకు రూ.194 మాత్రమే చెల్లించనున్నారు.



ఆరోపణ: అడ్డగోలు వ్యవహారం కాబట్టే సమాచారం బయటకు పొక్కకుండా ప్రభుత్వం కట్టుదిట్టం చేసింది.

వాస్తవం: ఈనాడు బాబు గురించి కల కంటూ నిద్రలో జోగుతుంటే సమాచారం ఎలా తెలుస్తుంది? వాస్తవానికి టెండర్ల ప్రక్రియలో ఎటువంటి దాపరికం లేదు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం జ్యుడిషియల్ ప్రివ్యూ కమిషన్ అనుమతి తీసుకున్న తర్వాత ఏపీ ఈ-ప్రొక్యూర్‌మెంట్ పోర్టల్ ద్వారా టెండర్లను ఆహ్వానించారు. అనుబంధ పరికరాల టెండర్లలో షిరిడీ సాయి, జీవీఎస్, విక్రాన్ సంస్థలు పాల్గొనగా షిరిడీ సాయి ఎల్-1గా నిలిచింది. అదే విధంగా స్మార్ట్ మీటర్ల టెండర్లలో షిరిడీ సాయి, అదాని సంస్థలు పాల్గొనగా షిరిడీ సాయి ఎల్-1 గా నిలిచింది. ఈ వివరాలన్నీ సంబంధిత వెబ్‌సైట్లలో అందుబాటులో ఉన్నాయి. లేదా డిస్కంల వద్ద ఎప్పుడైనా దొరుకుతాయి. ఇందులో మీ నిద్రావస్థ తప్ప ప్రభుత్వ దాపరికం ఏముంది రామోజీ?

ఆరోపణ: అనుబంధ పరికరాలు, నిర్వహణకే ఐదు రెట్లకు మించి వెచ్చిస్తున్నారు..

వాస్తవం: రాష్ట్ర ప్రభుత్వం 7 వేల మెగావాట్ల సౌర విద్యుత్తు కొనుగోలుకు సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సెకీ)తో రాష్ట్ర వ్యాప్తంగా వున్న వ్యవసాయ విద్యుత్ సర్వీసులకు పగటిపూట 9 గంటల నిరంతర విద్యుత్‌ను సరఫరా చేసేందుకు ఒప్పందం కుదుర్చుకుంది. స్మార్ట్ మీటరుతో పాటు అనుబంధ పరికరాలైన పీవీసీ వైరు, ఎంసీబీ, ఎర్త్ స్పైక్, కెపాసిటర్ అమర్చడానికి, అవి పాడైపోకుండా ఉండేందుకు వీలుగా మీటరు బాక్సులను ఏర్పాటు చేస్తున్నారు. ఎంసీబీ ద్వారా ఓవర్ లోడ్ ప్రొటెక్షన్ జరుగుతుంది. తద్వారా విద్యుత్ ప్రమాదాలను తగ్గించడంతోపాటు ట్రాన్స్‌ఫార్మర్ ఫెయిల్యూర్స్‌ను కూడా తగ్గించవచ్చు. ప్రస్తుతం ఏటా సగటున 45,098 వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయి. వాటి మరమ్మతుల కోసం ఏటా రూ.102 కోట్ల వ్యయాన్ని డిస్కంలు భరించాల్సి వస్తోంది. కెపాసిటర్లను అమర్చడం ద్వారా నాణ్యమైన ఓల్టేజ్‌తో రైతులకు విద్యుత్ సరఫరా చేయొచ్చు. లోడ్ సామర్థ్యాన్ని అంచనా వేసుకుంటూ భవిష్యత్ ప్రణాళికను రూపొందించుకునే సౌలభ్యం ఉంటుంది. రైతులు, డిస్కంల మధ్య పారదర్శకతను పెంపొందించొచ్చు. అలాంటప్పుడు వాటి కోసం ఖర్చు చేయడంలో తప్పేముంది? రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించడం మీకు ఇష్టం లేదా రామోజీ?

ఆరోపణ: ఇదో భారీ కుంభకోణం..ఎలా చూసినా ప్రజలపైనే భారం. విచారణ జరిపిస్తే భాగస్వామ్యులంతా జైలుకెళ్లాల్సిందే.

వాస్తవం: మీటర్ల ద్వారా మొదటి రీడింగ్ తీసిన తర్వాత కాంట్రాక్టర్‌కు ఒక్కో మీటరుకు కెపెక్స్ కింద రూ.1,800 చొప్పున చెల్లించడం జరుగుతుంది. ఆ తర్వాత మిగిలిన మొత్తంతో పాటు ఆపరేషన్, మెయింటెనెన్స్, రీడింగ్‌ల కోసం అయ్యే మొత్తాన్ని నెలవారీగా 93 నెలల కాంట్రాక్ట్ కాల వ్యవధిలో ప్రాజెక్టు వ్యయాన్ని చెల్లిస్తారు. వీటికి నెలకు రూ.194 చొప్పున టెండర్లు దాఖలయ్యాయి. తద్వారా ఆర్‌డీఎస్‌ఎస్ పథకం కింద 22.50 శాతం గ్రాంటు రూపంలో సమకూరుతుంది. వ్యవసాయ పంపుసెట్లకు స్మార్ట్ మీటర్లను బిగించడానికి అయ్యే ఖర్చును పూర్తిగా ప్రభుత్వమే భరిస్తుంది. ఇందుకు ప్రభుత్వం బడ్జెట్‌లోనే నిధులు కేటాయిస్తుంది. రైతులపై ఎటువంటి భారం మోపడం లేదు. వినియోగదారుల నుంచి ఏ విధమైన ట్రూ అప్ చార్జీలు వసూలు చేయాలనుకోవడం లేదు. అలాంటప్పుడు ప్రజలపై భారం ఎలా పడుతుందో, భారీ కుంభకోణం ఎలా అవుతుందో ఈనాడుకే తెలియాలి. పైగా మరోపార్టీ అధికారంలోకి వచ్చి.. నాయకులను, అధికారులను జైలుకు పంపుతుందని చెప్పడం ఎవరిని భయపెట్టడానికి? ఈ ఉడత బెదిరింపులకు ఇక్కడ ఎవరూ బెదరడానికి సిద్ధంగా లేరు.

ఏపీ అభివృద్ధికి కేంద్రం సంపూర్ణ మద్దతు

▶ మొదటి పేజీ తరువాయి

వరల్డ్ క్లాస్ రైల్వేస్టేషన్‌గా ఆధునీకరిస్తున్నట్లు చెప్పారు. తిరుపతిలో రూ.800 కోట్లతో ఐఐటీ, రూ.1,491 కోట్లతో ఐసర్ నిర్మాణంలో ఉందని తెలిపారు. కడప-రేణిగుంట-నాయుడుపేట జాతీయ రహదారిని అభివృద్ధి చేస్తున్నామని స్పష్టం చేశారు. దేశంలో ఏ రాష్ట్రానికి లేని విధంగా ఏపీలో పట్టణ ప్రాంత పేదలకు 21 లక్షలు, గ్రామీణ ప్రాంత పేదలకు 2.48 లక్షల ఇళ్లు ఇచ్చామని తెలిపారు. స్వచ్ఛ భారత్ ద్వారా ఏపీలో 42 లక్షల మరుగుదొడ్ల నిర్మాణం జరిగిందని, ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం ద్వారా 3,273 కి.మీ మేర గ్రామీణ రోడ్లు నిర్మాణం చేపట్టామని తెలిపారు. ఇంతగా కృషి చేస్తున్న బీజేపీకి ఒక్క అవకాశం ఇస్తే రాయలసీమ వెనుకబాటుతనం పోగొట్టడం తోపాటు రాష్ట్రాభివృద్ధికి మరింతగా బాటలు వేస్తామని స్పష్టం చేశారు.

ప్రపంచ దేశాలకు దీటుగా భారత్

భారత ప్రధాని నరేంద్ర మోదీ తొమ్మిదేళ్ల పాలనలో భారతావని ప్రపంచ దేశాలకు దీటుగా అన్ని రంగాల్లో సుస్థిరాభివృద్ధిని సొంతం చేసుకుని ప్రపంచ ఆర్థిక రంగంలో పటిష్టంగా నిలిచిందని నడ్డా అన్నారు. ప్రధాని మోదీ రాజకీయాలకు సరికొత్త భాష్యం పలుకుతూ ఓటు బ్యాంకు రాజకీయాలకు దూరంగా బాధ్యత, పారదర్శకతతో కూడిన రాజకీయాలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని చెప్పారు. గతంలో కేవలం 59 గ్రామాలకే ఇంటర్నెట్ కనెక్షన్లు ఉంటే ఇవాళ కేంద్రం రెండు లక్షల గ్రామాలకు ఇంటర్నెట్ కనెక్షన్లు ఇచ్చిందన్నారు. 19 వేల గ్రామాలకు సౌభాగ్య పథకం ద్వారా విద్యుత్ సౌకర్యాన్ని కల్పించిందన్నారు. 3 లక్షల 28 వేల కిలోమీటర్ల గ్రామసడక్ పథకం ద్వారా గ్రామీణ రోడ్లను అభివృద్ధి చేసిందని తెలిపారు. ప్రధాన మంత్రి గరీబ్ అన్న కల్యాణ్ యోజన పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో 2 కోట్ల 60 లక్షల మంది ప్రజలు లబ్ధి పొందుతున్నారని చెప్పారు. పేదరిక నిర్మూలనను 22 శాతం నుంచి 10 శాతం కంటే తక్కువకు తీసుకొచ్చిన ఘనత ప్రధాని మోదీకే దక్కుతుందన్నారు. మోదీ ముందు చూపు వల్లే దేశంలో ఆర్థిక వ్యవస్థ నిలకడగా ముందుకు సాగుతోందన్నారు. ప్రపంచ ఆర్థిక రంగంలో భారత్ 5వ స్థానానికి ఎగబాకిందని తెలిపారు.



బహిరంగ సభకు హాజరైన జనం

ఏపీలో అసమర్థ పాలన

ఆంధ్రప్రదేశ్‌లో తాము వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి సంపూర్ణ సహకారం అందించి రాష్ట్రాభివృద్ధికి నిధులు అందిస్తున్నప్పటికీ అసమర్థ పాలన కొనసాగుతోందని నడ్డా విమర్శించారు. రాష్ట్రంలో అవినీతి ఎక్కువైందన్నారు. ఇసుక, మద్యం, ల్యాండ్, మైనింగ్ మాఫియా తారస్థాయికి చేరిందని ధ్వజమెత్తారు. రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణానికి ఆనాడు ప్రధాని శంకుస్థాపన చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ.. రాష్ట్రానికి రాజధాని లేకపోవడం శోచనీయమన్నారు. చిత్తూరు జిల్లాకు కేంద్రం ఇచ్చిన నిధులను గత పాలనలో చంద్రబాబు పక్కదారి పట్టించి అధోగతిపాలు చేశారని మాజీ సీఎం నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. రూ.7,400 కోట్లతో కండలేరు జలాశయం నుంచి శ్రీకాళహస్తి, తిరుపతి, మదనపల్లికి నీరందించే బృహత్తర పథకాన్ని చంద్రబాబు రద్దు చేశారని ధ్వజమెత్తారు. తిరుపతిలో ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం కోసం బీసీసీఐ ముందుకొస్తే భూ సమస్య పరిష్కరించకుండా స్టేడియం ప్రతిపాదనను కూడా రద్దు చేశారని తెలిపారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు మాట్లాడుతూ కేంద్ర పెద్దలను కాకా పట్టడం కోసం సీఎం జగన్ ఢిల్లీ టూర్లకు వెళుతున్నారని ఆరోపించారు. పురందేశ్వరి, సునీల్ దేవధర్, సత్యకుమార్, జీవీఎల్ నరసింహారావు, సీఎం రమేష్, టీజీ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తల కష్టాల్లో నుంచి పుట్టుకొచ్చిన పార్టీ బీజేపీ

తిరుచానూరు (చంద్రగిరి)/తిరుమల: ప్రతి కార్యకర్త ఎటువంటి లాభాపేక్ష లేకుండా కష్టపడి పనిచేయడంతోనే ఈరోజు బీజేపీ అధికారంలోకి వచ్చిందని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు అధ్యక్షతన జిల్లా శక్తి కేంద్ర ప్రముఖ్ కార్యక్రమాన్ని శనివారం తిరుచానూరు సమీపంలోని ఓ కల్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నడ్డా మాట్లాడుతూ.. అవినీతికి తావివ్వకుండా పారదర్శక పాలన అందిస్తున్న ఘనత ప్రధాని నరేంద్ర మోదీకే దక్కుతుందన్నారు. అయోధ్యలో చరిత్రలో నిలిచిపోయేలా రామ మందిరం నిర్మిస్తున్న ఘనత కూడా బీజేపీకే దక్కిందని తెలిపారు. తొమ్మిదేళ్ల పాలనలో బీజేపీ చేపట్టిన అభివృద్ధి పనులను 20 నుంచి 30 వరకు ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించాలని ఆయన పిలుపునిచ్చారు. త్వరలోనే ప్రధాని మోదీ కార్యకర్తలతో నేరుగా కలసే అవకాశం ఉందన్నారు. కాగా, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా శనివారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఆయనకు పండితులు వేద ఆశీర్వచనాలు, అధికారులు లడ్డూ ప్రసాదాలు అందజేశారు. అంతకు ముందు శ్రీకాళహస్తిలోని శ్రీకాళహస్తీశ్వరస్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.

పాడి రైతులకు శుభవార్త



అమూల్ పాల సేకరణ ధరలు మరోసారి పెంపు

- గేదె పాలపై రూ.4.51.. ఆవు పాలపై రూ.1.84 చొప్పున పెరుగుదల
- కిలో వెన్నపై రూ.32, ఘన పదార్థాలపై రూ.11 పెంపు
- నేటినుంచి రాయలసీమ జిల్లాలకు వర్తింపు



సాక్షి, అమరావతి: 'జగనన్న పాల వెల్లువ' ద్వారా పాడి రైతులకు మరింత ప్రయోజనం చేకూరుస్తూ అమూల్ సంస్థ తాజాగా మరోసారి పాల సేకరణ ధరలను పెంచింది. లీటర్‌కు గరిష్టంగా గేదె పాలపై రూ.4.51, ఆవు పాలపై రూ.1.84 చొప్పున.. కనిష్టంగా గేదె పాలపై రూ.2.26, ఆవు పాలపై రూ.0.11 చొప్పున పెంచింది. కిలో వెన్నపై రూ.32, ఘన పదార్థాలపై రూ.11 మేర పెంచింది. ఈ పెంపు రాయలసీమ పరిధిలోని ఆరు జిల్లాలకు ఆదివారం నుంచి వర్తించనుంది. తద్వారా 65 వేల మంది పాడి రైతులకు లబ్ధి చేకూరనుంది. జగనన్న పాల వెల్లువ పథకం కింద అమూల్ తరఫున రాయలసీమలో కైరా యూనియన్, కోస్తాంధ్రలోని సబర్కాంత్, ఉత్తరాంధ్రలో బనస్కాంత్ యూనియన్లు పాలను సేకరిస్తున్నాయి. ఇటీవలే సబర్కాంత్ యూనియన్ పాల సేకరణ ధరలను పెంచింది. తాజాగా కైరా యూనియన్ పాల సేకరణ ధరలను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. పథకం ప్రారంభించినప్పుడు లీటర్‌కు గరిష్టంగా గేదె పాలకు రూ.71.47, ఆవు పాలకు రూ.34.20 చొప్పున చెల్లించగా.. తాజా పెంపుతో కలిపి ఏడు దఫాలు పాల సేకరణ ధరలు పెరిగాయి. కైరా యూనియన్ ప్రస్తుతం లీటర్‌కు గరిష్టంగా గేదె పాలకు రూ.84.26, ఆవు పాలకు రూ.42.27 చొప్పున చెల్లిస్తోంది. తాజా పెంపుతో లీటర్‌కు గరిష్టంగా గేదె పాలకు రూ.87.77, ఆవు పాలకు రూ.42.38 చొప్పున రాయసీమ జిల్లాల పరిధిలోని పాడి రైతులకు కైరా యూనియన్ చెల్లించనుంది.

30 నెలల్లో 8.50 కోట్ల లీటర్ల సేకరణ

జగనన్న పాల వెల్లువ పథకం 2020 డిసెంబర్‌లో మూడు జిల్లాల్లో ప్రారంభం కాగా.. ప్రస్తుతం 17 జిల్లాలకు (పునర్విభజన తర్వాత) విస్తరించింది. 14,845 మంది రైతులతో మొదలైన ఈ ఉద్యమంలో 2.96 లక్షల మంది భాగస్వాములయ్యారు. వంద గ్రామాలతో మొదలై 3,549 గ్రామాలకు విస్తరించింది. 2116 ఆర్బీకేల పరిధిలోని 76వేల మంది నుంచి రోజూ సగటున 1.72 లక్షల లీటర్ల చొప్పున పాలు సేకరిస్తోంది. 8.50 కోట్ల లీటర్ల పాలను సేకరించగా.. పాడి రైతులకు రూ.378.26 కోట్లు చెల్లించారు. లీటర్‌పై రూ.4 అదనంగా లబ్ధి చేకూర్చేలా కృషి చేస్తామని హామీ ఇవ్వగా.. అంతకు మించి ప్రస్తుతం లీటర్‌కు గేదె పాలకు రూ.15 నుంచి రూ.20 వరకు, ఆవు పాలకు రూ.10 నుంచి 15 వరకు అదనంగా ప్రయోజనం చేకూరుతోంది. అమూల్ రాకతో పోటీ పెరిగి ప్రైవేట్ డెయిరీలు సైతం సేకరణ ధరలను పెంచాల్సి వచ్చింది. ఫలితంగా పాడి రైతులకు రూ.3,395.18 కోట్ల మేర అదనంగా లబ్ధి చేకూరింది.

పెరిగిన పాల సేకరణ ధరలు (లీటరుకు రూపాయల్లో)

రకం	కొవ్వు శాతం	ఎస్ఎన్ఎఫ్ శాతం	పాత ధర	కొత్త ధర	పెరుగుదల
గేదె పాలు	5.5	9	41.63	43.89	2.26
	11	8.7	81.76	86.27	4.51
	11	9	84.26	87.77	3.51
ఆవు పాలు	3.2	8.7	33.97	35.17	1.20
	4.5	8.4	37.62	39.46	1.84
	5.4	8.7	42.27	42.38	0.11

వెన్న, ఘన పదార్థాల సేకరణ ధరలు ఇలా (కిలోకు రూపాయల్లో)

రకం	పాత ధర	కొత్త ధర	పెరుగుదల
వెన్న	766	798	32
ఘన పదార్థాలు	294	305	11

పనితీరు మాటేంటి?

- ఐఎఫ్‌పీల కొనుగోలుపై 'ఈనాడు' చిల్లర రాతలు
- విషయం తెలియకుండా తప్పుదోవ పట్టించే యత్నం
- రాజస్థాన్ కంటే మెరుగైన ఫీచర్లతో ఐఎఫ్‌పీలు
- ధర కూడా అక్కడి కంటే ఏపీలోనే తక్కువ

ఫ్యాక్ట్ చెక్

సాక్షి, అమరావతి: రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి ఎంతో ప్రాధాన్యం ఇస్తోంది. ప్రభుత్వ బడుల్లో చదివే పిల్లలకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య నందిస్తోంది. 2023–24 విద్యా సంవత్సరం నుంచి ఉన్నత పాఠశాలల్లో డిజి టల్ బోధనకు ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెళ్ల (ఐఎఫ్‌పీ)ను ప్రవేశపెడుతోంది. ఈ ప్యానెళ్ల ప్రత్యేకతను చెప్పకుండా రాజస్థాన్ కంటే అధిక ధరలకు కొనుగోలు చేశారని 'ఈనాడు' శనివారం ఓ కథనాన్ని ప్రచురించింది. అదనపు వారంటీ పేరిట 'అధిక ధరలకు ఐఎఫ్‌పీల కొనగోలు' అంటూ వండి వా ర్చింది. 2 రాష్ట్రాలు కొనుగోలు చేసిన ఐఎఫ్‌పీ స్క్రీన్ల ఫీచర్లలో చాలా వ్యత్యాసం ఉంది. రాజస్థాన్ కంటే మెరుగైన సాంకేతిక పరిజ్ఞానం, అధిక మెమరీతో పాటు రెండేళ్ల అదనపు వారంటీతో వీటిని కొనుగోలు చేశారు.

- రెండేళ్ల క్రితం రాజస్థాన్ ప్రభుత్వం ఈకొఐఎఫ్‌పీ స్క్రీన్లను ఒక్కోటి రూ.1.17 లక్షలకు కొనుగోలు చేసింది. ఈ సంవత్సరం ఏపీ ఆ ప్యానెళ్లను రూ.1.25 లక్షల చొప్పున కొనుగోలు చేసింది.
- ఏపీ ప్రభుత్వం కొనుగోలు చేసిన ఒక్కో ఐఎఫ్‌పీ స్క్రీన్‌లో 4 జీబీ ర్యామ్ మెమరీ ఉంది. ఆండ్రాయిడ్ బాక్స్‌తో పాటు 256 జీబీ ఎస్డీ కార్డు అదనం. వారంటీ ఐదేళ్ల వరకు ఉంది. రాజస్థాన్ కొనుగోలు చేసిన వాటిలో ఈ ఫీచర్లు లేవు. వారంటీ కూడా మూడేళ్లే. ఆండ్రాయిడ్ బాక్స్ ధర రూ.4 వేలు, ఎస్డీ కార్డు రూ.1,500, ఈ కంటెంట్ ఫ్లాషింగ్ చార్జీ రూ.450, అదనపు ర్యామ్ రూ. 1,500, రెండేళ్ల అదనపు వారంటీ రూ.20 వేలు.. కలిపి ఒక్కో యూనిట్‌కు రాజస్థాన్ రూ.1.45 లక్షలు వెచ్చించాలి. ఈ ఫీచర్లతో ఏపీ ప్రభుత్వం ఒక్కో యూనిట్‌ను రూ.1.25 లక్షలకు కొనుగోలు చేసింది. ఈ లెక్కన చూస్తే ఏపీలో ఐఎఫ్‌పీ స్క్రీన్లకు వెచ్చించిన ధర రాజస్థాన్ కంటే తక్కువ.

అడవిలో అగ్నికీలలు

- 'పశ్చిమ' అటవీ ప్రాంతంలో కార్చిచ్చు

తాడేపల్లిగూడెం: పశ్చిమ గోదావరి జిల్లా వెంకట్రామన్నగూడెం, తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల మండలం ప్రకాశరావుపాలెం సరిహద్దు ప్రాంతంలోని సామాజిక అటవీ ప్రాంతంలో కార్చిచ్చు రేగింది. శనివారం అడవిలో స్వల్పంగా మంటలు చెలరేగగా తాడేపల్లిగూడెం, భీమడోలు అగ్నిమాపక సిబ్బంది అదుపు చేశారు. తిరిగి సాయంత్రానికి మంటలు చెలరేగాయి. ఇదే సమయానికి గాలి కూడా వీయడంతో అగ్నికీలలు అలముకున్నాయి. వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం దాటాక అటవీ మార్గంలో పెంటమ్మ చెరువు ప్రాంతానికి ఎదురుగా 24 గంటల కుళాయి ప్రాంతంలో నల్లజర్ల మండల పరిధిలో ఉన్న అడవి మధ్య నుంచి ఒక్కసారిగా కీలలు ఎగసిపడ్డాయి. అడవి మధ్య నుంచి కోడేరు–నల్లజర్ల రోడ్డు వైపు మంటలు రాగా.. అగ్నిమాపక సిబ్బంది అదుపు చేసుకుంటూ వచ్చారు. రాత్రి 9.10 గంటలకు మంటలు పూర్తిగా తగ్గాయి. తిరిగి మంటలు చెలరేగకుండా సిబ్బంది వాటరింగ్ చేస్తున్నారు. 38 ఎకరాల మేర అటవీ ప్రాంతం పూర్తిగా దగ్ధమైనట్టు బీట్ ఆఫీసర్ నాగేశ్వరరావు తెలిపారు. తాడేపల్లిగూడెం, భీమడోలు అగ్నిమాపక అధికారులు మంటలను అదుపు చేశారు.



TENDER NOTICE
OLD USED GUNNY BAGS FOR SALE

Contract Period:
1st July-2023 to 30th September-2023
200 to 250 Tons per Month at the following locations

TS: 1. Chegunta, Medak Dt.
2. Turkayamjal, RR Dt.

AP: 1. Rajahmundry
2. Anakapally

Interested parties may send their sealed tenders (quote the rate before tax) along with Rs. 10,00,000/- DD per each plant on or before 5:30 PM on 24th June, 2023 to:
(Tenders/Quotations received after 5:30 PM on 24-06-2023 will not be considered)

The General Manager
M/s. VENKATESHWARA HATCHERIES PVT LTD.
INTEGRATION DIVISION
Zonal Office: Survey No. 128, 4th Floor, Ratna Arcade, Above Vijetha Super Market, Kompally, Hyderabad - 500 014, Telangana. Ph: 040 - 2716 5501 / 02

Subject to M/s. VENKATESHWARA HATCHERIES PVT LTD. Terms and Conditions







నాటువాడునూ, నీళ్లు పోయువాడునూ ఒక్కటే.
ప్రతివాడూ తాను చేసిన కష్టము కొలది జీతము పుచ్చుకొనును.
– క్రైస్తవ ధర్మం

గ్రహం అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయణం, గ్రీష్మ ఋతువు, జ్యేష్ఠ మాసం, **తిథి:** బ.అష్టమి ప.3.39 వరకు, తదుపరి నవమి, **నక్షత్రం:** పూర్వాభాద్ర సా.6.12 వరకు, తదుపరి ఉత్తరాభాద్ర, **వర్జ్యం:** రా.3.17 నుండి 4.48 వరకు, **దుర్ముహూర్తం:** సా.4.47 నుండి 5.38 వరకు, **అమృతఘడియలు:** ఉ.10.43 నుండి 11.55 వరకు.

సూర్యోదయం : 5.28
సూర్యాస్తమయం : 6.30
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

ఫరూఖ్ అబ్దుల్లా (మాజీ సీఎం)

రాయని డైరీ

మాధవ్ శింగరాజు

బెంగళూరులోని పద్మనాభ నగర్‌లో ఉన్న దేవెగౌడ ఇంటికి నేను వెళ్లేటప్పటికి ఆయన నా కోసం కాకుండా వేరెవరి కోసమో విప్పారిన కమల నేత్రుడై, గొప్ప ఉత్తేజంతో వేచి ఉండటం నాకు కనిపించింది!

"నమస్తే దేవ్‌జీ.." అంటూ ఎదురుగా వెళ్లి చేతులు జోడించాను.

"ఆ.. వచ్చేశారా! మీ కోసమే చూస్తున్నాను ఫరూఖ్‌జీ. రండి.. కూర్చోండి.." అన్నారు!

"మీరు నా కోసమే ఎదురు చూస్తూ ఉన్నట్లయితే మీకు నా ధన్యవాదాలు దేవ్‌జీ.." అన్నాను నవ్వుతూ.

ఆ మాటకాయన తీవ్రమైన ఒక మందహాసాన్ని నావైపు రువ్వారు. ఆ రువ్వడం.. తరచూ కశ్మీర్‌లో మాత్రమే జరుగుతుండే 'స్టోన్ పెల్టింగ్' లా అనిపించింది నాకు.

"మీ కోసం కాక మరెవరి కోసం చూస్తాను ఫరూఖ్ జీ! మోదీజీ కోసం చూస్తానా, అమిత్‌షా కోసం చూస్తానా? ఎయిర్‌పోర్ట్‌లో దిగగానే..
'దిగాను దేవ్‌జీ' అని మీరే కదా నాకు ఫోన్ చేసి చెప్పారు.." అన్నారు దేవెగౌడ.



"నేనేమనుకున్నానంటే దేవ్‌జీ... దిగానని నేను మీకు ఫోన్ చేయడానికి ముందే... మల్లేశ్వరంలోని టెంపుల్ స్ట్రీట్ నుంచి ఒకరెవరో మిమ్మల్ని కలిసేందుకు వస్తున్నారని మోదీజీ కానీ, అమిత్‌షా కానీ మీకు ఫోన్ చేయించి ఉంటారని.." అన్నాను.

"ఒకరెవరో అని మీరంటున్నది నళిన్ కుమార్ కటీల్ గురించేనా?" అన్నారు దేవెగౌడ! నళిన్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు. టెంపుల్ స్ట్రీట్‌లో ఉంటుంది వాళ్ల పార్టీ ఆఫీస్.

90 ఏళ్ల దేవెగౌడ పద్మనాభ నగర్ నుంచి టెంపుల్ స్ట్రీట్‌కి వెళ్లడం బాగోదు కనుక 56 ఏళ్ల నళిన్ కుమార్‌నే టెంపుల్ స్ట్రీట్ నుంచి పద్మనాభ నగర్ వెళ్లమని ఢిల్లీ నుంచి నళిన్‌కు ఆదేశాలు వచ్చి ఉంటాయని నా అనుమానం.

ఆ మాటే దేవెగౌడతో అన్నాను.

పెద్దగా నవ్వారు దేవెగౌడ. ఆ వెంటనే కెరటంలా వచ్చి పడిన ఒక బలమైన ఆవలింత నుంచి తనను తాను బ్యాలెన్స్ చేసుకున్నారు.

"క్షమించాలి. మీ నిద్రవేళలకు నేను అంతరాయం కలిగిస్తున్నట్లున్నాను.." అన్నాను.

"నిద్రా!" అంటూ ఆశ్చర్యంగా నవ్వి, "నిద్రాకాలం నేను ప్రధానిగా ఉన్న ఆ పదిన్నర నెలల భాగ్యంతోనే ముగిసిపోయింది" అన్నారు.

నిద్ర భాగ్యాన్ని ఆయన నిద్రాకాలం అనడం, పదిన్నర నెలల కాలాన్ని ఆయన పదిన్నర నెలల భాగ్యం అనడం గ్రహించాను.

"ఏమైనా దేవ్‌జీ, మీరు కనీసం ఐదేళ్ల పాటైనా ప్రధానిగా ఉండాల్సింది. ఆ పదిన్నర నెలల్లోనే కశ్మీర్‌కు ఎంత చేశారు!" అన్నాను.

"ఏం చేశానో నాకు గుర్తు లేదు ఫరూఖ్‌జీ.." అన్నారు దేవెగౌడ.

"ఇంతక్రితమే ఎయిర్‌పోర్ట్‌లో మీడియా వాళ్లు నన్ను అటకాయించి, 'దేవెగౌడను ఇప్పుడెందుకు కలుస్తున్నారు?' అని అడిగినప్పుడు నేను ఇదే చెప్పాను దేవ్‌జీ. 'ఉగ్రవాదులకు భయపడి ఎవరూ కశ్మీర్‌కు రాని సమయంలో దేవెగౌడ వచ్చారు. ఉగ్రవాదులకు భయపడి ఎవరూ కశ్మీర్‌లో శంకుస్థాపనలు చేయడానికి రానప్పుడు దేవెగౌడ వచ్చారు. అందుకే ఆయనకు థ్యాంక్స్ చెబుదామని వచ్చాను..' అని వారికి చెప్పాను దేవ్‌జీ.." అన్నాను.

ఆయన నా వైపు అభావంగా చూశారు.

"పాతికేళ్ల క్రితం ప్రధానిగా దేవెగౌడ కశ్మీర్‌కు వచ్చి వెళితే, అందుకు థ్యాంక్స్ చెప్పడానికి ఇప్పుడు మీరు బెంగళూరుకు రావడం ఏంటని మీడియావాళ్లు మిమ్మల్ని ప్రశ్నించలేదా ఫరూఖ్‌జీ?" అని అడిగారు.

"ప్రశ్నించారు దేవ్‌జీ. కానీ అలా నేరుగా ప్రశ్నించలేదు. దేవెగౌడ బీజేపీతో చేతులు కలుపుతున్నారని తెలిసి, ఆయన మనసు మార్చడానికి మీరు వచ్చారా అని అడిగారు.." అన్నాను.

మళ్లీ ఒక నవ్వును రువ్వారు దేవెగౌడ.

"బీజేపీతో నేను చేతులు కలిపే సంగతి పక్కన పెట్టండి ఫరూఖ్‌జీ. అసలు ఎవరి చేతులు బీజేపీతో కలిసి లేవో ముందు అది చెప్పండి.." అన్నారు!!

ది హోలీ మ్యానిఫెస్టో!



జనతంత్రం

వర్ధెల్లి మురళి



మేరే పాస్ మ్యానిఫెస్టో హై!

ఎన్నికల కోసం చంద్రబాబు సకల శస్త్రాలు, అస్త్రాలు సిద్ధం చేసుకుంటున్నారు. అదనపు సైన్యాల కోసం రాయబారాలు చేస్తున్నారు. ఇప్పటికే ఆయన దగ్గర రామోజీరావు అనే ఓ మీడియా మాంత్రికుడున్నారు. అదే తరహా శిష్య పరమాణువుల్లాంటి ఇంకో ఇద్దరు ముగ్గురు మాంత్రికులున్నారు. ఇంకా చంద్రబాబు దగ్గర పవన్ కల్యాణ్ అనే సినీనటుడున్నారు. ఆ నటుడి బిల్డప్ కోసం ఓ మిలటరీ ట్రక్కు కూడా ఉన్నది. ఇటువంటి టక్కుటమారాలు చంద్రబాబు దగ్గర చాలా ఉన్నాయి. మరి జగన్‌మోహన్‌రెడ్డి దగ్గర ఏమున్నది?

'మేరే పాస్ మ్యానిఫెస్టో హై' అంటున్నారాయన. ఎన్నికలకు ముందు అన్ని పార్టీలూ మ్యానిఫెస్టోలను ప్రకటిస్తాయి కదా! ఇందులో ప్రత్యేకత ఏముంటుంది? తాజా వాగ్దానాలతో కూడిన సరికొత్త మ్యానిఫెస్టో కాదు. అధికారంలోకి రావడానికి దోహదం చేసిన పాత మ్యానిఫెస్టో గురించి ఈ చర్చ. 'ఇదిగో మేమిచ్చిన హామీలు... ఇదీ మేము అమలుచేసిన తీరూ–తెన్నూ' అంటూ పాత మ్యానిఫెస్టోను ప్లకార్డులా పట్టుకొని ఆ పార్టీ బృందాలు ముందుకు కదలబోతున్నాయి. ఈ పని చేయడానికి ఏ పార్టీకైనా చాలా గుండె బలం కావాలి. భారత రాజకీయాల్లో ఇంతకుముందు ఏ రాజకీయ పార్టీ ఇటువంటి సాహసానికి పూనుకున్న దాఖలాలు లేవు. చంద్రబాబుకూ, ఆయన పార్టీకీ అటువంటి ఆలోచన కూడా ఉండదు. అలవిగాని హామీలిచ్చి, గద్దెనెక్కిన తర్వాత తదుపరి ఎన్నికల సమయానికి పాత మ్యానిఫెస్టోను మార్కెట్లో కనబడకుండా చేయడం తెలుగుదేశం ప్రత్యేకత. మొన్నటి ఎన్నికల సమయానికైతే దాన్ని పార్టీ వెబ్‌సైట్ నుంచి కూడా ఆ పార్టీ మాయం చేసింది. ఆరొందల హామీలతో కూడిన బృహత్కథామంజరి సదరు ఎన్నికల ప్రణాళిక! అంత గ్రంథాన్ని కూడా గుటకాయస్వాహా అన్నారు. తాను చేసిన వాగ్దానాలను గుర్తుచేసుకోవడం అంటే చంద్రబాబుకు తగని భయం. పాత మ్యానిఫెస్టో ఫోబియా ఉందాయనకు! కొత్తగా ఎన్నికల ముందు తయారుచేసే మ్యానిఫెస్టోల్లో ఇసుమంత కూడా సృజనశీలత లేకపోవడం తెలుగుదేశం ప్రత్యేకత. ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచిన అనంతరం తెలుగుదేశం పార్టీ తయారుచేసిన ఎన్నికల ప్రణాళికలన్నీ కాపీ, పేస్ట్ వంటకాలే. రాబోయే ఎన్నికల కోసం పార్టీ మ్యానిఫెస్టో నుంచి చిన్న టీజర్ అంటూ మొన్నటి మహానాడులో ప్రదర్శించిన పాచి పదార్థం హైడ్రోజన్ సల్ఫైడ్ వాయువును రాష్ట్రమంతటా వెదజల్లింది.

జగన్ ప్రభుత్వ ఫ్లాగ్‌షిప్ పథకాలను సైతం నిస్సిగ్గుగా పేర్లు మార్చి ప్రకటించుకున్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ గెలిచింది కనుక వారి మ్యానిఫెస్టో నుంచి ఓ రెండు స్కీములు తీసుకున్నారు. ఒకవేళ బీజేపీ గెలిచి వుంటే ఈ స్కీములను కచ్చితంగా తీసుకునేవారు కాదు. అప్పుడు బీజేపీ మ్యానిఫెస్టోనే కాపీ కొట్టేవారు. సినిమా ప్రపంచాన్ని కొంతకాలంపాటు ఫార్ములా జాడ్యం వెంటాడిన విషయం మనకు తెలిసిందే. ఏదైనా ఒక సినిమా హిట్ అయితే, అందులో ఎన్ని పాటలున్నాయి, ఎన్ని ఫైట్లున్నాయి, ఎన్ని మిల్లీమీటర్ల సెంటిమెంట్, ఎన్ని సెంటీమీటర్ల కామెడీ ట్రాక్ ఉన్నాయో లెక్కలేసుకుని సినిమాలు తీసేవాళ్లు. కానీ ఆత్మ లాంటి కథ సంగతి మాత్రం పట్టించుకునేవారు కాదు. చంద్రబాబు కూడా ఈ తరహా సక్సెస్ ఫార్ములా మ్యానిఫెస్టోల రూపకల్పనకు అలవాటుపడ్డారు. కనుక ఈ మ్యానిఫెస్టోలకు ప్రజా జీవితంతో సంబంధం ఉండదు. ప్రజల అవసరాలేమిటో, వారి ఆకాంక్షలేమిటో, వాటినెలా నెరవేర్చాలో అనే ఆలోచనా, వివేచన ఈ మ్యానిఫెస్టోల్లో ఉండదు. తమకు అధికారం కావాలి, అందుకోసం ఎన్ని వాగ్దానాలైనా చేయాలి. ఎంత పెద్ద పుస్తకమైనా అచ్చేయాలి. మళ్లీ వచ్చే ఎన్నికల నాటికి దాచేయాలి. ఇదీ చంద్రబాబు 'సైకిల్'.

మానవ సంబంధాల్లోంచి ఏరుకొని మట్టి పరిమళాలద్దిన అక్షరాలతో జగన్‌మోహన్‌రెడ్డి తన ఎన్నికల మ్యానిఫెస్టోను రాసుకున్నారు. ఈ సందర్భంగా దేవరకొండ బాలగంగాధర తిలక్ 'అమృతం కురిసిన రాత్రి'ని గుర్తు చేసుకోవచ్చు. 'నా అక్షరాలు కన్నీటి జడులలో తడిసే దయా పారావతాలు, నా అక్షరాలు ప్రజాశక్తుల వహించే విజయ ఐరావతాలు, నా అక్షరాలు వెన్నెలలో ఆడుకునే అందమైన ఆడపిల్లలు' అంటాడు తిలక్. ప్రజల కోసం తన అక్షరాలను అంకితం చేసిన తీరిది. జగన్‌మోహన్‌రెడ్డి తయారుచేసుకున్న మ్యానిఫెస్టో కూడా అంతే! తన సుదీర్ఘ పాదయాత్ర, ఓదార్పు యాత్రల్లో ఆలకించిన జనకోటి గుండెచప్పుళ్ల సందేశం మ్యానిఫెస్టోలోని అక్షరాల్లో నిక్షిప్తమై ఉన్నది. ఆ అక్షరాలకు అందుకే జవాబుదారీతనం ఉన్నది. ఆ బాధ్యతతోనే పాత మ్యానిఫెస్టోను జనం ముందుకు వైఎస్సార్‌సీపీ తీసుకొస్తున్నది. 'ఇదిగో ఇచ్చిన హామీలు 99 శాతం నెరవేర్చాము. మాకు ఎన్నికల పరీక్షలో 99 శాతం మార్కులు వేయండ'ని పార్టీ శ్రేణులు అడుగుతున్నాయి.

కొత్తగా ఎన్నికల ముందు తయారుచేసే మ్యానిఫెస్టోల్లో ఇసుమంత కూడా సృజనశీలత లేకపోవడం తెలుగుదేశం ప్రత్యేకత. ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచిన అనంతరం తెలుగుదేశం పార్టీ తయారుచేసిన ఎన్నికల ప్రణాళికలన్నీ కాపీ, పేస్ట్ వంటకాలే. రాబోయే ఎన్నికల కోసం పార్టీ మ్యానిఫెస్టో నుంచి చిన్న టీజర్ అంటూ మొన్నటి మహానాడులో ప్రదర్శించిన పాచి పదార్థం హైడ్రోజన్ సల్ఫైడ్ వాయువును రాష్ట్రమంతటా వెదజల్లింది.

జగన్ ప్రభుత్వ ఫ్లాగ్‌షిప్ పథకాలను సైతం నిస్సిగ్గుగా పేర్లు మార్చి ప్రకటించుకున్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ గెలిచింది కనుక వారి మ్యానిఫెస్టో నుంచి ఓ రెండు స్కీములు తీసుకున్నారు. ఒకవేళ బీజేపీ గెలిచి వుంటే ఈ స్కీములను కచ్చితంగా తీసుకునేవారు కాదు. అప్పుడు బీజేపీ మ్యానిఫెస్టోనే కాపీ కొట్టేవారు. సినిమా ప్రపంచాన్ని కొంతకాలంపాటు ఫార్ములా జాడ్యం వెంటాడిన విషయం మనకు తెలిసిందే. ఏదైనా ఒక సినిమా హిట్ అయితే, అందులో ఎన్ని పాటలున్నాయి, ఎన్ని ఫైట్లున్నాయి, ఎన్ని మిల్లీమీటర్ల సెంటిమెంట్, ఎన్ని సెంటీమీటర్ల కామెడీ ట్రాక్ ఉన్నాయో లెక్కలేసుకుని సినిమాలు తీసేవాళ్లు. కానీ ఆత్మ లాంటి కథ సంగతి మాత్రం పట్టించుకునేవారు కాదు. చంద్రబాబు కూడా ఈ తరహా సక్సెస్ ఫార్ములా మ్యానిఫెస్టోల రూపకల్పనకు అలవాటుపడ్డారు. కనుక ఈ మ్యానిఫెస్టోలకు ప్రజా జీవితంతో సంబంధం ఉండదు.

మద్యనిషేధం, ఓపీఎస్ అనే రెండు విషయాల్లో చేయగలిగిన మేరకు చేసినప్పటికీ, చెప్పినంతగా చేయనందున రెండు అరమార్కులు తగ్గించి, 99 శాతం వేయండని పార్టీ శ్రేణులు అడుగుతున్నాయి. ఆ పార్టీ వాళ్లు చెప్పినట్టుగా కాకుండా అక్కడక్కడా ఒకటో రెండో హామీలు ఇంకా మిగిలిపోయే ఉండవచ్చు. చేను కోసిన తర్వాత పరిగె మిగలడం సహజం. తమ ఇళ్ల స్థలాల హామీ అలాగే ఉండిపోయిందని జర్నలిస్టు సోదరులు గొణుగుతూనే ఉన్నారు. ఇటువంటి పరిగె ఇంకెక్కడైనా మిగిలిందేమో లోతుగా పరిశీలించే శక్తి ప్రజలకు ఉంటుంది. కనుక ఆ పార్టీ వారు అడుగుతున్నట్టు 99 శాతం కాకపోయినా 95 శాతమో, 90 శాతమో మార్కులు వేసేందుకు జనం సిద్ధంగా ఉన్నారని క్షేత్రస్థాయి పరిస్థితులు చెబుతున్నాయి. 86 శాతం మార్కులతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం బాధ్యతాయుతంగా పనిచేసి జనం నమ్మకాన్ని నిలబెట్టున్నందువలన ఆ మాత్రం ఇంక్రిమెంటు సహజంగానే ఉండవచ్చు. గత ఎన్నికల్లో టీడీపీ వారు పాత మ్యానిఫెస్టోను దాచిపెట్టినప్పటికీ జనం గుర్తుపెట్టుకుని 13 శాతం (23 సీట్లు) మార్కులే వేశారు. ఈసారి అమల్లో ఉన్న మ్యానిఫెస్టోను కాపీ కొడుతూ రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిపోయినందు వలన ఇక భవిష్యత్తులో ఎన్నికల పరీక్ష రాయకుండా డీబార్ శిక్ష పడినా ఆశ్చర్యపడవలసిన అవసరం లేదు.

అమలుచేసిన మ్యానిఫెస్టోను జనం ముందు పెట్టి తీర్పు చెప్పవలసిందిగా జనాన్ని అభ్యర్థిస్తూ దేశ రాజకీయాల్లో జగన్‌మోహన్‌రెడ్డి ఒక కొత్త ట్రెండ్‌కు శ్రీకారం చుట్టబోతున్నారు. ఈసారి వైసీపీ ఎన్నికల విజయం తర్వాత మిగిలిన పార్టీల మీద ఆయా రాష్ట్రాల ప్రజలు మ్యానిఫెస్టో అమలుపై వివరణ కోరవచ్చు. ఇక ముందు ఏ పార్టీ కూడా ఈ జవాబుదారీతనాన్ని తప్పించుకోలేని పరిస్థితి ఏర్పడవచ్చు. దాదాపు యాభయ్యేళ్ల కింద విడుదలైన సూపర్‌స్టార్ అమితాబ్ బచ్చన్ సినిమా 'దీవార్' చాలామంది చూసి ఉంటారు. ఆ సినిమా మరఫిరంగిలా పేల్చిన డైలాగ్ 'మేరే పాస్ మా హై'! ఇప్పటికీ ఆ డైలాగ్ జనంలో ప్రతిధ్వనిస్తూనే ఉన్నది. ఇకముందు రాజకీయ పార్టీలు పాత మ్యానిఫెస్టోలను దాచిపెట్టకుండా 'మేరే పాస్ మ్యానిఫెస్టో హై' అని ధైర్యంగా జనం తీర్పు కోరే పరిస్థితులు ఏర్పడితే స్వాగతించవలసిందే.

మ్యానిఫెస్టోను పవిత్ర గ్రంథంగా ప్రకటించి ఒక కొత్త ట్రెండ్‌కు జగన్‌మోహన్‌రెడ్డి ఎందుకోసం శ్రీకారం చుడుతున్నారు? చేసిన హామీలను అమలుచేసి జవాబుదారీతనానికి టార్చ్ బేరర్‌గా నిలవాలని ఆయన ఎందుకు భావిస్తున్నారు?

జగన్ ముఖ్యమంత్రి కాకముందు నుంచీ చేస్తున్న రాజకీయ ప్రసంగాల్లో ఒక తాత్విక భూమిక మనకు కనిపిస్తుంది. ఈ చెడిపోయిన రాజకీయ వ్యవస్థలో మార్పు తీసుకురావడం అత్యవసరమని తన ప్రతి ప్రసంగంలో చెప్పేవారు. ఉన్నత లక్ష్యాలతో ఏర్పడిన రాజ్యాంగం ఆధారంగా మన పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ ఏర్పాటైంది. దేశంలోని సకల జనులకూ సామాజిక – ఆర్థిక న్యాయం జరగాలనీ, భావప్రకటనా స్వేచ్ఛ అందరికీ సమానంగా ఉండాలనీ, సమాన హోదా అందరికీ సిద్ధించాలనీ, సౌభ్రాతృత్వంతో అందరూ సమస్కంధులుగా నిలబడగలగాలనీ పేర్కొన్న రాజ్యాంగ మౌలిక లక్ష్యాలు మాత్రం నెరవేరలేదు. పైపెచ్చు అసమానతలు పెరిగిపోయాయి. ఇందుకు కారణం రాజకీయ వ్యవస్థ మీద పెత్తందారీ వర్గాలకున్న పట్టు. అందరికీ నాణ్యమైన విద్య, వైద్యం లభించడం, సమాన అవకాశాలు లభించడం వల్ల ఈ వర్గాల ప్రయోజనాలు దెబ్బతింటాయి. అందువల్ల పేదలను మరింత పేదలుగా మార్చే విధానాలు మన దేశంలో అమలవుతున్నాయి. ఈ విధానాల్లో పూర్తిస్థాయి మార్పులను విజయవంతంగా తీసుకురాగలగాలి. అదే 'ఆర్ట్ ఆఫ్ పాలిటిక్స్' అవుతుంది.

ఆయన ముఖ్యమంత్రి కాకముందు నుంచీ చేస్తున్న రాజకీయ ప్రసంగాల్లో ఒక తాత్విక భూమిక మనకు కనిపిస్తుంది. ఈ చెడిపోయిన రాజకీయ వ్యవస్థలో మార్పు తీసుకురావడం అత్యవసరమని తన ప్రతి ప్రసంగంలో చెప్పేవారు. ఉన్నత లక్ష్యాలతో ఏర్పడిన రాజ్యాంగం ఆధారంగా మన పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ ఏర్పాటైంది. దేశంలోని సకల జనులకూ సామాజిక – ఆర్థిక న్యాయం జరగాలనీ, భావప్రకటనా స్వేచ్ఛ అందరికీ సమానంగా ఉండాలనీ, సమాన హోదా అందరికీ సిద్ధించాలనీ, సౌభ్రాతృత్వంతో అందరూ సమస్కంధులుగా నిలబడగలగాలనీ పేర్కొన్న రాజ్యాంగ మౌలిక లక్ష్యాలు మాత్రం నెరవేరలేదు. పైపెచ్చు అసమానతలు పెరిగిపోయాయి. ఇందుకు కారణం రాజకీయ వ్యవస్థ మీద పెత్తందారీ వర్గాలకున్న పట్టు. అందరికీ నాణ్యమైన విద్య, వైద్యం లభించడం, సమాన అవకాశాలు లభించడం వల్ల ఈ వర్గాల ప్రయోజనాలు దెబ్బతింటాయి. అందువల్ల పేదలను మరింత పేదలుగా మార్చే విధానాలు మన దేశంలో అమలవుతున్నాయి.

ఈ విధానాల్లో పూర్తిస్థాయి మార్పులను విజయవంతంగా తీసుకురాగలగాలి. అదే 'ఆర్ట్ ఆఫ్ పాలిటిక్స్' అవుతుంది. ప్రస్తుతం మనం పెత్తందారీ వర్గ ప్రయోజనాల పరిధిలోనే జరిగే ఫిరాయింపులనూ, అధికారం నిలబెట్టుకోవడాన్నీ, మ్యానిపులేషన్స్‌నూ ఆర్ట్ ఆఫ్ పాలిటిక్స్‌గా భ్రమిస్తున్నాం. అసలైన ఆర్ట్ ఆఫ్ పాలిటిక్స్ వ్యవస్థాగతమైన ప్రక్షాళనలోనే ఉన్నది. అయితే అదంత సులభసాధ్యం కాదు. పెత్తందారీ వర్గాల తీవ్ర ప్రతిఘటనను ఎదుర్కోవలసి వస్తుంది. అవసరమైతే భారీ మూల్యాన్ని చెల్లించుకోవలసి రావచ్చు. అందుకు సిద్ధపడే మనోధైర్యం కావాలి. ప్రక్షాళన జరగాలంటే పరిపాలనలో పారదర్శకత పెరగాలి. అందుకు రాచమార్గం పాలనా వికేంద్రీకరణ. పేదలందరికీ ఉచితంగా నాణ్యమైన ఇంగ్లిషు విద్య, మెరుగైన వైద్యం లభించాలి. కుల, మత, లింగ వివక్ష లేకుండా అందరికీ అవకాశాలు సమానంగా ఉండాలి. ధనికుల పిల్లలతో పోటీపడగల నైపుణ్య శిక్షణ పేద పిల్లలకు అందజేయగలగాలి. చిన్న రైతులకు కూడా వ్యవసాయాన్ని లాభసాటి చేయగల విధానాలను అనుసరించాలి. మహిళను సాధికారశక్తిగా మలచాలి. చిన్నతరహా పరిశ్రమలకు ఊతమిచ్చి మధ్యతరగతి పేదవర్గాల నుంచి నయా సంపన్నశ్రేణిని సృష్టించాలి. రాష్ట్ర సహజ బలాలను (వ్యవసాయం, సముద్ర తీరం) గుర్తించి పూర్తిస్థాయిలో వినియోగించుకోగలగాలి. కేవలం నాలుగేళ్ల వ్యవధిలోనే ఈ మార్గాలన్నింటిలో అడుగులు వేయడమే కాదు, పరుగులు తీయవచ్చని జగన్ సర్కార్ నిరూపించింది. ఈ పరుగులకు కరదీపికగా దారి చూపింది మాత్రం కచ్చితంగా 'నవరత్న' ఖచితమైన మ్యానిఫెస్టోనే! ఇటువంటి మ్యానిఫెస్టోను అమలు చేయడం పెత్తందార్ల ప్రయోజనాలకు వ్యతిరేకం కనుక వాళ్లు కత్తి కట్టడంలో ఆశ్చర్యం లేదు. ఈ పెత్తందారీ కుట్రలపై పేదల్ని జాగ్రుతం చేయడంలో కూడా జగన్ సర్కార్ విజయం సాధించినట్టే కనిపిస్తున్నది.

vardhelli1959@gmail.com

నక్షత్రాకాశం మాయం కానున్నదా?

విశ్లేషణ



కె.బి. గోపాలం

చిన్నతనంలోనూ, కొన్నేళ్ల క్రితం కూడా పల్లెకు వెళ్లి ఆరుబయట పడుకుంటే ఆకాశంలో నక్షత్రాలు ధాన్యం ఆరబోసినట్టు చిక్కగా కనిపించేవి. పట్నం చేరిన తరువాత నక్షత్రాలు కనిపించడం కరువైపోయింది. ఇందుకు కారణం 'కాంతి కాలుష్యం' అని సులభంగానే చెప్పవచ్చు. మనుషులు ఏర్పాటు చేసుకున్న వెలుగులు ఆకాశంలోకి కూడా వెదజల్లబడి అక్కడ చుక్కలను మనకు కనిపించకుండా చేస్తున్నాయి.

నక్షత్రాలనూ, అంతరిక్షంలోని ఇతర అంశాలనూ పరిశీలించే ఖగోళ శాస్త్రజ్ఞులకు ఇదంతా పెద్ద సమస్యగా చాలా కాలంగానే తెలుసు. కనుక అంతరిక్షంలో నుంచి ఈ కాంతి కాలుష్యాన్ని కొలతలు వేసి చూశారు. అయితే అంతరిక్షంలోని ఉపగ్రహాలు కాంతిని మనిషి కళ్ళు చూసినట్టు చూడలేవు. కనుక వాటికి కనిపించే అంశాలు మనకు కనిపించే అంశాల కంటే వేరుగా ఉంటాయి. మనిషి సృష్టించిన వెలుగులు ఆకాశంలో ఎటువంటి ప్రభావాలను చూపిస్తున్నాయి అన్న ప్రశ్న గురించి పరిశోధనలు మొదలయ్యాయి.

జర్మనీ దేశంలో క్రిస్టఫర్ కైబా అనే పరిశోధకుని నాయకత్వంలో ఒక జట్టు ఈ అంశం గురించి బాగా పరిశీలిస్తున్నది. నక్షత్ర పటాలను వారు తయారు చేస్తున్నారు. ఒక పట్టణంలో బాగా వెలుతురుంటే పెద్ద నక్షత్రాలు మాత్రమే కనిపిస్తాయి. అటువంటి ప్రదేశాలతో ఒక పటం తయారు చేస్తారు. ఆ తరువాత అంతగా వెలుగులేని నక్షత్రాలు కూడా కనిపించే పటం ఒకటి ఉంటుంది. వాటిని మామూలుగా మనిషి కళ్ళు కూడా చూడగలుగుతాయి.



2011వ సంవత్సరంలో మొదలయ్యి మొన్న మొన్నటి దాకా సాగిన ఈ ప్రయత్నంలో ప్రపంచమంతటా కనీసం 50,000 మంది పౌర పరిశోధకులు పాల్గొన్నారు. ఎక్కడికక్కడ ఆకాశంలో వెలుగులను, నక్షత్రాలను వాళ్లంతా లెక్కలు వేశారు. ప్రాంతానికీ ప్రాంతానికీ మధ్య తేడాలు ఉండడం పెద్ద ఆశ్చర్యం ఏమీ కాదు. యూరోప్ ఖండంలో కాంతి కాలుష్యం ఏటేటా ఆరున్నర శాతం పెరుగుతున్నదని వాళ్లంతా లెక్క తేల్చారు. అటు ఉత్తర అమెరికాలో ఈ కాలుష్యం 10 శాతం కంటే ఎక్కువగా ఉంది. అవును మరి, అక్కడ వెలుగులు కూడా చాలా ఎక్కువ కదా! మొత్తానికి మొత్తం ప్రపంచంలో సగటున ఏటేటా తొమ్మిది శాతం వరకు కాంతి కాలుష్యం పెరుగుతున్నట్టు కనుగొన్నారు.

మామూలుగా ఆలోచిస్తే ఇదేమంత గొప్ప విషయం కాదు అనిపించవచ్చు. కానీ దాని ప్రభావం మాత్రం అంచెలంచెలుగా పెరిగిపోతుంది. ఏటా పది శాతం కాంతి కాలుష్యం అంటే ప్రతి ఏడు ఎనిమిది సంవత్సరాలకు నక్షత్రాలు కనిపించడం సగానికి సగం తగ్గుతుంది అని అర్థమట. అసలు కొంతకాలం పోతే ఆకాశంలో నక్షత్రాలు కనిపించనే కనిపించవేమో అంటున్నారు పరిశోధకులు. టెక్నాలజీలో వస్తున్న మార్పుల కారణంగా ఈ కాలుష్యం బాగా పెరుగుతున్నది అని పరిశోధకులు తేల్చారు.

నివాసాల దగ్గర ఉండే వెలుగు ప్రభావం అక్కడ ఉండే మనుషుల మీద చాలా ఉంటుంది. అక్కడి జంతువులు, మొక్కల మీద కూడా ఈ వెలుగు ప్రభావం బాగా ఉంటుంది. వెలుగు వల్ల గజిబిజిపడ్డ పక్షులు తమ వలస మార్గాలను సరిగ్గా అనుసరించలేకపోతాయి. చివరకు మిణుగురు పురుగులు కూడా ఈ వెలుగుకు తికమక పడతాయి. మనుషులకు కలిగే ఆరోగ్య ప్రభావాలలో నిద్రలేమి అన్నిటికంటే ముఖ్యంగా ఉంటుంది. కాంతి కాలుష్యాన్ని ఎవరికి వారు తగ్గించడానికి కొన్ని సూచనలు చేస్తున్నారు నిపుణులు.

'అంతర్జాతీయ చీకటి ఆకాశం సంఘం' అనేది ఒకటి తయారై ఉందని, అది తీవ్రంగా పనిచేస్తున్నదని మామూలు మనుషులకు తెలియకపోవచ్చు. వెలుగులను మరింత తెలివిగా వాడుకోవాలని వారు ఎక్కడికక్కడ ప్రచారం చేస్తున్నారు. వీధి దీపాల కాంతి పైకి పోకూడదు, కిందకు మాత్రమే రావాలి అని వారు సలహా ఇస్తున్నారు. విద్యుత్తును ఆదా చేయగల బల్బులను వాడాలని కూడా చెబుతున్నారు.

వెలుగు కాలుష్యం గురించి అందరికీ తెలియజేయడం చాలా అవసరం. ఇంటి బయట రాత్రంతా అనవసరంగా వెలుగుతున్న బల్బులను స్విచ్ ఆఫ్ చేయడం మంచిది. ఇటువంటి ఏర్పాట్లను ఎక్కడికక్కడ స్థానికంగా చర్చించి, అక్కడి పరిస్థితులకు అనుకూలంగా ఏర్పాటు చేసుకోవాలి. దాని అర్థం అందరూ చీకటిలో బతకండి అని మాత్రం కానే కాదు.

కాంతి కాలుష్యం వల్ల కలిగే ప్రభావాలను తక్కువగా అంచనా వేయడానికి లేదు. ప్రకృతి అందం పాడవకుండా ఈ వెలుగులను వాడాలి. రాత్రిపూట ఆకాశం అన్నిటికన్నా అందమైన దృశ్యం. దాన్ని చేతనైనంతవరకు కాపాడుకోవాలి. చుక్కలు అంటే ఉల్కలు రాలిపడడం, చంద్రగ్రహణం వంటి వాటిని అందమైన దృశ్యాలుగా గుర్తించి పరిశీలించాలి. రాత్రిపూట ప్రకృతిని పరిశీలించే అదృష్టం గలవారు ఆ అందం గురించి ఎంతైనా చెప్పగలుగుతారు. రాత్రి ఆకాశం నిజంగా అందమైనది. ముందు తరాలకు అందమైన నక్షత్రాకాశాన్ని అందించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది.

వ్యాసకర్త సైన్స్ అంశాల రచయిత । మొబైల్: 9849062055

తెలుగు టాకీకి ఆదిగురువు


సందర్భం



హెచ్. రమేష్ బాబు

తెలుగు సినిమా చలన గతిని మార్చిన తొలి తరం మహనీయులలో ముందుగా రఘుపతి వెంకయ్య– ప్రకాష్‌లను చెప్పుకుంటే, ఆ తర్వాత ప్రస్తావించుకోదగిన వారు హెచ్ఎమ్ రెడ్డి. మాట్లాడే తెలుగు సినిమాకు తొలుత ప్రాణం పోసిన వారాయన. ఈనాడు తెలుగు సినిమా ప్యాన్ ఇండియా స్థాయికి ఎదగడానికి 90 ఏళ్ల క్రితం ఆయన వేసిన బీజాలే మూలం.

1892 జూన్ 12న బెంగళూరులో పుట్టిన ఆయన పూర్తి పేరు హనుమప్ప మునియప్ప రెడ్డి. 1927లో బొంబాయికి మకాం మార్చారు. బొంబాయిలో శారదా ఫిలిమ్స్ కంపెనీలో చేరారు. అక్కడ రిఫ్లెక్టర్ బాయ్ మొదలుకొని సహదర్శకుని స్థాయికి ఎదిగారు. 1929లో ఇంపీరియల్ ఫిలిం కంపెనీలో చేరారు. వీరికి 'విజయకుమార్' (30), 'ఎ వేజర్ ఆఫ్ లవ్' (31) మూకీలను డైరెక్ట్ చేశారు. 'సినిమా గర్ల్' అనే మూకీలో చిన్న వేషం వేశారు. తొలి భారతీయ టాకీ 'ఆలంఆరా'కు అసిస్టెంట్‌గా పని చేశారు. అక్కడే ఆయనకు ఎల్వీ ప్రసాద్‌తో పరిచయం ఏర్పడింది. 1931 మార్చి 14న విడుదలైన 'ఆలం ఆరా' సినిమా విజయం తర్వాత తమిళ 'కాళిదాస్'కు దర్శకత్వం వహించారు. ఆ తర్వాత కృష్ణాఫిలిమ్స్ వారికి 'భక్త ప్రహ్లాద' తీయ సంకల్పించారు. నిర్మాత మాణిక్ లాల్ పటేల్. అంతా అనుకున్నట్లుగా అర్దేషిర్ ఇరానీ కాదు. 'సురభి' నాటక సమాజాన్ని బొంబాయికి తీసుకెళ్లి ధర్మవరం రామకృష్ణమాచార్యుల నాటకం ఆధారంగా హిరణ్యకశ్యపునిగా మునిపల్లె సుబ్బయ్య, లీలావతిగా సురభి కమలాబాయి, ప్రహ్లాదునిగా బాలనటుడు కృష్ణాజీరావు సిందే, మొద్దబ్బాయిగా ఎల్వీ ప్రసాద్ లతో 20 రోజుల్లో 18వేల బడ్జెట్‌తో తయారయింది ప్రహ్లాద. పాటలు రాసింది చందాల కేశవదాసు. గోవర్ధన్ భాయ్ పటేల్ సినిమాటోగ్రఫీ నిర్వహించారు. అలా పూర్తి తెలుగు మాటలు, పాటలతో తయారైన 'భక్త ప్రహ్లాద' 1932 ఫిబ్రవరి 6న బొంబాయి లోని కృష్ణా థియేటర్‌లో విడుదల అయింది. కానీ చాలాకాలంగా ఈ చిత్రం 1931 సెప్టెంబర్ 15ననే విడుదలైనట్లు రాసుకున్నాము. కానీ ఇందుకు ఎలాంటి ఆధారాలూ లేవు. సినీ పరిశోధకులు రెంటాల జయదేవ పూనుకుని 'భక్త ప్రహ్లాద', 1932 జనవరి 22న సెన్సార్ అయిందనీ, ముందుగా బొంబాయిలో, ఆ తర్వాత రాజమండ్రి కృష్ణా టాకీస్‌లో, ఏప్రిల్‌లో మద్రాసు నేషనల్ పిక్చర్ ప్యాలెస్‌లో విడుదలైనట్లు తన పరిశోధనలో నిగ్గు తేల్చారు. 'భక్త ప్రహ్లాద' తర్వాత హెచ్.ఎం.రెడ్డిని అంతా 'టాకీపులి'గా పిలవనారంభించారు.



హెచ్.ఎమ్.రెడ్డి

మద్రాసులో బీఎస్ రెడ్డి, మూలా నారాయణస్వామి, కన్నాంబ, తదితరులతో 'రోహిణి పిక్చర్స్' నెలకొల్పి కాంచనమాల, కన్నాంబ ప్రధాన పాత్రలుగా 'గృహలక్ష్మి' (38) తీసి తెలుగు నాట సాంఘిక చిత్రాలకు ఒక కొత్త ఒరవడి కల్పించారు. ఈ చిత్రంలో చిత్తూరు నాగయ్య తొలిసారిగా నటించారు. ఆ తర్వాత తన మాతృ సంస్థ రోహిణి పక్షాన డీఎల్ రామచందర్ దర్శకత్వంలో 'బోండాంపెళ్ళి', 'చదువుకున్న భార్య'(40) అనే రెండు చిన్న చిత్రాలు నిర్మించారు. ఆ తర్వాత ఎల్వీ ప్రసాద్ హీరోగా 'తెనాలి రామకృష్ణ'(41), 'ఘరానా దొంగ' (42) తీశారు. 1951లో 'నిర్దోషి' చిత్రం ఆయన డైరెక్షన్ లో వచ్చిన ఆఖరిది. ఆ తర్వాత వైఆర్ స్వామి దర్శకత్వంలో కాంతారావు, రాజనాలను వెండితెరకు పరిచయం చేస్తూ 'ప్రతిజ్ఞ' తీశారు. ఆ తర్వాత మూడు భాషల్లో 'గజదొంగ' చిత్రాన్ని ప్రారంభించి అది పూర్తవకుండానే 1960 జనవరి 15న కన్నుమూశారు. తెలుగు సినిమాకు మాటలు, నడకలు నేర్పిన మాస్టారుగా ఆయనది ఒక చరిత్ర.

వ్యాసకర్త సినీ చరిత్ర పరిశోధకులు (రేపు హెచ్.ఎమ్. రెడ్డి జయంతి)

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్న యెడల టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉ. 7.00 గం.ల నుండి రా. 8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
టోల్ ఫ్రీ నం: 1800 425 9899

క్లుప్తంగా...

పది కిలోల విదేశీ బంగారం పట్టివేత

వెంకటాచలం: డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారుల దాడిలో 10 కిలోల విదేశీ బంగారం పట్టుబడిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లాలోని వెంకటాచలం టోల్‌ప్లాజా వద్ద ఈ నెల 7వ తేదీన తమకు అందిన సమాచారంతో అధికారులు వాహనాలను తనిఖీ చేశారు. ఓ కారులో సీటు కింద దాచిన 7.798 కిలోల విదేశీ బంగారాన్ని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. వారు అందజేసిన సమాచారం మేరకు హైదరాబాద్‌లో మరో డీఆర్ఐ బృందం తనిఖీలు చేపట్టి 2.471 కిలోల బంగారాన్ని స్వాధీనం చేసుకుందని తెలిసింది. బంగారాన్ని తరలిస్తున్న ఇద్దరు క్యారియర్లతో పాటు ఒక రిసీవర్‌ను జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్టు సమాచారం.

చెన్నై అపోలో ఆస్పత్రిలో మంత్రి రోజాకు చికిత్స

సాక్షి, చెన్నై: ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజాకు చెన్నైలోని అపోలో ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. చెన్నైకు వచ్చిన ఆమె శుక్రవారం అనారోగ్యం బారిన పడినట్లు సమాచారం. దీంతో ఆమెను అర్ధరాత్రి థౌజండ్ లైట్స్ గ్రీమ్స్ రోడ్డులోని అపోలో ఆస్పత్రికి తరలించారు. విపరీతమైన కాలు నొప్పి, వాపుతో బాధపడుతున్నట్లు తెలిసింది. ఈ మేరకు డాక్టర్లు వైద్యం అందిస్తున్నారు. కాగా ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగానే ఉందని, ఒకటి రెండు రోజుల్లో డిశ్చార్జ్ అయ్యే అవకాశం ఉందని ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి.

పూర్తి ఆరోగ్యంగా ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి

- యాంజియోగ్రామ్ చేసి గుండెకు స్టెంట్ వేసిన వైద్యులు
- త్వరలోనే డిశ్చార్జ్ చేస్తామని వెల్లడి



కానూరులోని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఎమ్మెల్యే పార్థసారథి

పెనమలూరు: కృష్ణా జిల్లా పెనమలూరు ఎమ్మెల్యే కొలుసు పార్థసారథికి శనివారం గుండె సంబంధిత చికిత్స జరిగింది. ప్రస్తుతం ఆయన పూర్తి ఆరోగ్యంగా ఉన్నారని వైద్యులు తెలిపారు. వివరాలు.. వైద్య పరీక్షల నిమిత్తం ఎమ్మెల్యే పార్థసారథి శనివారం ఉదయం తన కార్యాలయం నుంచి స్వయంగా కారు నడుపుకుంటూ కానూరులోని ఓ ఆస్పత్రికి వెళ్లారు. ఆయనకు వైద్య పరీక్షలు చేసిన డాక్టర్ తాబీష్ సయ్యద్.. యాంజియోగ్రామ్ చేసి గుండెకు స్టెంట్ వేశారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యంగా ఉన్నారని.. త్వరలోనే డిశ్చార్జ్ చేస్తామని వైద్యులు చెప్పారు. ఆస్పత్రిలో కోలుకుంటున్న పార్థసారథిని మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి, కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్, పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ తుమ్మల చంద్రశేఖర్, వైఎస్సార్‌సీపీ విజయవాడ నగర అధ్యక్షుడు బొప్పన భవకుమార్ తదితరులు పరామర్శించారు.

యువకుడి ప్రాణాలు కాపాడిన ఎస్ఐ

- యువకుడి ఆత్మహత్యాయత్నం
- తన కారులో ఆస్పత్రికి తరలించి దగ్గరుండి మరీ చికిత్స



యువకుడికి ప్రథమ చికిత్స చేస్తున్న వైద్యులు

మేదరమెట్ల : ఓ యువకుడు ఉరేసుకుని ఆత్మహత్యకు యత్నించగా.. పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని యువకుడి ప్రాణాలు కాపాడారు. బాపట్ల జిల్లా కొరిశపాడు మండలం మేదరమెట్ల పతుల కాలనీలో శనివారం ఈ ఘటన జరిగింది. యూసఫ్ అనే యువకుడు జాతీయ రహదారి పక్కన మేదరమెట్ల వై.జంక్షన్ వద్ద ఉన్న పొలాల్లో చెట్టుకు తాడుతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు యత్నించాడు. అటుగా వెళ్లే వారు చూసి మేదరమెట్ల పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటిన అక్కడికి చేరుకున్న స్థానిక ఎస్ఐ నాగ శివారెడ్డి.. కొన ఊపిరితో ఉన్న యువకుడిని తన వాహనంలో ఎక్కించుకుని స్థానిక ప్రైవేటు వైద్యశాలకు తరలించి దగ్గరుండి ప్రథమ చికిత్స చేయించారు. కాస్త ఆలస్యమైతే ప్రాణం పోయేదని, సకాలంలో ఆస్పత్రికి తీసుకురావడంతో ప్రాణాపాయం తప్పిందని వైద్యులు తెలిపారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం 108లో ఒంగోలు వైద్యశాలకు తరలించారు. కాగా, యువకుడి ఆత్మహత్యాయత్నానికి గల కారణాలు తెలియరాలేదు. ఏడాది కిందట వివాహమైంది. నా చావుకు నేనే బాధ్యుడిని.. అంటూ యువకుడు రాసిన నోట్ అతని జేబులో దొరికింది. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ చెప్పారు.

యూనిఫామ్.. మరింత ఆకర్షణీయంగా

జగనన్న విద్యా కానుకలో ఒక్కో విద్యార్థికి మూడు జతల చొప్పున అందజేత

- పిల్లల యూనిఫామ్ కుట్టించి కొలతలు అంచనా వేసిన అధికారులు
- గత ఏడాది కంటే 23 శాతానికి పైగా క్లాత్ పెంపు
- చెక్స్ ఉన్న ముదురు నీలం, లావెండర్ రంగుల్లో దుస్తులు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని సర్కారు బడి పిల్లలు అన్ని అంశాల్లోను కార్పొరేట్ స్కూళ్ల విద్యార్థులతో సమానంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలుచేస్తోంది. ఇందులో భాగంగా.. బడికి వచ్చే పిల్లలకు నాణ్యమైన స్కూలు బ్యాగు, సాక్సులు, బూట్లు, బెల్టుతో పాటు ఆకట్టుకునే యూనిఫామ్‌ను సైతం అందిస్తోంది. గతేడాదితో పోలిస్తే ఈ 2023–24 విద్యా సంవత్సరానికి మరింత మెరుగైన, ఆకర్షణీయమైన రంగుల్లో యూనిఫామ్ ఇవ్వనుంది. ఒక్కో విద్యార్థికి మూడు జతల చొప్పున 39,95,992 మంది విద్యార్థులకు యూనిఫామ్ క్లాత్‌ను జగనన్న విద్యా కానుకలో భాగంగా ప్రభుత్వం అందిస్తోంది. గతంలో ఇచ్చిన క్లాత్ సరిపోలేదని పలుచోట్ల నుంచి ఫిర్యాదులు అందడంతో ఈసారి యూనిఫామ్ కొలతలను పెంచారు. బాలికలకు ముదురు లావెండర్ రంగులో గౌను, లావెండర్ రంగులో చెక్స్‌తో టాప్.. బాలురకు ముదురు నీలంపై నల్ల రంగు చెక్స్ చొక్కా, డార్క్ మిడ్‌నైట్ బ్లూ రంగులో ప్యాంటు/నిక్కర్ ఉండనున్నాయి. అలాగే..

- చొక్కా–నిక్కర్, గౌను, ప్యాంటు, చుడిదార్.. ఇలా బాలురు, బాలికలకు రెండు రంగుల్లో యూనిఫామ్ ఇస్తున్నప్పటికీ తరగతులను బట్టి డిజైన్‌ను ఎంపికచేశారు.
- ఒకటి నుంచి 7వ తరగతి వరకు బాలురకు హాఫ్ చేతుల చొక్కా, నిక్కర్.. 8 నుంచి 10వ తరగతి వరకు హాఫ్ చేతుల చొక్కా ఫుల్ ప్యాంట్ ధరించాలి.
- బాలికల విషయంలో.. ఒకటి, రెండు తరగతులకు హాఫ్ హ్యాండ్స్ చొక్కా, గౌను.. 3, 4, 5 తరగతులకు హాఫ్ హ్యాండ్స్ చొక్కా, స్కర్టు.. ఆరు నుంచి 10వ తరగతి బాలికలు చున్నీతో చుడిదార్ యూనిఫామ్‌గా నిర్ణయించారు.
- ఆయా తరగతులను అనుసరించి ఒకటి నుంచి 10వ తరగతి వరకు ఒక్కో విద్యార్థికి 1.25 మీటర్ల నుంచి 3.30 మీటర్ల ప్యాంట్ క్లాత్.. 1.80 మీ. నుంచి 3.30 మీ. చొక్కా క్లాత్ అందిస్తున్నారు.
- బాలికలకు 3.60 మీ. నుంచి 3.80 మీ. గౌను/చుడిదార్ బాటమ్.. 2.10 మీ. నుంచి 4.20 మీ. చొక్కా/చుడిదార్ టాప్ క్లాత్ ఇస్తున్నారు.
- గత ఏడాది పంపిణీ చేసిన యూనిఫామ్ క్లాత్ సరిపోలేదని విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ఫిర్యాదులు రావడంతో ఈసారి విద్యార్థులందరికీ ఇచ్చే క్లాత్‌ను 23–60 శాతం అదనంగా అందిస్తున్నారు.

యూనిఫామ్ కుట్టించి.. పరిశీలించి..

ఒకటో తరగతి నుంచి 10వ తరగతి బాల బాలికలకు వేర్వేరు కొలతల్లో క్లాత్ ఇస్తున్నారు. ఇచ్చిన క్లాత్‌లో మూడు జతలు వస్తాయా.. రావా? అని ఒకటికి రెండుసార్లు అధికారులు పరిశీలించారు. ఒకటి నుంచి 10వ తరగతి వరకు బాలబాలికలను ఎంపిక చేసి, వారి కొలతలను తీసుకున్నారు. తరగతుల వారీగా ఇచ్చిన క్లాత్‌తో మూడు జతల యూనిఫారాలు రావడంతో సంతృప్తి చెందిన అనంతరం క్లాత్‌ను విద్యా కానుక కిట్‌లో అందిస్తున్నారు.

తరగతి వారీగా బాలబాలికలకు క్లాత్ కొలతలు (మీటర్లలో)




బాలురు

తరగతి	సూటింగ్	షర్టింగ్
1	1.25	1.80
2	1.25	1.80
3	1.40	2.10
4	1.40	2.10
5	1.70	2.60
6	1.70	2.60
7	2.00	3.00
8	3.05	3.10
9	3.10	3.20
10	3.30	3.30

బాలికలు

తరగతి	గౌను/బాటమ్	చొక్కా/టాప్
1	3.60	2.10
2	3.60	2.10
3	3.60	2.10
4	3.60	2.10
5	3.75	2.70

తరగతి	టాప్	బాటమ్	చున్నీ
6	3.30	3.00	5.25
7	3.60	3.45	5.25
8	3.60	3.60	6.00
9	3.81	3.60	6.00
10	4.20	3.81	6.00



కళ్లు తెరిచి చూడండి

- వైఎస్సార్ కంటి వెలుగుపై ఈనాడు అవాస్తవాలు
- మూడో విడతలో 36,19,503 అవ్వాతాతలకు కంటి పరీక్షలు పూర్తి
- ఈ నెలలోనే ఇప్పటివరకు 5,586 కంటి అద్దాలు పంపిణీ, 1,11,160 మందికి కంటి శస్త్ర చికిత్సలు
- ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ కమిషనర్ ఎస్.వెంకటేశ్వర్

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో డాక్టర్ వైఎస్సార్ కంటి వెలుగు 'అవ్వా తాత' మూడో విడత కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు 36,19,503 మంది అవ్వాతాతలకు కంటి పరీక్షలు చేసి, అవసరమైన వారికి అద్దాలు పంపిణీ చేశామని ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ కమిషనర్ ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. 'కళ్ళజోళ్ళు ఇవ్వలేరా' అంటూ శనివారం ఈనాడు రాసిన కథనం అవాస్తవమని ఆయన స్పష్టంచేశారు. మూడో విడతలో ఇప్పటివరకు 1,11,160 మందికి కంటి శస్త్ర చికిత్సలు చేశామని చెప్పారు. మిగిలిన 20,68,921 అవ్వాతాతలందరికీ గ్రామాలవారీగా, సచివాలయం యూనిట్‌గా తీసుకుని కంటి పరీక్షలు చేస్తున్నట్లు తెలిపారు. అవసరమైన వారికి కంటి అద్దాలు ఉచితంగా అందజేయటానికి ఉమ్మడి కర్నూలు, చిత్తూరు, అనంతపురం, వైఎస్సార్ జిల్లాలకు ఆకృతి ఏజెన్సీ, ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు గోదావరి జిల్లాలకు లోఫ్టీ ఏజెన్సీ, ఉమ్మడి పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలకు స్వయిర్లైట్ ఏజెన్సీలను ఎంపిక చేశామన్నారు. ఇప్పటివరకు ఆకృతి ఏజెన్సీ 5,02,915 కంటి అద్దాలు, లోఫ్టీ ఏజెన్సీ 1,66,981 కంటి అద్దాలు సరఫరా చేశాయని తెలిపారు. ఈ నెలలోనే ఇప్పటివరకు 5,586 కంటి అద్దాలు ఇచ్చామన్నారు. కళ్లద్దాల కొనుగోలుకు ప్రభుత్వం ఇప్పటివరకు రూ.12.5 కోట్లు వెచ్చించిందని వివరించారు. ఆకృతి ఏజెన్సీ వద్దనున్న కంటి అద్దాలన్నీ సెప్టెంబర్ నెలాఖరులోగా, లోఫ్టీ, స్వయిర్లైట్ ఏజెన్సీల వద్దనున్న కళ్లద్దాలు ఆగస్టు నెలాఖరులోగా సరఫరా చేయటానికి అంగీకరించారని తెలిపారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ ద్వారా 55 ప్రభుత్వ, 81 ఎన్జీవో, 129 ఆరోగ్య శ్రీ ప్రైవేట్ కంటి ఆసుపత్రులలో మరో 80 వేల మంది అవ్వా తాతలకు కంటి ఆపరేషన్లు చేయనున్నట్లు వివరించారు.

రైలు బోగీలో మంటలు

- రైల్వే, ఫైర్ సిబ్బంది అప్రమత్తతతో తప్పిన పెను ప్రమాదం
- బోగీలోని డీజిల్ డ్రమ్ములను బయటకు లాగేసిన సిబ్బంది
- ఊపిరి పీల్చుకున్న అధికారులు



రైలు బోగీలోని మంటలు ఆర్పుతున్న సిబ్బంది

ఏలూరు టూ టౌన్/ఏలూరు టౌన్: ఏలూరు పెద్ద రైల్వేస్టేషన్‌లో శనివారం రాత్రి రైల్వే ట్రాక్ మెషిన్ సిబ్బంది ప్రయాణించే రైలు బోగీ అగ్ని ప్రమాదానికి గురైంది. దీనిని రైల్వే లైన్ మరమ్మతుల కోసం ప్రత్యేకంగా ఉపయోగిస్తారు. ఎటువంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అధికారులు, సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. రైల్వే అధికారులు, అగ్నిమాపక అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ట్రాక్ మరమ్మతుల కోసం వినియోగించే ఈ బోగీని ఏలూరు రైల్వేస్టేషన్ ట్రాక్ నంబర్ 7లో చివర లూప్‌లైన్‌లో నిలిపి ఉంచారు. రాత్రి 7.30–8 గంటల మధ్య ఈ బోగీకి మంటలు అంటుకుని ఎగసిపడ్డాయి. అప్రమత్తమైన రైల్వే అధికారులు ఏలూరు ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. అసిస్టెంట్ ఫైర్ ఆఫీసర్ రామకృష్ణ ఆధ్వర్యంలో రెండు ఫైర్ ఇంజిన్లు అక్కడకు చేరుకుని అదుపు చేశాయి. బోగీలో నిల్వ ఉంచిన 10 వరకు ఆయిల్ డ్రమ్ములను బయటకు లాగి వేశారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. వీటికి నిప్పు అంటుకుని ఉంటే అదుపు చేయడం కష్టమయ్యేది. ఆ బోగీలో విలువైన బ్యాటరీలు, ఎలక్ట్రికల్ వైర్లు, ట్రాక్ మరమ్మతులకు వినియోగించే సామగ్రి, కూలర్ వంటివి బయటికి తీసుకొచ్చారు.

షార్ట్ సర్క్యూట్ వల్లే ప్రమాదం

రైల్వే ఇంజనీరింగ్ విభాగానికి చెందిన క్యాంపింగ్ కోచ్ ఫర్ ట్రాక్ మెషిన్ సిబ్బంది ప్రయాణించే ప్రత్యేక రైలు బోగీలో షార్ట్ సర్క్యూట్ కారణంగానే ప్రమాదం జరిగిందని ఏలూరు అసిస్టెంట్ ఫైర్ ఆఫీసర్ రామకృష్ణ చెప్పారు. శనివారం విపరీతమైన వేడి ఉండటం వల్ల అందులోని వైర్లు షార్ట్ సర్క్యూట్ అయి అగ్ని ప్రమాదం జరిగిందని మీడియాకు చెప్పారు. ఈ రైలు బోగీలో రైల్వే సిబ్బందితో పాటు డీజిల్ ట్యాంకులు, యంత్ర పరికరాలు ఉంటాయన్నారు. పక్క బోగీలోనే భారీగా డీజిల్ నిల్వలు ఉన్నాయన్నారు. మంటలు వ్యాప్తి చెందక ముందే అదుపు చేశామని చెప్పారు. బోగీలోని 15 మంది సిబ్బందికి ఎలాంటి ఇబ్బంది కలగలేదని వివరించారు. ఆస్తి నష్టం అంచనా వేయాల్సి ఉందన్నారు.

అరుదైన దేవాంగ పిల్లి ప్రత్యక్షం



అన్నమయ్య జిల్లా గాదెల కొత్తపల్లికి చెందిన రైతు కె.రమణారెడ్డి పొలంలో అరుదైన జాతికి చెందిన దేవాంగ పిల్లి, దాని రెండు పిల్లలను పట్టుకున్నారు. అటవీశాఖ రేంజ్ అధికారి వేణుకు సమాచారం ఇవ్వడంతో ఆయన వాటిని స్వాధీనం చేసుకుని అడవిలో వదిలిపెట్టారు. అంతరించిపోతున్న జాతుల్లో దేవాంగ పిల్లి కూడా ఒకటని పేర్కొన్నారు.

-ఓబులవారిపల్లె

పేదల కోసమే తాను పుట్టినట్టుగా చంద్రబాబు గారడీలు

- ఎన్నికలు సమీపిస్తుండటంతో సరికొత్త నాటకాలు
- బహుజన పరిరక్షణ సమితి నేతల ఎద్దేవా



తాడికొండ : చంద్రబాబు ప్రయోజనాల కోసం పాకులాడుతున్న ఎల్లో మీడియాను ప్రజలు పట్టించుకునే పరిస్థితి లేదని బహుజన పరిరక్షణ సమితి నేతలు అన్నారు. తుళ్లూరు మండలం తాళ్లాయపాలెం సీడ్ యాక్సెస్ రోడ్డు జంక్షన్‌లో మూడు రాజధానులకు మద్దతుగా బహుజన పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం నాటికి 986వ రోజుకు చేరాయి. దీక్షల్లో పలువురు పాల్గొని ప్రసంగిస్తూ.. రాష్ట్ర ప్రజల భవిష్యత్‌ను గాలికొదిలేసిన చంద్రబాబు.. కేవలం అమరావతిలో పెట్టిన పెట్టుబడులను రెట్టింపు చేసుకుని తన సామాజికవర్గానికి పెద్దపీట వేసేందుకు వేసిన ఎత్తుగడలు బెడిసికొట్టడంతో రూటు మార్చుకుని బహుజనులకు గాలం వేసేందుకు యాత్రలు చేస్తున్నారని మండిపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు పేదవాడికి జానెడు జాగా ఇవ్వని చంద్రబాబు.. ఎన్నికలు సమీపిస్తుండటంతో తాను పేదల కోసమే పుట్టినట్టుగా గారడీలు చేస్తూ సరికొత్త నాటకాలాడుతున్నారని ఎద్దేవా చేశారు. పైగా ఆ విధంగా ఎల్లో మీడియాలో రాయించుకోవడం సిగ్గుచేటన్నారు. మీడియాను స్వలాభాలకు వాడుకుంటూ చిట్‌ఫండ్ సంస్థల పేరుతో మోసాలకు పాల్పడుతున్న పత్రికాధిపతులను అరెస్ట్ చేసి జైల్లో పెట్టాలని డిమాండ్ చేశారు. నిత్యం తమ అభ్యున్నతి కోసం పరితపిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి తమతో పాటు రాష్ట్ర ప్రజలంతా అండగా ఉంటారని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బహుజన పరిరక్షణ సమితి నాయకులు మాదిగాని గురునాథం, నూతక్కి జోషి, పులి దాసు, కారుమూరి పుష్పరాజ్, బేతపూడి సాంబయ్య, ఈపూరి ఆదాం తదితరులు పాల్గొన్నారు.

అవగాహనరాహిత్యంతోనే ఆ కథనం

- మొత్తం ఈ–ఆటోలు 516లో తొలిరోజే 349 గమ్యానికి చేరాయి
- 'సీఎం జెండా ఊపినా కదలని ఈ–ఆటోలు' అంటూ ఈనాడు తప్పుడు కథనం
- ప్రభుత్వం మీద అక్కసుతో రాసిన కథనమది
- మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్, డైరెక్టర్ వెల్లడి

సాక్షి, అమరావతి: క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా ఇటీవలే ప్రారంభించిన ఈ–ఆటోల కార్యక్రమంపై 'సీఎం జెండా ఊపినా కదలని ఈ–ఆటోలు' అంటూ శనివారం ఈనాడు ప్రచురించిన కథనం పూర్తిగా దురుద్దేశపూరితమని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్, డైరెక్టర్ కోటేశ్వరరావు తెలిపారు. ఇది కనీస అవగాహన, విషయ పరిజ్ఞానం లేకుండా, ప్రభుత్వం మీద అక్కసుతో రాసిన కథనమని ఆయన స్పష్టంచేశారు. ఈనెల 8వ తేదీన సీఎం క్లీన్ ఆంధ్రప్రదేశ్ (సీఎల్ఏపీ) అమలులో భాగంగా పర్యావరణ హిత 516 ఈ–ఆటోలను సీఎం జగన్ తాడేపల్లిలోని తమ క్యాంపు కార్యాలయం నుంచి జెండా ఊపి ప్రారంభించారని, ఆ తర్వాత 349 ఆటోలను శుక్రవారం సాయంత్రం నాటికే ఆయా ప్రాంతాలకు తరలించామని ఆయన వివరించారు. విద్యుత్ ఆధారిత బ్యాటరీతో నడిచే ఆటోలు కావడంవల్ల మిగిలిన ఆటోలను కూడా పూర్తిస్థాయిలో ఛార్జిచేసి, వాటిని ప్రత్యేక వాహనాల ద్వారా తరలించేందుకు మున్సిపల్ శాఖ అన్ని ఏర్పాట్లుచేసిందన్నారు. ఇక మిగిలిన ఈ – ఆటోల తరలింపు కార్యక్రమం శనివారం ప్రారంభమైందన్నారు. సాంకేతిక కారణాలు అంటూ లేని దాన్ని ఆపాదించి ఇలాంటి వార్త రాయడం ప్రజలను పూర్తిగా తప్పుదోవ పట్టించడమేనంటూ, ఈనాడు కథనాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.


గత 20 ఏళ్లుగా చీనీకి 'గిట్టుబాటు' లేదు

టీడీపీ నేత నారా లోకేశ్

అట్లూరు: గత 20 ఏళ్లుగా చీనీకాయలకు గిట్టుబాటు ధర లేదని.. అధికారంలోకి వచ్చిన వెంటనే గిట్టుబాటు ధరతో పాటు కోల్డ్‌స్టోరేజ్ ఏర్పాటు చేస్తామని టీడీపీ నేత నారా లోకేశ్ చెప్పారు. యువగళం పాదయాత్రలో భాగంగా శనివారం ఉదయం 10 గంటలకు వైఎస్సార్ జిల్లా సిద్దవటం నుంచి అట్లూరు మండలానికి లోకేశ్ చేరుకున్నారు. అక్కడ విడిది అనంతరం 4.30 గంటలకు పాదయాత్ర చేస్తూ రెడ్డిపల్లె గ్రామానికి చేరుకున్నారు. అక్కడి చీనీ తోటల్లో రైతులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అట్లూరు మండలంలోని చీనీ రైతుల కోసం జ్యూస్ ఫ్యాక్టరీతో పాటు కోల్డ్‌స్టోరేజ్ ఏర్పాటు చేయాల్సిన అవసరముందన్నారు. డ్రిప్ పరికరాలు అందక రైతులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. తాము అధికారంలోకి వస్తే రైతులందరికీ 90 శాతం సబ్సిడీతో డ్రిప్ పరికరాలు అందజేస్తామని చెప్పా రు. మిషన్ రాయలసీమలో భాగంగా హార్టికల్చర్ రైతులను ఆదుకుంటామన్నారు. సిద్దవటం, అట్లూరు మండలాల మధ్యలో కడప–బద్వేలు ప్రధాన రహదారిపై ఉన్న అటవీ చెక్‌పోస్టును ఎత్తి వేస్తామన్నారు.

దక్షిణ మధ్య రైల్వే
మమ్మల్ని అనుసరించండి @SCRailwayIndia
ద.మ.రైల్వే టెండరు ప్రకటనలు వివరాలు మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.inలో చూడవచ్చును
ఓపెన్ ఇ-టెండరు నోటీస్ నం. Dy.CE/GS/SC/20/2023/OT. తేది :09-06-2023
భారత రాష్ట్రపతి తరఫున దిగువ తెలిపిన పనుల కోసం దిగువ సంతకందారు 05-07-2023న 14.00 గం. వరకు ఇ-టెండర్ కోరుతున్నారు.
క్ర.సం.: 01, ఇ-టెండర్ నం. 20_GS_SC_23_OT పని పేరు: అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్-బేగంపేట: సివిల్ మరియు ఎలక్ట్రికల్ కాంపొనెంట్స్‌తో కాంపోజిట్ టెండర్ - (A). SW-I: ర్యాంప్, లిఫ్టులు (PF1-1 నం. & PF2-1 నం.) & ఎస్కలేటర్స్ (PF-1 నం.& PF2-1 నం.) తో 12 మీటర్ల వెడల్పు FOB ఏర్పాటు. SW-II: ప్రస్తుతమున్న స్టేషన్ బిల్డింగ్ ఫ్యాకేడ్ అభివృద్ధి పనులు, టాయిలెట్ బ్లాక్, పోర్టికో/పోర్చ్, సర్క్యులేటింగ్ ఏరియా, COP, GLR కన్‌స్ట్రక్షన్ & ల్యాండ్‌స్కేపింగ్ మొ॥ వాటికి అభివృద్ధి పనులు/ మార్పులతో స్టేషన్ స్థాయి పెంపుదల. SW-III: సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ఏర్పాటు (50 KLD సామర్థ్యం) (B). SW-IV: FOB, స్టేషన్ బిల్డింగ్, ఫ్యాకేడ్, ప్లాట్‌ఫామ్ సర్ఫేస్‌కు విద్యుత్ సదుపాయాల ఏర్పాటు & పంపింగ్ ఏర్పాట్లు మొ॥ (మొత్తం సివిల్ పోర్షన్ (A) = 193435799.50, మొత్తం ఎలక్ట్రికల్ పోర్షన్ (B) = 13091584.31). సుమారు టెండర్ విలువ: రూ.20,65,27,384/-, బయానా: రూ.11,82,600/-, పూర్తిచేయు కాలము: 10 నెలలు. నిర్వహణ కాలము: 36 నెలలు.
1. టెండరుదారులు ఇ-టెండరింగ్ ద్వారా మాత్రమే పాల్గొనవలెను మరియు మాన్యువల్ ఆఫర్లు పరిశీలించబడవు.
2. కాగోరు టెండరుదార్లందరూ బయానాను ఆన్‌లైన్ పేమెంట్స్ ద్వారా మాత్రమే చెల్లించాలని కోరడమైనది.
3. ఎట్టి కారణము తెలియజేయకుండా టెండర్‌ను రద్దు చేయుటకు రైల్వేకు హక్కు కలదు.
4. కాగోరు టెండరుదార్లందరూ GSTIN గుర్తింపు నంబర్లను పొంది తమ ఆఫర్‌తో సహా దాఖలు చేయాలని సూచించడమైనది.
మా వెబ్‌సైట్ "www.ireps.gov.in" దర్శించండి.
A0876 డిప్యూటీ చీఫ్ ఇంజనీర్, గతిశక్తి, సికింద్రాబాద్
తదుపరి టెండరు నిబంధనలు / వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం దర్శించండి వెబ్‌సైట్
www.ireps.gov.in
http://www.scr.indianrailways.gov.in

తమ్ముళ్లు ఏరి?



- 21 లక్షలకు పడిపోయిన టీడీపీ సభ్యత్వం
- ఐ-టీడీపీ సమావేశంలో స్వయంగా చెప్పిన చంద్రబాబు
- పసుపు సైన్యం 70 లక్షలని గతంలో ప్రకటనలు
- నాలుగేళ్ల నుంచి పడిపోయిన సభ్యత్వం
- తాజా సంఖ్య పైనా పార్టీ నేతల్లోనే అనుమానాలు
- సభ్యత్వాలు పెంచడానికి నానా పాట్లు పడ్డ నాయకత్వం
- నేతలను రేటింగ్‌లతో మభ్యపెట్టారు
- టికెట్లు ఇవ్వబోమని భయపెట్టారు
- అయినా చేతులెత్తేసిన ఇన్‌ఛార్జిలు, నేతలు

సాక్షి, అమరావతి: తెలుగుదేశం పార్టీ గ్రాఫ్ రోజురోజుకి పెరుగుతోందని, పసుపు సైన్యం 70 లక్షలంటూ చంద్రబాబు, ఆ పార్టీ నేతలు కొట్టుకుంటున్న డప్పంతా ఉత్తిదే అని తేలిపోయింది. టీడీపీ గ్రాఫ్ పెరగకపోగా పాతాళంలోకి పడిపోతోందని తేటతెల్లమైంది. ఇందుకు ఆ పార్టీ సభ్యత్వ నమోదే తిరుగులేని రుజువు. పార్టీ సభ్యత్వం 21 లక్షలకు చేరుకుందని స్వయంగా చంద్రబాబే శుక్రవారం జరిగిన ఐ–టీడీపీ సదస్సులో ప్రకటించారు. దీన్నే గొప్పగా చిత్రీకరించే ప్రయత్నం చేశారు. కానీ గతంతో పోల్చుకుంటే సభ్యత్వం 70 శాతానికిపైగా పడిపోయింది. అందుకే ఎక్కడా ఈ మధ్య సభ్యత్వ నమోదు ఊసే వినపడడంలేదు. ఐ–టీడీపీ సదస్సులో చంద్రబాబు నోరు జారి అసలు సభ్యత్వాన్ని బయట పెట్టేశారు. దేశంలోనే ఏ ప్రాంతీయ పార్టీకి లేనంత పసుపు సైన్యం తెలుగుదేశం పార్టీకి ఉందని గతంలో చంద్రబాబు పదే పదే చెప్పుకునేవారు. అమెరికా సైన్యాన్ని మించి టీడీపీ సభ్యులు ఉన్నారని ఆయన తనయుడు లోకేశ్ గొప్పగా ప్రకటించుకున్నారు. ఇటీవల లోకేశ్ పాదయాత్రలో కూడా 70 లక్షల సైన్యం గురించి ప్రస్తావించారు. ఇప్పుడు అసలు సంఖ్యని చంద్రబాబే చెప్పడంతో ఇన్నాళ్లూ చెబుతున్నవన్నీ కాకమ్మ కబుర్లేనని తేలిపోయింది.

ఎన్టీఆర్ శతజయంతి పేరు చెప్పినా పెరగలేదు

ఎన్టీఆర్ శతజయంతి సందర్భంగా ఈ ఏడాది సభ్యత్వాలు 70 లక్షలకు మించాలని ప్రయత్నించారు. టీడీపీ కార్యకర్తలు, నాయకులు, వారి బంధువులు, మేధావులు, విద్యావంతులు, ఎన్నారైలు, వివిధ వర్గాల ప్రజలతో సభ్యత్వం చేయించాలని చంద్రబాబు క్యాడర్‌కు నిర్దేశించారు. నియోజకవర్గాలకు రేటింగ్ ఇస్తామని ఇన్‌ఛార్జిలను మభ్యపెట్టారు. చివరికి సభ్యత్వ నమోదులో వెనుకబడిన వారికి సీట్లు ఇవ్వబోమని భయపెట్టారు. అయినా ఉపయోగంలేకపోయింది.

2019 నుంచి పెరగని సభ్యత్వాలు

2019లో టీడీపీ అధికారాన్ని కోల్పోయిన నాటి నుంచే ఆ పార్టీ సభ్యత్వం రాకెట్ వేగంతో పడిపోయింది. ప్రతి ఏడాది మహానాడుకు ముందు గ్రామస్థాయి నుంచి భారీగా సభ్యత్వ నమోదు చేసేవారు. నియోజకవర్గాలు, జిల్లాల వారీగా సభ్యుల సంఖ్యను ప్రకటించేవారు. చివరగా మహానాడులో చంద్రబాబు సభ్యత్వ వివరాలను ఘనంగా వెల్లడించేవారు. కానీ అధికారం పోయినప్పటి నుంచి నాలుగేళ్లుగా సభ్యత్వాలు పాతాళానికి దిగజారిపోయాయి. దీంతో మహానాడులో సభ్యత్వాల టాపిక్‌నే లేపేశారు. రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలు గెలుచుకోవడంతో టీడీపీ బలం పెరిగిపోయిందనే భ్రమలో ఈ సంవత్సరం మహానాడుకు ముందు సభ్యత్వ నమోదు ప్రారంభించారు. గతంలోలా ఉవ్వెత్తున సంఖ్య పెరిగిపోతుందని భావించారు. కానీ అది 21 లక్షలు కూడా దాటలేదు. ఈ సంఖ్యపైనా పార్టీ నేతల్లోనే అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వాస్తవంగా రాష్ట్రంలో సభ్యత్వాలు 15 లక్షలు కూడా ఉండవని టీడీపీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. మిగతావి ఐ–టీడీపీ, సీబీఎన్ ఆర్మీ వంటి టీడీపీ సోషల్ మీడియా విభాగాలు, ఎన్నారైల ద్వారా ఆన్‌లైన్‌లో వచ్చినట్లు చెబుతున్నారు.

కొన్ని నియోజకవర్గాల్లో నేతలు, పార్టీ ఇన్‌చార్జిలు ఎంత కష్టపడినా వందల సంఖ్యలోనే సభ్యత్వం జరిగింది.

కుప్పం, మంగళగిరిలోనూ అంతే

చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం, లోకేశ్ ఇన్‌చార్జిగా ఉన్న మంగళగిరి నియోజకవర్గాల్లోనూ టీడీపీ సభ్యత్వం అంతంతమాత్రమేనని టీడీపీ నేతలే చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే సభ్యత్వ నమోదును మధ్యలోనే నిలిపివేశారు. చంద్రబాబుపై నమ్మకం లేకపోవడం, మళ్లీ పార్టీ అధికారంలోకి వస్తుందనే ఆశలు లేకపోవడమే ఇందుకు కారణంగా చెబుతున్నారు. సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పార్టీలు, కులాలు, మతాలు చూడకుండా గడప గడపకు అందుతుండటం కూడా టీడీపీ సభ్యత్వ నమోదుపై తీవ్ర ప్రభావం చూపిందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు.

'పోలవరం' వద్ద మాజీ మంత్రి ఉమా హడావుడి

- అనుమతుల్లేకుండానే ప్రాజెక్టును పరిశీలిస్తానంటూ పట్టు
- ఏలూరు నుంచి ప్రాజెక్టు వద్దకు బయలుదేరిన టీడీపీ నేతలు
- అడ్డుకుని.. పోలీస్‌స్టేషన్‌కు తరలించిన పోలీసులు



పోలీసులతో వాగ్వాదానికి దిగిన ఉమా

పోలవరం రూరల్/ గోపాలపురం/ బుట్టాయగూడెం : ముందస్తు సమాచారం ఇవ్వకుండా పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు పరిశీలిస్తామంటూ టీడీపీ మాజీ మంత్రి దేవినేని ఉమ, టీడీపీ నేత బొరగం శ్రీనివాసరావులు పోలవరం ఏటిగట్టు సెంటర్‌కు చేరుకోగానే పోలీసులు అడ్డుకున్నారు. శనివారం ఉదయం 10 గంటల సమయంలో రహస్యంగా మాజీ మంత్రి ఏజెన్సీ గ్రామాల్లోని రోడ్డు మార్గం మీదుగా మోటార్ సైకిల్‌పై స్థానిక ఏటిగట్టు సెంటర్‌కు చేరారు. దీంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు, టీడీపీ నేతలకు మధ్య కొంతసేపు వాగ్వాదం జరిగింది. టీడీపీ హయాంలో పనులు జరిగాయని, ఇప్పుడు ఎంతవరకు జరిగాయో చూస్తామంటూ వాదించారు. ఈ క్రమంలో డీఎస్పీ కె.శ్రీనివాసులు, సీఐ కె.విజయబాబులు వారిద్దరినీ పోలీస్ వాహనంలో ఎక్కించి బుట్టాయగూడెం స్టేషన్‌కు తరలించారు. కన్నాపురం అడ్డరోడ్డు వద్ద టీడీపీ మాజీ మంత్రి కేఎస్ జవహర్‌ను కూడా అడ్డుకుని అక్కడ నుంచే పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. ఇదిలా ఉండగా, పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, మాజీ ఎమ్మెల్యేలు గన్ని వీరాంజనేయులు, బడేటి చంటి, ముప్పిడి వెంకటేశ్వరరావు, గోపాలపురం నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి మద్దిపాటి వెంకటరాజులు పోలవరం ప్రాజెక్టు వద్దకు ఏలూరు నుంచి బయలు దేరారు. గోపాలపురం మండలం కొవ్వూరుపాడు వద్దకు చేరుకోగానే పోలీసులు వారిని అడ్డుకుని, గోపాలపురం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం పలువురు టీడీపీ నేతలు పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకుని హడావుడి చేశారు. తర్వాత పోలీసులు టీడీపీ నేతలను విడుదల చేశారు. అనంతరం ఉమ మీడియాతో మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు అన్యాయం జరుగుతోందన్నారు.

SAINIK SCHOOL KORUKONDA
An Autonomous Body under Ministry of Defence, Government of India
Dist. Vizianagaram (A.P) Pin : 535214
Phone : 08922-246150, Fax : 08922-246150
Website : www.sainikschoolkorukonda.org
RECRUITMENT OF CONTRACTUAL STAFF FOR A PERIOD OF ONE YEAR
Applications are invited from eligible candidates details given below :-
(i) Counselor (Contractual)
(ii) Nursing Sister (Female) (Contractual)
(iii) PTI - Cum Matron (Female) (Contractual)
Applications with all testimonials and experience certificates along with DD for Rs.300/- (Bank Code No.2791) (Non-refundable) drawn in favour of "Principal, Sainik School Korukonda" payable at SBI, Sainik School Korukonda branch must reach the school as on 01 July 2023.
For details of the advertisement please log on to our school website.
Principal,
Sainik School Korukonda

క్లుప్తంగా...

మణిపూర్‌లో శాంతి స్థాపనకు కేంద్రం కమిటీ

న్యూఢిల్లీ: మణిపూర్‌లో జాతుల మధ్య వైరాన్ని రూపుమాపి శాంతిని స్థాపించేందుకు, వివిధ వర్గాల మధ్య చర్చలు జరిపేందుకు కేంద్రం శాంతి కమిటీని ఏర్పాటు చేసింది. గవర్నర్ సారథ్యంలోని ఈ కమిటీలో ముఖ్యమంత్రి, కొందరు మంత్రులు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలతోపాటు పౌరసంఘాలకు ప్రాతినిథ్యం ఉంటుందని శనివారం హోం శాఖ తెలిపింది. ఇటీవల మణిపూర్‌లో పర్యటన సమయంలో హోం మంత్రి అమిత్ షా శాంతి కమిటీని ఏర్పాటు చేస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. మణిపూర్‌లో నెల రోజులుగా జరుగుతున్న ఘర్షణల్లో ఇప్పటి వరకు 100 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా, మరో 300 మంది గాయపడ్డారు.

గుజరాత్‌కు 'బిపర్‌జోయ్' ముప్పు లేనట్లే: ఐఎండీ

అహ్మదాబాద్: గుజరాత్‌కు 'బిపర్‌జోయ్' తుపాను ముప్పుతప్పినట్లేనని భారత వాతావరణ శాఖ(ఐఎండీ) అంచనా వేసింది. ఈ తుపాను మరో 12 గంటల్లో అత్యంత భీకర తుపానుగా మారే ప్రమాదముందని తెలిపింది. ప్రస్తుతం ఇది గుజరాత్‌లోని పోర్‌బందర్‌కు 600 కిలోమీటర్ల దూరంలో అరేబియా సముద్రంలో కేంద్రీకృతమై ఉందని తెలిపింది. రానున్న 24 గంటల్లో ఈశాన్య దిశగాను, ఆ తర్వాత మూడు రోజుల్లో ఉత్తర–వాయువ్య దిశగా కదిలే అవకాశం ఉందని వివరించింది. దీంతో, వచ్చే అయిదు రోజుల్లో గుజరాత్‌కు తుపాను ముప్పు తప్పినట్లేనని వెల్లడించింది. దీని ప్రభావంతో కచ్–సౌరాష్ట్ర ప్రాంతంలో బలమైన గాలులు వీస్తాయని పేర్కొంది.

సరిహద్దుకు ఎటువైపైనా దీటైన జవాబివ్వగలం

ససరాం: దేశ సరిహద్దుకు లోపల, వెలుపలా రక్షణ సన్నద్ధత, సామర్థ్యం విషయంలో భారత్‌కు తిరుగులేదని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ పునరుద్ఘాటించారు. బాలాకోట్‌లో ఉగ్రస్థావరంపై వైమానిక దాడులు, పాక్ ఆక్రమిత కశ్మీర్ భూభాగంపై సర్జికల్ దాడులే భారత సత్తాకు సాక్ష్యాలన్నారు. బిహార్‌లోని రోహ్‌తాస్ జిల్లాలో ఓ ప్రైవేట్ విశ్వవిద్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 'ఉక్రెయిన్‌పై రష్యా దురాక్రమణకు దిగినపుడు భారతీయ విద్యార్థులు చిక్కుకుపోయారని తెల్సి మోదీ వెంటనే రష్యా, ఉక్రెయిన్, అమెరికా అధ్యక్షులతో ఒక్కటే మాట చెప్పారు. అంతే. నాలుగు గంటలపాటు యుద్ధం స్తంభించింది. విద్యార్థులను వెనక్కి తెచ్చేశాం. మోదీ ఘనత చూసి ప్రపంచమే నోరెళ్లబెట్టింది' అని అన్నారు.



బొగొటా: దక్షిణ అమెరికాలోని కొలంబియాలో దట్టమైన అమెజాన్ అడవుల్లో ఒక అద్భుతం జరిగింది. విమాన ప్రమాదంలో చిక్కుకొని అడవుల్లో తప్పిపోయిన నలుగురు చిన్నారులు ఏకంగా 40 రోజుల తర్వాత మృత్యుంజయులుగా బయటపడ్డారు. విమాన ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడడమే ఒక అద్భుతమైతే, క్రూరమృగాలు తిరిగే అడవుల్లో 40 రోజులు ప్రాణాలతో ఉండడం మరో అద్భుతం. దట్టమైన అటవీ ప్రాంతంలో సహాయ కార్యక్రమాల్లో నిమగ్నమై ఉన్న సైనికులు వారిని క్షేమంగా వెనక్కి తీసుకువచ్చి చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. పౌష్టికాహార లోపంతో బాగా బలహీనపడిపోవడంతో పాటుగా ఆ చిన్నారుల శరీరంపై పురుగు పుట్రా చేసిన కాట్లు ఉన్నాయి. ఒకే తల్లి బిడ్డలైన నలుగురు చిన్నారుల్లో 13, 9. 4 ఏళ్లతో పాటుగా ఏడాది వయసున్న బాబు కూడా ఉన్నాడు.

అమెజాన్ అడవుల్లో అద్భుతం

మృత్యుంజయులుగా బయటకి వచ్చిన నలుగురు చిన్నారులు • విజయవంతంగా ఆపరేషన్ హోప్

చరిత్రలో నిలిచిపోతారు : అధ్యక్షుడు పెట్రో

అడవుల్లో కనిపించకుండా పోయిన నలుగురు చిన్నారులు క్షేమంగా వెనక్కి తిరిగి రావడంతో దేశంలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రో మృత్యుంజయులు అన్న మాటకి వీరంతా ఉదాహరణగా నిలుస్తున్నారని అన్నారు. వీరు ప్రాణాలతో ఉండడం చరిత్రలో నిలిచిపోతుందని వ్యాఖ్యానించారు. దేశంలో ఇదొక మేజికల్ డే అని సైనికులు చేసిన కృషిని అభినందించారు.

అసలేం జరిగింది?

అమెజాన్ అటవీ ప్రాంతం పరిధిలో అరారాక్యూరా నుంచి శాన్‌జోస్ డెల్ గ్వావియారే ప్రాంతానికి గత నెల మే 1న ఒక సింగిల్ ఇంజిన్ విమానం బయల్దేరింది. నలుగురు చిన్నారులు, వారి తల్లి, ఒక గైడ్, ఒక పైలెట్‌తో విమానం బయల్దేరింది. విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే సాంకేతిక లోపం తలెత్తి ఇంజిన్ విఫలం కావడంతో దట్టమైన కీకారణ్యంలో కుప్పకూలిపోయింది. విమానం రాడార్ నుంచి అదృశ్యం కావడంతో అధికారులు వారిని కాపాడేందుకు సైన్యాన్ని రంగంలోకి దించారు. ఆపరేషన్ హోప్ పేరుతో సహాయ చర్యలు మొదలు పెట్టారు. విమాన ప్రమాదం జరిగిన రెండు వారాల అనంతరం మే 16న అధికారులు విమాన శకలాలను గుర్తించగలిగారు. అక్కడ పైలెట్, గైడ్, చిన్నారుల తల్లి మృతదేహాలు మాత్రమే లభించడంతో పిల్లలు నలుగురు సజీవంగా ఉన్నారని నిర్ధారణకి వచ్చారు. పిల్లలు క్షేమంగానే ఉన్నారనడానికి సైనికుల గాలింపుల్లో పాలసీసా, సగం తిని పారేసిన పండు, జడకు కట్టుకునే రిబ్బన్ వంటివి దొరకడంతో సహాయ చర్యలు మరింత ముమ్మరం చేశారు. పిల్లల అడుగు జాడలు కూడా చాలా చోట్ల కనిపించాయి. వాటి ఆధారంగా దాదాపుగా 150 మంది సైనికులతో పాటుగా జాగిలాల సాయంతో దట్టమైన అడవుల్లో గాలించారు. అడవుల్లో ఉండే గిరిజన తెగలు వారికి సహకారం అందించారు. మొత్తానికి ప్రమాదం జరిగిన 40 రోజుల తర్వాత అధికారులు ఆ పిల్లల జాడ కనిపెట్టగలిగారు. హెలికాప్టర్‌లో రాజధాని బొగొటాలో ఆస్పత్రికి తరలించి వైద్య చికిత్స అందిస్తున్నారు.

ఎలా మనుగడ సాగించారు?

అభం శుభం తెలియని ఆ చిన్నారులు ఇన్నాళ్లూ పులులు, పాములు ఇతర క్రూరమృగాల మధ్య ఎలా మనుగడ సాగించారో వివరాలు తెలియాల్సి ఉంది.ఆ పిల్లలు హ్యూటోటో అనే స్థానిక తెగకు చెందినవారు. పుట్టినప్పట్నుంచి అటవీ ప్రాంతాల్లోనే వారు నివాసం ఉంటున్నారు. అడవుల్లో చెట్లకు కాసే ఏ పళ్లు తినాలో , క్రూర మృగాల బారిన పడకుండా ఎలా తమని తాము కాపాడుకోవాలో కొంతవరకు వారికి అవగాహన ఉంది. . అందుకే కీకారణ్యంలో తప్పిపోయినా ప్రాణాలు నిలబెట్టుకున్నారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. సహాయ కార్యక్రమాల్లో భాగంగా హెలికాప్టర్ల ద్వారా జారవిడిచిన ఆహార పొట్లాలు బహుశా పిల్లలను కాపాడి ఉంటాయని సైనికాధికారులు భావిస్తున్నారు. పిల్లలు క్షేమంగా తిరిగిరావడంతో వారి బామ్మ ఫాతిమా వాలెన్సియా ఆనందానికి హద్దులే లేవు. పిల్లల తల్లి పనిలో ఉన్నప్పుడు పెద్దమ్మాయి మిగిలిన చిన్నారుల ఆలనాపాలనా చూసేదని, అదే ఇప్పుడు అడవుల్లో వాళ్లు ఇన్నాళ్లూ గడపడానికి ఉపయోగపడిందని చెప్పారు.

ఎంపీ పదవికి బోరిస్ జాన్సన్ రాజీనామా

- పార్టీగేట్ నివేదికపై యూకే మాజీ ప్రధాని నిర్ణయం
- తనను వేధిస్తున్నారంటూ ఆరోపణ



లండన్: బ్రిటన్ మాజీ ప్రధానమంత్రి బోరిస్ జాన్సన్ పార్లమెంట్ సభ్యత్వానికి రాజీనామా చేశారు. రాజకీయ ప్రత్యర్థులు తనను వేధిస్తున్నారని, పార్లమెంట్ నుంచి వెళ్లగొట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. పార్టీగేట్ వ్యవహారంపై విచారణ చేపట్టిన పార్లమెంటరీ ప్రివిలేజెస్ కమిటీని ఆయన 'కంగారూ కోర్టు'గా అభివర్ణించారు. ప్రధానిగా ఉండగా డౌనింగ్ స్ట్రీట్‌లోని కార్యాలయంలో కోవిడ్ లాక్‌డౌన్ నిబంధనలను ఉల్లంఘిస్తూ జరిపిన విందులను పార్టీగేట్‌గా పేర్కొంటున్నారు. ఈ వ్యవహారంపై జాన్సన్ పార్లమెంట్‌ను తప్పుదోవ పట్టించారని పార్లమెంటరీ కమిటీ తప్పుబట్టింది. ఈ మేరకు రూపొందించిన నివేదికను జాన్సన్‌కు పంపించింది. ఈ నేపథ్యంలోనే శుక్రవారం ఆయన ఎంపీ పదవికి రాజీనామా చేశారు. ఉద్దేశపూర్వకంగా, నిర్లక్ష్యంగా కమిటీని తప్పుదోవ పట్టించినట్లుగా ఒక్క రుజువు కూడా చూపలేకపోయిందని ఆయన అనంతరం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తను అబద్ధం చెప్పలేదన్న విషయం కమిటీకి కూడా తెలుసునన్నారు. ఆ నివేదికను తప్పులతడక, పక్షపాతపూరితం అని ఆరోపించారు. బ్రెగ్జిట్ ఒప్పందం చేసుకున్నందుకే తనపై కక్షగట్టారన్నారు. వాస్తవాలతో సంబంధం లేకుండా మొదట్నుంచీ తనను దోషిగా నిలబెట్టడమే కమిటీ లక్ష్యంగా పెట్టుకుందని ఆరోపించారు. ప్రధాని రిషి సునాక్ ప్రభుత్వాన్ని కూడా జాన్సన్ తప్పుపట్టారు. ఇటీవలి కాలంలో జరిగిన ఎన్నికల్లో కేవలం కొన్ని సీట్లను మాత్రమే అధికార కన్జర్వేటివ్ పార్టీ నిలబెట్టుకోగలిగిందని విమర్శించారు. నాలుగేళ్ల క్రితం భారీ విజయం నమోదు చేసుకున్న పార్టీ భవితవ్యం ఇప్పుడు ప్రమాదంలో పడిందన్నారు.

విదేశీ గడ్డపై స్వదేశాన్ని విమర్శించడం తగదు: అమిత్ షా

పటన్: కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ విదేశీ పర్యటనల సమయంలో దేశాన్ని విమర్శించడం, అంతర్గత రాజకీయాలను గురించి మాట్లాడటాన్ని హోం మంత్రి అమిత్ షా తప్పుపట్టారు. ఇటువంటి వాటిపై రాహుల్ తన పూర్వీకుల నుంచి నేర్చుకోవాలని, దేశ ప్రజలు గమనిస్తున్నారని తెలుసుకోవాలని హితవు పలికారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం 9 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా గుజరాత్‌లోని పటన్ జిల్లా సిద్ధ్‌పూర్‌లో శనివారం జరిగిన ర్యాలీలో అమిత్ షా ప్రసంగించారు. 'దేశభక్తి ఉన్న ఎవరైనా భారత రాజకీయాల గురించి భారత్‌లోనే మాట్లాడాలి. ఏ రాజకీయ పార్టీ నేత అయినా సరే విదేశాల్లో ఉండగా దేశాన్ని విమర్శించడం, దేశ రాజకీయాలపై చర్చించడం సరికాదు. రాహుల్ బాబా.. దేశ ప్రజలు ఈ విషయాన్ని నిశితంగా గమనిస్తున్నారన్న విషయాన్ని గుర్తుంచుకోండి'అని ఆయన పేర్కొన్నారు. 'వేసవి తీవ్రత నుంచి తప్పించుకునేందుకు రాహుల్ బాబా విదేశాలకు విహారయాత్రకు వెళ్తున్నారు. అక్కడున్న సమయంలోనూ దేశాన్ని విమర్శిస్తున్నారు. ఇది సరికాదన్న విషయాన్ని తన పూర్వీకుల నుంచి నేర్చుకోవాలని రాహుల్‌కు సలహా ఇస్తున్నా'అని అమిత్ షా వ్యాఖ్యానించారు. రాహుల్ ఇటీవల అమెరికా పర్యటన సందర్భంగా మోదీ ప్రభుత్వంపై విమర్శలు చేసిన విషయం తెలిసిందే. మోదీ ప్రభుత్వ హయాంలో దేశంలో పెను మార్పులు చోటుచేసుకున్నా కాంగ్రెస్ మాత్రం భారత్ వ్యతిరేక వ్యాఖ్యలు ఆపలేదని విమర్శించారు.

మోదీ హయాంలో 3 రెట్లు పెరిగిన దేశ అప్పు: కాంగ్రెస్

న్యూఢిల్లీ: ప్రధాని మోదీ తిరోగమన పాలనా విధానాల వల్లే దేశ అప్పు గత 9 ఏళ్ల బీజేపీ పాలనలో మూడు రెట్లు పెరిగిందని కాంగ్రెస్ ఆగ్రహం వ్యక్తంచేసింది. ప్రస్తుతం దేశ ఆర్థిక స్థితిగతులపై శ్వేతపత్రం విడుదలచేయాలని ప్రభుత్వాన్ని కాంగ్రెస్ డిమాండ్‌చేసింది. కాంగ్రెస్ అధికార ప్రతినిధి సుప్రియా శ్రీనేత్ శనివారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. 'మోదీ పాలనలో దేశ అప్పు ఈ 9 ఏళ్లలో మూడు రెట్లు ఎగసి రూ.155 లక్షల కోట్లకు చేరింది. 2014లో ఈ ప్రభుత్వం వచ్చిననాటి నుంచి లెక్కిస్తే అదనంగా రూ.100 లక్షల కోట్ల అప్పు పెరిగింది. గుజరాత్‌కు సీఎంగా ఉన్న కాలంలో మోదీ.. అసమర్థులు, అవినీతిపరులు, సత్తాలేని వాళ్లు అంటూ ఇతర పార్టీల ప్రభుత్వాలను విమర్శించేవారు. వాస్తవానికి ఈ గుణాలు మోదీకే సరిగ్గా సరిపోతాయి. దేశార్థికాన్ని దారుణంగా దెబ్బతీసి నిరుద్యోగం, ధరల్ని పెంచేశారు. గత 67 ఏళ్లలో 14 మంది ప్రధానులు మొత్తంగా రూ.55 లక్షల కోట్లు అప్పు చేస్తే మోదీ ఒక్కరే రూ.100 లక్షల కోట్లు పెంచేశారు. ఆర్థికవ్యవస్థను సరిదిద్దడమంటే జాతీయమీడియాలో పతాక శీర్షికలకు ఎక్కడం, టెలీప్రాంప్టర్ సాయంతో సుదీర్ఘ ప్రసంగాలు దంచేయడం, వాట్సాప్‌లో సందేశాలు ఫార్వార్డ్ చేయడం లాంటి పనికానే కాదు' అని అన్నారు. ఆదాయ అంతరాలను ఈ ప్రభుత్వం పెంచేసింది. జనాభాలో కేవలం 10 శాతమున్న సంపన్నుల వద్ద ఏకంగా 80 శాతం సంపద పోగుబడింది. జీఎస్టీ వసూళ్లలో వీరి వాటా మూడు శాతమేనన్నారు.



విన్యాసాల్లో పాల్గొన్న యుద్ధ నౌకలు

సత్తా చాటిన భారత నౌకాదళం

న్యూఢిల్లీ: ఇటీవలికాలంలో ఎన్నడూలేనంతగా భారత నౌకా దళం ఒకేసారి భారీ సంఖ్యలో నౌకలు, జలాంతర్గాములతో యుద్ధవిన్యాసం చేసి ఔరా అనిపించింది. అరేబియా సముద్రం ఇందుకు వేదికైంది. ట్విన్ క్యారియర్ బ్యాటిల్ గ్రూప్(సీబీజీ) ఆపరేషన్స్ పేరిట నిర్వహించిన ఈ యుద్ధవిన్యాసం నౌకాదళ పోరాట పటిమను ప్రపంచానికి మరోమారు తెలియజెప్పిందని భారత నౌకాదళ తర్వాత ఒక వీడియోను ట్వీట్‌చేసింది. ఐఎన్ఎస్ యుద్ధవిమాన వాహకనౌకలైన ఐఎన్ఎస్ విక్రమాదిత్య, ఐఎన్ఎస్ విక్రాంత్‌లుసహా పలు రకాల యుద్ధనౌకలు, జలాంతర్గాములు, 35కుపైగా యుద్ధవిమానాలను సమన్వయం చేసుకుంటూ ఏకకాలంలో ఈ ఆపరేషన్స్‌ను విజయవంతంగా నిర్వహించినట్లు భారత నౌకాదళం ప్రకటించింది. మిగ్–29కే, ఎంహెచ్ 60ఆర్, కమోవ్, అధునాతన తేలికపాటి హెలికాప్టర్లు సైతం ఈ విన్యాసాల్లో పాలుపంచుకున్నాయని నేవీ అధికారులు శనివారం చెప్పారు. అయితే ఈ ఆపరేషన్స్‌ను ఎప్పుడు నిర్వహించారో వెల్లడించలేదు. సముద్ర ఆధారిత గగనతల శక్తిసామర్థ్యాలు, హిందూమహా సముద్ర జలాలు, ఆవల సైతం భద్రతా భాగస్వామిగా భారత కీలకపాత్రను ఈ ఆపరేషన్ చాటిచెప్పిందని నేవీ ప్రతినిధి వివేక్ మధ్వాల్ వ్యాఖ్యానించారు. దేశీయ తయారీ ఐఎన్ఎస్ విక్రాంత్‌ను సెప్టెంబర్‌లో విధుల్లోకి తీసుకున్నాక చేపట్టిన తొలి భారీ విన్యాసమిది. యుద్ధవిమాన వాహకనౌకలు, జలాంతర్గాములు, ఫ్రిగేట్, డెస్ట్రాయర్, ఇతర నౌకలు, హెలికాప్టర్లు, విమానాలు ఇలా అన్నింటి కలుపుకుంటూ కదనరంగంలోకి దిగితే ఈ బృందాన్ని క్యారియర్ బ్యాటిల్ గ్రూప్(సీబీజీ)/ క్యారియర్ స్ట్రైక్ గ్రూప్ అంటారు.

కొనసాగుతున్న భీకర పోరు

ఉక్రెయిన్‌లో జపోరిజియా ప్లాంట్‌లో చివరి రియాక్టర్ ఆఫ్

కీవ్: ఉక్రెయిన్, రష్యాల మధ్య యుద్ధం నిరంతరం కొనసాగుతూనే ఉంది. ఖేర్సన్ దక్షిణ ప్రాంతం, జపోరిజియా పరిధిలో రష్యా సేనలు స్వీయ రక్షణలో పడ్డాయని ఉక్రెయిన్ సైన్యం శనివారం ప్రకటించింది. ఇరాన్ తయారీ షాహీద్ డ్రోన్లు, క్షిపణులు, శతఘ్ని, మోర్టార్ దాడులు పెరిగాయని ఉక్రెయిన్ తెలిపింది. పలు చోట్ల జరిగిన దాడుల్లో శనివారం నలుగురు మరణించారని వెల్లడించింది. ఒడెసాలోని నౌకాశ్రయం వద్ద జరిగిన దాడిలో ముగ్గురు మరణించారు. 24 మంది గాయపడ్డారు. 20కిపైగా షాహీద్ డ్రోన్లు, ఎనిమిది క్షిపణులను కూల్చేశామని ఉక్రెయిన్ తెలిపింది. మరోవైపు యూరప్‌లోనే అతిపెద్ద అణువిద్యుత్‌కేంద్రం జపోరిజియా న్యూక్లియర్‌పవర్ ప్లాంట్‌లో చివరి రియాక్టర్‌ను అధికారులు షట్‌డౌన్ చేశారు. ప్లాంట్ సమీపంలో బాంబుదాడుల బెడద ఎక్కువవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఉక్రెయిన్ అణుఇంధన సంస్థ ఎనర్జియాటమ్ తెలిపింది. కేంద్రక విచ్ఛిత్తి చర్య, అత్యధిక ఉష్ణోద్భవం, పీడనాలను ఆపేందుకు ఆరింటిలో చిట్టచివరిదైన ఐదో రియాక్టర్‌లో కూలింగ్ రాడ్లను కోర్‌లోకి దింపేశామని తెలిపింది. దీంతో విద్యుత్ ఉత్పత్తి ఆగిపోతుంది. ఉత్పత్తి అయిన విద్యుత్‌ను ఉక్రెయిన్ ఇంధన వ్యవస్థకు సరఫరా చేసే విద్యుత్ లైన్లు దాడుల కారణంగా దెబ్బతిన్నాయి. దీంతో ప్లాంట్ నుంచి బయటకు విద్యుత్ సరఫరా అసాధ్యం. రియాక్టర్ షట్‌డౌన్‌కు ఇదీ ఒక కారణమేనని ఎనర్జియాటమ్ వివరించింది. ఈ ప్రాంతాన్ని ఆక్రమించాక ప్లాంట్ నిర్వహణ బాధ్యత రష్యా చేతికొచ్చింది. మరోవైపు కఖోవ్కా డ్యామ్ పేల్చివేతతో వరదమయమైన ఖేర్సన్‌లో ఇంకా నీరు 4.5 మీటర్ల ఎత్తులో నిలిచే ఉంది. ఈ వారంలో భారీ వర్ష సూచన ఉన్న నేపథ్యంలో ముంపు ప్రజలకు సహాయక చర్యలకు విఘాతం కలగొచ్చని ఆ ప్రాంత గవర్నర్ ఒలెక్సాండర్ ప్రొకుడిన్ హెచ్చరించారు. దాదాపు 7 లక్షల మంది తాగునీటి కోసం అల్లాడుతున్నారని ఐక్యరాజ్యసమితి సహాయక విభాగం అధిపతి మార్టిన్ ఆందోళన వ్యక్తంచేశారు.

లుధియానాలో రూ.7 కోట్ల దోపిడీ

సీఎంఎస్ సెక్యూరిటీ సంస్థ నుంచి ఎత్తుకెళ్లిన దుండగులు

లుధియానా: పంజాబ్‌లోని లుధియానాలో భారీ దోపిడీ జరిగింది. బ్యాంకులకు సేవలందించే సీఎంఎస్ సెక్యూరిటీస్ కార్యాలయం నుంచి సుమారు రూ.7 కోట్ల నగదును ఆగంతకులు ఎత్తుకుపోయారు. న్యూ రాజ్‌గురు నగర్‌లో ఉన్న సంస్థ ఆఫీసులోకి శనివారం అర్ధరాత్రి దాటాక సుమారు 10 మంది ముసుగులు ధరించిన దుండగులు ప్రవేశించారు. భద్రతా సిబ్బందిని తుపాకీతో బెదిరించి, గదిలో బంధించారు. వారి సెల్‌ఫోన్లను ధ్వంసం చేశారు. అనంతరం అక్కడ దొరికిన సుమారు రూ.7 కోట్ల నగదుతో సీఎంఎస్‌కు చెందిన వ్యానులోనే ఉడాయించారు. సీసీ టీవీ కెమెరాలను కూడా వెంట తీసుకెళ్లారు. చోరీ సమాచారం ఉదయం 7 గంటల సమయంలో పోలీసులకు అందింది. లుధియానా పోలీస్ కమిషనర్ మన్‌దీప్ సింగ్ సిద్ధు ఘటనాస్థలిని పరిశీలించారు. తీసుకెళ్లిన వ్యానును ముల్లన్‌పూర్ దాఖా వద్ద దొంగలు వదిలేసి వెళ్లారని, అందులో రెండు ఆయుధాలు కూడా లభ్యమయ్యాయని ఆయన తెలిపారు. 'సీఎంఎస్ సంస్థ నిర్లక్ష్యం వల్లే దోపిడీ జరిగింది. లాకర్లలో భద్రపరచాల్సి ఉండగా నగదును వ్యానుల్లోనూ, కార్యాలయం గదిలోనూ అజాగ్రత్తగా వదిలేసినట్లు తేలింది. ఘటన సమయంలో సంస్థ సిబ్బందిలో ఇద్దరి వద్ద ఆయుధాలు కూడా ఉన్నాయి. ఎంత నగదు పోయిందనే విషయంలో బాధిత సంస్థ నుంచి ఇంకా స్పష్టత రాలేదు. ఘటనలో లోపలి వ్యక్తుల ప్రమేయం పైనా దర్యాప్తు జరుపుతున్నాం'అని తెలిపారు. కేసును ఛేదించేందుకు యాంటీ గ్యాంగ్‌స్టర్ టాస్క్‌ఫోర్స్, కౌంటర్ ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్ సాయం కూడా తీసుకుంటున్నామన్నారు.

కెనడాలో భారతీయ విద్యార్థులకు ఊరట

తిరిగి భారత్‌కు పంపడం వాయిదా

ఒట్టావా: కెనడాలో నిరసన ప్రదర్శనలు చేస్తున్న భారతీయ విద్యార్థులకు గొప్ప ఊరట లభించింది. పంజాబ్‌కు చెందిన లవ్ ప్రీత్ సింగ్ సహా 700 మంది భారతీయ విద్యార్థుల్ని తిరిగి మన దేశానికి పంపడాన్ని కెనడా ప్రభుత్వం వాయిదా వేసింది. తదుపరి నోటీసులు అందేవరకు వారు కెనడాలో ఉండవచ్చునని స్పష్టం చేసింది. ఫోర్జరీ ఆఫర్ లెటర్‌లతో విద్యావకాశాలకు అనుమతి సంపాదించి లవ్ ప్రీత్ సహా ఇతర విద్యార్థులు కెనడాకి వచ్చారని కెనడియన్ బోర్డర్ సర్వీసు ఏజెన్సీ (సీబీఎస్ఏ) విచారణలో తేలింది. దీంతో జూన్ 13లోగా కెనడా వీడి వెళ్లిపోవాలంటూ లవ్ ప్రీత్ సింగ్‌తో పాటు 700 మంది వరకు విద్యార్థులకు నోటీసులు అందాయి. ఒక సంస్థ చేసిన మోసానికి గురైన తాము బాధితులమే తప్ప మోసగాళ్లము కాదని తాము ఎందుకు దేశం విడిచి వెళ్లాలంటూ విద్యార్థులు నిరసన ప్రదర్శనలకి దిగారు. జలంధర్‌కు చెందిన కన్సల్టెంట్ బ్రిజేష్ మిశ్రా కెనడాలోని పెద్ద పెద్ద కాలేజీలు, యూనివర్సిటీల నుంచి తప్పుడు ఆఫర్ లెటర్లు సృష్టించి ఆ విద్యార్థుల్ని ఆరేళ్ల క్రితమే కెనడాకు పంపారు. రాయబార కార్యాలయం కూడా కాలేజీలు ఇచ్చిన లెటర్స్ ఫోర్జరీ అని గుర్తించలేకపోయింది. విద్యార్థులు ఆయా కాలేజీలకు వెళ్లేవరకు అవి ఫేక్ అని తెలియలేదు. ఆ తర్వాత వేరే కాలేజీల్లో సీటు ఇప్పిస్తానని మిశ్రా నమ్మబలికాడు. కెనడాలో శాశ్వత నివాసం కోసం ఆ విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నప్పుడు ప్రభుత్వం జరిపించిన విచారణలో కాలేజీల ఆఫర్ లెటర్స్ ఫోర్జరీ అన్న విషయం బయటపడింది. దీంతో బ్రిజేష్ మిశ్రాకు చెందిన ఎడ్యుకేషన్ అండ్ మైగ్రేషన్ సర్వీసెస్‌ను రద్దు చేశారు. అప్పట్నుంచి ఆ విద్యార్థుల భవితవ్యం ప్రశ్నార్థకంగానే మారింది.

ఎన్సీపీకి కొత్తగా కార్యనిర్వాహక అధ్యక్షుల నియామకం



సుప్రియ



ప్రఫుల్

న్యూఢిల్లీ: పార్టీ పగ్గాలు పట్టుకోలేనని శరద్ పవార్ తెగేసి చెప్పడం, ఆనక విన్నపాలతో వెనక్కి తగ్గిన నేపథ్యంలో నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీలోకి కొత్త పదవులు వచ్చాయి. పార్టీ కార్యనిర్వాహ అధ్యక్షులు(వర్కింగ్ ప్రెసిడెంట్) పేరిట సృష్టించిన ఈ పదవులను పవార్ కూతురు, ఎంపీ సుప్రియా సూలే, పార్టీ నేత ప్రఫుల్ పటేల్‌లకు కట్టబెట్టారు. శనివారం ఢిల్లీలో జరిగిన ఎన్సీపీ 24వ పార్టీ వ్యవస్థాపక దినోత్సవంలో శరద్ పవార్ ఈ ప్రకటన చేశారు.

అజిత్ పవార్ సమక్షంలోనే..

శరద్ పవార్ తర్వాత పార్టీలో నంబర్ 2గా పేరొందిన సీనియర్ నేత అజిత్ పవార్‌కు ఈ పదవి దక్కుతుందని అంతా భావించారు. అనూహ్యంగా సుప్రియ, ప్రఫుల్ పేర్లు తెరమీదకొచ్చాయి. అజిత్ సమక్షంలోనే శరద్ ఈ ప్రకటన చేశారు. ప్రకటన సమయంలో అజిత్ ముఖంలో అసంతృప్తి కనిపించింది. దీంతో వెంటనే ఆయన మీడియాతో మాట్లాడకుండానే హడావిడిగా వెళ్లిపోయారు. 'పవార్ నిర్ణయంతో ఆశ్చర్యానికి గురయ్యా. అయినాసరే పార్టీ కోసం అవిశ్రాంతంగా శ్రమిస్తా. పార్టీని మరింత బలోపేతం చేస్తా' అని ప్రఫుల్ పటేల్ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా పటేల్‌కు మధ్యప్రదేశ్, గుజరాత్, రాజస్తాన్, జార్ఖండ్, గోవా, రాజ్యసభ వ్యవహారాల బాధ్యతలు అప్పజెప్పారు. సుప్రియకు మహారాష్ట్ర, హరియాణా, పంజాబ్, మహిళ, యువత, విద్యార్థి, లోక్‌సభ వ్యవహారాల బాధ్యతలు ఇచ్చారు.

ఇప్పుడైతే ఖాళీ లేదు

సుప్రియకు పదవి దక్కడంపై అజిత్ పవార్ అసంతృప్తిగా ఉన్నాడన్న వార్తపై శరద్ పవార్ స్పష్టతనిచ్చారు. 'పదవికి సుప్రియ పేరును సిఫార్సు చేసిందే అజిత్. అలాంటపుడు ఇందులో అజిత్ సంతోషపడ్డారు, అసంతృప్తిగా ఉన్నారు అనే మాటే లేదు. ఇది పార్టీ నిర్ణయం. నా నిర్ణయం కాదు. నా సొంత నిర్ణయమే అయితే ఇన్నాళ్లు ఎందుకు ఆగుతాను?' అని పవార్ అన్నారు. భవిష్యత్తులో పార్టీ చీఫ్‌గా ఎవరు ఉంటారన్న మీడియా ప్రశ్నకు బదులిచ్చారు. 'ప్రస్తుతమైతే అలాంటి ఖాళీలైతే లేవు. ఖాళీ ఏర్పడినప్పుడు మనం ఈ విషయం మాట్లాడుకుందాం' అని అన్నారు.

బెడ్ రూమ్ నుంచి బాత్‌రూమ్ వరకు

- రహస్య పత్రాలను గుట్టలు గుట్టలుగా దాచిన ట్రంప్
- అభియోగాలతో పాటు ఫొటోలు కోర్టుకు సమర్పణ



ట్రంప్ ఎస్టేట్‌లోని బాత్‌రూంలో పత్రాల బాక్సులు

మయామి: అమెరికా రహస్య పత్రాల కేసులో మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై నమోదైన నేరాభియోగాల్లో ఎన్నో ఊహకందని అంశాలు చోటు చేసుకున్నాయి. ట్రంప్ తనతో పాటు గుట్టలు గుట్టలుగా రహస్య పత్రాలను కార్డ్‌బోర్డ్ బాక్సుల్లో ఉంచి ఫ్లోరిడాలోని మార్ ఏ లాగో ఎస్టేట్‌లో ఉంచారు. ఆ ఎస్టేట్‌లో ఆయన ఆ పత్రాలను ఉంచని స్థలమే లేదంటే అతిశయోక్తి కాదు. బెడ్ రూమ్, బాల్‌రూమ్ (డ్యాన్స్‌లు చేసే గది), బాత్‌రూమ్, ఆఫీసు రూమ్, స్టోరేజీ రూమ్ ఇలా ప్రతీ చోటా దాచి ఉంచారు. చివరికి టాయిలెట్‌లో షవర్‌పైన, సీలింగ్‌లో ఆ బాక్సుల్ని ఉంచడం ఫొటోల్లో కనిపించింది. కీలకమైన పత్రాలను కూడా ట్రంప్ నిర్లక్ష్యంగా నేలపై పడేశారని అభియోగాల్లో వివరించారు. మొత్తం 13 వేలకు పైగా రహస్య పత్రాలు ట్రంప్ ఎస్టేట్‌లో లభిస్తే, అందులో 300 పత్రాలు అత్యంత రహస్యమైనవి ఉన్నాయి. ప్రాసిక్యూషన్ ట్రంప్‌పై 37 అభియోగాలను నమోదు చేసింది.

ఆ పత్రాల్లో ఏముందంటే..?

ప్రభుత్వానికి చెందిన అత్యంత రహస్య ప్రాంతాల్లో దేశ భద్రత, సైనిక వ్యవస్థకి సంబంధించిన కీలక సమాచారం ఉంది. అమెరికా అణు కార్యక్రమాలు, అమెరికా, ఇతర దేశాలకు సంబంధించిన ఆయుధ సంపత్తి, అమెరికా దాని మిత్రదేశాలకు పొంచి ఉన్న మిలటరీ ముప్పు, ప్రతీకారంగా చేయబోయే ఎదురు దాడులకు సంబంధించిన వ్యూహరచనలు వంటివి ఉన్నాయి. ట్రంప్ శ్వేతసౌధం ఖాళీ చేసి వెళ్లిన తర్వాత ఏడాది పాటు ఆ పత్రాలన్నీ ఎస్టేట్‌లోనే ఉన్నాయని, రోజూ వేలాది మంది అతిథులు వచ్చే ఆ ఎస్టేట్‌లో ప్రభుత్వ రహస్యాలు ఎన్ని బయటకు పొక్కాయోనని ప్రాసిక్యూటర్ ఆందోళన వ్యక్తం చేశారు. వైట్ హౌస్ ఖాళీ చేసే సమయంలో ట్రంపే ఆ పత్రాలన్నీ బాక్సుల్లో సర్దినట్టు ప్రాసిక్యూషన్ ఆరోపిస్తోంది.

ప్రైవేటు వ్యక్తులతో పంచుకున్నారా ?

ఒక ప్రైవేటు పార్టీలో ట్రంప్ రహస్య పత్రాల్లోని సమాచారాన్ని కూడా పంచుకున్నట్టుగా అభియోగాల్లో పేర్కొన్నారు. ఇరాన్‌పై అమెరికా దాడికి సన్నాహాలు చేస్తోందంటూ సున్నితమైన సమాచారాన్ని ట్రంప్ తన పొలిటికల్ యాక్షన్ కమిటీలో ఉన్న వ్యక్తులతో 2021లో జరిగిన ఒక పార్టీలో పంచుకున్నట్టుగా అభియోగాల్లో పేర్కొన్నారు. అదే ఏడాది సెప్టెంబర్‌లో అమెరికా మిలటరీ ఆపరేషన్ చేపట్టాలనుకుంటున్న ఒక దేశం మ్యాప్‌ను చూపిస్తూ ఏదో మామూలు సమాచారమంటూ షేర్ చేసుకున్నట్టు అభియోగాలు నమోదయ్యాయి.

ఆడియో సంభాషణలతో బిగుస్తున్న ఉచ్చు?

ట్రంప్‌పై నమోదైన అభియోగాలతో పాటు సాక్ష్యాల కింద వీడియోలు, ట్రంప్ అనుచరులతో మాట్లాడిన ఆడియో సంభాషణలు, ఫోన్ మెసేజ్‌లు ప్రాసిక్యూషన్ కోర్టుకు సమర్పించింది. ఆ ఆడియో టేపుల్లో ట్రంప్ ''ఆ బాక్సుల్ని ఎవరూ చూడొద్దు. అసలు ఇక్కడ ఏమీ లేవని వారికి చెబితే సరి. వారి ప్రశ్నలకు బదులివ్వకపోతే ఇంకా మేలు. వారితో ఆడుకోవడం మంచిది కాదు'' వంటివి ఉన్నాయి.

సాక్షి విజయవాడ సిటీ

ఎన్టీఆర్ జిల్లా

ఆదివారం । 11 । జూన్ । 2023



అన్నదానానికి రూ.లక్ష విరాళం

పెనుగంచిప్రోలు:తిరుపతమ్మ ఆలయంలో నిత్యాన్నదాన పథకానికి బాపట్ల జిల్లా పర్చూరుకు చెందిన కోట శ్రీనివాసరావు, వెంకటరత్నం రూ.లక్ష విరాళం ఇచ్చారు.



దుర్గమ్మ సేవలో....

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): దుర్గమ్మను హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డి.వెంకటరమణ కుటుంబ సమేతంగా శనివారం దర్శించుకున్నారు.



ఘరానా దొంగ అరెస్ట్

విజయవాడ నగరంలో వరుస చోరీలకు పాల్పడుతున్న ఘరానా దొంగను పోలీసులు అరెస్టు చేశారు. డీసీపీ విశాల్‌గున్ని వివరాలు వెల్లడించారు. -8లో▸



అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...

యన్.టి.ఆర్. జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 93929 17733 కు ఫిర్యాదు చేయండి.. ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష. రెండూ విధిస్తారు. అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ఠ అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే..

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర	నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
విజయవాడ వెస్ట్	రూ.645/-	జగ్గయ్యపేట	రూ. 755/-
విజయవాడ సెంట్రల్	రూ.645/-	తిరువూరు	రూ. 835/-
విజయవాడ ఈస్ట్	రూ.725/-	మైలవరం	రూ. 745/-
నందిగామ	రూ.680/-		

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

- ★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
- ★ ఇసుక బ్లాక్ మార్కెటింగ్, ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ ఆన్ లైన్‌లో, ఆఫ్ లైన్ తో పాటు గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఇసుక బుకింగ్ మరియు డోర్ డెలివరీ సదుపాయం..
- ★ www.andhrasand.com ద్వారా ఇసుక ఆన్‌లైన్ లో బుక్ చేసుకునే సదుపాయం కల్పించిన JPVL సంస్థ..
- ★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500

వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 97000 09944

శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు

న్యూస్‌రీల్

గురుకుల పాఠశాలలో సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

కోనేరుసెంటర్: మచిలీపట్నంలోని రుద్రవరం గురుకుల పాఠశాలలో 2023- 24 విద్యా సంవత్సరానికి సంబంధించి సీట్ల భర్తీ కోసం దరఖాస్తులు కోరుతున్నట్లు ప్రిన్సిపాల్ అనిల్‌కుమార్ తెలిపారు. 6, 7, 8, 9 తరగతుల సీట్లు భర్తీ చేస్తున్నామని చెప్పారు. ఈ నెల 30వ తేదీలోగా దరఖాస్తులు అందించాలని సూచించారు. రాత పరీక్ష అనంతరం స్పాట్ అడ్మిషన్లు ఇస్తామన్నారు. ఆసక్తి గల తల్లిదండ్రులు తమ పిల్లల దరఖాస్తులను డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల రుద్రవరంలో ఇవ్వాలని కోరారు. విద్యార్థులు జిల్లాకు చెందిన వారై ఉండాలని స్పష్టం చేశారు. రాత పరీక్షకు సంబంధించిన సమాచారాన్ని తల్లిదండ్రుల ఫోన్ నంబరుకు మెసేజ్ రూపంలో పంపిస్తామని పేర్కొన్నారు. మరింత సమాచారం కోసం 9010416707 నంబరులో సంప్రదించాలన్నారు.

సత్తా చాటిన స్విమ్మర్లు



విజయవాడ స్పోర్ట్స్: రాష్ట్ర స్థాయి సీనియర్ స్త్రీ, పురుషుల స్విమ్మింగ్ పోటీల్లో ఎన్టీఆర్ జిల్లా స్విమ్మర్లు సత్తా చాటారు. గాంధీనగర్‌లోని సర్ విజ్జి మునిసిపల్ కార్పొరేషన్ స్విమ్మింగ్ పూల్‌లో శనివారం పోటీలు నిర్వహించారు. రాష్ట్రంలోని 26 జిల్లాల నుంచి 117 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. 16 గోల్డ్, 16 సిల్వర్, నాలుగు బ్రాంజ్ మెడల్స్‌తో ఎన్టీఆర్ జిల్లా ఓవరాల్ చాంపియన్‌షిప్‌లో మొదటి స్థానంలో నిలవగా ఏడు గోల్డ్, ఆరు సిల్వర్, నాలుగు బ్రాంజ్ మెడల్స్‌తో విశాఖపట్నం జిల్లా రెండో స్థానంలో, మూడు గోల్డ్, రెండు సిల్వర్ మెడల్స్‌తో నెల్లూరు జిల్లా మూడో స్థానం సాధించాయి. విజేతలకు ఆంధ్రప్రదేశ్ స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.గోవిందరాజు, కార్యదర్శి ఎ.మోహన్‌వెంకటరామ్, శాప్ స్విమ్మింగ్ కోచ్ నటరాజారావు ట్రోఫీలు అందజేశారు. స్విమ్మింగ్ పూల్ ఇన్‌చార్జ్ బి.రాంబాబు, ఎన్టీఆర్ జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ కార్యదర్శి ఐ.రమేష్, కోచ్‌లు ఎం.తులసీచైతన్య, మాల్యాద్రి, లక్ష్మణ్, రఫీ పాల్గొన్నారు.

13న మినీ జాబ్‌మేళా

చిలకలపూడి/గన్నవరం: ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ, నిర్మాణ్ ఆర్గనైజేషన్ సంయుక్తంగా ఈ నెల 13వ తేదీన మినీ జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు శనివారం తెలిపారు. గన్నవరం విమానాశ్రయం సమీపంలోని మేధా టవర్స్ ఆవరణలోని ఫస్ట్ సోర్స్ సొల్యూషన్స్ లిమిటెడ్ కంపెనీలో ఈ జాబ్‌మేళా నిర్వహిస్తున్నామని చెప్పారు. జిల్లాలోని 18 నుంచి 30 సంవత్సరాల వయసు కలిగి డిప్లమో, ఏదైనా డిగ్రీ, పీజీ పూర్తి చేసిన నిరుద్యోగ యువతీ, యువకులు వారి బయోడేటా, సర్టిఫికెట్స్ జిరాక్స్, ఆధార్‌కార్డు, పాన్‌కార్డు కాపీలతో ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూలకు హాజరుకావాలన్నారు. ఎంపిక కాబడిన అభ్యర్థులకు నెలకు రూ. 14 వేలు వేతనం ఇస్తామని పేర్కొన్నారు. నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 9666615539, 9494005725 నంబర్లలో సంప్రదించాలన్నారు.

ముగిసిన శిక్షణ



మధురానగర్(విజయవాడసెంట్రల్): డిగ్రీ స్థాయిలో ఇంగ్లిష్ మీడియంలో విద్యా బోధన జరగాలనే ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మాచవరం ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రారంభించిన ఆరు రోజుల శిక్షణ కార్యక్రమం శనివారం ముగిసింది. ఉమ్మడి కృష్ణా జిల్లాలోని ప్రభుత్వ కళాశాలలకు చెందిన 42 మంది అధ్యాపకులు పాల్గొన్నారు. ఐఐటీ, అన్నా యూనివర్సిటీ తదితర ప్రముఖ యూనివర్సిటీ ప్రొఫెసర్‌లు రిసోర్స్ పర్సన్‌లుగా పాల్గొని అధ్యాపకులకు శిక్షణ ఇచ్చారు.

వైఎస్సార్ బీమాతో ధీమా

4,89,500	3,36,311
పథకానికి అర్హులు	ఇప్పటి వరకు నమోదు
ఇంకా నమోదు చేసుకోవాల్సింది 1,53,189	

చిలకలపూడి(మచిలీపట్నం): రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వైఎస్సార్ బీమా పథకం ద్వారా పేదలకు ధీమా లభించనుంది. కుటుంబాన్ని పోషిస్తున్న వ్యక్తి హఠాత్తుగా సహజంగా లేక ప్రమాదవశాత్తూ మరణిస్తే కుటుంబ సభ్యులకు ఆర్థిక భరోసా ఇచ్చే విధంగా వైఎస్సార్ బీమా పథకం ఎంతో ఉపయోగపడుతుంది. 18 నుంచి 70 సంవత్సరాల్లోపు నమోదు చేసుకునే అవకాశం రాష్ట్ర ప్రభుత్వం కల్పించింది. ఎన్టీఆర్ జిల్లాలో 4,89,500 మంది బీమా నమోదు చేసుకునేందుకు అర్హులు కాగా ఇప్పటి వరకు 3,36,311 మంది బీమా కోసం పేర్లు రాయించారు. ఇంకా 1,53,189 మంది పేర్లు నమోదు చేసుకోవాల్సి ఉంది. అర్హులైన ప్రతి ఒక్కరూ నమోదు చేసుకునేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. క్షేత్ర స్థాయిలో వలంటీర్ల వ్యవస్థ ద్వారా బీమా నమోదు చేసుకునే అవకాశం కల్పించారు.

నమోదు ఇలా.....

అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక రూపొందించింది. ఆయా సచివాలయాల పరిధిలోని వలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రతి ఇంటికీ వెళ్లి బయోమెట్రిక్ ద్వారా నమోదు చేసుకుంటున్నారు. వేలిముద్ర పడని వారికి ఐరిస్ ద్వారా ఊరిలో లేని వారికి సెల్ ఫోన్‌కు ఓటీపీ పంపి తద్వారా నమోదు చేసుకునే అవకాశం కల్పించారు. ఆసక్తి గల వారు తమ వలంటీర్ ద్వారా నమోదు చేసుకోవటం లేక సచివాలయ పరిధిలోని వెల్ఫేర్ అసిస్టెంట్, ఎంపీడీవో కార్యాలయంలోనూ సంప్రదించేందుకు అధికారులు అవకాశం కల్పించారు.



బందరు మండలం రాయపల్లి గ్రామంలో బీమా నమోదు చేస్తున్న వలంటీర్ తులసీదుర్గ

గడువు పెంచాం



వైఎస్సార్ బీమా పథకంలో నమోదు చేసుకునేందుకు తొలుత ఈ నెల 10వ తేదీ వరకు అవకాశం కల్పించాం. కానీ జిల్లాలో ఇంకా నమోదు చేసుకోవాల్సిన వారు ఉండటంతో 13వ తేదీ వరకు గడువు పెంచాం. అర్హులైన ప్రతి ఒక్కర్నీ ఆయా సచివాలయాల పరిధిలో బీమా కోసం నమోదు చేసేలా చర్యలు తీసుకుంటున్నాం.

– పీఎస్ఆర్ ప్రసాద్, డీఆర్డీఏ పీడీ

బీమా ద్వారా లాభాలు....

వైఎస్సార్ బీమా పథకం కుటుంబంలో ఒకరికి నమోదు చేసుకునే అవకాశం రాష్ట్ర ప్రభుత్వం కల్పించింది. దీని ద్వారా కుటుంబాన్ని పోషించే వ్యక్తి బీమాకు నమోదు చేసుకున్న తరువాత అకస్మాత్తుగా 50 సంవత్సరాల్లోపు సహజ మరణం పొందితే లక్ష రూపాయలు, ప్రమాదంలో చనిపోతే రూ. 5 లక్షలు చెల్లిస్తారు. వీటితో పాటు ప్రమాదంలో ఏదైనా అవయవం పూర్తిగా కోల్పోతే రూ. 5 లక్షలు అందిస్తారు. ఈ బీమాకు సంబంధించిన ప్రీమియం ప్రభుత్వమే చెల్లిస్తుంది. 18 సంవత్సరాల నుంచి 70 సంవత్సరాల మధ్య వయసు కలిగిన వారు బీమాలో నమోదు చేసుకోవాలని అధికారులు సూచించారు.

శాకంబరీదేవి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తాం

- 19 నుంచి ఆషాఢ మాసోత్సవాలు
- జూలై 1 నుంచి శాకంబరీదేవి ఉత్సవాలు
- 2న దుర్గమ్మకు తెలంగాణ బంగారు బోనం
- దుర్గగుడి ఛైర్మన్, ఈవో

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఈ ఏడాది భక్తులు, దాతల సహకారంతో శాకంబరీదేవి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తామని దుర్గగుడి ఛైర్మన్ కర్నాటి రాంబాబు తెలిపారు. ఆలయ మహామండపం ఆరో అంతస్తులో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శాకంబరీదేవి ఉత్సవాలు, ఆషాఢ మాసోత్సవాల వివరాలను ఛైర్మన్, ఈవో, వైదిక కమిటీ సభ్యులు వివరించారు. రాంబాబు మాట్లాడుతూ పాలక మండలి వచ్చిన తర్వాత తొలి సారిగా శాకంబరీదేవి ఉత్సవాలను జూలై ఒకటి నుంచి మూడో తేదీ వరకు ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఉత్సవాలకు రైతులు, వ్యాపారులు, భక్తులు కూరగాయలు, కాయగూరలు, పండ్లు అందచేస్తారని పేర్కొన్నారు. భక్తులు, నగర ప్రజలను మరింత భాగస్వామ్యం చేస్తామన్నారు. భక్తులు విరివిగా అమ్మవారికి కూరగాయలు సమర్పించి రశీదు పొందాలని కోరారు. ఈ నెల 19వ తేదీ నుంచి జరిగే ఆషాఢ మాసోత్సవాల్లో అమ్మవారికి సారె సమర్పించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. సారె సమర్పించే భక్తులు ముందుగా దేవస్థాన టోల్‌ఫ్రీ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈవో భ్రమరాంబ మాట్లాడుతూ ఆషాఢ మాసోత్సవాల్లో తొలి రోజున ఆలయ వైదిక కమిటీ సభ్యులు అమ్మవారికి సారె సమర్పిస్తారని వెల్లడించారు. ప్రజలంతా సంతోషంగా ఉండాలని ఆకాంక్షిస్తూ శాకంబరీదేవి ఉత్సవాలు నిర్వహిస్తామని వివరించారు. తెలంగాణ నుంచి జూలై 2వ తేదీన అమ్మవారికి బంగారు బోనం సమర్పిస్తారని చెప్పారు. పాలక మండలి సభ్యులు బుద్దా రాంబాబు, కట్టా సత్తెయ్య, బచ్చు మాధవీకృష్ణ, ఆలయ ఈఈ కోటేశ్వరరావు, స్థానాచార్య విష్ణుభట్ల శివప్రసాద్ శర్మ, వైదిక కమిటీ సభ్యులు లింగంభొట్ల బద్రీనాథ్‌బాబు, మురళీధర శాస్త్రి, యజ్ఞనారాయణ శర్మ, రఘునాథ్ శర్మ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న దుర్గగుడి ఛైర్మన్ రాంబాబు, చిత్రంలో ఈవో భ్రమరాంబ

వైరా నదిలో మునిగి విద్యార్థి మృతి



మృతదేహాన్ని బయటకు తీసుకొస్తున్న స్థానికులు



ఇంటి వద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులు


నందిగామ: ప్రమాదవశాత్తూ వైరా నదిలో మునిగి విద్యార్థి మృతి చెందిన ఘటన శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. ఎస్ఐ సోమేశ్వర రావు కథనం మేరకు.. నందిగామ పట్టణంలోని నేతాజీ నగర్‌కు చెందిన జిల్లేపల్లి పుల్లారావు కర్రీ పాయింట్ నడుపుతూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. రెండో కుమారుడు సుశాంత్ (16) స్థానిక జెడ్పీ పాఠశాలలో 9వ తరగతి పూర్తి చేశాడు. ఓ శుభకార్యంలో పాల్గొనేందుకు మండలంలోని సోమవరం గ్రామానికి వెళ్లాడు. అక్కడి నుంచి మరో ఇద్దరు మిత్రులతో కలిసి రుద్రవరం స్కీం సమీపంలో వైరా నది వద్ద బహిర్భూమికి వెళ్లి స్నానం చేసేందుకు నీటి కుంటలో దిగారు. ప్రమాదవశాత్తూ సుశాంత్ నీటిలో మునిగిపోయాడు. దినేష్, నితిన్ ఒడ్డుకు చేరుకుని కేకలు వేయడంతో స్థానికులు సుశాంత్‌ను రక్షించేందుకు ప్రయత్నించారు. అయితే అప్పటికే సుశాంత్ మృతి చెందాడు. మృతదేహాన్ని బయటకు తీసిన అనంతరం పోస్టుమార్టం కోసం తరలించారు. కుమారుడి మృతితో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.



సుశాంత్ (ఫైల్)

ప్రశాంతంగా ముగిసిన ఏపీపీఎస్సీ పరీక్షలు

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో చేపట్టిన గ్రూప్–1 మెయిన్స్ పరీక్షలు శనివారం ప్రశాంతంగా ముగిశాయి. ఈ నెల మూడు నుంచి పదో తేదీ వరకూ ఈ పరీక్షలు జిల్లాలో జరిగాయి. కాకరపర్తి భావనారాయణ కళాశాల, పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రాంగణాల్లో పరీక్షలు నిర్వహించారు. కేబీఎన్ కళాశాలలో 301 మందిని, పొట్టి శ్రీరాములు కళాశాలలో 1006 మందిని కేటాయించారు. సరాసరిన 70 శాతానికి పైగా అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. ముగ్గురు లైజనింగ్ అధికారులుగా, ఇద్దరు చీఫ్ సూపరింటెండెంట్‌లుగా వ్యవహరించారు. పోలీసు శాఖ పక్షాన డీసీపీ విశాల్‌గున్నీ పరీక్ష కేంద్రాలను ప్రత్యక్షంగా తనిఖీ చేశారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో బందోబస్తు నిర్వహించారు. వైద్య శాఖ ఆధ్వర్యంలో మెడికల్ సెంటర్లను ఏర్పాటు చేశారు. ఏపీపీఎస్సీ తొలి సారిగా బయోమెట్రిక్ విధానంలో అభ్యర్థుల అటెండెన్స్ తీసుకొంది. ఏపీపీఎస్సీ ఛైర్మన్ గౌతం సవాంగ్, కలెక్టర్ ఢిల్లీరావు, తదితర అధికారులు పర్యవేక్షించారు.



పరీక్షను పూర్తి చేసి బయటకు వస్తున్న అభ్యర్థులు

రేపు గుంటూరులో మెగా విత్తన మేళా

ఘంటసాల(అవనిగడ్డ): గుంటూరులోని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఈ నెల 12వ తేదీ మెగా విత్తన మేళా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీలత తెలిపారు. విశ్వవిద్యాలయం వ్యవస్థాపక దినోత్సవం పురస్కరించుకుని కార్యక్రమం చేపట్టినట్టు చెప్పారు. వరిలో ఎంటీయూ 1061, 1224, 1262,1293, 1318, 1156, 1075, 1271 వంటి మార్టేరు రకాలు, బీపీటీ 5204, 2270, 2295 2782,2595, 2411, 2846, 2841 వంటి బాపట్ల రకాలు, చౌడును తట్టుకునే ఎంసీఎం 100, 125 వంటి మచిలీపట్నం రకాలు, నెల్లూరుకు చెందిన ఎన్ఎల్ఆర్ 34449 వంటి రకాలు అమ్మకానికి లభిస్తాయన్నారు. మినుములో ఎల్‌బీజీ 752, 787, 904, 932, జీబీజీ 1, టీబీజీ 104, 129, పెసరలో 460, 607, 574తోపాటు ఐపీఎం 2-14 రకాలు, వేరుశనగ ఎన్‌బీజీ 452, 810,857,119,776,49 రకాలు, వేరుశనగలో కదిరి, లేపాక్షి, ధరణి, ధీరజ్, నిత్య హరిత, నారాయణి, విశిష్ట, కదిరి 6 రకాలు లభ్యమవుతాయన్నారు.

ఘంటసాల కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీలత

తుది అంకానికి బదిలీల ప్రక్రియ

పెడన: ఉమ్మడి కృష్ణా జిల్లా వ్యాప్తంగా విద్యాశాఖలో బదిలీల ప్రక్రియ చివరి అంకానికి చేరుకుంది. తాజాగా స్కూల్ అసిస్టెంట్ల బదిలీల జాబితాలను ఆన్‌లైన్ ద్వారా విడుదల చేశారు. రెండు రోజులు కిందట గ్రేడ్–2 హెచ్‌ఎంలు బదిలీల జాబితా విడుదలవగా తాజాగా స్కూల్ అసిస్టెంట్లు జాబితా వెల్లడించారు. చివరిగా సెకండరీ గ్రేడ్ టీచర్ల బదిలీల జాబితా విడుదల కావాల్సి ఉంది. అయితే వీరి జాబితా ఆదివారం విడదల చేయవచ్చని విద్యాశాఖాధికారులు పేర్కొంటున్నారు. శనివారం విడుదల చేసిన స్కూల్ అసిస్టెంట్లు బదిలీల జాబితాలో తప్పనిసరిగా బదిలీ అయిన వారు 1,227 మంది ఎస్ఏలుంటే రిక్వెస్టుపై బదిలీ కోరుకొని స్థానచలనం అయిన వారు 749 మంది ఉన్నారు. మొత్తం 1,976 మంది స్కూల్ అసిస్టెంట్లుకు విద్యాశాఖ అధికారులు స్థానచలనం కలిగించారు. వీరంతా బదిలీ ఉత్తర్వులను వెబ్‌సైట్‌లో డౌన్‌లోడ్ చేసుకుని సంబంధిత పాఠశాలల్లో తక్షణం విధుల్లో చేరాలని జిల్లా విద్యాశాఖాధికారులు ఆదేశాలు జారీ చేశారు.

స్కూలు అసిస్టెంట్లులో క్యాడర్ వారీగా పరిశీలిస్తే..

ఇంగ్లిష్‌లో తప్పనిసరిగా బదిలీ అయిన వారు 295, రిక్వెస్టుపై కదిలిన వారు 186, మొత్తం 481 మంది ఉన్నారు. తెలుగులో 146, 107, 253 ఉన్నారు. హిందీలో 90, 58, 148 ఉన్నారు. సంస్కృతం 1, 3, 4, ఉర్దూలో తప్పనిసరిగా ముగ్గురు, మొత్తం ముగ్గురు బదిలీ అయ్యారు. బయోలాజికల్ సైన్సులో తప్పనిసరిగా 129 మందికి స్థాన చలనం అవ్వగా 95 మంది రిక్వెస్టుపై కదిలారు. మొత్తం 224 మంది బదిలీ అయ్యారు. గణితంలో 245, 118, 363, ఫిజికల్ డైరెక్టర్‌లో 31, 56, 87 మంది ఉన్నారు. ఫిజికల్ సైన్సులో 137, 65, 202, సోషల్‌లో తప్పనిసరిగా బదిలీపై కదిలిన స్కూల్ అసిస్టెంట్లు 150 మంది, రిక్వెస్టుపై 61 మంది బదిలీ అవ్వగా మొత్తం 211 మంది బదిలీ అయ్యారు.

హోరాహోరీగా బాక్సింగ్ పోటీలు

విజయవాడ స్పోర్ట్స్: ఐదో రాష్ట్ర స్థాయి జూనియర్ బాలబాలికల బాక్సింగ్ పోటీలు విజయవాడ ఆంధ్రా లయోల కాలేజీలో శనివారం హోరాహోరీగా జరిగాయి. రెండు రోజుల పాటు జరిగిన ఈ పోటీల బాలికల విభాగంలో 60 పాయింట్లు, 10 గోల్డ్ మెడల్స్‌తో విశాఖపట్నం జిల్లా మొదటి స్థానంలో, 18 పాయింట్లు, రెండు గోల్డ్, రెండు సిల్వర్, ఒక బ్రాంజ్ మెడల్‌తో నెల్లూరు జిల్లా రెండో స్థానాన్ని దక్కించుకుంది. బాలుర విభాగంలోనూ విశాఖపట్నం జిల్లా 42 పాయింట్లు, ఏడు గోల్డ్ మెడల్స్‌తో మొదటి స్థానంలో నిలవగా, శ్రీకాకుళం జిల్లా 24 పాయింట్లు, నాలుగు గోల్డ్ మెడల్స్‌లో రెండో స్థానాన్ని దక్కించుకుంది. బాలికల విభాగంలో బెస్ట్ బాక్సర్‌లు ఎస్.దుర్గాస్మృతిశ్రీ(విశాఖపట్నం), ఎ.నసీమ (శ్రీకాకుళం), బాలుర విభాగంలో బెస్ట్ బాక్సర్‌లుగా పి.సుబ్రహ్మణ్యం (విశాఖపట్నం), డి.ప్రవీణ్ (శ్రీకాకుళం) నిలిచారు. విజేతలకు ఎన్టీఆర్ జిల్లా ట్రాఫిక్ ఏసీపీ ఎన్.సురేష్‌కుమార్‌రెడ్డి, సెంట్రల్ ఏసీపీ పి.భాస్కరరావు, ఆంధ్రప్రదేశ్ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్.కె.పురుషోత్తం, సీఈవో శశికాంత్, ఆంధ్రప్రదేశ్ బాక్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి లక్ష్మణ్‌దేవ్, ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి వై.వి.ఎస్.ఉమామహేశ్వరరావు ట్రోఫీలు అందజేశారు. కేవీఆర్ ట్రావెల్స్ అధినేత నాగరాజు, వ్యాపారవేత్త అమర్‌నాథ్, సురక్షా బ్రెడ్ బ్యాంక్ సెంటర్ అధినేత సురేష్, శాయ్ కోచ్ డి.ఎన్.వి.వినాయకప్రసాద్ టోర్నీకి స్పాన్సర్‌లుగా వ్యవహరించారు.



విజేతలకు ట్రోఫీలు అందజేస్తున్న దృశ్యం





రౌడీషీటర్ వద్ద 21 కిలోల గంజాయి స్వాధీనం

ఇబ్రహీంపట్నం: విజయవాడకు చెందిన రౌడీషీటర్ షేక్ నాగూర్ బాషాను ఇబ్రహీంపట్నం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద 21 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. పోలీస్‌స్టేషన్‌లో వెస్ట్‌జోన్ ఏసీపీ కె.హనుమంతరావు నిందితుడి వివరాలు శనివారం మీడియాకు వెల్లడించారు. సీఐ పి.శ్రీనుకు వచ్చిన సమాచారం మేరకు దొనబండ వద్ద తిరుగుతున్న షేక్ నాగూర్‌ను అదుపులోకి తీసుకోగా అతని వద్ద 21 కిలోల గంజాయి లభించింది. ఈ ఏడాది మార్చి 4న కొండపల్లి శాంతినగర్‌లో స్నేహితుని పుట్టినరోజు సందర్భంగా 13 మంది వ్యక్తులు గంజాయి తాగుతూ పోలీసుల కంటపడ్డారు. అప్పట్లో 12 మందిని అరెస్ట్ చేయగా 13వ వ్యక్తి తప్పించుకుని పారిపోయాడు. అతను నాగూర్ బాషాగా ఇప్పుడు గుర్తించారు. అతనిపై వివిధ పోలీస్ స్టేషన్లలో పలు కేసుల్లో రౌడీషీట్ ఉందన్నారు. గ్రామాల్లో గంజాయి రవాణా, విక్రయాలు జరిపితే 100కు ఫోన్ చేయాలని ఏసీపీ తెలిపారు.

IBPS RRB-XII NOTIFICATION RELEASED
POs 3190 VACANCIES Last Date: 21-6-2023
CLERKS 5650 VACANCIES Last Date: 21-6-2023
Batches on } 15-6-2023 (10 am - 1 pm)
Sreedhar's® COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Ph 2438383, 2441177, 9392668899
www.sreedharscce.com

పోర్టు నిర్మాణంతో జిల్లా ప్రగతి పథం


జగ్జీవన్ రామ్ విగ్రహావిష్కరణలో ఎంపీ బాలశౌరి, వేదికపై ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ తదితరులు

ఎంపీ వల్లభనేని బాలశౌరి

పమిడిముక్కల: బందరు పోర్టు నిర్మాణంతో జిల్లా ప్రగతి పథంలో పయనిస్తుందని, దేశానికి మణిహారంగా నిలుస్తుందని ఎంపీ వల్లభనేని బాలశౌరి తెలిపారు. మండలంలోని మామిళ్లపల్లి శివారు గంధ్రపువాని గూడెంలో ఏర్పాటు చేసిన మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ కాంస్య విగ్రహాన్ని ఎంపీ వల్లభనేని బాలశౌరి, శాసనసభ్యుడు కైలే అనిల్‌కుమార్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో బాలశౌరి మాట్లాడుతూ దేశాభివృద్ధికి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ రెండు కళ్ల లాంటివారని చెప్పారు. ఆ నేతల జీవితాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఎందరో నాయకులు పోర్టు నిర్మాణం చేస్తామని హామీలిచ్చి శిలాఫలకాలకే పరిమితమయ్యారని విమర్శించారు. బందరు పోర్టుతో జిల్లా అన్ని విధాలుగా అభివృద్ధి చెందనుందన్నారు. ఇటువంటి సంక్షేమ ప్రభుత్వం దేశంలోనే మరెక్కడా లేదన్నారు. రానున్న కాలంలో మరిన్ని నిధులు రాబట్టేందుకు కృషి చేస్తామని తెలిపారు. మామిళ్లపల్లి-గంధ్రపువానిగూడెం రహదారి అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తానని ఆయన హామీ ఇచ్చారు.

జగనన్న పాలనలో సంక్షేమం

ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ మాట్లాడుతూ జగనన్న పాలనలో ఇంటింటా సంతోషం నెలకొందన్నారు. ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అభివృద్ధికి నోచుకోని మారుమూల గ్రామాల్లో సైతం పర్యటించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తున్న ఎంపీ బాలశౌరికి కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీపీలు కాసాని వేద సుప్రజ, కొండేటి ఇందిర, దాసరి అశోక్ కుమార్, సర్పంచ్‌లు ఆముదాలపల్లి సుబ్రమణ్యం, కోట మణిరాజు, వైస్ ఎంపీపీలు కొడమంచిలి మహేష్, గంజాల సీతారామయ్య, మండల పార్టీ అధ్యక్షుడు యలమంచలి గణేష్, ఎంపీటీసీ జుఝువరపు శృతి, నియోజకవర్గ బూత్ కన్వీనర్ మారపాక మహేష్, పార్టీ నాయకులు యేనుగ మస్తాన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఘరానా దొంగ అరెస్ట్

840 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.1.20 లక్షల నగదు స్వాధీనం


నిందితుడి నుంచి స్వాధీనం చేసుకున్న బంగారు ఆభరణాలను పరిశీలిస్తున్న డీసీపీ విశాల్‌గున్ని

విజయవాడ స్పోర్ట్స్: విజయవాడ నగరంలో వరుస చోరీలకు పాల్పడుతున్న ఘరానా దొంగను జిల్లా పోలీస్ యంత్రాంగం అదుపులోకి తీసుకుంది. గతంలోనూ పలు దొంగతనాలకు పాల్పడి, జైలు జీవితం అనుభవించిన నిందితుడు యథావిధిగా చోరీ వృత్తినే కొనసాగిస్తున్నాడు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను పోలీస్ కమాండ్ కంట్రోల్ రూంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీసీపీ విశాల్‌గున్ని వెల్లడించారు. ఆయన కథనం మేరకు.. గుణదల ఆదర్శనగర్‌లోని ఓ ఇంట్లో ఈ నెల ఏడో తేదీన చోరీ జరిగింది. గుర్తు తెలియని వ్యక్తులు తాళం వేసి ఉన్న తన ఇంట్లోకి చొరబడి బీరువాలోని 54 కాసుల బంగారు ఆభరణాలు, రూ.2.50 లక్షల నగదు చోరీ చేశారని ఇంటి యజమాని గుణదల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీస్ కమిషనర్ టి.కె.రాణా ఆదేశాలతో క్రైం ఏడీసీపీ పి.వెంకటరత్నం నేతృత్వంలో గుణదల సీఐ పి.కృష్ణమోహన్, పటమట సీఐ డి.కాశీవిశ్వనాథ్, పోలీస్ కానిస్టేబుళ్లు ప్రతాప్, కిషోర్, అబ్దుల్‌రషీద్, ఆరిఫ్ ప్రత్యేక బృందాలుగా ఏర్పడి నిందితుడి కోసం గాలించారు. ఘటనా స్థలంలో సేకరించిన ఆధారాలు ఆర్ఆర్‌పేటకు చెందిన పాత నేరస్తుడు కోన నాగదుర్గా మోహన్‌కు సరిపోలడంతో నిందితుడిని శనివారం అదుపులోకి తీసుకుని విచారించారు. గతంలో పలు చోరీలకు పాల్పడిన దుర్గామోహన్ పలు కేసుల్లో అరెస్టయి గత నెల 28న జైలు నుంచి విడుదలయ్యాడు. జైలు నుంచి వచ్చిన వెంటనే పలు ప్రాంతాల్లో చోరీలకు పాల్పడ్డాడు. గుణదల ఆదర్శనగర్‌లోని గృహంతో పాటు రామవరప్పాడు రింగ్ ఫ్లైఓవర్ వద్ద ఓ దుకాణంలో దొంగతనానికి పాల్పడ్డానని, పటమటలోని ఓ అపార్ట్‌మెంట్‌లో చోరీకి విఫలయత్నం చేశానని నిందితుడు విచారణలో అంగీకరించినట్లు డీసీపీ విశాల్‌గున్ని తెలిపారు. నిందితుడి నుంచి 840 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.1.20 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

బుల్‌డోజర్ కింద పడి కార్మికుడి దుర్మరణం

కంచికచర్ల: బుల్‌డోజర్ డ్రైవర్ నిర్లక్ష్యంతో రాతి క్రషర్‌లో కార్మికుడిగా పనిచేస్తున్న వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో శనివారం జరిగింది. ఎస్ఐ పీవీఎస్ సుబ్రహ్మణ్యం కథనం ప్రకారం తెలంగాణ రాష్ట్రం గద్వేల్ జిల్లా వెంకంపేటకు చెందిన మల్లెబోయిన భీములు(28) మండలంలోని పరిటాల శివారు దొనబండ మెగా క్రషర్‌లో కార్మికుడుగా పనిచేస్తున్నాడు. శుక్రవారం రాత్రి కంకరను మరో చోటికి తరలిస్తుండగా డ్రైవర్ నిర్లక్ష్యంగా డోజర్‌ను నడపటంతో టైర్ల కింద భీములు పడి తీవ్ర గాయాల పాలయ్యాడు. విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

అవినీతి నిర్మూలనలో యువత కీలకపాత్ర

మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



గుణదల(విజయవాడ తూర్పు): దేశంలో పెరుగుతున్న అవినీతి నిర్మూలనకు యువత కీలక పాత్ర పోషించాలని మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు. శ్రీధర్స్ సీసీలో శిక్షణ తీసుకుని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన అభ్యర్థుల విజయోత్సవ సభ విజయవాడలోని ఆంధ్రా లయోల కాలేజీ ఆడిటోరియంలో శనివారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వెంకయ్యనాయుడు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువతపైనే ఉందని, చెడు వ్యసనాలకు యువత దూరంగా ఉండాలని కోరారు. కష్టపడి చదివి దేశంలో పెరుగుతున్న అవినీతిని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. ప్రభుత్వ సంస్థల్లో ఉద్యోగాల ప్రవేశానికి శిక్షణ ఇస్తున్న శ్రీధర్స్ సంస్థ ఇచ్చిన శిక్షణను సద్వినియోగం చేసుకుని ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులను అభినందించారు. కార్యక్రమంలో శ్రీధర్ సంస్థ డైరెక్టర్లు కె.శ్రీధర్, బి.సీతారామరెడ్డి పాల్గొన్నారు.

శ్రీ జగన్నాథస్వామి వారి దేవస్థానము
వడాలి (గ్రా), ముదినేపల్లి (మం), ఏలూరు జిల్లా.
e-Procurement Tender
NIT No. S/COE/413/2023 Dt. 09-05-2023
ఏడు అంతస్తుల రాజగోపురం నిర్మాణం కొరకు e-Procurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు https//tender.apeprocurement.gov.in వెబ్‌సైట్‌ను చూడగలరు.
ఇట్లు, కార్యనిర్వహణాధికారి

సాక్షి సండే క్లాసిఫైడ్స్

EDUCATION
■ శ్రీనివాస బిజినెస్ ఎడ్యుకేషన్ 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 Certified. APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్శిటీ ద్వారా BA, B.Com, B.Sc, MA, M.Com, M.Sc. ✆ 99493 08940
■ ఎటువంటి ఎంట్రన్స్ లేకుండా / డొనేషన్స్ లేకుండా చెన్నైలోని ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాలల్లో B.Tech అడ్మిషన్స్. పూర్తి వివరాలకు AP స్టూడెంట్స్ మరియు పేరెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ G.N.Kumar ✆ 92931 13012, 79931 44314, 81258 51281

ADMISSIONS
■ Andhra Loyola College, Vijayawada - Courses. • B.Sc. AI & ML / Big Data Eli : Inter M.P.C / M.E.C ; BS - MS - AIML, Data Science / BBA - Aviation / BBA - Business Analytics. Eli : Inter Any Group ; B.Sc. Agriculture. Eli ; Bi.Pc / Diploma Ag. (ICAR Syllabus) 100% Jobs, IBM Collaboration - (C). Ph : 99125 67659, 88866 54339

HOME TUITIONS
■ ప్రత్యూష (ఆన్‌లైన్ & హోమ్) ట్యూషన్స్: LKG to PG, NEET, IIT, EAMCET, B.Tech, CA-CPT, BITSAT అల్ ట్యూటర్స్ కావాలన్నా సంప్ర॥ VJA. ✆ 92900 05677, 74165 35749

COACHING
■ KR's Academy (Estd 1999) JEE Mains, EAMCET, NEET Long Term & Inter : MAT, Phy, Che (obl) Coaching. Moghalrajpuram VJA ✆ 98485 58159, 70933 57265

DISTANCE EDUCATION
■ ఆంధ్రా యూనివర్శిటీ ద్వారా BA, B.Com, B.Sc., M.A., M.Com, M.Sc., MBA, MCA అడ్మిషన్లు జరుగుచున్నవి. భవ్య అకాడమి (Since : 2001) ఆథరైజ్డ్ స్టడీ సెంటర్ ✆ 80747 27692

PARAMEDICAL
■ పారామెడికల్: Inter, MLT, MPHW (F), Diploma in Medical Lab Technician, Diploma in Medical Imagining, Diploma in Anesthesai, Diploma in Cardiology Tech, Diploma in Opthalmic Assistant అడ్మిషన్లు జరుగుచున్నవి. తమ్మినేని ఇన్‌స్టిట్యూట్, VJA. Dr. T. రామకృష్ణ. ✆ 98482 42880.

REAL ESTATE
■ బెంజిసర్కిల్ నుండి ఉయ్యూరు వరకు ప్లాట్స్, పొలములు అమ్మదలచిన, కొనదలచిన సంప్రదించండి. మరియు పొలములు, స్థలములు డెవలప్‌మెంట్‌కు కూడా తీసుకొనబడును. ఫోన్ : 91774 36308

FLAT FOR SALE
■ బందరు రోడ్డు, V.R. సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజి ఎదురు పద్మజా నగర్‌లో గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న 3 BHK ఈస్ట్‌ఫేస్ ఫ్లాట్స్ అమ్మకం. ఫోర్‌కి ఒక ఫ్లాట్ మాత్రమే. ✆ 94400 31268
■ 2 BHK Flat for Sale. Sri Kamadhenu Nivas, East Face, Lift & Car Parking, Prime location, Near Benz Circle, Vijayawada ✆ 91771 46713
■ RR గార్డెన్స్, పటమట పోలీస్‌స్టేషన్ దగ్గర 2 BHK, 1100 S.ft. నార్త్ / ఈస్ట్, SF-A ఫ్లాట్ కబోర్డ్స్, లిఫ్ట్ కారు పార్కింగ్‌తో 14 వేలు అద్దె వచ్చే ఫ్లాట్ అమ్మకం. మ్యూజిక్ నేర్పబడును ✆ 92904 49428

■ LIC కాలనీ జయప్రకాష్‌నగర్ '0' లైన్ 4BHK ఫ్లాట్స్ 2600 Sftతో గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్నవి అమ్మకానికి కలవు. రెడీటు అక్యుపై ✆ 90305 06249
■ కానూరు మురళీనగర్‌లో గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న 1500 Sft. (N/W కార్నర్) గల 3 BHK ఫ్లాట్స్ అమ్మకానికి కలవు. ✆ 70750 17255, 90143 98982
■ 2 BHK డీలక్స్ ఫ్లాట్స్ గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్నవి. CRDA అప్రూవ్డ్ ఫ్లాట్స్ అయ్యప్పనగర్, శివాజి రోడ్డు, విజయవాడ. ✆ 89856 50007
■ మహానాడు రోడ్, గణేష్‌నగర్ కాలనీ, 1వ రోడ్‌లో ఫ్లోర్‌కి 1 చొప్పున 3 BHK; అంబాపురం 5వ రోడ్‌లో 3 BHK; మారుతీ నగర్, ప్రకాశరావు వీధిలో 4 BHK; పైపులరోడ్‌లో గ్రౌండ్ & ఫస్ట్ ఫ్లోర్ కమర్షియల్ బిల్డింగ్ (102 చ॥గ॥) అమ్మకం ✆ 94403 20398, 93943 24991, 93953 01959
■ లోటస్ ల్యాండ్ మార్క్ సెక్టార్ 4 లో పడమర ఫేసింగ్‌తో ఫ్లోర్‌కి ఒకటి చొప్పున 3 BHK ఫ్లాట్స్ అమ్మకం (2000 S.ft) ✆ 93953 01959, 93943 24991, 97007 76672
■ 3 BHK E/F in 7th Floor for Sale. Gated Community, Vertex Siri Signa, Ayappanagar, Vijayawada ✆ 99022 91002
■ VJA, మధురానగర్ మున్సిపల్ పార్క్ ప్రక్కన 3 BHK సూపర్ లగ్జరీ ఫ్లాట్స్ న్యూ కన్‌స్ట్రక్షన్ అన్ని సౌకర్యాలతో అమ్మకానికి కలవు. ✆ 90305 06249
■ 2200 Sft గల 3 BHK ఫ్లాట్స్ అన్ని సౌకర్యాలతో గృహ ప్రవేశానికి సిద్ధంగా కలవు. ధర 85 లక్షలు. అమరావతి రోడ్, బల్లెంవారి వీధి, VJA ✆ 9701798726, 9494449644
■ Brindavan Colony, Beside Siris Raju's House Spacious Deluxe 3 BHK 2285 Sft E/F & W/F Flats (Rs.7300/- Per Sft). Ph : 94403 04304
■ CTO కాలనీలో NCB కాలనీలో సెంట్రల్ ఎక్సైజ్ కాలనీలో మొగల్రాజపురం, కానూరు 3 B/R ఫ్లాట్స్ & బందరు రోడ్‌లో ఏలూరు రోడ్‌లో 5వ నెంబర్ రోడ్‌లో కమర్షియల్ స్పేసెస్ అమ్మకం. ఫోన్ 9246412213
■ 2 BHK, 550 Sft, South Facing, F5 Surya Apartment, Near Ankura, Lalitha Jewellers, Siddhartha Nagar, Vijayawada. Ph : 98850 16655
■ Vidyadhara Puram, Besides Invicon Sri Kovil Apartments, East Facing, 92 Sq Yards, 55 Ft. Depth, 15 Ft. Width, Cement Road. Call: 9000852577.


BUILDING FOR SALE
■ విజయవాడలో యూనివర్శిటీ ఆఫ్ హెల్త్‌సైన్స్ దగ్గర వెటర్నిటీ కాలనీలో Rd. No. 5లో 154.8 చ.గ.ల్లో గల 3 స్టేర్ బిల్డింగ్ రూ. 36 వేలు అద్దె వస్తున్నది కార్ పార్కింగ్‌తో అమ్మబడును. ✆ 99635 16301

HOUSE FOR SALE
■ చిట్టినగర్ ప్రైమ్ లొకాలిటీలో రెసిడెన్షియల్ & కమర్షియల్‌కి అనువైన 112 చ.గ. బిల్డింగ్ అమ్మకమునకు కలదు. సంప్ర ✆ 89858 66264
■ కబేళా సెంటర్, కెనరాబ్యాంక్ ప్రక్క సందులో వచ్చువెళ్ళ కంపెనీ దగ్గర 2 BHK, 70 చ॥గ॥, G+1 న్యూ ఇండిపెండెంట్ హౌస్ పడమర ఫేస్‌తో అమ్మకం, లోను, ప్లాను సౌకర్యంతో ✆ 81212 46444

■ ముత్యాలంపాడు గ్రామ పరిధిలో అజిత్ సింగ్‌నగర్ నందు 748 ఫ్లాట్ నెం. నందు 133.1/3 చ॥గ॥లలో ఉన్న ఇల్లు అమ్మకం. ✆ 78427 63924, 89859 33763
■ విజయవాడ, ప్రసాదంపాడులో నెలకు 80,000/- అద్దెలు వచ్చు 250 చ॥గ॥లో నిర్మించిన G+3+ పెంట్‌హౌస్ గల బిల్డింగ్ అన్ని సౌకర్యములతో అమ్మకం. 76720 94576
■ గన్నవరం దగ్గర, ఉంగుటూరు గ్రామంలో 240 గజాలలో ఉన్న జి + 1 బిల్డింగ్ గ్రౌండ్ ఫ్లోర్‌లో 6 రూమ్స్, ఫస్ట్ ఫ్లోర్‌లో 4 రూమ్స్ గల హౌస్ అమ్మకం. సెల్: 70954 61162, 78428 39846
■ నున్నలో న్యూ ఇండివిడ్యువల్ హౌసెస్ 100 చ॥గ॥ మరియు 120 చ॥గ॥లలో కలవు. బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. బిల్డర్. ✆ 9347447565
■ విజయవాడ సిటీ నూజివీడు రోడ్డులో & అన్ని ఏరియాలలో పేటింగ్స్, కబోర్డ్స్, కార్ పార్కింగ్ సౌకర్యాంతో, పార్కులు, కాలేజిలు షాపింగ్ దగ్గరలో, క్రొత్త బిల్డింగ్స్ బ్యాంక్ లోన్ సౌకర్యంతో అమ్మకం. 9346207177
■ 3 BHK, Individual House, 299 Sq.yds 1700 Sq feet, East Facing, Plot No.69, Golden Home's Edupugallu. Cont : 70323 77070, Mikkilineni Srinivasa Rao, HYD.
■ కానూరు రామాలయం సమీపంలో గ్రౌండ్ ఫస్ట్ ఇండివిడ్యువల్ హౌస్ కొత్త కనస్ట్రక్షన్ అమ్మకానికి కలదు. ఫోన్: 88010 60777, 94403 27053

LAND FOR SALE
■ ఎ.కొండూరు మండలం, విస్సన్నపేటకు 10 కి॥మీ దూరంలో మాధవరం అడ్డరోడ్ సెంటర్‌లో, రోడ్డుఫేస్‌కి 5 ఎకరాల మామిడితోట అమ్మబడును. సం॥ 99127 41012, 73820 02317

PLOTS FOR SALE
■ చిట్టినగర్, మిల్క్‌ప్రాజెక్ట్‌కు అర కి.మీ. దూరంలో 2000 చ.గజాలు తూర్పు ఫేస్ స్థలం అర్జంటుగా అమ్మకమునకు కలదు. సంప్ర: ✆ 73825 34729, 98857 09699
■ విజయవాడ, ఊర్మిళానగర్, కబేళ రోడ్డు ఫేస్, గొల్లపూడి పంచాయితీలో 335 చదరపు గజాల ఖాళీ స్థలం అమ్మబడును. సంప్ర॥ ✆ 99899 74889
■ VJA, బెంజిసర్కిల్‌కి 5 కి.మీ. గన్నవరం, బందరు రోడ్డు, కంచికచర్ల దగ్గర శ్రీగంధం మొక్కలతో ఇళ్ళ ప్లాట్స్ చ॥గ॥ 1,900/-, నుండి 17,500. సంప్ర : ✆ 99668 71039
■ అకునూరులో బందరు రోడ్డుకు దగ్గరగా గ. 5,500/-లకే 100, 110, 133, 200 గ. ప్లాట్లు కలవు & మీ బడ్జెట్‌లో నెప్పల్లి, కంకిపాడు, గోసాలలో కూడా కలవు. ✆ 93951 52789.
■ VJA, బెంజిసర్కిల్‌కి 6 కి.మీ. దూరంలో CRDA గేటెడ్ కమ్యూనిటీలో ప్లాట్లు, హౌసస్, విల్లాస్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజిస్ట్రేషన్‌తో కలవు. ✆ 94404 83810, 97054 33765
■ గోసాలలో సెంటు 4,50,000/-, వణుకూరులో 20 సెంట్ల ప్లాట్, సెంటు 2,50,000/-, వణుకూరులో కమర్షియల్ ప్లాట్‌లు కలవు. ఫోన్ : 93921 20399
■ తక్కువ ధరలో బందర్‌రోడ్డుకి 1 కి.మీ దూరంలో, గంగూరు గ్రామం ముందర 350 గజాల స్థలము అమ్మకానికి కలదు. పడమర ఫేస్ సంప్ర॥ 79972 11999, 80080 02244
■ గుంటూరు, గోరంట్ల నందు విల్లాస్‌ల దగ్గరగా క్లియర్ టైటిల్ గల 200 చ॥గ॥ దక్షిణం ఫేసింగ్ మాత్రమే కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్ చ॥గ॥ 13000/- Cont: 95021 68948



■ 200Sqyds. Plot for Sale sedimbi agraharam Machilipatnam. Contact: 9866031983, 9866840190
■ విజయవాడ, ప్రసాదంపాడు, బల్లెంవారి వీధి నుండి లోపలికి ఉత్తరం ఫేసింగ్ 18x62 కొలతలు గల స్థలం అమ్మకం. రూ. 35 వేలు, చ॥గ॥. ఫోన్ : 9866507986
■ kankipadu 63 Sq.yards nd 193 Sq.yards Open Plots For Sale. Edupugallu 2 BHK Flat 17 Lakhs. Poranki Salipeta road lo 420 Sq.yards Layout Plot. Nidamanuru poranki road 763 Sq.yards Plot. Interested buyers can call me on Siva : 85018 17789

COMMERCIAL SPACE FOR SALE
■ బందరురోడ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో 830 Sq. Yards, అందులో 500 గ॥జ॥లో బిల్డింగ్ నెలకి 2.50 లక్షలు అద్దెవచ్చు కమర్షియల్ స్పేస్ మొత్తంగా/ విడిగా అమ్మకం. ✆ 81429 29999, 94918 91713

PROPERTY FOR SALE
■ 230 గజములు 1.4 Cr, బెంజి సర్కిల్ ఈనాడు 0.5 KM, 10 ఫీట్ రోడ్, రామాలయం ప్రక్కన. ఫోన్ : 9611268368
■ 500Sq. Yds. West Face, 60x75 Purnanadampet Gandhi nagar VJA-3 Brokers Excuse Contact: 7989987662

SALE / LEASE
■ Site for Sale గుడివాడ మునిసిపాలిటీ ఏరియా బొమ్ములూరు గ్రామ పరిధిలో 1000 చ॥గ॥ ఇంటి స్థలం లీజ్/ అమ్మకం నోబ్రోకర్స్ ✆ 9704561177

LEASE / RENT
■ ఇబ్రహీంపట్నం VTPS రోడ్ నందు 50 సెంట్ల స్థలంలో ఫంక్షన్ హాల్ కట్టించి లీజు/ అద్దెకు ఇవ్వబడును. ఆసక్తి అనుభవం గలవారు సంప్ర: 9962526859, 7845721859

TO-LET
■ గొల్లపూడి అయ్యప్పస్వామి గుడి దగ్గర, కందుల హనుమాయమ్మ వీధిలో # 4-34/2 నందు ఆధునిక సౌకర్యాలతో 3 B/R-2 Portions అద్దెకు కలవు ✆ 99893 97979, 98480 10941
■ VJA, మధురానగర్, పసుపుతోటలో తూర్పు ఫేస్ న్యూ హౌస్ GFలో 2 BHK, 2nd ఫ్లోర్‌లో 1 BHK అద్దెకు కలదు. ఎంప్లాయిస్‌కు ప్రాధాన్యత (కేంద్రీయ విద్యాలయం దగ్గరలో) 90149 78305

తాజా వార్తల కోసం లాగాన్ అవ్వండి www.sakshi.com

■ 2 BHK హౌస్ @ కౌండిన్యనగర్, జ్యోతి విద్యాలయం రోడ్డు, 850 Sft, 1st Floor, ఈస్ట్ ఫేస్, పెనమలూరు బస్టాండ్ దగ్గరలో అద్దెకు కలదు. అద్దె: 6,500/- ✆ 94932 12434
■ 3 BHK for rent Abhinav Enclave, Ballem Vari Street. Lift Generator car parking. For employed only Contact 9848075914/9912025496

TO-LET COMMERCIAL
■ VJA, ఏలూరురోడ్డు, మట్టుగుంట ట్రాఫిక్ సిగ్నల్స్ (4రోడ్ల వద్ద) 12 B/R అటాచ్ బాత్ రూమ్స్‌తో 1 & 2 ఫ్లోర్స్ హాస్టల్స్, హాస్పిటల్స్, స్కూల్స్, ఆఫీసులకు అద్దెకు ✆ 94905 11849
■ విజయవాడ బందర్‌రోడ్డు బీసెంట్ రోడ్డు దగ్గర కమర్షియల్ బిల్డింగ్ సెల్లార్‌తో కలిపి 25,200 చదరపు అడుగులు ఉన్నటువంటి కమర్షియల్ బిల్డింగు ఫైర్ పర్మిషన్‌తో అద్దెకు ఇవ్వబడును. సంప్ర ✆ 92464 32324
■ 5 షాపుల అద్దెకు ఆఫీసులకు మరియు కమర్షియల్ ఫస్ట్ ఫ్లోర్లో నార్త్ ఫేస్ సుమారు 300x3, 240 & 90 Sft, గవర్నర్ పేట, Opp. BK Post Office. Cell: 8268256789, 9440368181

SERVICES

BEAUTY PARLOUR
■ మహిళల కోసం మేకప్, బ్యూటీషియన్ అంశాలలో పూర్తి స్థాయిలో అంతర్జాతీయ మేకప్ రంగ నిపుణురాలు రాఘవిరెడ్డి ఆధ్వర్యంలో 5 రోజుల ఉచిత శిక్షణా తరగతులు మా పార్లర్ నందు నిర్వహించబడును. ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాల దగ్గర, విజయవాడ. ఆసక్తిగల మహిళలు సంప్ర ✆ 95531 61333

BUSINESS OFFER
■ స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టకొని మంత్లీ ఫిక్స్‌డ్ ఇన్‌కం సంపాదించుకునే అద్భుత అవకాశం Experty చేత Trading Support లభించును. 96031 98091
■ ద్వారకా ఎంటర్‌ప్రైజెస్: పేపర్ ప్లేట్స్ & LED మెషిన్స్ పై ప్రతి నెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం. ఫోన్ 9310515624, 8800496710
■ పెట్టుబడి మీరే పెట్టు కొని ఇంట్లో ఉంటూ కొవ్వొత్తులు, ఫ్లోర్ తుడిచే మాప్స్, పెన్సిల్, పేపర్ ప్లేట్స్ తయారు చేసి మాకు ఇవ్వండి వీక్లీ పేమెంట్. ఫోన్ : 9491996566

PEST CONTROL
■ Dr. Pest Management Solutions చెదల నివారణలో అనుభవం కలిగిన సంస్థ ఏలూరు రోడ్డు, కొత్తవంతెన సెంటర్, విజయవాడ. సంప్ర॥ ✆ 99480 93509, 92917 01348

WANTED DEALERS
■ ప్రముఖ ఇంజిన్ ఆయిల్ కంపెనీకి డిస్ట్రిబ్యూటర్స్ / డీలర్స్ కావలెను. సంప్రదించండి. ✆ : 96633 63813 & 94936 18283

WANTED
■ Wanted Experienced Graduate Teachers in Biology and Primary Classes. Contact Immediately (Urgent) ✆ 9701553433.
■ ప్రముఖ వాచ్ షోరూంలో పనిచేయుటకు సేల్స్ గర్ల్స్ కావలెను. సంప్ర. అభయ్ టైమ్స్, షాపు నెం. 67, 68, స్వర్ణలోక్ కాంప్లెక్స్, ఏలూరు రోడ్డు, VJA ✆ 0866 - 2574077, 95537 22788.
■ మహానాడు రోడ్డులో హోటల్ జస్మీర్ దగ్గర ఒక్కరికి ఇంటి, వంట పని చేయుటకు పనిమనిషి (బ్రాహ్మణ, వైశ్యులకు ప్రాధాన్యత) కావలెను. ఉ. 7 గం నుండి 10.30 వరకు ✆ 98667 84488

■ Wanted Lady Teachers for All Subjects Primary (I to V) Subjects Teachrs for Biology & Mathematics for High School (VI to X), Qly: Degree with B.Ed, & PG Degree Preferable. Fluency in English is Essential, Computer Teacher also Needed. Sai Aruna EM High School, Chitti Nagar, Vijayawada-1. ✆ 80746 83700.
■ Lady Chemistry Teacher / Lecturer needed for a School / College in Vijayawada. Qualification : M.Sc., Chem, Salary : Rs. 30,000/-. Cont : ✆ 85230 58441
■ Wanted High School English, Primary English, Maths, Social & Lady Computer Teacher. N.B.L. Jain E.M. High School, Preferred Vijayawada Local candidates. ✆ 0866-2971116, 79890 05626
■ ప్రముఖ విద్యాసంస్థ నందు పనిచేయుటకు ఆసక్తిగల 'లేడీ టెలీకాలర్స్' కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. వివరములకు సంప్రదించండి ✆ 91824 23289
■ Online / Offline work from Home Opportunity Looking for 10 young & Dynamic People. Free Training provided. Contact ✆ 90631 31132
■ ప్రముఖ డిజిటల్ కంపెనీ నందు వర్క్ చేయుటకు సూపర్‌వైజర్స్ & వర్కర్స్ (జంట్స్) కావలెను. ఆటోనగర్, విజయవాడ ✆ 99123 41915
■ ప్రముఖ కంపెనీ యందు పనిచేయుటకు మార్కెటింగ్ మేనేజర్స్ + టీమ్ లీడర్స్ + టెలీకాలర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం + కమీషన్ ✆ 70327 43248
■ ఫీమేల్ రిసెప్షనిస్ట్, MLT టెక్నీషియన్, 2 వీలర్ ఉన్న PRO (మార్కెటింగ్) కావలెను. చిన్ని డయాగ్నోస్టిక్స్, మార్నింగ్ స్టార్ ట్రావెల్స్ ప్రక్కన, బెంజిసర్కిల్, పటమట, విజయవాడ. ✆ 98483 05991
■ Qualified and English fluency Primary and Higher Teachers for all subjects. Telugu Pandit, Drawing & PET required. Contact: 94901 96627
■ టాటా ఏస్ వాహనము నడుపుటకు లైసెన్స్ కలిగిన ఆటోడ్రైవర్లు మరియు హెల్పర్లు విజయవాడ లోకల్ నందు లోడింగ్ & అన్‌లోడింగ్ చేయుటకు కావలెను. మంచి జీతం. Cell: 9704070426
■ విజయవాడ, మట్టుగుంటలోని స్కూల్‌లో LKG to X వరకు అన్ని సబ్జెక్టులు బోధించుటకు టీచర్లు & ఆయాలు కావలెను. అర్హత: రిటైర్డ్ టీచర్లు, డిగ్రీ, B.Ed. ✆ 94921 95945, 83744 23963
■ ఎలక్ట్రీషియన్స్ మరియు హెల్పర్స్ కావలెను. వయస్సు: 18-30 సం॥లోపు, హౌస్ వైరింగ్‌లో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. సంప్ర: ✆ 83329 45498
■ లేడీ టెలీకాలర్స్ కావలెను. అనుభవం అవసరం లేదు. జీతం + ఇన్సెంటివ్స్ / కమీషన్. జాబ్ ట్రైనింగ్ ప్లేస్‌మెంట్ ఆఫీస్, విజయవాడ. ✆ 6305 774 994.
■ Teachers English, Science, Maths Lower Classes. Social Higher Classes. Sri Sathya Sai EM High School, Yanamalakuduru. ✆ 99498 93883
■ గుడివాడ మరియు కైకలూరులో 12 గం. డ్యూటీ చేయుటకు అనుభవం కలిగిన సెక్యూరిటీ గార్డులు కావలెను. సంప్రదించండి. ✆ 98667 93288
■ హైదరాబాద్‌లో అనారోగ్యంగా ఉన్న స్త్రీకి పనిచేసే ఆడ మనిషి కావలెను. ప్రముఖ కంపెనీలో (జాబ్స్) M/F మార్కెటింగ్ చేయుటకు కావలెను. ✆ 94401 57931, 98490 58673

■ విజయవాడ, అయోధ్యనగర్‌లోని చేయూత మానసిక దివ్యాంగుల శిక్షణా సంస్థలో చేయుటకు ఆసక్తిగల టీచర్లు, ఆయాలు, స్పీచ్ థెరపిస్టులు కావలెను. స్త్రీలకు ప్రాధాన్యత. ✆ 94404 21781
■ ప్రముఖ రియల్ ఎస్టేట్ & ఇన్సూరెన్స్ మార్కెటింగ్ ఆఫీసుకు లేడీ టెలీకాలర్స్, ఏజెంట్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఫిక్స్‌డ్ శాలరీ+కమీషన్ ✆ 9992 979718, 99929 79728
■ మా సెక్యూరిటీ సంస్థ నందు పనిచేయుటకు వాలెట్ డ్రైవర్స్, ఫీల్డ్ ఆఫీసర్స్, సెక్యూరిటీ గార్డులు, ఆయాలు, వార్డు బాయ్స్, హౌస్ కీపర్స్ కావలెను. ✆ 89194 17824, 81788 18122
■ విజయవాడ, తాడిగడపలో ఉన్న ప్రముఖ Footwear shop నందు Footwearలో అనుభవము కలిగిన Manager, Sales Men & Tally తెలిసిన Accountant కావలెను. ✆ 95427 05500
■ గన్నవరం దగ్గర అపార్ట్‌మెంట్స్ & ఆగిరిపల్లి దగ్గర ఫామ్ ల్యాండ్స్, ఓపెన్ ప్లాట్లు మార్కెటింగ్ చేయుటకు ఎగ్జిక్యూటివ్స్ కావలెను. శాలరీ + కమీషన్. సంప్ర॥ ✆ 84669 53361
■ శ్రీ సాయి అంజన చిట్‌ఫండ్స్, గాంధీనగర్, విజయవాడ బ్రాంచ్ నందు పని చేయుటకు రికవరీ స్టాఫ్ (Male) & అకౌంట్స్ స్టాఫ్ (Female) కావలెను. సంప్ర: 76600 08326, 63034 19997
■ ప్రముఖ బ్యాంక్ అనుబంధ సంస్థనందు పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (M) కావలెను. 10th, ఇంటర్ పాస్ అయిన అభ్యర్థులు సంప్ర: ✆ 98666 55870 email: sai31010@yahoo.co.in
■ రీజనల్ మేనేజర్స్, సీనియర్ మేనేజర్స్, మార్కెటింగ్‌కు కావలెను. ప్రముఖ కంపెనీకి మీ ఏరియాలలో మార్కెటింగ్ చేసుకోవచ్చు. M/F కావలెను. జీతం+ఇన్సెంటివ్స్. ✆ 70138 48778
■ విజయవాడలో గల మా ఆఫీసు నందు పని చేయుటకు ఫీమేల్ టెలికాలర్స్ కావలెను. వయస్సు: 32 below, శాలరీ: 12,000/-. సంప్ర॥ 70956 56039
■ ప్రముఖ ఇంటర్నెట్ సంస్థ విజయవాడ, తెనాలి, గుంటూరు నందు ఫీల్డ్ వర్క్ చేయుటకు వర్కర్స్ కావలెను. Qul: 9th, 10th, ITI, ఇంటర్, Sal: 10,000/- to 15,000/- ✆ 6300950372, 9115456456
■ ప్రముఖ కంపెనీ నందు మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్ టైమ్/ఫుల్‌టైమ్ పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలయును. జీతం: 15000 + ఇన్సెంటివ్స్, ఫ్రీ బుక్‌లెట్ కొరకు ✆ 83413 71684
■ ప్రముఖ ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ కంపెనీలో డెలివరీ ఎగ్జిక్యూటివ్స్‌గా పనిచేసుకుంటూ 35K (P.M) సంపాదించుకునే అవకాశం. 040-41892545
■ Pvt- బ్యాంక్, సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో జాబ్ చేయుటకు యువతీ, యువకులు వెంటనే కావలెను. Q: 10th - డిగ్రీ. పూర్తి వివరాలకు సంప్ర॥ ✆ 99660 90948
■ నెల్లూరులోని ప్రముఖ ఆఫ్‌సెట్ ప్రింటింగ్ ప్రెస్‌లో 2 కలర్ & పర్‌ఫెక్ట్ ఆఫ్‌సెట్ ప్రింటింగ్ మిషన్ ఆపరేటర్స్ & హెల్పర్స్ & బైండర్స్ కావలెను. రూమ్ + ఫుడ్ ఇవ్వబడును. సంప్రదించండి : 89194 01754
■ గ్లోబల్ సర్టిఫైడ్ కంపెనీ నందు గొప్ప అవకాశం. ఇంటివద్ద బేస్తూ నెలకు 20 వేలు పైన సంపాదన, నిరుద్యోగులు, గృహిణులు 18+ అందరూ అర్హులే. ఫోన్ : 78709 90339
■ Wanted Teachers for Primary, 6th to 10th all Subject Teachers, Comp Faculty, Sri Krishnaveni High School, Ajithsingh nagar, VJA. 9000555906
■ Wanted Lady Teachers and Front Office Assistant in E.M School in Ongole. Fluency is must Contact immediately. ✆ 98489 19945

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా రోజుకు 50 మెసేజ్‌లు పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సాప్ చేయండి. వివరాలకు కాల్ చేయండి. 95736 33520, 90596 33520
■ విజయవాడలో ఏలూరు రోడ్డు, రామ మందిరం రోడ్, బందరు రోడ్డు, మసీదు రోడ్డు బస్టాండ్, నూజివీడులో గొల్లపల్లిలో పనిచేయడానికి సెక్యూరిటీ గార్డ్సు కావలెను. ఇంట్లన్ పని చేయడానికి లేడీస్ కావలెను. సంప్ర: 93927 11998, 08812-235528
■ చెన్నై అసురస్ సోపు, డిటర్జెంట్ పౌడర్ అన్ని రకాల లిక్విడ్లను ఏ.పి.& తెలంగాణ వ్యాప్తంగా విక్రయించడానికి ఏరియాల వారిగా డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. 73965 77077.
■ విజయవాడలో SBS మాడ్యులర్ కిచెన్, కబోర్డ్స్ నందు వర్క్ చేయుటకు 2 వీలర్ కలిగిన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. 9949445899, 7396223698
■ లాస్య ఎంటర్‌ప్రైజెస్ కలెక్షన్ ఏజెన్సీలో పని చేయుటకు ఎగ్జిక్యూటివ్స్ అండ్ టీం లీడర్స్ అండ్ మేనేజర్స్ కావలెను. అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత. సెల్ : 9885596866
■ AP, TS న్యూస్ ఛానల్ నందు పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, మేనేజర్లు, విలేకర్లు, లేడీ టెలికాలర్స్ కావలెను. అనుభవం బట్టి మంచి జీతం. సంప్ర॥ 9966223396
■ VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోవడానికి స్త్రీలు/ పురుషులు అర్జెంటుగా కావలెను ఆయా, వార్డ్ బాయ్స్, నర్సులు, వంటవారు, RMP Dr, Q: 5th- డిగ్రీ, 10-30 వేలు జీతం, భో+రూం ఫ్రీ, Hyd, Ph: 7995365999
■ డాక్టర్ గైనకాలజీ DGO/MS/MD, అర్హత కలిగిన లేడీ డాక్టర్ నిజామాబాద్ కేంద్ర ఆసుపత్రిలో పనిచేయుటకు కావలెను. సంప్ర: డా॥ మోహన్ ఫోన్ : 9676406544
■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీ:16K-18K. ఏజెంట్ కమీషన్ 6K. ఫోన్ : 9640258899
■ శ్రీ పాండురంగ మెగా ఐస్‌క్రీమ్ పార్లర్ (జ్యూస్ షాపు) లో ప.గో. జిల్లా, పాలకొల్లు టౌన్‌లో పనిచేయుటకు హెల్పర్స్ యువకులు కావలెను. వయస్సు 30 సం॥ లోపు జీతం, వసతి + భోజనం + టిఫిన్ + టీ ఫ్రీ. 9346621376
■ షిర్డిసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో పనిచేయుటకు లేడీ వార్డెన్స్, ఆయాలు, భార్యా-భర్తలు, డ్రైవర్స్‌సాయి మందిరములో పూజారి కావలెను. ఫోన్ : 9391036931, 9246585901
■ సెక్యూరిటీ గార్డ్స్: ఏలూరు రోడ్డు, మొగల్ రాజ్‌పురం, భవానీపురం, గొల్లపూడి, ఇబ్రహీం పట్నం, గుంటుపల్లి & రాయన పాడు లలో పనిచేయుటకు కావలెను. ఫోన్ : 9247119881, 8142354461

FACULTY TEACHERS
■ English Teachers' Training to Get Trained, Certified & Get Highly Paid Jobs in Top 500 Edu. Inst. Contact : 9248481331

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి క్లాసిఫైడ్స్
ప్రకటన గోరంత! స్పందన కొండంత!!
ఎన్టీఆర్ జిల్లా : 9912225442
కృష్ణాజిల్లా : 9951602865

సాక్షి దినపత్రికలో ప్రకటనలకై మీ ప్రాంతంలోని మా ప్రతినిధులను సంప్రదించండి
విజయవాడ వెస్ట్ / భవానీపురం / విజయవాడ 1టౌన్ 7995092112
విజయవాడ సెంట్రల్ / గాంధీనగర్, ఎస్.ఎన్. పురం, బీసెంట్‌రోడ్, సూర్యారావు పేట 9010131135
విజయవాడ ఈస్ట్ / కృష్ణలంక, మొగల్రాజపురం, గుణదల, బెంజిసర్కిల్, ఆటోనగర్, పెనమలూరు, YSR తాడిగడప మున్సిపాలిటీ 9505507329
ఉయ్యూరు, కంకిపాడు 9010577706
గన్నవరం 9010210382
ఎన్టీఆర్ జిల్లా + కృష్ణాజిల్లా నాలుగు లైన్లు రూ. 600/- ప్రతి అదనపు లైను రూ. 150/- + 5% GST
ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం
పద్మ టవర్స్ బిల్డింగ్, రుక్మిణీ రైస్‌మిల్ రోడ్, మలబార్‌గోల్డ్ ఎదురు రోడ్, లబ్బీపేట, విజయవాడ.

క్లుప్తంగా

నగర వాసికి అల్లు అర్జున్ పరామర్శ



లబ్బీపేట(విజయవాడతూర్పు): సినీనటుడు అల్లు అర్జున్(బన్నీ) శనివారం నగరానికి విచ్చేశారు. నగరంలోని శైలజ థియేటర్ నిర్వాహకులు బాబీ తల్లి ఇటీవల మృతి చెందగా, శనివారం ఎంజీ రోడ్డులోని ఓ కల్యాణ మండపంలో సంస్మరణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో అల్లు అరవింద్‌తో పాటు, అల్లు అర్జున్, అల్లు శిరీష్ పాల్గొన్నారు. ప్రగాఢ సంతాపం తెలియజేయడంతో పాటు బాబీని వారు పరామర్శించారు. కొద్దిసేపు బంధువులు, పుర ప్రముఖులతో అల్లు అరవింద్, బన్నీ మాట్లాడారు.

ఏపీ కాంట్రాక్ట్ లెక్చరర్ల జేఏసీ కార్యవర్గం ఎన్నిక

కృష్ణలంక(విజయవాడతూర్పు): ఏపీ కాంట్రాక్ట్ లెక్చరర్ల జాయింట్ యాక్షన్ కమిటీ నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. గవర్నర్‌పేటలోని ఎం.బి.విజ్ఞాన కేంద్రంలో ఏపీ కాంట్రాక్ట్ లెక్చరర్ల జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో చైర్మన్‌గా కుమ్మరకుంట సురేష్, కో చైర్మన్లుగా కల్లూరి శ్రీనివాస్, లామా పద్మారావు, పి.సాయిరాజు, ఎం.రామకృష్ణ, తదితర కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ.. ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో జూన్ 2, 2014 నాటికి సర్వీస్‌లో ఉన్న ప్రతి కాంట్రాక్ట్ లెక్చరర్‌ను రెగ్యులర్ చేయాలని కోరారు. ఐదేళ్ల సర్వీసు నిబంధనను రద్దు చేయాలన్నారు.

ముస్లిం మైనార్టీల సంక్షేమానికి పెద్ద పీట



కృష్ణలంక(విజయవాడతూర్పు): గత నాలుగేళ్లలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ముస్లిం మైనారిటీల సంక్షేమానికి పెద్ద పీట వేసి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ గౌస్ మొహిద్దీన్ అన్నారు. హర్ దిల్ మే వైఎస్సార్–హమ్ సబ్ జగన్‌కే సాత్ కార్యక్రమంలో భాగంగా శనివారం కృష్ణలంకలో హైస్కూల్ రోడ్డులోని ఉమర్ ఏ ఫారుక్ మసీద్‌లో ముస్లిం పెద్దలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌస్ మొహిద్దీన్ మాట్లాడుతూ.. నగరం నుంచి నేరుగా హజ్ యాత్రకు వెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంబార్కేషన్ పాయింట్ ఏర్పాటు చేసిందన్నారు. దీనితో పాటు అదనంగా చార్జీల రూపంలో కేంద్రం విధించిన రూ.14.51 కోట్ల భారాన్ని భరించి హజ్ యాత్రికులకు గొప్ప మేలు చేసిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. మైనార్టీ పక్షపాతి జగన్‌మోహన్‌రెడ్డిని, వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్‌ను బలపర్చాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా వక్ఫ్ బోర్డు ఉపాధ్యక్షుడు షేక్ సుభాని, డైరెక్టర్ ఎండీ మోయిన్, షేక్ బడేమియా, ఎండీ ఇక్బాల్, మసీదు పెద్దలు షేక్ బాషా, చోటు, బాజీ, రహ్మతుల్లా తదితరులు పాల్గొన్నారు.

రామలింగేశ్వరుడి సన్నిధిలో ప్రత్యేక పూజలు

కంకిపాడు: స్థానిక శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ రామలింగేశ్వరస్వామి దేవస్థానం ప్రాంగణంలో పూజా కార్యక్రమాలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ ప్రాంగణంలో ఈనెల 12న జీవ ధ్వజస్తంభ పునః ప్రతిష్టా మహోత్సవం, మహా కుంభాభిషేకం నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. శనివారం విశేష పూజా కార్యక్రమాలతో ధ్వజస్తంభ పునః ప్రతిష్టా మహోత్సవాలకు అంకురార్పణ చేశారు. అనంతరం గ్రామోత్సవం జరిపించారు. జీవధ్వజస్తంభాన్ని గ్రామవీధుల్లో ఊరేగించారు. పూజా కార్యక్రమాలను నిర్వాహక ప్రతినిధులు పర్యవేక్షించారు.

ఆరోగ్యంగా జీవిద్దాం

- వ్యాయామం, ఆహార నియమాలపై ప్రజల దృష్టి
- నడకపై ఆసక్తి చూపుతున్న నగర ప్రజలు
- వ్యాధులను అదుపులో ఉంచుకునే యత్నం
- ఇంట్లోనే పరీక్షలు చేసుకుంటున్న వైనం



వాకింగ్ చేస్తున్న నగర వాసులు

లబ్బీపేట(విజయవాడతూర్పు): కరోనా అనేక గుణపాఠాలు నేర్పింది. దీంతో ప్రజలు ఆరోగ్యంపై శ్రద్ధ చూపుతున్నారు. మన ఆరోగ్యం.. మన చేతులో ఉందంటూ నగరవాసులు జీవనశైలి, వ్యాధులపై ప్రత్యేక దృష్టి పెట్టారు. వ్యాధి నిరోధక శక్తి పెంపునకు పోషకాహారం తీసుకుంటున్నారు. ఇవన్నీ మనకు తెలిసినవే అయినా కరోనా మరోసారి గుర్తు చేసింది. పోషకాహారంతోపాటు తరచూ ఆరోగ్యం పరీక్షలు చేయించుకున్నారు. ఒకప్పుడు యాభై ఏళ్లు దాటిన వారిలో మధుమేహం, రక్తపోటు వంటి వ్యాధులు సోకేవి. ఇప్పుడు మూడు పదుల వయస్సులోనే చుట్టుముడుతున్నాయి. ఆ వయస్సువారు ఏ ఇద్దరు కలిసినా ఈ రెండు వ్యాధులపై చర్చించుకుంటున్నారు. వ్యాధి వచ్చిన వారు అదుపులో ఉంచడానికి, రాని వారు ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. దీనిలో భాగంగా రోజూ వ్యాయామం, ఆహార నియమాలు పాటిస్తున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో నగరంలోని ఏ రోడ్డులో చూసినా వాకర్స్ కనిపిస్తున్నారు. వాకింగ్, సైక్లింగ్ చేస్తే వ్యాయామంతో పాటు, మానసిక ఉల్లాసంతో వత్తిళ్ల నుంచి ఉపశమనం కలుగుతుందని వైద్యులు చెపుతున్నారు.

పెరిగిన ఆరోగ్య స్పృహ

ప్రతి ఒక్కరూ ఆరోగ్య నియమాలు పాటిస్తున్నారు. వ్యాయామం, యోగా, ధ్యానం వంటి వాటిపై ఆసక్తి చూపుతున్నారు. మరోవైపు ఆహార నియమాలపై దృష్టి సారిస్తున్నారు. ఇటీవల కాలంలో నగర వాసుల్లో సిరిధాన్యాల వినియోగం బాగా పెరిగింది. డ్రై ఫ్రూట్స్, ఫ్రూట్స్ కూడా నగర ప్రజలు ఎక్కువగా తీసుకుంటూ, ఆరోగ్య నియమాలు పాటిస్తున్నారు. ఒబెసిటీ బారిని పడకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

నడకపై దృష్టి

నగర ప్రజలు వాకింగ్‌పై దృష్టి పెట్టారు. ఉదయం, సాయంత్రం వేళ ఏ రోడ్డులో చూసినా వాకింగ్ చేస్తూ కనిపిస్తున్నారు. వయస్సుతో సంబంధం లేకుండా, మగవారితో పాటు, మహిళలు సైతం వాకింగ్ చేస్తూ కనిపిస్తున్నారు. ప్రజల ఆసక్తి, అభిరుచులకు అనుగుణంగా కార్పొరేషన్ సైతం పలు పార్కులు, కాల్వగట్లుపై వాకింగ్ ట్రాక్‌లు ఏర్పాటు చేసింది.

అదుపులో ఉంచుకునే యత్నం

ప్రభుత్వ గణాంకాల ప్రకారం 35 ఏళ్లు దాటిన వారిలో 14 శాతం మంది మధుమేహం, 12.5 శాతం మంది రక్తపోటు వ్యాధి గ్రస్తులు ఉన్నారు. వాస్తవంగా మరింత మంది ఉంటారనేది అంచనా. అంతేకాకుండా ప్రీ డయాబెటిస్, రక్తపోటు వచ్చే అవకాశం ఉన్న వారు రెట్టింపు సంఖ్యలో ఉన్నారు. వీరంతా ఆహార నియమాలు, వ్యాయామంపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నారు. వైద్యుల సూచనలు, సలహాలు పాటిస్తున్నారు.

ఇంట్లోనే పరీక్షలు

ఇప్పుడు ఏ ఇంట్లో చూసినా గ్లూకోజ్ మీటర్, డిజిటల్ బీపీ మిషన్‌లు ఉంటున్నాయి. తమకు ఉన్న వ్యాధులు అదుపులో ఉన్నాయో లేదో ఇంట్లోనే చెక్ చేసుకుంటున్నారు. ఏదైనా స్థాయిలు పెరిగితే వైద్యులను సంప్రదిస్తున్నారు. కరోనా తర్వాత థర్మా మీటర్, పల్స్‌ఆక్సిమీటర్‌లు కూడా మెడికల్ కిట్‌లో భాగమయ్యాయి. వెయిట్ మిషన్‌లు కూడా ఇంట్లోనే ఉంటున్నాయి.

ప్రజల్లో అవగాహన పెరిగింది



కరోనా తర్వాత ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన బాగా పెరిగింది. అందులో భాగంగా ముందస్తుగానే పరీక్షలు చేయించుకోవడం, అవసరమైన మందులు వాడుతున్నారు. ఆహార నియమాలు, వాకింగ్ వంటి వాటిపై దృష్టి సారిస్తున్నారు. నా వద్దకు మధుమేహం, రక్తపోటు ప్రీ స్టేజ్‌లో ఉన్న వారు వస్తున్నారు. సూచనలు సలహాలు ఇచ్చి పంపుతున్నాం.

– డాక్టర్ సొంగా వినయ్‌కుమార్, ప్రొఫెసర్ ఎనస్థీషియా విభాగం, జీజీహెచ్

మూడు కిలోల గంజాయి స్వాధీనం.. ఇద్దరి అరెస్ట్

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): గంజాయి కలిగి ఉన్న ఇద్దరు యువకులను కొత్తపేట పోలీసులు శనివారం అరెస్టు చేసి వారి నుంచి 3 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొత్తపేట సీఐ సుబ్రహ్మణ్యం శనివారం సాయంత్రం రైల్వే ఆఫ్ యార్డు వద్ద గస్తీ నిర్వహిస్తున్నారు. ఆ సమయంలో ఇద్దరు యువకులు మోటార్ బైక్‌పై అనుమానాస్పదంగా కనిపించారు. దీంతో వారిని విచారించగా, వారు పొంతన లేని సమాధానం చెప్పడంతో సీఐ వారి వద్ద ఉన్న చేతి సంచిని తనిఖీ చేశారు. తనిఖీల్లో మూడు కిలోల గంజాయిని గుర్తించారు. నిందితులపై కేసు నమోదు చేయడంతో పాటు వారి నుంచి బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు.

రిటైర్డ్ లెక్చరర్ వీరబ్రహ్మం మృతి



మధురానగర్(విజయవాడ సెంట్రల్): ప్రముఖ చరిత్ర అధ్యాపకుడు, మానవతావాది పెసరలంక వీరబ్రహ్మం(86) శనివారం సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందారు. 1962 నుంచి 1995 వరకు ఆంధ్రలయోల కళాశాలలో చరిత్ర అధ్యాపకునిగా విశేష సేవలు అందించారు. నెల రోజుల క్రితమే వీరబ్రహ్మం భార్య మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన పరిస్థితి విషమించటంతో శనివారం తుదిశ్వాస విడిచారు. ఆయనకు ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

సిల్టు తొలగింపు నూరు శాతం పూర్తి చేయాలి



డ్రెయిన్లలో మురుగు పారుదలను పరిశీలిస్తున్న కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

పటమట(విజయవాడతూర్పు): వర్షాకాలం ప్రారంభమవ్వకముందే మురుగు కాలువల్లో సిల్టు తొలగించే ప్రక్రియ నూరు శాతం పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. 53వ డివిజన్ కొత్తపేట గాంధీహిల్ సమీపంలోని అవుట్ ఫాల్ డ్రెయిన్, 34వ డివిజన్ కేదారేశ్వరపేట గుంట కాలనీ తదితర ప్రాంతాల్లో శనివారం అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. మేజరు అవుట్ ఫాల్ డ్రెయిన్స్, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ, ప్రధాన, అంతర్గత రహదారుల్లో జరుగుతున్న పారిశుద్ధ్య నిర్వహణ విధానాన్ని, సైడ్ డ్రెయిన్లలో మురుగునీటి పారుదల విధానాన్ని పర్యవేక్షించి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. కొత్తపేట గాంధీహిల్ పక్కన అవుట్ ఫాల్ డ్రెయిన్‌కు ఏర్పాటు చేసిన ఐరన్ స్క్రీన్‌ను పరిశీలించారు.

వ్యర్థాలు వేయకుండా చూడాలి..

పారిశుద్ధ్య నిర్వహణకు అవరోధంగా కాలువల మీద ఆక్రమణలను తొలగించాలని, డ్రెయిన్స్‌లో పూర్తి స్థాయిలో సిల్ట్ తొలగించాలని కమిషనర్ ఆదేశించారు. కాలువల్లో చెత్త, వ్యర్థాలు వేయకుండా చూడాలని సంబంధిత అధికారులను సూచించారు. ప్రధానంగా ఇంజినీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళికా విభాగం సమన్వయంతో పని చేసి రోడ్లపై నీటి నిల్వలు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి మ్యాన్‌హోల్, కల్వర్ట్ మూతలు తీసి శుభ్రపరచి, నీటి పారుదల సక్రమంగా జరిగేలా చూడాలన్నారు. అనంతరం డివిజన్ పరిధిలో మంచినీటి సరఫరా సంబంధించి వాటర్ పైప్ లైన్ లీకేజీలు లేకుండా చూడడంతో పాటు యూజీడీల్లో మురుగునీటి పారుదలలో ఎటువంటి ఇబ్బంది కలుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ నారాయణమూర్తి, ప్రజారోగ్య అధికారులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

యువ కవులను ప్రోత్సహించేందుకు కృషి



వెంకటేష్‌కు పురస్కారం ప్రదానం చేస్తున్న రాధేయ, మాధవరావు, వీరలక్ష్మిదేవి తదితరులు

విజయవాడ కల్చరల్: యువ కవులలోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడానికి నిరంతరం కృషి చేస్తున్నామని డాక్టర్ రాధేయ పురస్కార కమిటీ సభ్యుడు దోర్నాదుల సిద్ధార్థ అన్నారు. పురస్కార కమిటీ ఆధ్వర్యంలో బందరురోడ్డులోని బాలోత్సవ భవన్‌లో శనివారం యువకవి తెలుగు వెంకటేష్‌కు డాక్టర్ రాధేయ పురస్కార సభ, కవి సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించింది. దోర్నాదుల సిద్ధార్థ మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో కృషి చేసి అనేక గ్రంథాలు రచించిన సాహితీ ప్రముఖుడు అధ్యాపకుడు డాక్టర్ రాధేయ పేరుతో 2010వ సంవత్సరంలో పురస్కారాలు ఇవ్వడం ప్రారంభించామన్నారు. నాటి నుంచి తెలుగు సాహిత్యంలో విశేష కృషి చేసిన వారిని కమిటీ గుర్తించి వారికి పురస్కారాలు ప్రదానం చేస్తునట్లు తెలిపారు. 2023 సంవత్సరానికి గానూ కర్నూలుకు చెందిన తెలుగు వెంకటేష్‌కు డాక్టర్ రాధేయ పురస్కారం ప్రదానం చేస్తున్నట్లు తెలిపారు. సాహితీవేత్త కోసూరి రవికుమార్ వెంకటేష్ కవిత్వ విశేషాలను వివరించారు. నిర్వాహకులు తెలుగు వెంకటేష్‌కు పురస్కార ప్రదానం చేశారు. పురస్కార సభలో విద్యావేత్త బండ్ల మాధవరావు, రచయిత్రి డాక్టర్ వాడ్రేవు వీరలక్ష్మీదేవి, కవి విమర్శకులు డాక్టర్ రాధేయ పాల్గొన్నారు. యువ కవి అనిల్ డ్యానీ ఆధ్వర్యంలో వర్తమాన సమస్యలను ప్రస్తావిస్తూ వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కవులు కవితా గానం చేశారు.

నూతన విద్యావిధానంపై అవగాహన సదస్సు



విగ్రహానికి పూలమాల వేసి సదస్సును ప్రారంభిస్తున్న కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్స్

మధురానగర్(విజయవాడసెంట్రల్): దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న జనభాగిదారీ పక్షోత్సవాల్లో భాగంగా సత్యనారాయణపురం కేంద్రీయ విద్యాలయంలో శనివారం నూతన విద్యావిధానం – 2020 పై అవగాహన సదస్సు జరిగింది. కేంద్రీయ విద్యాలయం నంబర్ – 1 ప్రిన్సిపాల్ ఎంవీ రావు అధ్యక్షతన జరిగిన సదస్సులో కేంద్రీయ విద్యాలయం నంబర్ – 2 ప్రిన్సిపాల్ డాక్టర్ పీవీఎస్ఎస్ఎస్ఆర్ కృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని నూతన విద్యా విధానాన్ని వివరించారు. దేశ ప్రగతి కోసం పాటు పడే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దే విధానాలను వివరించారు. జనభాగిదారి కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీసే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అలాగే ఉపాధ్యాయులకు నూతన పద్ధతులపై కాలానుగుణంగా మార్పులను దృష్టిలో ఉంచుకుని చేపట్టాల్సిన విధానాలను వివరించారు. ప్రిన్సిపాల్ ఎంవీ రావు మాట్లాడుతూ మారుతున్న కాలానుగుణంగా విద్యాబోధన జరగాలన్నారు. విద్యార్థులు చదువు పట్ల ఆసక్తి కలిగించటానికి తీసుకోవాల్సిన విధానాలను తెలిపారు. జనభాగిదారీ కార్యక్రమాలు ఈనెల 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా విద్యార్థులకు క్విజ్, పోస్టర్ మేకింగ్, రంగోలి, స్లోగన్ తదితర సాంస్కృతిక కార్యక్రమాల్లో పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయం సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

వేర్వేరు ప్రాంతాల్లో బంగారు ఆభరణాల చోరీ

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ఇంటి తాళాలు పగులగొట్టి చోరీకి పాల్పడిన ఘటనపై భవానీపురం పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం విద్యాధరపురం రావిచెట్టు సెంటర్‌కు చెందిన వరద లక్ష్మి కుటుంబ పనుల మీద ఇంటికి తాళం వేసి గత ఏప్రిల్‌లో విజయనగరం వెళ్లారు. భర్త అనారోగ్యం కారణంగా అక్కడే ఉన్నారు. శనివారం ఉదయం 10 గంటల సమయంలో విజయనగరం నుంచి తిరిగి విజయవాడలోని ఇంటికి వచ్చారు. ఇంటి తాళం పగలగొట్టి ఉంది. ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువా తెరిచి ఉంది. బీరువాలోని చెవి కమ్మలు, ఒక జత మాటీలు, మొత్తం ఎనిమిది గ్రాములు బంగారు ఆభరణాలు కనిపించలేదు. దీంతో బాధితురాలు లక్ష్మి భవానీపురం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

రామరాజ్యనగర్‌లో..

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): కబేళా సెంటర్ రామరాజ్యనగర్‌కు చెందిన కోన సునీత టైలరింగ్ చేస్తూ జీవనం సాగిస్తోంది. సునీత తల్లి ఆరోగ్యం సరిగ్గా లేకపోవడంతో వైజాగ్ వెళ్లి శనివారం ఉదయం వచ్చింది. ఇంటికి వచ్చి చూడగా ఇంటి తాళాలు పగులగొట్టి ఉన్నాయి. బీరువాలో పెట్టిన ఏడు గ్రాముల బంగారు వస్తువులు కనిపించలేదు. దీనిపై సునీత భవానీపురం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

13 గ్రాముల బంగారు ఆభరణాల చోరీ

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): రామరాజ్యనగర్ కబేళా సెంటర్‌కు చెందిన ముక్కు పద్మావతి వేసవి సెలవుల్లో మార్కాపురంలోని కుమార్తె ఇంటికి వెళ్లింది. శనివారం మార్కాపురం నుంచి తిరిగి ఇంటికి వచ్చి చూడగా తాళాలు పగులగొట్టి ఉన్నాయి. ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువాలోని బట్టలు చిందరవందరగా పడి ఉన్నాయి. అందులోని బంగారు ఉంగరాలు రెండు, చెవి బుట్టలు ఒక జత కనిపించలేదు. దీనిపై పద్మావతి పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. మొత్తం 13 గ్రాముల బంగారు ఆభరణాలు చోరీ అయినట్లు ఫిర్యాదులో పేర్కొంది.

స్వయం ఉపాధి కోర్సుల్లో శిక్షణ

మొగల్రాజపురం(విజయవాడతూర్పు): ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన పథకంలో భాగంగా పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు స్వయం ఉపాధి కోర్సుల్లో ఉచిత శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.కనకారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఎలక్ట్రీషియన్ డొమెస్టిక్ సొల్యూషన్స్, పంబ్లర్ కోర్సుల్లో విజయవాడలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాల ఆవరణలోనే శిక్షణ ఇస్తామన్నారు. శిక్షణ పూర్తి చేసిన వారికి కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన సర్టిఫికెట్‌ను అందజేస్తామని చెప్పారు. ఆసక్తి ఉన్న వారు ఈ నెల 15వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని, ఇతర వివరాలకు 0866-2475575, 77804 29468, 91825 34259 నంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు.

ప్రాణం తీసిన ఈత సరదా



మృతి చెందిన తిరుమలశెట్టి అజయ్

తాడేపల్లిరూరల్: ఈత సరదా ఓ బీటెక్ విద్యార్థి ప్రాణం తీసింది. విజయవాడ అయ్యప్పనగర్‌కు చెందిన ఓ నలుగురు స్నేహితులు కృష్ణానదిలోని దిగువ ప్రాంతంలో ఈతకు దిగగా, అందులో ఇద్దరు విద్యార్థులు గల్లంతయ్యారు. తోటి స్నేహితులు వారిలో ఒకరిని రక్షించగా మరొకరు మృతి చెందారు. ఎస్ఐ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం విజయవాడ అయ్యప్పనగర్‌లో నివాసముండే తిరుమలశెట్టి ఏసుబాబు, విజయ శాంతి దంపతుల ఏకైక కుమారుడు తిరుమలశెట్టి అజయ్ (21) గుడ్లవల్లేరులోని ఓ ప్రైవేటు కళాశాలలో బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. శనివారం సెలవు కావడంతో స్నేహితులైన కంకిపాడుకు చెందిన రామకృష్ణ ప్రవీణ్, గుంటూరు జిల్లా ఫిరంగిపురంకు చెందిన అమీద్ మీరా, విజయవాడ వన్‌టౌన్‌కు చెందిన కరీముల్లా నలుగురు కలసి కృష్ణానది దిగువ ప్రాంతంలోని పుష్కర ఘాట్ల వద్ద ఉన్న నీటిలో స్నానం చేసేందుకు దిగారు. ప్రమాదవశాత్తు అజయ్‌కుమార్, రామకృష్ణలు నీటిలో మునిగిపోగా మిగిలిన ఇద్దరు స్నేహితులు రామకృష్ణను బయటకు తీసుకురాగలిగారు. అజయ్‌కుమార్ నీటిలో మునిగిపోవడంతో స్నేహితులు పెద్దగా కేకలు వేయడంతో స్థానికులు నీటిలో దిగి ప్రయత్నించినా ఎటువంటి ఫలితం లభించలేదని, తాడేపల్లి పోలీసులకు సమాచారం అందించగా సంఘటనా స్థలానికి వెళ్లి గజ ఈతగాళ్ల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టామని, అజయ్ మృతదేహం లభించిందని, జరిగిన ఈ సంఘటనపై తండ్రి ఏసుబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

వీరవల్లిలో యువకుడి ఆత్మహత్య

హనుమాన్‌జంక్షన్ రూరల్: బాపులపాడు మండలం వీరవల్లిలో ఓ యువకుడు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సేకరించిన వివరాల ప్రకారం.. వీరవల్లికి చెందిన తొమ్మండ్రు చందు, ఇలపర్తి ఇంద్రలు తీన్‌మార్ డప్పు వాయిద్య బృందంలో కళాకారులు. ఈ నేపథ్యంలో వారం రోజుల క్రితం తొమ్మండ్రు చందుకు చెందిన ఐఫోన్ పోయింది. అంతేకాక అతని ఐఫోన్‌లో వినియోగించే ఫోన్‌పే అకౌంట్ నుంచి రూ.26 వేలు నగదు కూడా బదిలీ అయినట్లుగా బ్యాంకు స్టేట్‌మెంట్ ద్వారా చందు గుర్తించాడు. దీనిపై వీరవల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఫోన్‌పే మనీట్రాన్స్‌ఫర్ వివరాల ఆధారంగా చందు స్నేహితుడు ఇలపర్తి ఇంద్ర (23)పై అనుమానం వ్యక్తం చేయటంతో పోలీసులు అతన్ని పిలిచి విచారణ చేశారు. పోలీసుల విచారణలో చందు ఐఫోన్‌ను దొంగిలించినట్లుగా ఒప్పుకున్న ఇంద్ర, ఆ ఫోన్‌ను కూడా ఇంట్లోనే దాచిపెట్టినట్లుగా వెల్లడించాడు. ఈ నేపథ్యంలో ఇంద్ర శనివారం గ్రామ శివారులోని చెరువు గట్టు వద్ద చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడటం వీరవల్లిలో కలకలం రేపింది. తోటి డప్పు వాయిద్యకారుడి సెల్‌ఫోన్ దొంగిలించటం, అతని ఫోన్‌పే ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేయటం వంటి ఘటనలు బహిర్గతం కావటంతో ఇంద్ర ఆత్మహత్యకు పాల్పడినట్లుగా భావిస్తున్నారు. ఘటనపై వీరవల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL
Gr. & 1st Floor, Door No. 31-31-21, Sri Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020

O.A. No. 164 of 2020

BETWEEN:
Union Bank of India, Bharathi Nagar Branch, Vijayawada, Rep. by its Branch Manager ... Applicant
AND :
Sahasra Agencies, Rep. by its Prop : Vanga Venkata Subbareddy and another ... Defendants

SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEFS PRAYED FOR SHOULD NOT BE GRANTED

To
D -1 : M/s. Sahasra Agencies, Rep. by its prop : Vanga Venkata Subba Reddy, R/o. D.No. 2-27/4, Mallempudi Village, Tadepalli Mandal, Guntur - 522303
D -2 : Mr. Veerabhadra Narendra Reddy, S/o. Veerabhadra Lakshmana Reddy, R/o. D.No. 60-14-8, Road No. 4, SBI Colony, Siddhartha Nagar, Moghalrajpuram, Vijayawada - 520010

1) Whereas the applicant has instituted an application under section 19 of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 against you (Defendants 1 to 4) for the recovery of sum of mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this Tribunal at 10.30 a.m. or at such time immediately thereafter according to the convenience of Tribunal on 12-09-2023 to answer the claim.
2. You are directed to collect the annexure on your appearance before the Tribunal.
3. If you intend to file any documents, you may file the same with a list along with the written statement.
4. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader / Advocate duly instructed.
5. Take notice that in default of your appearance on the day mentioned herein before, the proceedings will be heard and determined in your absence.

Given under my hand and seal of the Tribunal on this the day of 07 th June, 2023 at Visakhapatnam.


Signature of the Officer Authorised
Debts Recovery Tribunal
Visakhapatnam

పర్యాటక ప్రదేశంగా గాంధీ హిల్



పటమట(విజయవాడ తూర్పు): నగరంలోని గాంధీ హిల్ పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్‌దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. నగర పర్యటనలో భాగంగా ఆయన ఆదివారం ఒన్‌టౌన్‌లోని రూ.80 లక్షలతో పునరుద్ధరీకరణ జరుగుతున్న గాంధీ హిల్ అభివృద్ధి పనులను, నక్షత్ర ప్రదర్శనశాలను శనివారం నగర కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఇటీవల అభివృద్ధి చేసిన ప్లానిటోరియం లోపల సీట్లను, నక్షత్రాలు, గ్రహాలు ఇతర ఖగోళ వస్తువుల చిత్రాలను ప్రదర్శించే స్క్రీన్‌ను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. గాంధీ పర్వతం ఒక పర్యాటక ప్రదేశంగా ప్రజలకు అందుబాటులోనికి తీసుకురావాలనే లక్ష్యంగా విజయవాడ నగరపాలక సంస్థ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఎంతో చరిత్ర కలిగిన ఈ గాంధీ కొండ చుట్టూ తిరిగే ట్రైన్ గ్రంథాలయం, లైటింగ్ సౌండ్ సిస్టం, పిల్లలకు ఆకర్షణీయంగా ఉండేలా ఆట పరికరాల ఏర్పాటు వంటి అంశాలపై దృష్టి సారించి వాటిలో కొన్ని ప్రజలకు అందుబాటులోనికి తీసుకువస్తున్నామని చెప్పారు. ఈ పర్యటనలో అదనపు కమిషనర్(ప్రాజెక్ట్స్) కె.వి.సత్యవతి, డెప్యూటీ సిటీ ప్లానర్ ప్లానింగ్ జుబిన్ శిరస్ రాయ్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఏ.ఎస్.ఎన్ ప్రసాద్, ఏడీహెచ్ శ్రీనివాసు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

అదనపు వసూళ్లకు పాల్పడితే చర్యలు



భక్తులకు జారీ చేసిన కూపన్లను పరిశీలిస్తున్న చైర్మన్ రాంబాబు

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): దుర్గమ్మ దర్శనానికి విచ్చేసే భక్తుల లగేజీని భద్రపరుచుకునే కౌంటర్లలో అదనపు వసూళ్లకు పాల్పడితే చర్యలు తప్పవని దుర్గగుడి చైర్మన్ కర్నాటి రాంబాబు సిబ్బందిని హెచ్చరించారు. కనకదుర్గనగర్‌లోని దేవస్థాన క్లోక్ రూమ్, చెప్పుల స్టాండ్‌లను తనిఖీ చేశారు. భక్తుల రద్దీ అధికంగా ఉన్న సమయంలో చైర్మన్ ఆయా కౌంటర్లను తనిఖీ చేసి భక్తులతో మాట్లాడారు. లగేజీ భద్రపరిచేందుకు అదనంగా డబ్బులు తీసుకుంటున్నారా, భక్తులతో మర్యాదగా మెలుగుతున్నారా లేదా అని ఆరా తీశారు. లగేజీకి దేవస్థానం నిర్ణయించిన మొత్తం కంటే అదనంగా తీసుకుంటే చర్యలు ఉంటాయని, భక్తులు దేవస్థానం దర్శనం, ఆర్జిత సేవలు, ఇతర సదుపాయాల గురించి సమాచారం అడిగితే తెలపాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందని అన్నారు. లగేజీని తీసుకువెళ్లేందుకు వచ్చిన కొంత మంది భక్తులతో చైర్మన్ మాట్లాడారు. కౌంటర్లపై నిరంతరం నిఘా ఉంచి అదనపు వసూళ్లు చేయకుండా చర్యలు తీసుకోవాలని సూపరింటెండెంట్ డీవీవీ సత్యనారాయణకు సూచించారు. ఇకపై వారంలో రెండు, మూడు సార్లు కౌంటర్లు తనిఖీ చేస్తామని చెప్పారు.





క్లుప్తంగా...

మట్టి తవ్వకాలను అరికట్టండి

- సీఎం జగన్‌కు చంద్రబాబు లేఖ

సాక్షి, అమరావతి: పశ్చిమ గోదావరి జిల్లా చించినాడ గ్రామంలో అక్రమంగా మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని, వెంటనే అరికట్టాలని కోరుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు శనివారం లేఖ రాశారు. చించినాడ గ్రామంలో దళితుల భూముల్లో వైఎస్సార్‌సీపీ నాయకులే మట్టిని అక్రమంగా తవ్వేస్తున్నారని, ప్రశ్నించిన దళితులపై దాడి చేస్తున్నారని ఆ లేఖలో పేర్కొన్నారు. అక్రమ తవ్వకాలకు పాల్పడుతున్న వారిని అరెస్ట్ చేయాలని కోరారు.

టీడీపీలో చేరుతున్నాం..

- ఎమ్మెల్యేలు చంద్రశేఖర్‌రెడ్డి, ఆనం

అట్లూరు/నెల్లూరు సిటీ : తాము తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్టు నెల్లూరు జిల్లా ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి వేర్వేరుగా ప్రకటించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తనకు టికెట్ ఇవ్వనని చెప్పడంతోనే వైఎస్సార్‌సీపీ నుంచి బయటికివచ్చానని చంద్రశేఖర్‌రెడ్డి చెప్పారు. ఆయన శనివారం వైఎస్సార్ జిల్లా అట్లూరు క్రాస్‌రోడ్డులో టీడీపీ నేత లోకేశ్‌ను కలిశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తనకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వననడంతో తాను సీఎం జగన్‌ను ఐదు సార్లు కలిసినట్టు తెలిపారు. అయితే ఎమ్మెల్సీ పదవి ఇస్తానన్నారని.. ఇక లాభంలేదని వైఎస్సార్‌సీపీ నుంచి బయటికొచ్చినట్టు చెప్పారు. కాగా, నెల్లూరులో ఆనం రామనారాయణ రెడ్డిని టీడీపీ నేతలు అమర్‌నాథ్‌రెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, బీద రవిచంద్ర కలిసి చర్చలు జరిపారు. ఆనం శనివారం నెల్లూరులోని టీడీపీ కార్యాలయానికి వెళ్లి ఆత్మకూరు నియోజకవర్గ నేతలతో సమావేశమయ్యారు. దీంతో ఆయన ఆత్మకూరు నుంచి టీడీపీ తరఫున పోటీ చేస్తారని ప్రచారం జరుగుతోంది.

అనిశ్చితి నుంచి నిశ్చింతగా!

సీపీఎస్ విధానంలో చివరి నెల బేసిక్‌లో 20 శాతం కూడా పెన్షన్ రాదు

అదే జీపీఎస్‌లో రిటైరైన నెల బేసిక్‌లో 50 శాతం కచ్చితంగా పెన్షన్ వస్తుంది

- సీపీఎస్‌తో పోల్చితే జీపీఎస్‌లో అందే పెన్షన్ 150 శాతం ఎక్కువ
- ద్రవ్యోల్బణం ఆధారంగా జీపీఎస్‌లో ఏడాదికి రెండు డీఆర్‌లు
- సీపీఎస్‌లో మార్కెట్‌పై ఆధారపడి పెన్షన్.. అంతా దైవాధీనం.. ఆద్యుడు చంద్రబాబే
- ఉద్యోగులకు ఎక్కువ పెన్షన్ ఇవ్వడమంటే రామోజీ దృష్టిలో దగానేమో మరి?



సాక్షి, అమరావతి: ఉమ్మడి రాష్ట్రంలో టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు అధికారంలో ఉండగా 2003లో కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్)కు బీజం పడింది. ఆయన అధికారంలో ఉన్నప్పుడు సీపీఎస్ రద్దు గురించి వినడానికి కూడా ఇష్టపడలేదు. సీపీఎస్ ఉద్యోగులకు మేలు చేస్తామని గత ఎన్నికలకు ముందు ప్రతిపక్ష నేత హోదాలో వైఎస్ జగన్ ప్రకటించడంతో చంద్రబాబు హడావుడిగా రిటైర్డ్ ఐఏఎస్ టక్కర్ అధ్యక్షతన నిపుణుల కమిటీని ఏర్పాటు చేసి చేతులు దులుపుకొన్నారు. ఇప్పుడు వైఎస్ జగన్ ప్రభుత్వం సీపీఎస్ ఉద్యోగులకు, కాంట్రాక్టు ఉద్యోగులకు మేలు చేస్తుంటే తప్పుడు కథనాలతో ఈనాడు రామోజీ బురద చల్లుతున్నారు.

రాష్ట్రం, ఉద్యోగాల ప్రయోజనాలను కాపాడుతూ..

సీపీఎస్ విధానంలో పదవీ విరమణ చేసిన ఉద్యోగుల చివరి నెల బేసిక్‌లో 20 శాతం కూడా పెన్షన్ కింద వస్తుందని గ్యారెంటీ లేదు. అదే జీపీఎస్ విధానం ప్రకారం రిటైర్డ్ ఉద్యోగుల చివరి నెల బేసిక్‌లో 50 శాతం పెన్షన్‌గా అందుతుందని గ్యారెంటీ కల్పిస్తుంటే రామోజీకి రుచించడంలేదు. ఉద్యోగులకు మంచి చేస్తుంటే భరించలేకపోతున్నారు. ఓపీఎస్ అమలు చేయడం వల్ల భవిష్యత్ తరాలపై తీవ్ర ప్రభావం పడుతుంది. పెన్షన్ భారం ఉద్యోగుల జీతాలను సైతం దాటేసి మోయలేని స్థాయికి చేరుతుంది. రాష్ట్రం తీవ్ర ఇబ్బందుల్లో చిక్కుకుంటుంది. ఏదో ఒక దశలో ఈ మోయలేని భారాన్ని తట్టుకోలేక 2003 తరహాలోనే రద్దు చేసి ప్రత్యామ్నాయం తేవాల్సి వస్తుంది. ఇవన్నీ అధ్యయనం చేసిన తరువాతే సీపీఎస్ కన్నా మెరుగ్గా జీపీఎస్‌ను రూపొందించారు. ఇటు రాష్ట్ర భవిష్యత్తుతో పాటు అటు ఉద్యోగుల ప్రయోజనాలను కాపాడుతూ ప్రభుత్వం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. దీని వెనుక రెండున్నరేళ్ల పాటు కసరత్తు చేసింది. మంత్రుల కమిటీని నియమించి అధ్యయనం చేసింది. సీఎస్ అధ్యక్షతన వర్కింగ్ కమిటీని ఏర్పాటు చేసింది. చార్టర్డ్ అకౌంటెంట్ నిపుణులతో అధ్యయనం జరిపింది. ఉద్యోగులకు మంచి చేయాలనే ఉద్దేశంతో వారి యోగక్షేమాలను దృష్టిలో పెట్టుకుని సమతూకం పాటిస్తూ జీపీఎస్‌ను తెచ్చింది. కొన్ని రాష్ట్రాల్లో తిరిగి ఓపీఎస్ తెస్తున్నట్లు పేర్కొన్నా అమలులోకి రాకపోవడం గమనార్హం.

సీపీఎస్‌లో అనిశ్చితి

- సీపీఎస్ విధానం 01-09-2004 తర్వాత చేరిన ఉద్యోగులకు వర్తిస్తుంది.
- సీపీఎస్ విధానంలో పెన్షన్ ఎంత వస్తుందనేది గ్యారెంటీ లేదు.
- రిటైరైన ఉద్యోగి చివరి నెల బేసిక్ వేతనం రూ.లక్ష అయితే పెన్షన్ సుమారు రూ.20 వేలు మాత్రమే వస్తుంది. ఇది కూడా వడ్డీ రేట్లపై ఆధారపడి ఉంటుంది. వడ్డీ రేటు తగ్గితే పెన్షన్ కూడా తగ్గుతుంది.
- వడ్డీ రేట్లు ఇంకా తగ్గిపోతే 20 శాతం పెన్షన్ కూడా వస్తుందా రాదో అనే అనిశ్చితి. ఇదంతా మార్కెట్‌తో లింక్ అయి ఉంటుంది. మారుతున్న వడ్డీ రేట్లపై ఆధారపడి ఉంటుంది. దశాబ్దం కాలంగా వడ్డీ రేట్లు తగ్గుతూ వస్తున్నాయి.
- ద్రవ్యోల్బణం వల్ల కాలం గడిచేకొద్దీ పెరిగే జీవన వ్యయాన్ని దృష్టిలో పెట్టుకుని ఎలాంటి డీఆర్‌లు ఇందులో ఇవ్వడం లేదు.
- 62 ఏళ్లకు ఉద్యోగి రిటైరైతే మరో 20 ఏళ్ల తరువాత పెన్షన్ విషయంలో ద్రవ్యోల్బణాన్ని పరిగణలోకి తీసుకోలేదు.
- ప్రభుత్వ ఉద్యోగులు తమ బేసిక్‌లో 10 శాతం జీతాన్ని పెన్షన్ ఫండ్‌కు బదిలీ చేయాలి. అంతే మొత్తాన్ని ప్రభుత్వం ఇస్తుంది.
- సీపీఎస్ పెన్షన్‌లో పూర్తి అనిశ్చితి ఉంటుంది. మార్కెట్‌లో పరిస్థితుల ప్రకారం హెచ్చు తగ్గులుంటాయి.
- పెన్షన్‌కు గ్యారెంటీ, భద్రత లేదు
- పదవీ విరమణ తరువాత ఉద్యోగికి ద్రవ్యోల్బణం నుంచి రక్షణ లేదు.

జీపీఎస్‌తో పూర్తి గ్యారెంటీ

- జీపీఎస్ విధానంలో పెన్షన్‌కు పూర్తి గ్యారెంటీ ఉంటుంది. పెన్షన్ ఎంత వస్తుందో ఉద్యోగికి ముందుగానే తెలుస్తుంది.
- సీపీఎస్ తరహాలోనే ఉద్యోగి 10 శాతం చెల్లిస్తే ప్రభుత్వం దానికి సమానంగా అందచేస్తుంది.
- మార్కెట్ స్థితి గతులతో, వడ్డీ రేట్లతో ఎలాంటి సంబంధం లేదు. ఎలాంటి అనిశ్చితికి తావేలేదు. పెన్షన్ విషయంలో పూర్తి భరోసా.
- రిటైర్‌మెంట్ చివరి నెల వేతనం బేసిక్‌లో 50 శాతం పెన్షన్‌గా కచ్చితంగా అందుతుంది. సీపీఎస్‌తో పోలిస్తే జీపీఎస్‌లో అందే పెన్షన్ 150 శాతం అధికంగా ఉంటుంది.
- ద్రవ్యోల్బణాన్ని, పెరిగే ధరలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం ప్రతి ఆర్నెల్లకు ఒకసారి ప్రకటించే డీఏలను పరిగణలోకి తీసుకుని ఏడాదికి రెండు డీఆర్‌లు ఇస్తారు. దీని వల్ల పెన్షన్ ఏటా పెరుగుతూ పోతుంది.
- రిటైరైన ఉద్యోగి చివరి నెల బేసిక్ జీతం రూ.లక్ష ఉంటే రూ.50 వేలు పెన్షన్‌గా వస్తుంది. ఏడాదికి రెండు డీఆర్‌లతో కలుపుకొని ఇది పెరుగుతూ పోతుంది.
- 62 ఏళ్లకు రిటైరైన ఉద్యోగికి 82 ఏళ్లు వచ్చేసరికి జీపీఎస్ ద్వారా పెన్షన్ రూ.1,10,000కి చేరుతుంది. తద్వారా రిటైరైన ఉద్యోగి జీవన ప్రమాణాలను కాపాడినట్లు అవుతుంది.
- పదవీ విరమణ అనంతరం జీవన విధానానికి ఆటంకాలు లేకుండా, సంతోషంగా గడిపేలా జీపీఎస్‌లో రక్షణ చర్యలు తీసుకున్నారు. సీపీఎస్‌లో ఇలాంటి వెసులు బాటే లేదు.

అనితకు టికెట్ ఇస్తే ఓడిస్తాం

- ఆమెకు మద్దతిచ్చే ప్రసక్తే లేదు
- జనసేన సమావేశంలో స్పష్టంచేసిన నాయకులు, కార్యకర్తలు

నక్కపల్లి (అనకాపల్లి జిల్లా): తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు, పాయకరావుపేట మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనితపై సొంత పార్టీతోపాటు మిత్రపక్షం జనసేన నుంచి కూడా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. పొత్తులో భాగంగా వచ్చే ఎన్నికల్లో పాయకరావుపేట అసెంబ్లీ టికెట్ జనసేనకు కేటాయించాలని, ఒకవేళ కుదరకపోతే టీడీపీ తరఫున అభ్యర్థిని మార్చాలని, ప్రస్తుత ఇన్‌చార్జ్ అనితకు టికెట్ ఇస్తే ఓడించి తీరుతామని జనసేన నియోజకవర్గ ముఖ్య నాయకులు స్పష్టంచేశారు. వారాహి యాత్రపై చర్చించేందుకు శనివారం గుంటపల్లి సమీపంలో జనసేన రాష్ట్ర కార్యదర్శి, కాపు నాయకుడు గెడ్డం బుజ్జి నేతృత్వంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బుజ్జి మాట్లాడుతూ '2014 ఎన్నికల్లో అనిత గెలుపు కోసం జనసేన కార్యకర్తలు శక్తివంచన లేకుండా కృషి చేశారు. ఆమె గెలిచిన వెంటనే టీడీపీతోపాటు జనసేన కార్యకర్తలను కూడా విస్మరించారు. ఆమె ఎమ్మెల్యేగా గెలిచిన నెలలోపే నాపై రేప్ కేసు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయించి అరెస్టు చేయించాలని విశ్వప్రయత్నాలు చేశారు. నా ఆస్తులపై, నా భూములపై సిట్‌కు ఫిర్యాదు చేశారు. అంతేకాకుండా పాయకరావుపేట మండలానికి చెందిన ఒక కాపు వ్యక్తిని నడిరోడ్డుపై చెప్పుతో కొట్టారు. అనిత గెలుపు కోసం పని చేసిన జనసేన నాయకులను, కార్యకర్తలను ఎప్పటికప్పుడు వేధింపులకు గురిచేశారు. ఇలాంటి వ్యక్తికి టీడీపీలో మళ్లీ టికెట్ ఇస్తే గెలిపించాలా...' అని సమావేశానికి హాజరైన నాయకులు, కార్యకర్తలను ప్రశ్నించారు. దీంతో అందరూ 'ఆమెకు టికెట్ ఇస్తే పనిచేసే ప్రసక్తేలేదు. జనసేనకే టికెట్ కేటాయించాలి...' అని నినదించారు. పాయకరావుపేట నియోజకవర్గంలో టీడీపీ కంటే జనసేన చాలా బలంగా ఉందని, ఈ దఫా కచ్చితంగా జనసేనకు సీటు కేటాయించాలని పవన్‌కళ్యాణ్‌పై ఒత్తిడి తెస్తామని నాయకులు చెప్పారు. జనసేన రాష్ట్ర కార్యదర్శులు గడసాల అప్పారావు, బోడపాటి శివదత్ తదితరులు పాల్గొన్నారు.

సస్పెండ్ అయిన ఎమ్మెల్యేలే బాబుకు దిక్కు!

వారి ద్వారానే నెల్లూరులో టీడీపీని బతికించుకోవాలని ఆరాటం

- అందుకే ఆనంతో చంద్రబాబు, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డితో లోకేశ్ భేటీ
- ఇంకో వైపు పార్టీలో రగులుతున్న అసంతృప్తి చల్లార్చలేని దైన్యం
- కేశినేని నాని, కోడెల శివరామ్ వంటి వారిని కంట్రోల్ చేయలేక తంటాలు
- సొంత బలం లేకే ప్రత్యర్థి పార్టీలో సస్పెండ్ అయిన వారితో రాజకీయం

సాక్షి, అమరావతి: సొంత పార్టీలో చెలరేగిన అసంతృప్తులనే కంట్రోల్ చేయలేకపోతున్న చంద్రబాబు.. నెల్లూరులో అధికార పార్టీ సస్పెండ్ చేసిన ఎమ్మెల్యేలను చేరదీసి దాన్నే పెద్ద బలంగా చిత్రీకరించుకునే ప్రయత్నాలు చేయడం చర్చనీయాంశంగా మారింది. తెలుగుదేశం పార్టీ నుంచి గెలిచిన ముగ్గురు ఎంపీల్లో ఒకరైన కేశినేని నాని చంద్రబాబునే ధిక్కరిస్తుండగా, మరో ఎంపీ గల్లా జయదేవ్ పార్టీతో సంబంధం లేనట్లు ఉంటున్నారు. పార్టీలో గొట్టంగాళ్లకే ప్రాధాన్యత ఇస్తున్నారని, చంద్రబాబు వారి మాటలే నమ్ముతున్నారని కేశినేని నాని రెండు రోజుల క్రితం విరుచుకుపడ్డారు. విజయవాడలో ఇండిపెండెంట్‌గా పోటీ చేసినా గెలుస్తానని, ఇతర పార్టీల నుంచి ఆహ్వానాలు వస్తున్నాయని మీడియాతో ఆయన స్వయంగా చెప్పినా చంద్రబాబు అవేమీ తనకు వినపడనట్లు నటిస్తున్నారు. మరో వైపు బీజేపీ నుంచి వచ్చిన కన్నా లక్ష్మీనారాయణను సత్తెనపల్లి ఇన్‌ఛార్జిగా పెట్టడంతో కోడెల శివరామ్ బహిరంగంగానే వ్యతిరేకిస్తూ చంద్రబాబు, లోకేశ్‌పై విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. తమ కుటుంబానికి చంద్రబాబు అన్యాయం చేశారని, తనకు అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వడం లేదని విమర్శలు చేస్తున్నా చంద్రబాబు ఆయన్ను ఆపలేకపోతున్నారు. ట్రస్టులు, ఫౌండేషన్ల పేరుతో వచ్చిన వారికి సీట్లు ఇస్తారా.. పార్టీలో కష్టపడి పనిచేసిన వారి పరిస్థితి ఏంటని మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు ప్రశ్నిస్తున్నారు. ఇలా టీడీపీలో ప్రతిచోటా అసంతృప్తి నేతలు సవాలు విసిరినా చంద్రబాబు వారిని ఏమీ చేయలేక మౌనాన్ని ఆశ్రయిస్తున్నారు. అనేక నియోజకవర్గాల్లో పార్టీ ఇన్‌చార్జిలు లేక, ఉన్నచోట నాయకులను కంట్రోల్ చేయలేక, గెలిచిన కొద్ది మంది ఎమ్మెల్యేలు, ఎంపీలను కూడా నిలబెట్టుకోలేని దీన స్థితిలో తమ పార్టీ అధ్యక్షుడు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారని ఆ పార్టీ నేతలు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు.

ఆ ముగ్గురే దిక్కు కాబోలు!

నెల్లూరు జిల్లాలో వైఎస్సార్‌సీపీ సస్పెండ్ చేసిన ఎమ్మెల్యేలను చంద్రబాబు చేరదీసి అదే పెద్ద బలంగా ప్రచారం చేసుకోవడంపై టీడీపీలో అసహనం వ్యక్తమవుతోంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ చేసినట్లు తేలడంతో నెల్లూరు జిల్లాకు చెందిన ఆనం రామనారాయణరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, గుంటూరు జిల్లా తాడికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవిలను వైఎస్సార్‌సీపీ సస్పెండ్ చేసింది. వారు చంద్రబాబుకు అమ్ముడుపోయి.. సొంత పార్టీ అభ్యర్థికి ఓటు వేయలేదని వైఎస్సార్‌సీపీ స్పష్టం చేసింది. వారిలో నెల్లూరు జిల్లాకు చెందిన ఆ ముగ్గురినీ తన వెనుక చేర్చుకుని నెల్లూరు జిల్లాలో రాజకీయంగా ముందుకు వెళ్లాలని చంద్రబాబు చూస్తుండడాన్ని బట్టి ఆయన బలం, వ్యూహం ఏపాటివో అర్థమవుతూనే ఉంది. ఆనం రామనారాయణరెడ్డిని హైదరాబాద్‌లో కలిసిన చంద్రబాబు.. నెల్లూరులో మళ్లీ కలిసేందుకు షెడ్యూల్ రూపొందించుకున్నారు. మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి యువగళం పాదయాత్రలో లోకేశ్‌ను కలిసి మద్దతు ప్రకటించారు. కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తన సోదరుడిని ఇప్పటికే టీడీపీలో చేర్పించారు. ఆయనతోనూ సోమిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, బీద రవిచంద్ర వంటి టీడీపీ నేతలు వరుసగా సమావేశాలు నిర్వహిస్తున్నారు.



లోకేశ్‌ను కలిసిన మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి



ఆనం రామనారాయణరెడ్డిని కలిసిన టీడీపీ నేతలు

నెల్లూరులో సీన్ లేదని తంటాలు

లోకేశ్ పాదయాత్ర నెల్లూరు జిల్లాకు చేరుకుంటుండడంతో ఈ ముగ్గురిని ఆ యాత్రలో టీడీపీలో చేర్చుకునేందుకు, పాదయాత్రలో తిప్పేందుకు చంద్రబాబు సిద్ధమై వారితో భేటీలు జరుపుతూ దాన్ని తన గొప్పగా చూపించుకుంటున్నారు. ఎందుకంటే నెల్లూరులో టీడీపీ పరిస్థితి దీనాతిదీనంగా ఉంది. గత ఎన్నికల్లో ఒక్క సీటు కూడా గెలవలేదు. స్థానిక ఎన్నికల్లోనూ చావుదెబ్బ తగలింది. ఆ జిల్లాలో ఉన్న పార్టీ నేతలు ఎవరికీ సీన్ లేదు. అందుకే వైఎస్సార్‌సీపీ సస్పెండ్ చేసిన వారిని తన పక్కన పెట్టుకుని తన బలం పెరిగినట్లు చెప్పుకునేందుకు చంద్రబాబు తాపత్రయపడుతున్నారనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. పార్టీ తుడిచిపెట్టుకుపోయిన నెల్లూరులో తన కుమారుడు లోకేశ్ పాదయాత్ర ఫ్లాప్ కాకుండా చూసేందుకు ఆయన ప్రయాస పడుతుండటం స్పష్టంగా కనిపిస్తోంది.

చిత్తశుద్ధి లేని బాబు ఎన్ని హామీలైనా ఇస్తారు

- 2014లో చంద్రబాబు 600కు పైగా హామీలిచ్చారు
- ఒక్కటైనా నెరవేర్చారా?
- కాపీ కొట్టడం.. ఆల్‌ఫ్రీ అనడమే చంద్రబాబు మేనిఫెస్టో
- బాబు హామీలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు
- వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని



సాక్షి, విశాఖపట్నం: కాపీ కొట్టడం.. ఆల్ ఫ్రీ అనడం .. ఇదే టీడీపీ నేత చంద్రబాబు మేనిఫెస్టో అని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని విమర్శించారు. చంద్రబాబు లాంటి చిత్తశుద్ధి లేని నాయకులు ప్రజలకు ఎన్ని హామీలైనా ఇస్తారన్నారు. 2014లో ఏకంగా 600కు పైగా హామీలిచ్చారని, అధికారంలోకి వచ్చాక ఒక్క హామీ అయినా నెరవేర్చారా? అని మంత్రి ప్రశ్నించారు. శనివారం విశాఖలో మంత్రి రజిని మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు గత పాలనలో చేసిన మోసాన్ని ప్రజలు మర్చిపోలేదన్నారు. 2019లో తగిన విధంగా బుద్ధి చెప్పిన ప్రజలు.. ఈసారి టీడీపీని నామరూపాలు లేకుండా చేసేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. చంద్రబాబు పొరుగు రాష్ట్రాల్లోని రాజకీయ పార్టీల మేనిఫెస్టోల నుంచి కొన్ని, ఇక్కడ సీఎం జగన్ అమలు చేస్తున్న పథకాల్లో నుంచి కొన్ని కాపీ కొట్టి.. వాటినే తాను ఇస్తానంటూ మాయ మాటలు చెబుతున్నారని దుయ్యబట్టారు. చంద్రబాబు హామీలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. వైఎస్ జగన్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే రాష్ట్రం దివాలా తీస్తోందని మొసలి కన్నీరు కార్చిన చంద్రబాబు.. ఇప్పుడు తాను అధికారంలోకి వస్తే అవే పథకాలు ఇస్తానంటూ హామీలు ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలోనే 99 శాతం హామీలు నెరవేర్చిన గొప్ప వ్యక్తి సీఎం జగన్ అని చెప్పారు. ఇటీవల ప్రభుత్వ ఉద్యోగులకు మేలు చేస్తూ జీపీఎస్ ప్రవేశపెట్టారని, కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించారని పేర్కొన్నారు. తమకు మేలు చేసే నాయకుడు వైఎస్ జగన్ మాత్రమేనని ప్రజలు భావిస్తున్నారని చెప్పారు. 2024లో గత ఎన్నికలకు మించిన విజయంతో సత్తా చాటుతామని ధీమా వ్యక్తం చేశారు.

వైద్య, ఆరోగ్య శాఖకు ఏం చేశారో చెప్పాలి?

అధికారంలో ఉన్నప్పుడు వైద్య, ఆరోగ్య శాఖ కోసం ఏం చేశారో చెప్పాలని చంద్రబాబుకు మంత్రి రజిని సవాల్ విసిరారు. టీడీపీ పాలనలో ప్రభుత్వాస్పత్రులను పూర్తిగా గాలికొదిలేశారని మండిపడ్డారు. వైఎస్ జగన్ ప్రభుత్వంలో ప్రజల ఇళ్ల వద్దకే వెళ్లి వైద్యం చేసేందుకు.. ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని ప్రవేశపెట్టామన్నారు. కొత్తగా 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను అందుబాటులోకి తెస్తున్నామని తెలిపారు. తాజాగా గర్భిణులకు ఆరోగ్యశ్రీ కింద అల్ట్రాసౌండ్, టిఫా స్కానింగ్‌లు ఉచితంగా చేస్తున్నామని వెల్లడించారు. ఇలా.. అనేక విధాలుగా పేద రోగులకు అండగా నిలుస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, మేయర్ హరి వెంకటకుమారి, ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, నెడ్‌క్యాప్ చైర్మన్ కె.కె.రాజు, వీఎంఆర్‌డీఏ చైర్‌పర్సన్ ఎ.విజయనిర్మల తదితరులు పాల్గొన్నారు.

థ్యాంక్యూ సీఎం సార్

తణుకు, కొవ్వూరులో సీఎం జగన్ చిత్రపటానికి కాంట్రాక్టు ఉద్యోగుల క్షీరాభిషేకం



తణుకులో సీఎం వైఎస్ జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఏపీ ఎన్జీవో అసోసియేషన్ నాయకులు, కాంట్రాక్టు ఉద్యోగులు. చిత్రంలో మంత్రి కారుమూరి నాగేశ్వరరావు


తణుకు అర్బన్: కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరణకు అనుకూలంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయం తీసుకోవడంపై ఉద్యోగులు సంబరాలు కొనసాగిస్తూనే ఉన్నారు. ఏపీ ఎన్జీవో అసోసియేషన్, కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం ఆధ్వర్యాన శనివారం పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు సమక్షంలో సీఎం వైఎస్ జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. 'థ్యాంక్యూ సీఎం సార్..' అంటూ కాంట్రాక్టు ఉద్యోగులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి కారుమూరి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాలకు మేలు చేస్తూ అందరి మన్ననలు పొందుతున్నారని అన్నారు. ప్రజాసంకల్పయాత్రలో ఇచ్చిన హామీలన్నీ ముఖ్యమంత్రి నెరవేరుస్తున్నారని, ఉద్యోగుల సమస్యలను కూడా ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నారని చెప్పారు. ఏపీ ఎన్జీవో అసోసియేషన్ తణుకు శాఖ అధ్యక్షుడు నరసరాజు మాట్లాడుతూ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తమ గుండెల్లో కొలువుదీరారని అన్నారు. సీఎంకు రుణపడి ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జీవో అసోసియేషన్ నాయకులు కేశిరెడ్డి వెంకట సత్యనారాయణ (పండు), ఆర్‌వీఎస్ఎన్ మూర్తి, వైవీఎస్‌బీ రాయుడు, కె.కరుణాకరరావు, పీవీ నాగరాజు, పట్టపు రామకృష్ణ, పంజా రవి, సుభాషిణి, కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి కిషోర్, కాంట్రాక్టు ఉద్యోగులు పాల్గొన్నారు. కాగా, తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరులో సీఎం వైఎస్ జగన్ చిత్రపటానికి వైద్య, ఆరోగ్య శాఖ కాంట్రాక్టు ఉద్యోగులు క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హోంమంత్రి తానేటి వనిత, ఉద్యోగులు పాల్గొన్నారు.



కొవ్వూరులో సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న వైద్య, ఆరోగ్య శాఖ కాంట్రాక్టు ఉద్యోగులు. చిత్రంలో హోంమంత్రి తానేటి వనిత

ఆరిపోయిన పార్టీకి అధ్యక్షుడు చంద్రబాబు

- రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ ఫైర్



సాక్షి,అమరావతి: ఆరిపోయిన పార్టీ (టీడీపీ)కి అధ్యక్షుడైన చంద్రబాబు మాయ మాటలు నమ్మేందుకు ప్రజలెవరూ సిద్ధంగా లేరని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ చెప్పారు. పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తామంటే కడుపు మంటతో కోర్టుకెళ్లిన చంద్రబాబు పేదలను ధనికులుగా మారుస్తారా అని ప్రశ్నించారు. ఆయన శనివారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. టీడీపీ అంటేనే తెలుగు దొంగల పార్టీ అని ఎవరైనా చెబుతారని, అలాంటి పార్టీలో ఐ-టీడీపీ పేరుతో పని చేయించడానికి అభం శుభం తెలియని కుర్రాళ్లను తెచ్చారని చెప్పారు. నిజానికి ఐ-టీడీపీ అనేది ఎక్కడా లేదని, ఉన్నదల్లా.. ఐపీ-టీడీపీ మాత్రమేనని అన్నారు. చంద్రబాబు జీవితమంతా మోసాలు, దగా, అబద్ధాలేనన్న విషయం జగమెరిగిన సత్యమని చెప్పారు. చంద్రబాబు దీపం పథకం గురించి తెలియని కుర్రాళ్లకు నిస్సిగ్గుగా అబద్ధాలు చెప్పారన్నారు. 2014 టీడీపీ మేనిఫెస్టోలో ఏటా 12 సిలిండర్లపై రూ.100 చొప్పున సబ్సిడీ ఇస్తానని బాబు హామీ ఇచ్చారు. అంటే ఒక్కో మహిళకు 5 ఏళ్లలో రూ.6 వేల సబ్సిడీ ఇస్తానని చెప్పి ఎగ్గొట్టారన్నారు. రైతు రుణాలు మొత్తం మాఫీ చేస్తానని హామీ ఇచ్చి రైతులను, డ్వాక్రా రుణాలు రూ.14,500 కోట్లు చెల్లిస్తామని చెప్పి మహిళలను దారుణంగా మోసం చేశారని తెలిపారు. ఇంటికో ఉద్యోగం ఇస్తామని, అది వచ్చే వరకు నెలకు రూ.1,000 చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామని 2014 ఎన్నికల్లో ప్రకటించిన చంద్రబాబు.. చివరకు యువతనూ దగా చేశారని తెలిపారు. ఇప్పుడు బాబు నోట పీ4, పీ5, పీ6 మంత్రం వినిపిస్తోందని చెప్పారు. 2014లో ఇచ్చిన 650 హామీల్లో ఒక్కటీ నెరవేర్చని బాబు ప్రజలను వంచించారని, అందుకే చిత్తుగా ఓడిపోయారన్నారు. బాబుకు మళ్లీ బడితె పూజ ఖాయమని చెప్పారు.

'కానుక'పైనా కక్ష సాధింపే

- వస్తువుల నాణ్యత పెరిగితే ధర పెరగదా?
- మెటీరియల్ నుంచి బ్యాగు తయారీ దాకా అడుగడుగునా నాణ్యత పరిశీలన
- క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నేతృత్వంలో నాణ్యత పర్యవేక్షణ
- విద్యార్థుల సంఖ్యను బట్టే వర్క్ ఆర్డర్.. దాన్నిబట్టే చెల్లింపులు
- అయినా తప్పుడు రాతలతో అడ్డగోలుగా 'ఈనాడు' విషప్రచారం



ఫ్యాక్ట్ చెక్

సాక్షి, అమరావతి: చంద్రబాబు అధికారంలో ఉండి అబద్ధం చెప్పినా ఈనాడు రామోజీకి అమృత వాక్యంలా వినబడుతుంది. ప్రజలను మోసం చేసినా సరే అదే సరైనది అవుతుంది.. బాబు తప్ప మరే ప్రభుత్వం ప్రజలకు మేలు చేసినా అది నేరంగానే కనిపిస్తుంది.. సీఎం వైఎస్ జగన్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం... ప్రభుత్వ విద్యకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ జగనన్న విద్యా కానుక పేరుతో మూడేళ్లుగా నాణ్యమైన స్కూలు బ్యాగులు, పుస్తకాలు, బూట్లు, యూనిఫారం వంటి వస్తువులను అందిస్తోంది. దీంతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి సంతోషం వ్యక్తమవుతోంది. ఈ విషయం రాష్ట్ర ప్రజలందరికీ తెలిసినా 'ఈనాడు'కు మాత్రం కడుపుమంటగా ఉంటోంది. అందుకే 2023-24 విద్యా సంవత్సరంలో విద్యార్థులకు అందించే విద్యా కానుకపై శనివారం విషం కక్కింది. వాస్తవాలను వక్రీకరించి 'పిల్లలు తగ్గినా.. కానుక ఖర్చు పెరిగింది' అంటూ అడ్డగోలుగా ఓ తప్పుడు కథనాన్ని అచ్చేసింది. అదేంటంటే..

- ప్రతి సంవత్సరం విద్యార్థులకు ఇచ్చే వస్తువుల్లో మరింత నాణ్యత ఉండాలన్నది ప్రభుత్వ ఉద్దేశం. గత మూడేళ్లలో జగనన్న విద్యాకానుకలో బ్యాగుల నాణ్యతా ప్రమాణాలను సీపెట్ (సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రో కెమికల్స్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ) చూసింది. అయితే, నాణ్యతా ప్రమాణాల నిర్ధారణలో కాకుండా, అన్ని దశల్లోనూ.. అంటే ముడి సరుకు నుంచి బ్యాగుల ఉత్పత్తి, స్టాక్ పాయింట్‌కు చేరే వరకు అన్ని దశల్లోను పర్యవేక్షణ అవసరమని భావించిన రాష్ట్ర ప్రభుత్వం ఆ బాధ్యతను కేంద్ర ప్రభుత్వం మద్దతుతో లాభాపేక్ష లేకుండా నడుస్తున్న 'క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా' సంస్థకు అప్పగించింది. ఈ సంస్థ విద్యా కానుకలోని వస్తువులను మూడు దశల్లో (ముడిసరుకు నుంచి స్టాక్ పాయింట్ వరకు) నాణ్యత పరీక్షలు చేసి మన్నికైన వస్తువులకు మాత్రమే అనుమతి నిస్తుంది. ఇన్ని జాగ్రత్తలు తీసుకోవడం డబ్బు వృథా చేసినట్లు కాదు.
- సరఫరా చేసిన బ్యాగుల్లో 6 లక్షల బ్యాగులు చినిగిపోతే ప్రభుత్వం తిరిగి మంచి స్టాకును తెప్పించింది. అదనంగా వచ్చిన ఈ బ్యాగులకు ప్రభుత్వం ఒక్క రూపాయి చెల్లించలేదు.
- గత ఏడాదికి ఈ ఏడాదికి మార్కెట్ రేటు 6.85 శాతం పెరిగింది. కొలతల్లో మార్పులు, గ్లాసీ ఫినిషింగ్, సాధారణ ధరల పెరుగుదలను పరిగణనలోకి తీసుకుని వస్తువు ధర నిర్ణయం జరుగుతుంది. 2022-23 విద్యా సంవత్సరంలో ఇన్‌సెట్ పేపర్ ధర టన్నుకు రూ.91,492.24, కవర్ పేపరు ధర టన్ను రూ.99,866.40 ఉండేది. 2023-24 విద్యా సంవత్సరానికి పేపరు సేకరణ కోసం టెండర్లు పిలిస్తే తమిళనాడు ప్రభుత్వ రంగ సంస్థ 'తమిళనాడు న్యూస్‌ప్రింట్ అండ్ పేపర్స్ లిమిటెడ్ (టీఎన్‌పీఎల్) సంస్థ సరఫరాకు ముందుకొచ్చింది. ఈ సంస్థ ఇన్‌సెట్ పేపర్ ధర టన్ను రూ.1,15,500, కవర్ పేపర్ ధర టన్ను రూ.1,21,000గా టెండర్ వేసింది. ఈ ధర గతేడాది ధరతో పోలిస్తే.. పేపర్ ధర టన్నుకు రూ.24,007 (26.23 శాతం), కవర్ పేపర్ ధర రూ.21,134 (21.16 శాతం) పెరిగింది. ఈ ధరను ప్రభుత్వం అంగీకరించి 15,711 మెట్రిక్ టన్నుల ఇన్‌సెట్ పేపర్, 1,400 మెట్రిక్ టన్నుల కవర్ పేపర్‌ను పాఠ్య పుస్తకాలు, వర్క్ పుస్తకాలు, పిక్టోరియల్ డిక్షనరీల ముద్రణకు కొనుగోలు చేసింది. పేపర్ ధర పెరగడంతో పుస్తకాల ధర కూడా స్వల్పంగా పెరిగింది.
- ఇక ఈ ఏడాది విద్యార్థులకిచ్చే యూనిఫారం మూడు జతల్లో క్లాత్ పరిమాణం 23 శాతం పెంచడంతో పాటు, ప్లెయిన్ యూనిఫారం నుంచి చెక్ యూనిఫాంకు డిజైన్ మారింది. బ్యాగుల పరిమాణం, నాణ్యత భారీగా పెంచారు.
- 43 లక్షల యూనిట్లకు టెండర్ పిలిచినప్పటికీ బడులు తెరిచే నాటికి వాస్తవ విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మాత్రమే వస్తువులను కాంట్రాక్టర్ నుంచి తీసుకుంటారు. దానికి తగ్గట్లుగానే చెల్లింపులు ఉంటాయి. జాతీయ స్థాయిలోను అన్ని వస్తువుల ధరలు 26.23 శాతం పెరిగాయి. ఏటా ధరల పెరుగుదల సహజ ఆర్థిక పరిణామమైనప్పటికీ దీన్ని 'ఈనాడు' వక్రీకరించడం దురదృష్టకరం.

ఐశ్వర్య సరే... అతడు ఎవరు?



'షాహిద్ కపూర్ ఎవరు?' అనే ప్రశ్నకు 'బాలీవుడ్ ప్రముఖ కథానాయకుడు' అని జవాబు చెప్పడానికి అట్టే టైమ్ పట్టదు. హీరో కావడానికి ఎంత టైమ్ పట్టిందో తెలియదుగానీ, బ్యాక్‌గ్రౌండ్ డ్యాన్సర్‌గా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టాడు షాహిద్. కొరియోగ్రాఫర్ షియామక్ దావర్ డ్యాన్స్ ట్రూప్‌లో పని చేస్తున్న కాలంలో సుభాష్ ఘాయ్ 'తాళ్' సినిమాలో ఐశ్వర్య రాయ్ నృత్యం చేసిన 'జంగిల్ మే బోలే కోయల్ కుక్కూ' పాటలో డ్యాన్సర్‌లలో ఒకరిగా అవకాశం వచ్చింది.

బాలీవుడ్‌లోకి అడుగు పెట్టి 20 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆరోజు గురించి ఆర్‌జే రోహిణికి ఇంటర్వ్యూ ఇస్తూ 'వరస్ట్ అండ్ ది బెస్ట్ డే ఆఫ్ మైలైఫ్' అని చెప్పాడు షాహిద్. అందాల తార పక్కన డ్యాన్స్ చేసే అవకాశం అదృష్టమే కదా...మరి 'వరస్ట్ డే' అంటాడు ఏమిటి! అనే డౌట్ రావచ్చు. విషయం ఏమిటంటే ఆరోజు షూటింగ్‌కు వస్తున్న షాహిద్ బైక్ మీది నుంచి పడ్డాడు. అదీ విషయం. 'తాళ్' సినిమా పాటలో 'షాహిద్ ఎక్కడ?' అంటూ నెటిజనులు సెర్చింగ్ మొదలు పెట్టారు. ఐశ్వర్యరాయ్ పక్కన ఉన్న అలనాటి షాహిద్ ఫొటో వైరల్ అయింది.

లక్షితా... ఎక్కడున్నావు? ఎలా ఉన్నావు?



ప్రతి ఒక్కరికీ ప్రైమరీ స్కూల్ ఫ్రెండ్స్ ఉంటారు. హైస్కూల్, కాలేజీ ఫ్రెండ్స్ టచ్‌లో ఉన్నంతగా ప్రైమరీస్కూల్ ఫ్రెండ్స్‌లో చాలా తక్కువమంది మాత్రమే టచ్‌లో ఉంటారు. అయితే వారి చిత్రాలు మన మదిలో ప్రింటై పోయి ఉంటాయి. ఏదో ఒక సమయంలో వారు గుర్తుకు వస్తుంటారు. ఇన్‌స్టాగ్రామ్ యూజర్ నేహాకు తన ఎల్‌కేజీ ఫ్రెండ్ లక్షిత గుర్తుకు వచ్చింది.

'ఎక్కడ ఉందో? ఎలా ఉందో' అనే ఆసక్తి మొదలైంది. వెంటనే 'ఫైండింగ్ లక్షిత' పేరుతో ఇన్‌స్టాగ్రామ్‌లో ఎకౌంట్ క్రియేట్ చేసింది.

నేహా ఆన్‌లైన్ సెర్చ్ జర్నీకి లక్షలాది లైక్ వచ్చాయి అనేది ఒక విషయం అయితే, మరో విశేషం... నేహాను అనుసరిస్తూ ఎంతోమంది తమ ఎల్‌కేజీ ఫ్రెండ్స్‌ను వెదుక్కునే పనిలో పడ్డారు. ఇదొక ట్రెండ్‌గా మారింది.

'నా ఎల్‌కేజీ ఫ్రెండ్ జాడ కోసం నేను కూడా నేహాలాగే చేశాను. ఇదొక మంచి ఐడియా. ఏదో ఒకరోజు నా ఫ్రెండ్ గురించి కచ్చితంగా తెలుసుకుంటాను' అని ఒక యూజర్ రాసింది.

మెరుపులా వచ్చి కాపాడింది

పశ్చిమబెంగాల్‌లోని పుర్బ మేదినీపూర్ రైల్వేస్టేషన్‌లో... ప్లాట్‌ఫామ్‌పై నిల్చున్న ఒక వ్యక్తి ఉన్నట్టుండి పట్టాలపై తలపెట్టి పడుకున్నాడు. అటు నుంచి రైలు వస్తోంది.

అవతలి ప్లాట్‌ఫామ్‌పై ఉన్న కె.సుమతి అనే రైల్వే కానిస్టేబుల్ మెరుపు వేగంతో పరుగెత్తుకు వచ్చి అతడిని పట్టాల మీది నుంచి బలవంతంగా లాక్కెళ్లింది.

ఏమాత్రం ఆలస్యం అయినా అతడు చనిపోయేవాడు.



దీనికి సంబంధించిన సీసీటీవి ఫుటేజిని రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్పీఎఫ్), ఇండియా ట్విట్టర్‌లో పోస్ట్ చేస్తే సుమతిపై ప్రశంసలు వెల్లువెత్తాయి.

'రైల్వేశాఖ మాత్రమే కాదు యావత్ దేశం గర్వించదగిన మహిళ' 'అంకితభావంతో కూడిన విధి నిర్వహణకు మానవత్వం, సాహసం తోడైతే... ఆ పేరు సుమతి'... ఇలాంటి కామెంట్స్ ఎన్నో నెటిజనుల నుంచి వచ్చాయి.

గత సంవత్సరం జార్ఖండ్‌లోని టాటానగర్ రైల్వేస్టేషన్‌లో మహిళా కానిస్టేబుల్ ఎస్‌కే మీనా ఒక వ్యక్తి రైలుకింద పడకుండా కాపాడిన వీడియో వైరల్ అయింది.

ఎలానూ... ఇలా అయినవేంది!!





ఏఐ ఆర్టిస్ట్ తలుచుకుంటే ఏమైనా చేయగలడు... అన్నట్లుగా తయారైంది పరిస్థితి. సదరు నౌఫాల్ అనే ఏఐ ఆర్టిస్ట్ తన ఆర్ట్‌తో బిలియనీర్ ఎలాన్ మస్క్‌ను అమెరికా నుంచి ముంబైకి తీసుకువచ్చి ఛాయ్‌వాలాగా మార్చాడు.

ఈ 'చాయివాలా–ఎలాన్ మస్క్' ఇమేజ్ అంతర్జాల లోకంలో తెగ వైరల్ అయింది. ట్విట్టర్‌లో వేగంగా రెండు మిలియన్‌ల వ్యూస్‌ను సొంతం చేసుకుంది. అంతర్జాల లోకవాసులు ఒకరిని మించి ఒకరు ఫన్నీగా కామెంట్స్ పెడుతున్నారు.

'ఎలాన్... ఏమైనా చేయగలడు!', 'ఏఐ టెక్నాలజీతో గరం ఛాయ్ తయారుచేస్తున్నాడు!'... ఇలాంటి కామెంట్స్ ఎన్నో కనిపించాయి.

మరో ఏఐ ఆర్టిస్ట్ ఎలాన్‌ను ఏకంగా బేబీగా మార్చేశాడు.

'బ్రేకింగ్‌న్యూస్: ఎలాన్ మస్క్ యాంటీ ఏజింగ్ ఫార్ములాపై పనిచేస్తున్నాడు. దాని ఫలితమే ఈ ఫొటో' అనే కాప్షన్ ఆకట్టుకుంటోంది.

'మార్స్ పైకి వెళ్లడానికి మస్క్‌కు ఇప్పుడు బోలెడు సమయం దొరికింది'... అని ఒకరు కామెంట్ పెట్టారు.

వైరల్

బతుకు పోరు



'ఈ కర్మభూమిలో ప్రతి అడుగులో ఒక కథ వినిపిస్తుంది' అంటుంది ఇంజా రోజియ. అమెరికన్ టూరిస్ట్ రోజియ ఇటీవల తన స్నేహితురాలితో కలిసి రాజస్థాన్‌లోని పుష్కర్ నగరానికి వచ్చింది.

బిడ్డను ఒళ్లో పడుకోబెట్టుకొని ఎర్రటి ఎండలో కూర్చున్న గుడియ అనే మెహందీ ఆర్టిస్ట్ కనిపించింది. మెహందీ వేయించుకుంటూ గుడియతో కబుర్లలో పడింది రోజియ. తెలిసీ తెలియని ఇంగ్లీష్‌లోనే తన జీవితకథను రోజియతో పంచుకుంది గుడియ.

రోజియ వయసే ఉన్న గుడియకు నలుగురు పిల్లలు. విద్యుత్ సౌకర్యం కూడా లేని చిన్న పల్లెలో ఉండేది. తల్లిదండ్రులు చనిపోయారు. భర్త తాగుబోతు. ఎప్పుడూ ఏదో రకంగా హింసించేవాడు. భర్త పెట్టే బాధలు భరించలేక పిల్లల్ని తీసుకొని పట్టణానికి వచ్చింది.

తనకు తెలిసిన 'మెహందీ ఆర్ట్'తో బతుకుబండి లాగిస్తోంది అంటూ గుడియ గురించి ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది రోజియ. 'నా జీవితం ఇలా అయిపోయింది... అంటూ ఆమె కన్నీళ్లతో బాధ పడలేదు. ఎవరి మీదో ఫిర్యాదు చేస్తున్నట్లుగా లేదు. జరిగిందేదో జరిగింది. బతుకుపోరు చేస్తాను...అనే స్ఫూర్తి ఆమెలో బలంగా కనిపించింది. గుడియ నలుగురు పిల్లలకు తల్లి. తల్లి ప్రేమకు ఉన్న శక్తి ఏమిటంటే జీవితంలో ఎన్నో యుద్ధాలను గెలిచేలా చేస్తుంది' అంటూ రాసింది రోజియ.

విమానం ఎక్కకుండా ప్రపంచాన్ని చుట్టేశాడు

2013 అక్టోబర్ 10న డెన్మార్క్‌లోని ఇంటి నుంచి బయలుదేరాడు థోర్. 3,512 రోజుల తర్వాత 203 దేశాలు చూసి మే 23, 2023న మాల్దీవుల్లో యాత్ర ముగించాడు. విమానం ఎక్కకుండా ఇలా ప్రపంచాన్ని చుట్టినవాడు ఇతడే. 'ఇన్ని దేశాలు తిరగడం ఎందుకు?' అనంటే 'అన్ని దేశాలు ఉన్నాయి కనుక' అని జవాబు. జూన్ 13న మాల్దీవుల నుంచి ఇంటికి మరలుతున్నాడు థోర్.



'తువాలు', 'టోంగా', 'సమోవా', 'పలావ్', 'నౌరు', 'కిరిబటి'.... ఇవేంటని అనుకుంటున్నారా? దేశాలు. ఇవి మీరు విని ఉండొచ్చు. వినకపోయి ఉండొచ్చు. ఏమంటే ఐక్యరాజ్య సమితిలో ఉన్న దేశాలు 193. 'కాని ఇంకా ఉన్నాయి. అవి తమను తాము దేశాలుగా చెప్పుకుంటాయి. ఐక్యరాజ్యసమితి ఇంకా గుర్తించకపోవచ్చు' అంటాడు థోర్. అందువల్ల థోర్ చుట్టి వచ్చిన దేశాల సంఖ్య అక్షరాలా 203. వీటిలో యూరప్ నుంచి 37, ఆసియా నుంచి 20, సౌత్ అమెరికా నుంచి 12, ఆఫ్రికా నుంచి 54... ఇలా ప్రపంచ పటంలోని అన్ని దేశాలు అతను చుట్టి వచ్చాడు.

మనుషుల్ని కలవడానికి...

'స్నేహితుడు అని ఎవర్ని అనాలంటే అప్పటి దాకా పరిచయం కాని అపరిచితుణ్ణే' అనే స్లోగన్‌తో థోర్ తన ప్రపంచ యాత్ర మొదలెట్టాడు. డెన్మార్క్‌కు చెందిన 44 ఏళ్ల ఈ వివాహితుడు కొంతకాలం మిలట్రీలో, ఆ తర్వాత షిప్పింగ్ లాజిస్టిక్స్‌లో పని చేశాడు. దేశాలు చూడటం పిచ్చి. కొత్త మనుషుల్ని కలవడం ఇష్టం. అందుకని ప్రపంచంలోని అన్ని దేశాలు చుట్టి రావాలనుకున్నాడు. అయితే డబ్బు పరిమితుల దృష్ట్యా, ఎటువంటి సవాలుకు వీలులేని విమానయానం ద్వారా కాకుండా రైళ్లు, ఓడలు, వాహనాల ద్వారా ప్రపంచం చుట్టాలనుకున్నాడు. దాదాపు పదేళ్ల పాటు ఇంటి ముఖం చూడకుండా తిరిగేశాడు.

రోజుకు 20 డాలర్లు

డెన్మార్క్‌కు చెందిన కొన్ని సంస్థల స్పాన్సర్‌షిప్‌తో యాత్ర మొదలెట్టాడు థోర్. ప్రయాణానికి, తిండికి, వీసా ఫీజులకు కలిపి రోజుకు కేవలం 20 డాలర్లు (1600 రూపాయలు) ఖర్చు చేస్తూ ఈ యాత్ర సాగించాలనుకున్నాడు. దొరికిన తిండి తినడం, ఫ్రీగా బస పొందడం... లాంటి పనుల ద్వారా ఇది సాధ్యమే అనిపించాడు. అతని యాత్రను బ్లాగ్‌లో, ఫేస్‌బుక్‌లో రాస్తూ వెళ్లడం వల్ల చదివిన పాఠకులు ఎప్పటికప్పుడు సహాయం చేస్తూ వెళ్లారు. దాంతో ఇన్ని రోజులు అతని విశ్వదర్శనం సాగింది. 'ఒక్కో దేశంలో కేవలం 24 గంటలు మాత్రమే గడుపుతూ వెళ్లాను. ఎందుకంటే ఒక దేశం నుంచి ఇంకో దేశం ప్రయాణించడానికి ఎక్కువ సమయం పడుతుంది. ఆ దారిలో మనుషుల్ని కలవడమే ఇష్టపడ్డాను' అంటాడు థోర్. అతను తన ప్రయాణంలో భాగంగా మన దేశానికి డిసెంబర్ 12, 2018న వచ్చాడు.

ప్రతిదీ లెక్క

థోర్ తన ప్రయాణంలో ప్రతిదీ రికార్డు చేశాడు. ఏ మోసం లేకుండా ఎక్కడికక్కడ టికెట్లు పెడుతూ వెళ్లాడు. తన మొత్తం ప్రయాణంలో 351 బస్సులు, 158 ట్రైన్లు, 43 టుక్‌టుక్‌లు (ఆటో), 37 కంటైనర్ షిప్‌లు, 33 పడవలు, 9 ట్రక్కులు, 3 సెయిల్‌బోట్‌లు, 2 క్రూయిజ్ షిప్‌లు ఉపయోగించాడు. మే 23న మాల్దీవుల్లో ఇతని యాత్ర ముగిసింది. అయితే ఇన్నాళ్లూ కుటుంబానికి దూరంగా ఉన్నాడా? లేదు. అతని భార్య అతణ్ణి వెతుక్కుంటూ వెళ్లి కలిసేది. మొత్తం ఇన్ని రోజుల్లో 27 చోట్ల 27 సార్లు కలిసిందామె.

అన్నట్టు ఈ మొత్తం యాత్ర పేరు 'ఒన్స్ అపాన్ ఏ సాగా'.

హెల్త్

చిన్న గురకనైనా... చికిత్సలతో నివారించాలెందుకంటే?



గురకను గాఢనిద్రకు సంకేతమని అనుకుంటారు. అది నిజం కాదు. అనారోగ్యానికి చిహ్నం. రాబోయే ఎన్నో ఆరోగ్య విపత్తులకు సూచన. గురకతో మెదడు, గుండెకు రక్తం అందకుండా పోయే ప్రమాదం ఉంది. దాంతో గుండెజబ్బులు, పక్షవాతం, రక్తప్రసరణ వ్యవస్థకు సంబంధించిన సీరియస్ జబ్బులకు దారితీసే ప్రమాదమూ ఉంది. అందుకే దాన్ని నివారించి తీరాలి. ఇందుకోసం శస్త్రచికిత్స లేకుండానే అనుసరించే 'సీ ప్యాప్' వంటి మార్గాలతో... లేదా దవడ శస్త్రచికిత్సతో దాన్ని చక్కదిద్దాలి. గురకతో ప్రమాదాలేమిటో, చిన్న గురకనైనా ఎందుకు చక్కదిద్దాలో తెలిపేదే ఈ కథనం.

నిద్రలో మిగతా కండరాల్లాగే గొంతు కండరాలూ రిలాక్స్ అవుతాయి. దాంతో అవి వేలాడినట్టుగా (ఫ్లాపీగా) అయిపోతాయి. దానివల్ల శ్వాస ప్రక్రియలో గాలిగొట్టం, అంగిలి ప్రకంపనలకు గురయి, శబ్దం వస్తుంది. అదే గురక! నిద్రలో రిలాక్స్ రావడం ద్వారా కుంచించుకుపోయిన శ్వాసనాళం అలా కాసేపు మూసుకుపోతుంది. కొద్దిసేపు మాత్రమే అలా ఉంటే ఆ కండిషన్‌ను 'హైపాప్నియా' అంటారు. ఆ స్థితి (కండిషన్) చాలాసేపు కొనసాగితే దాన్ని 'ఆప్నియా' అంటారు.

ఎన్ని రకాల ముప్పులో...

● రాత్రిపూట వచ్చే గురకతో గొంతు ఫ్లాపీగా అవడం వల్ల ఆక్సిజన్ సరఫరా ఆగిపోతుంది కాబట్టి శ్వాసను పునరుద్ధరించేందుకు వారు నిద్రలేవడంతో మళ్లీ శ్వాసనాళం స్టిఫ్‌గా అయిఆక్సిజన్ సరఫరా అందుతుంటుంది. కానీ రాత్రంతా ఇదే జరుగుతూ ఉండటంతో నాణ్యమైన నిద్ర అందదు. దీన్నే 'స్లీప్ డెఫిసిట్' అంటారు. దాంతో పగలంతా డల్‌గా ఉంటారు. ఏ విషయంపైనా సరిగా దృష్టి కేంద్రీకరించలేకపోవడం, అర్థం చేసుకోలేకపోవడం, సమస్యలను పరిష్కరించే నేర్పు మందగించడం, సరైన నిర్ణయం తీసుకోవడంలో ఆటంకాలు ఉంటాయి. ఇవే వాహనం నడుపుతున్నప్పుడు ప్రమాదాలు జరగడానికి కారణాలు కావచ్చు. ● స్లీప్ ఆప్నియా కారణంగా వచ్చే గురకతో... కుంగుబాటు, యాంగ్జైటీ, మూడ్స్ డిజార్డర్స్ వంటి మానసికమైన ఆరోగ్య సమస్యలూ వస్తాయి. ● స్లీప్ ఆప్నియా వల్ల అధిక రక్తపోటు, గుండె జబ్బులు వచ్చే ముప్పు ఉంది. తరచూ ఆక్సిజన్ మోతాదులు తగ్గిపోతూ ఉండటం వల్ల గుండె, రక్తప్రసరణ వ్యవస్థకు సంబంధించిన సమస్యలూ రావచ్చు. దీనివల్ల... గుండెపోటు, పక్షవాతం వంటి వాటికి దారితీసే ముప్పు ఉంటుంది.

● గురక కారణంగా జీవిత భాగస్వామికీ ఇబ్బంది కలగడం దాంతో వారి మధ్య సంబంధాలూ దెబ్బ తినడం వంటివి చోటుచేసుకోవచ్చు.



డాక్టర్ నవత
సీనియర్ కన్సల్టెంట్
మాక్సిల్లో ఫేసియల్ సర్జన్

శస్త్రచికిత్స అవసరం లేకుండానే...

రాత్రి నిద్ర సమయంలో 'సీ ప్యాప్' వంటి కొన్ని ఉపకరణాలు అమర్చడం ద్వారా గాలి తగినంత ఒత్తిడితో లోపలికి వెళ్లేలా చేసే చికిత్స ప్రక్రియలతో గురక వచ్చే వారికి చికిత్స చేస్తారు. 'కంటిన్యువస్ పాజిటివ్ ఎయిర్ వే ప్రెషర్' అనే మాటలకు సంక్షిప్త రూపమే 'సీ ప్యాప్'. నోటికి అమర్చే ఇలాంటి ఉపకరణాల వల్లనే చాలామందిలో సమస్య చక్కబడే అవకాశం ఉంటుంది. కానీ కొందరికి శస్త్రచికిత్సేతర మార్గాలతో గురక తగ్గకపోవచ్చు. అలాంటివారిలో ఆకస్మిక ప్రమాదాల ముప్పు నివారణకు శస్త్రచికిత్సే మంచి మార్గమవుతుంది.

ముప్పు నివారణ కోసం ఎమ్ఎమ్ఏ శస్త్రచికిత్స...

దేహనిర్మాణంలోని లోపాలను చక్కదిద్దడం ద్వారా గురక రాకుండా చూడటానికి సర్జరీ ఒక మార్గం. ఈ శస్త్రచికిత్సనే 'మాక్సిల్లో మాండిబులార్ అడ్వాన్స్‌మెంట్' (ఎమ్ఎమ్ఏ) సర్జరీ అంటారు. ఇందులో ఒక దవడకు తగినట్లుగా మరో దవడను చక్కదిద్దుతారు. అంటే ఒక్కోసారి పై దవడనూ, లేదా కింది దడవనూ లేదా కొన్ని సందర్భాల్లో రెండు దవడలనూ చక్కదిద్దుతారు. వెనక్కు పడిపోతున్నట్లుగా ఉన్న నాలుకను బయటికి వచ్చేలా సరిచేస్తారు. ఇలా శస్త్రచికిత్సతో చక్కదిద్దడంతోనే గురక కూడా మాయమైపోతుంది. ఫలితంగా గుండెజబ్బులు, గుండెపోటు, పక్షవాతం, రక్తప్రసరణ వ్యవస్థకు సంబంధించిన సమస్యలూ నివారితమవుతాయి.

దేహనిర్మాణంలో లోపాలతో ...

దవడ సైజు, వాటి అమరికలో లోపాలు అంటే... పైదడడ చిన్నగా ఉండి, కిందికి పెద్దగా ఉండటం లేదా పైది పెద్దగా ఉండి, కిందిది చిన్నదిగా ఉండటం... దాంతో రెండు దవడలకు మధ్య నాలుకకు తగినంత ఖాళీ ఉండక నాలుక వెనక్కు నెట్టేసినట్లుగా మారి, శ్వాసకు అంతరాయంగా మారవచ్చు. ఈ లోపాల కారణంగా నమలడం, కొరకడం, మాట్లాడటం వంటి సమస్యలూ వస్తాయి. ఇలాంటి కారణాలతో ఒక్కోసారి చిన్నపిల్లల్లో కూడా గురక రావచ్చు.

నివారణ: ● స్థూలకాయం ఉన్నవారు బరువు తగ్గాలి. ● నిద్రకు ఉపక్రమించడానికి ముందు ఆల్కహాల్ ఎట్టిపరిస్థితుల్లో తీసుకోకూడదు. అసలు పూర్తిగా మానేయడం మరీ మంచిది.

మెడి టిప్

మోకాళ్ల నొప్పులు మొదలవబోతున్నాయా?



మోకాళ్ల నొప్పులు ప్రారంభం కావడానికి ముందు అప్పుడప్పుడూ మోకాళ్ల దగ్గర కలుక్కుమనడం, విరామాలతో నొప్పి వస్తూ పోతూ ఉండడం, మెట్లు ఎక్కుతున్నప్పుడు లేదా ఎక్కువగా నడిచినప్పుడు నొప్పి కనిపించడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

మోకాళ్ల అరుగుదలను వాయిదా వేయడానికి... ◆ నడక వల్ల మోకాళ్లు మరింతగా అరిగి, నొప్పులు పెరుగుతాయనుకుంటారు. నిజానికి మోకాళ్ల కదలికలు ఎంతగా ఉంటే, అంతగా రక్తప్రసరణ జరగడమే కాకుండా... మోకాలి కీళ్లకు అవసరమైన పోషణ అంది మోకాలి కీళ్లు, అక్కడి ఎముకలతోపాటు ఇతర అవయవాలకూ ఆరోగ్యం సమకూరుతుంది. ◆ తొలుత ఐదు లేదా పదినిమిషాలు వ్యవధితో మొదలుపెట్టి క్రమంగా వాకింగ్ సమయాన్ని పెంచుకుంటూ పోవాలి. ◆ స్టేషనరీ సైక్లింగ్ కూడా మంచిదే.



● అక్యూట్ రెస్పిరేటరీ డిస్ట్రెస్ సింండ్రోమ్

ఏఆర్‌డీఎస్ అంటే..?

అక్యూట్ రెస్పిరేటరీ డిస్ట్రెస్ సింండ్రోమ్ అనే మాటకు సంక్షిప్త రూపమే ఏఆర్‌డీఎస్. ఇది ఊపిరితిత్తులు దెబ్బతినడం వల్ల వచ్చే ఒక రకం ఆరోగ్య సమస్య. ఇది నిమోనియా కంటే తీవ్రమైన దశ. నిమోనియాలో జ్వరం, ఎడతెరిపి లేకుండా దగ్గు, ఛాతీలో కఫం చేరడం, దాంతో గాలికి స్థలం లేక ఊపిరి అందకపోవడం వంటి సమస్యలు కనిపిస్తాయి. కానీ బాధితులు ఏఆర్‌డీఎస్ స్థితికి వెళ్లినప్పుడు అసలు ఊపిరే అందని పరిస్థితి ఏర్పడుతుంది. ఈ ఏఆర్‌డీఎస్‌పై అవగాహన కోసం ఈ కథనం.

ఏఆర్‌డీఎస్ రావడానికి ప్రత్యక్ష, పరోక్ష కారణాలు ఉంటాయి. విషపూరిత రసాయనాలు, వాటి నుంచి వెలువడే విష వాయువుల బారిన పడితే నేరుగా ఏఆర్‌డీఎస్ రావచ్చు. కొన్ని సందర్భాల్లో మద్యపాన ప్రియులలో, వాళ్ల గాల్‌బ్లాడర్‌లో స్టోన్స్ ఉన్నా రావచ్చు. డయాబెటిస్ ఉన్న కొందరిలో కాలికి తగినంత రక్తం అందక అది కుళ్లిపోవచ్చు. దీన్నే గ్యాంగ్రీన్ అంటారు. ఇలా గ్యాంగ్రీన్ కూడా ఏఆర్‌డీఎ'కు దారితీయవచ్చు. ఇలాంటి పరిస్థితులు తీవ్రమైనప్పుడు దేహంలోని అన్ని కీలక అవయవాలూ దెబ్బతిని, దేహ వ్యవస్థలూ కుప్పకూలిపోయే ప్రమాదమూ ఉంటుంది.

లక్షణాలు: ▸ ఊపిరి అందకపోవడం ▸ చాలా వేగంగా ఊపిరి తీసుకోడానికి ప్రయత్నిస్తుండటం ▸ ఊపిరి అందక దేహంలోని ఆక్సిజన్ తగ్గి శరీరం నీలంగా మారిపోవడం.

నిర్ధారణ: ▸ ఎక్స్‌రే : ఈ ఎక్స్‌రే చిత్రంలో లంగ్స్ మూడొంతులు దెబ్బతిని ఉన్నట్లు కనిపిస్తుంటే దాన్ని ఏఆర్‌డీఎస్‌గా పేర్కొనవచ్చు.

▸ ఏబీజీ (ఆర్టీరియల్ బ్లడ్ గ్యాసెస్) : శరీరానికి మంచి రక్తాన్ని అందించే ధమని (ఆర్టరీ) నుంచి రక్తాన్ని తీసి అందులో ఉండాల్సిన ఆక్సిజన్ మోతాదులను పరీక్షిస్తారు. ఈ పరీక్షను ఆర్టీరియల్ బ్లడ్ గ్యాసెస్ అంటారు. ఈ పరీక్షలో ఉండాల్సిన ఆక్సిజన్ మోతాదులను 'ఫ్రాక్షనల్ ఇన్‌స్పిరేటరీ ఆక్సిజన్' అంటారు. ఈ కొలత 500 ఉంటే అది నార్మల్. 200 కంటే తక్కువగా ఉంటే 'ఏఆర్‌డీఎస్' అనీ, 100 కంటే తక్కువగా ఉంటే 'సివియర్ ఏఆర్‌డీఎస్'గా చెబుతారు. ఇది చాలా ప్రమాదకరమైన పరిస్థితి.

▸ పల్స్ ఆక్సిమీటర్: ఇది రక్తంలోని ఆక్సిజన్ పరిమాణం ఎంతుందో చెబుతుంది. పల్స్ ఆక్సిమీటర్‌లో 95 –97 శాతం ఉండటం నార్మల్ కాగా, 90 శాతం కంటే తక్కువగా ఉన్న వారిని హాస్పిటల్‌లో ఉంచి చికిత్స చేయాలి. 85% కంటే తక్కువగా ఉంటే దేహంలో ఏవైనా విషపదార్థాలు ఉన్నాయేమో పరీక్షించాలి. ▸ రక్తంలో తెల్లరక్తకణాల సంఖ్యను తెలుసుకునేందుకు సీబీపీ పరీక్ష చేయించాలి.

నివారణ : ▸ దగ్గు, తుమ్ము వచ్చినప్పుడు నోటికి, ముక్కుకు అడ్డుగా చేతిరుమాలు లేదా టిష్యూపేపర్ ఉంచుకోవాలి. ఒకరు ఉపయోగించిన టవళ్లు, రుమాళ్లు ఇతరులు వాడకూడదు. టిష్యూ వాడాక ఇతరులెవరూ ముట్టుకోకుండా, జాగ్రత్తగా పారేయాలి. ▸ దగ్గు, తుమ్ము సమయంలో అడ్డుపెట్టుకున్న చేతుల్ని నోటికి, ముక్కుకు, కళ్లకు తాకించకుండా వాటిని క్లీన్ చేసుకోవాలి. ▸ 65–70 ఏళ్లు దాటిన వారంతా స్ట్రెప్టోకోకల్ ఇన్ఫెక్షన్లను నివారించే వ్యాక్సిన్లను తీసుకోవాలి.

చికిత్స: ▸ యాంటీబయాటిక్స్ ఇవ్వడం ▸ ఆక్సిజన్ పెట్టడం ▸ నాన్ ఇన్వేజివ్ వెంటిలేటర్ పెట్టడం, అప్పటికీ ప్రయోజనం లేకపోతే వెంటిలేటర్ ద్వారా బాధితులకు శ్వాస అందించడం; వెంటిలేటర్ కూడా పనిచేయకపోతే హై ఫ్రీక్వెన్సీ ఆసిలేటర్ వెంటిలేటర్ పెట్టడం ▸ అప్పటికీ ప్రయోజనం లేకపోతే 'ఎక్స్‌ట్రా కార్పోరియల్ మెంబ్రేన్ ఆక్సిజనేటర్ సహాయంతో రక్తం నుంచి కార్బన్ డైయాక్సైడ్‌ను వేరు చేసి, ఆక్సిజన్‌తో కూడిన రక్తాన్ని దేహంలోకి పంపడం. ▸ ఈ చికిత్సలతోపాటు ఇతర లైఫ్ సపోర్ట్ సిస్టమ్స్ సహాయంతో చికిత్స అందించడం.



డాక్టర్ రమణ ప్రసాద్
సీనియర్ పల్మొనాలజిస్ట్
అండ్ స్లీప్ స్పెషలిస్ట్



టైటిల్‌కు విజయం దూరంలో భారత్

మహిళల జూనియర్ ఆసియా కప్ హాకీ టోర్నీలో భారత జట్టు ఫైనల్లోకి దూసుకెళ్లింది. జపాన్‌లోని కాకామిగహారా నగరంలో జరుగుతున్న ఈ టోర్నీలో శనివారం జపాన్ జట్టుతో జరిగిన సెమీఫైనల్లో భారత్ 1–0 గోల్ తేడాతో గెలిచింది. ఆట 47వ నిమిషంలో సునెలితా టొప్పో భారత్‌కు ఏకైక గోల్ అందించింది. రెండు జట్లకు ఆరు చొప్పున పెనాల్టీ కార్నర్‌లు లభించినా ఫలితం లేకపోయింది. ఫైనల్ చేరిన క్రమంలో భారత్ ఈ ఏడాది నవంబర్–డిసెంబర్‌లలో చిలీలో జరిగే జూనియర్ ప్రపంచకప్ టోర్నీకి అర్హత సాధించింది. నేడు జరిగే తుది పోరులో దక్షిణ కొరియాతో భారత్ ఆడుతుంది. రెండో సెమీఫైనల్లో కొరియా 2–0తో చైనాపై గెలిచింది.

భారతి® సిమెంట్
అత్యుత్తమ నాణ్యతకు హామీ.

స్వియాటెక్‌దే 'ఫ్రెంచ్' కిరీటం



స్వియాటెక్

- మూడోసారి విజేతగా నిలిచిన పోలాండ్ స్టార్
- ఫైనల్లో ముకోవాపై విజయం
- రూ. 20 కోట్ల 41 లక్షల ప్రైజ్‌మనీ సొంతం



పారిస్: ఎర్రమట్టి కోర్టులపై మరోసారి తన ఆధిపత్యాన్ని చాటుకున్న పోలాండ్ టెన్నిస్ స్టార్ ఇగా స్వియాటెక్ మూడోసారి ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టైటిల్‌ను దక్కించుకుంది. శనివారం జరిగిన మహిళల సింగిల్స్ ఫైనల్లో ప్రపంచ నంబర్ వన్ స్వియాటెక్ 6–2, 5–7, 6–4తో అన్‌సీడెడ్ కరోలినా ముకోవా (చెక్ రిపబ్లిక్)పై విజయం సాధించింది. 2 గంటల 46 నిమిషాలపాటు హోరాహోరీగా సాగిన ఫైనల్లో కీలకదశలో సంయమనం కోల్పోకుండా ఆడిన డిఫెండింగ్ చాంపియన్ స్వియాటెక్ ట్రోఫీని సొంతం చేసుకుంది. విజేతగా నిలిచిన స్వియాటెక్‌కు 23 లక్షల యూరోలు (రూ. 20 కోట్ల 41 లక్షలు), రన్నరప్ ముకోవాకు 11 లక్షల 50 వేల యూరోలు (రూ. 10 కోట్ల 20 లక్షలు) ప్రైజ్‌మనీగా లభించాయి. ఓవరాల్‌గా స్వియాటెక్ కెరీర్‌లో ఇది నాలుగో గ్రాండ్‌స్లామ్ టైటిల్. 2022లో యూఎస్ ఓపెన్ నెగ్గిన స్వియాటెక్... 2020, 2022లలో ఫ్రెంచ్ ఓపెన్ విజేతగా నిలిచింది.

ఒక్క సెట్ కూడా కోల్పోకుండా ఫైనల్ చేరిన స్వియాటెక్ తుది పోరులోనూ శుభారంభం చేసింది. రెండో గేమ్‌లో, ఎనిమిదో గేమ్‌లో ముకోవా సర్వీస్‌లను బ్రేక్ చేసిన స్వియాటెక్ 48 నిమిషాల్లో తొలి సెట్‌ను దక్కించుకుంది. రెండో సెట్‌లో ముకోవా తేరుకుంది. ఐదో గేమ్‌లో స్వియాటెక్ సర్వీస్‌ను బ్రేక్ చేసి, తన సర్వీస్‌ను కాపాడుకొని స్కోరును 3–3తో సమం చేసింది. ఆ తర్వాత తొమ్మిదో గేమ్‌లో స్వియాటెక్ సర్వీస్‌ను ముకోవా బ్రేక్ చేసినా, ఆ వెంటనే తన సర్వీస్‌ను కోల్పోవడంతో స్కోరు 5–5తో సమమైంది. కానీ 11వ గేమ్‌లో స్వియాటెక్ సర్వీస్‌ను మళ్లీ బ్రేక్ చేసిన ముకోవా ఈసారి తన సర్వీస్‌ను నిలబెట్టుకొని 7–5తో 71 నిమిషాల్లో రెండో సెట్‌ను నెగ్గింది. నిర్ణాయక మూడో సెట్‌లో ముకోవా రెండుసార్లు స్వియాటెక్ సర్వీస్‌ను బ్రేక్ చేసినా కీలకదశలో ఒత్తిడికి లోనై తన సర్వీస్‌లను కాపాడుకోవడంలో విఫలమైంది. పదో గేమ్‌లో ముకోవా తన సర్వీస్‌లో డబుల్ ఫాల్ట్ చేసి గేమ్‌తోపాటు సెట్‌ను, మ్యాచ్‌ను కోల్పోయింది.

ఫైనల్‌గణాంకాలు

స్వియాటెక్		ముకోవా
1	ఏస్‌లు	6
3	డబుల్ ఫాల్ట్‌లు	3
7/11	బ్రేక్ పాయింట్లు	5/7
19	విన్నర్స్	30
27	అనవసర తప్పిదాలు	38
10/24	నెట్ పాయింట్లు	18/28
4	డ్రాప్ షాట్‌లు	20
96	మొత్తం పాయింట్లు	81

జొకోవిచ్ X కాస్పర్ రూడ్ | నేడు పురుషుల సింగిల్స్ ఫైనల్ సాయంత్రం 6 గంటల నుంచి సోనీ స్పోర్ట్స్‌లో ప్రత్యక్ష ప్రసారం

6 మార్గరెట్ కోర్ట్ (ఆస్ట్రేలియా), క్రిస్ ఎవర్ట్ (అమెరికా), స్టెఫీ గ్రాఫ్ (జర్మనీ), మోనికా సెలెస్ (యుగోస్లావియా), జస్టిన్ హెనిన్ (బెల్జియం) తర్వాత కనీసం వరుసగా రెండేళ్లు ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్ నెగ్గిన ఆరో క్రీడాకారిణిగా స్వియాటెక్ నిలిచింది.

8 ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్‌ను కనీసం మూడుసార్లు సాధించిన ఎనిమిదో క్రీడాకారిణిగా స్వియాటెక్ గుర్తింపు పొందింది. ఈ జాబితాలో క్రిస్ ఎవర్ట్ (అమెరికా: 7 సార్లు), స్టెఫీ గ్రాఫ్ (జర్మనీ: 6 సార్లు), జస్టిన్ హెనిన్ (4 సార్లు), మార్గరెట్ కోర్ట్ (3 సార్లు), అరంటా సాంచెజ్ (స్పెయిన్: 3 సార్లు), మోనికా సెలెస్ (3 సార్లు), సెరెనా విలియమ్స్ (అమెరికా: 3 సార్లు) ఉన్నారు.

3 ఓపెన్ శకంలో (1968 నుంచి) తాము ఫైనల్ చేరిన తొలి నాలుగు గ్రాండ్‌స్లామ్‌లలోనూ విజేతగా నిలిచిన మూడో ప్లేయర్‌గా స్వియాటెక్ నిలిచింది. గతంలో మోనికా సెలెస్, నయోమి ఒసాకా (జపాన్) ఈ ఘనత సాధించారు.

మరో 280 పరుగులు...

టెస్టు క్రికెట్‌లో అత్యధిక పరుగుల ఛేదన 418... సాధించి 20 ఏళ్లయింది... ఓవల్ మైదానంలో అయితే 263 పరుగులే, అదీ 1902లో వచ్చింది. ఈ రెండింటితో పోలిస్తే ప్రస్తుత లక్ష్యం 444 పరుగులు చాలా ఎక్కువ... అయితే పాత లెక్కల ప్రతికూలతలకంటే పట్టుదలతో కూడిన ప్రదర్శన ఫలితాన్ని ఇవ్వవచ్చు! వరల్డ్ టెస్టు చాంపియన్‌షిప్‌ను గెలుచుకునేందుకు భారత్‌ను విజయం ఊరిస్తోంది. పరుగు తేడాతో రోహిత్, పుజారా వెనుదిరిగినప్పుడు సందేహం ఉన్నా... కోహ్లి, రహానే కలిసి ఆశలు రేపారు. వీరిద్దరి ఆటతో పాటు పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలిస్తున్న తీరు చూస్తే చివరి రోజు 280 పరుగులు చేయడం అసాధ్యమేమీ కాదు. అయితే మరో వికెట్ ఆసీస్‌కు దారులు తెరిచే అవకాశమూ ఉంది. టీమిండియా స్ఫూర్తి పొందేందుకు ఆస్ట్రేలియాపై ఆఖరి రోజు 325 పరుగులు సాధించి మరీ గెలిచిన 'గాబా'ను గుర్తు చేసుకుంటే చాలు!



రహానే, కోహ్లి

- డబ్ల్యూటీసీ టైటిల్ వేటలో భారత్
- లక్ష్యం 444... ప్రస్తుతం 164/3
- రెండో ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 270/8 డిక్లేర్డ్

లండన్: వరల్డ్ టెస్టు చాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) విజేతగా నిలిచేందుకు భారత్, ఆస్ట్రేలియా మధ్య ఆఖరి రోజు ఆసక్తికర సమరానికి రంగం సిద్ధమైంది. 444 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ ఆట ముగిసేసరికి 3 వికెట్ల నష్టానికి 164 పరుగులు చేసింది. కోహ్లి (60 బంతుల్లో 44 బ్యాటింగ్; 7 ఫోర్లు), రహానే (59 బంతుల్లో 20 బ్యాటింగ్; 3 ఫోర్లు) చక్కటి బ్యాటింగ్‌తో ఇప్పటికే అభేద్యంగా 71 పరుగులు జోడించారు. ఆఖరి రోజు విజయం కోసం భారత్‌కు మరో 280 పరుగులు కావాల్సి ఉండగా, ఆసీస్‌కు 7 వికెట్లు అవసరం. అంతకుముందు ఆస్ట్రేలియా తమ రెండో ఇన్నింగ్స్‌ను 8 వికెట్లకు 270 పరుగులవద్ద డిక్లేర్ చేసింది.

క్యారీ జోరు...

ఆస్ట్రేలియా భారత్‌కు భారీ లక్ష్యాన్ని విధించగలగడంలో కీపర్ క్యారీ (105 బంతుల్లో 66 నాటౌట్; 8 ఫోర్లు)దే కీలకపాత్ర. శనివారం ఆసీస్ 40.3 ఓవర్లు ఆడి మరో 147 పరుగులు జత చేసింది. వాటిలో క్యారీ, మిచెల్ స్టార్క్ (57 బంతుల్లో 41; 7 ఫోర్లు) ఏడో వికెట్‌కు 20 ఓవర్లలో 93 పరుగులు జోడించడం విశేషం. ఓవర్ నైట్ బ్యాటర్లు లబుషేన్ (41; 4 ఫోర్లు), గ్రీన్ (25; 4 ఫోర్లు) ఎక్కువసేపు నిలవలేకపోగా, క్యారీ మాత్రం బౌండరీలతో చకచకా పరుగులు రాబట్టాడు. 82 బంతుల్లో క్యారీ అర్ధసెంచరీ పూర్తయింది. ఎట్టకేలకు స్టార్క్‌ను అవుట్ చేసి షమీ ఈ భాగస్వామ్యాన్ని విడదీయగా, తాను అవుట్ కాగానే కమిన్స్ ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేశాడు.

రోహిత్ రాణించినా...

ఛేదనను ఓపెనర్లు రోహిత్, గిల్ (19 బంతుల్లో 18; 2 ఫోర్లు) దూకుడుగానే ఆరంభించారు. దాంతో 7 ఓవర్లలోనే స్కోరు 41 పరుగులకు చేరింది. ఈ దశలో గ్రీన్ పట్టిన వివాదాస్పద క్యాచ్‌తో గిల్ నిష్క్రమించాడు. గ్రీన్ క్యాచ్ అందుకుంటున్నప్పుడు బంతి నేలకు తగిలినట్లుగా కనిపించింది. టీవీ రీప్లేలోనూ సందేహాస్పదంగానే ఉన్నా అంపైర్ చివరకు అవుట్‌గా ప్రకటించడంతో గిల్ నిష్క్రమించక తప్పలేదు. టీ విరామం తర్వాతా రోహిత్ దాటి కొనసాగింది. అయితే లయన్ తొలి ఓవర్లో అనవసరపు స్వీప్ షాట్‌కు ప్రయత్నించి అతను వికెట్ల ముందు దొరికిపోయాడు. మరో ఐదు బంతులకే పుజారా (47 బంతుల్లో 27; 5 ఫోర్లు) కూడా అవుట్ కావడంతో భారత్ కుప్పకూలుతుందేమో అనిపించింది. కానీ కోహ్లి, రహానే తమ అపార అనుభవంతో జట్టును ఆదుకున్నారు. ప్రత్యర్థి బౌలర్లకు ఎలాంటి అవకాశం ఇవ్వకుండా పట్టుదలగా క్రీజులో నిలబడటంతో పాటు వేగంగా పరుగులు సాధించారు. ఆసీస్ బౌలర్లు కూడా పూర్తిగా నియంత్రణ కోల్పోయి బంతులు వేశారు. ఆట చివర్లో మరో వికెట్ తీయలేక కంగారూ శిబిరంలో తీవ్ర అసహనం కనిపించింది. భారత్ ఈ ఇన్నింగ్స్‌లో 4.10 రన్‌రేట్‌తో పరుగులు సాధించడం విశేషం.

స్కోరు వివరాలు

ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్: 469; భారత్ తొలి ఇన్నింగ్స్: 296; ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్: ఖ్వాజా (సి) భరత్ (బి) ఉమేశ్ 13; వార్నర్ (సి) భరత్ (బి) సిరాజ్ 1; లబుషేన్ (సి) పుజారా (బి) ఉమేశ్ 41; స్మిత్ (సి) శార్దుల్ (బి) జడేజా 34; హెడ్ (సి అండ్ బి) జడేజా 18; గ్రీన్ (బి) జడేజా 25; క్యారీ (నాటౌట్) 66; స్టార్క్ (సి) కోహ్లి (బి) షమీ 41; కమిన్స్ (సి) (సబ్) అక్షర్ (బి) షమీ 5; ఎక్స్‌ట్రాలు 26; **మొత్తం (84.3 ఓవర్లలో 8 వికెట్లకు డిక్లేర్డ్) 270. వికెట్ల పతనం:** 1–2, 2–24, 3–86, 4–111, 5–124, 6–167, 7–260, 8–270. **బౌలింగ్:** షమీ 16.3–6–39–2, మొహమ్మద్ సిరాజ్ 20–2–80–1, శార్దుల్ ఠాకూర్ 8–1–21–0, ఉమేశ్ యాదవ్ 17–1–54–2, రవీంద్ర జడేజా 23–4–58–3.

భారత్ రెండో ఇన్నింగ్స్: రోహిత్ శర్మ (ఎల్బీ) (బి) లయన్ 43; శుబ్‌మన్ గిల్ (సి) గ్రీన్ (బి) బోలండ్ 18; పుజారా (సి) క్యారీ (బి) కమిన్స్ 27; విరాట్ కోహ్లి (బ్యాటింగ్) 44; అజింక్య రహానే (బ్యాటింగ్) 20; ఎక్స్‌ట్రాలు 12; **మొత్తం (40 ఓవర్లలో 3 వికెట్లకు) 164. వికెట్ల పతనం:** 1–41, 2–92, 3–93. **బౌలింగ్:** కమిన్స్ 9–0–42–1, బోలండ్ 11–1–38–1, మిచెల్ స్టార్క్ 7–0–45–0, గ్రీన్ 2–0–6–0, నాథన్ లయన్ 11–1–32–1.

ఫైనల్లో సిక్కి రెడ్డి జోడీ



సాక్షి, హైదరాబాద్: డెన్మార్క్ మాస్టర్స్ ఇంటర్నేషనల్ చాలెంజ్ బ్యాడ్మింటన్ టోర్నీలో తెలంగాణ అమ్మాయి సిక్కి రెడ్డి మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో ఫైనల్ చేరింది. డెన్మార్క్‌లో శనివారం జరిగిన సెమీఫైనల్లో సిక్కి రెడ్డి–రోహన్ కపూర్ (భారత్) ద్వయం 21–18, 22–20తో మూడో సీడ్ జెస్పర్ టాఫ్ట్–క్లారా గ్రావెర్సన్ (డెన్మార్క్) జంటను ఓడించింది.

భారత్ పరాజయం


ఎయిండోవెన్ (నెదర్లాండ్స్): అంతర్జాతీయ హాకీ సమాఖ్య పురుషుల ప్రొ లీగ్‌లో భారత జట్టుకు ఐదో ఓటమి ఎదురైంది. నెదర్లాండ్స్‌తో శనివారం జరిగిన మ్యాచ్‌లో భారత్ 2–3 గోల్స్ తేడాతో ఓడిపోయింది. భారత్ తరఫున సంజయ్ (18వ ని.లో), గుర్జంత్ సింగ్ (46వ ని.లో) ఒక్కో గోల్ చేశారు. నెదర్లాండ్స్ జట్టుకు డుకో టెల్గన్‌కాంప్ (7వ ని.లో), బోరిస్ (41వ ని.లో), జెప్ హోడ్‌మేకర్స్ (43వ ని.లో) ఒక్కో గోల్ అందించారు. నేడు జరిగే మ్యాచ్‌లో అర్జెంటీనాతో భారత్ ఆడుతుంది.

సినిమా

ముప్పైరెండేళ్ల తర్వాత...



రజనీకాంత్



అమితాబ్ బచ్చన్

ఇండియన్ సూపర్ స్టార్స్ అమితాబ్ బచ్చన్, రజనీకాంత్ కాంబినేషన్ చాలా ఏళ్ల తర్వాత కుదిరింది. ఈ ఇద్దరూ కలిసి గతంలో మూడు హిందీ చిత్రాల్లో స్క్రీన్ షేర్ చేసుకున్నారు. 'అంధా కానూన్' (1983), 'గిరఫ్తార్' (1985), 'హమ్' (1991) చిత్రాల్లో ఈ ఇద్దరూ కలిసి నటించారు. ఆ తర్వాత నటించలేదు. ముప్పైరెండేళ్ల తర్వాత ఇప్పుడు ఈ కాంబినేషన్ కుదిరింది. రజనీ హీరోగా 'జై భీమ్' ఫేమ్ టీజే జ్ఞానవేల్ దర్శకత్వంలో ఓ సినిమా తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. రజనీకాంత్ కెరీర్‌లో ఇది 170వ చిత్రం. ఈ చిత్రంలో ఓ కీలక పాత్రకు అమితాబ్ అయితే బాగుంటుందని చిత్ర యూనిట్ భావించిందట. అమితాబ్‌ని సంప్రదిస్తే 'యస్' అన్నారట. ఓ వాస్తవ ఘటన ఆధారంగా ఈ చిత్రం రూపొందనుందని, ఇందులో రజనీకాంత్ పోలీసాఫీసర్ పాత్ర చేయనున్నారని సమాచారం. సుభాస్కరన్ నిర్మించనున్న ఈ చిత్రం షూటింగ్ త్వరలో ఆరంభం కానుంది. వచ్చే ఏడాది విడుదల కానుంది.

శర్వానంద్–రక్షితా రెడ్డిల వివాహం ఇటీవల జైపూర్‌లోని లీలా ప్యాలెస్‌లో జరిగిన విషయం తెలిసిందే. ఈ నెల 9న రాత్రి హైదరాబాద్‌లోని ఎన్ కన్వెన్షన్‌లో వెడ్డింగ్ రిసెప్షన్ జరిగింది. ఈ వేడుకకు తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్, సినిమా రంగం నుంచి బాలకృష్ణ, వెంకటేశ్, రామ్‌చరణ్ తదితరులు హాజరై, నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.



శర్వానంద్ దంపతులతో కేటీఆర్, వెంకటేశ్

వైఎస్ జగన్ పాత్రలో జీవా



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాత్రలో తమిళ నటుడు జీవా నటించనున్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి బయోపిక్‌తో 'యాత్ర' (2019) సినిమాని తెరకెక్కించిన దర్శకుడు మహీ వి. రాఘవ్ ప్రస్తుతం 'యాత్ర 2'కి సన్నాహాలు చేస్తున్నారు. కాగా 'రంగం' సినిమాతో తెలుగు ప్రేక్షకుల్లోనూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న తమిళ హీరో జీవాను జగన్ మోహన్ రెడ్డి పాత్రకు సంప్రదించారు మహీ. ఈ చిత్రంలో నటించడానికి జీవా సుముఖత వ్యక్తపరిచారు. ఇక వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జీవితంలో 2009 నుంచి 2019 వరకు జరిగిన ఘటనల నేపథ్యంలో 'యాత్ర 2' కథ సాగుతుంది. జగన్ పాదయాత్ర నుంచి ప్రారంభమై సీఎంగా ప్రమాణ స్వీకారం చేయడంతో ఈ సినిమా ముగుస్తుంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్న ఈ సినిమా షూటింగ్ ఆగస్టు 3న మొదలవుతుంది. 2024 ఫిబ్రవరిలో 'యాత్ర 2' సినిమా విడుదల కానుంది. కాగా మహీ వి. రాఘవ్ దర్శకత్వం వహించిన 'సిద్దా లోకం ఎలా ఉంది నాయనా?' సినిమా విడుదలకు సిద్ధమవుతోంది.

నా బలం అతనే!

"ఈ ప్రియమైన వ్యక్తి నా బలం.. నా విషయంలో నేను పాజిటివ్‌గా ఉండాలని మరచిపోయి, నిరాసక్తకు గురైన టైమ్‌లో నా బలంగా మారాడు. నా కన్నీళ్లు తుడిచాడు. జోక్స్ చెప్పి నన్ను నవ్వించాడు. లేకపోతే ఆత్మీయంగా హత్తుకుని, నాకు స్వాంతన చేకూర్చుతాడు. ఆ సమయంలో నాకదే కావాలని గ్రహించి, ఆ హగ్ ఇస్తాడు. ఇకనుంచి నాకు ఏదీ కష్టంగా అనిపించదు" అని ఓ వ్యక్తితో తాను దిగిన ఫొటోను సోషల్ మీడియాలో షేర్ చేశారు ఇలియానా. అయితే ఆ వ్యక్తి ముఖం సరిగ్గా కనబడనివ్వలేదు. ప్రస్తుతం ఇలియానా గర్భవతి అనే సంగతి తెలిసిందే. ఈ విషయం స్వయంగా ఆమె ప్రకటించినప్పటి నుంచి సోషల్ మీడియాలో తండ్రి ఎవరు? అనే చర్చ జరుగుతోంది. అయితే ఇలియానా మాత్రం స్పష్టం చేయలేదు. ఇక ప్రెగ్నెన్సీ గురించి సోషల్ మీడియాలో ఈ విధంగా పేర్కొన్నారు ఇలియానా. "గర్భం దాల్చడం అనేది ఒక అందమైన ఆశీర్వాదం. నేనీ అనుభూతి పొందే అదృష్టవంతురాలిని అని అనుకోలేదు. అందుకే ఈ ప్రయాణం (ప్రెగ్నెన్సీ) నాకో అదృష్టం అని భావిస్తున్నాను. లోపల ఒక ప్రాణం పెరుగుతుంటే ఆ అనుభూతిని చెప్పటానికి మాటలు చాలడంలేదు. బేబీ బంప్ పెరుగుతుంటే అలా చూస్తూ, ఉక్కిరిబిక్కిరి అయిపోతున్నాను. త్వరలో నిన్ను (బిడ్డని ఉద్దేశించి) కలుస్తాను" అంటూ... "ఒక్కోసారి కన్నీళ్లు వస్తున్నాయి. దాంతో పాటు ఏదో అపరాధ భావం. అంతలోనే చిన్న విషయాలకు ఏడవకూడదని సర్ది చెప్పుకుంటాను. నేను బలంగా ఉండాలి. అలా లేకపోతే ఇక తల్లిగా నేనేం చేయగలుగుతాను? నేనెలాంటి తల్లిగా ఉంటానో తెలియదు కానీ, ఇప్పటికే ఈ చిన్ని మనిషిని (బేబీని) ప్రేమించడం మొదలుపెట్టాను కాబట్టి మంచి తల్లినవుతాననే నమ్మకం ఉంది" అని కూడా షేర్ చేశారు ఇలియానా.



బాయ్‌ఫ్రెండ్‌తో ఇలియానా

మట్టి కథకు మూడు అంతర్జాతీయ అవార్డులు



'మట్టి కథ' పోస్టర్

'ఇండో ఫ్రెంచ్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్' (2023)లో 'మట్టి కథ' సినిమా మూడు అవార్డులకు ఎంపిక అయింది. అజయ్ వేద్ హీరోగా కనకవ్వ, 'బలగం' ఫేమ్ సుధాకర్ రెడ్డి, దయానంద్ రెడ్డి కీలక పాత్రల్లో పవన్ కడియాల దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'మట్టి కథ'. అన్నపరెడ్డి అప్పిరెడ్డి నిర్మించిన ఈ సినిమా త్వరలో విడుదలకానుంది. పల్లెటూరి కుర్రోడి ఆశలు, ఆకాంక్షలు ఎలా ఉంటాయి? మట్టిలోని మధురానుభూతి ఎలా ఉంటుంది? అనే నేపథ్యంలో రూపొందిన ఈ చిత్రాన్ని ఇండో ఫ్రెంచ్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌కి దరఖాస్తు చేయగా మూడు అవార్డులకు ఎంపికైంది. 'బెస్ట్ ఇండియన్ ఫ్యూచర్ ఫిల్మ్, బెస్ట్ యాక్టర్ ఫ్యూచర్ ఫిల్మ్, డెబ్యూ ఫిల్మ్ మేకర్ ఆఫ్ ఫ్యూచర్ ఫిల్మ్' విభాగాల్లో 'మట్టి కథ' ఎంపికైంది. కాగా 'ఇండో ఫ్రెంచ్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్'లో అవార్డులు దక్కించుకున్న 'బలగం, మామణిదన్' (తమిళ్) చిత్రాల సరసన 'మట్టి కథ' నిలవడంపై చిత్రయూనిట్ ఆనందం వ్యక్తం చేసింది.

ప్రేక్షకుల స్పందనతో ఆనందం కలిగింది

- డైరెక్టర్ సురేష్



గోపీ, వెంకట్, నవ్య స్వామి, సురేష్

"మానవ సంబంధాల నేపథ్యంలో నడిచే చిత్రం 'ఇంటింటి రామాయణం'. కుటుంబంతో, స్నేహితులతో కలిసి చూడాల్సిన సినిమా ఇది. మా చిత్రానికి ప్రేక్షకుల స్పందన చూసి చాలా ఆనందం కలిగింది" అని డైరెక్టర్ సురేష్ నరెడ్ల అన్నారు. రాహుల్ రామకృష్ణ, నవ్య స్వామి, వీకే నరేశ్, సురభి ప్రభావతి, గంగవ్వ ప్రధాన పాత్రలు పోషించిన చిత్రం 'ఇంటింటి రామాయణం'. సూర్యదేవర నాగవంశీ, మారుతి టీమ్ సమర్పణలో వెంకట్ ఉప్పుటూరి, గోపీచంద్ యిన్నమూరి నిర్మించిన ఈ సినిమా శుక్రవారం విడుదలైంది. ఈ సందర్భంగా శనివారం నిర్వహించిన థ్యాంక్స్ మీట్‌లో సురేష్ నరెడ్ల మాట్లాడుతూ– "మా సినిమా ప్రేక్షకులకు బాగా నచ్చడంతో పాజిటివ్ మౌత్ టాక్ స్ప్రెడ్ చేస్తున్నారు. అమెరికాలోనూ మంచి స్పందన వస్తోంది. నాకు సపోర్ట్ చేసిన నాగవంశీ, మారుతిగార్లకు, ఆహా వారికి కృతజ్ఞతలు" అన్నారు. "ఇంటింటి రామాయణం'కి మేం ఊహించిన దానికంటే అద్భుతమైన స్పందన రావడం చాలా సంతోషంగా ఉంది.. ఆదరిస్తున్న ప్రేక్షకులకు థ్యాంక్స్" అని నటి నవ్య స్వామి అన్నారు.

మంచి సినిమాకి ఆదరణ ఉంటుంది

- సముద్ర ఖని



అనసూయ, సముద్ర ఖని, శివప్రసాద్, కిరణ్ కొర్రపాటి

"డైరెక్టర్ శివ ప్రసాద్‌గారు తొలి సినిమా 'విమానం'తో మంచి హిట్ అందుకున్నందుకు అభినందనలు. మంచి సినిమాకు ప్రేక్షకాదరణ ఉంటుందనే విషయాన్ని 'విమానం' మరోసారి నిరూపించింది" అని నటుడు, దర్శకుడు సముద్ర ఖని అన్నారు. శివప్రసాద్ యానాల దర్శకత్వంలో సముద్ర ఖని, మాస్టర్ ధ్రువన్, అనసూయ, రాహుల్ రామకృష్ణ, ధనరాజ్ కీలక పాత్రల్లో నటించిన చిత్రం 'విమానం'. జీ స్టూడియోస్, కిరణ్ కొర్రపాటి నిర్మించిన ఈ సినిమా శుక్రవారం తెలుగు, తమిళ భాషల్లో విడుదలైంది. ఈ సందర్భంగా శనివారం నిర్వహించిన సక్సెస్ మీట్‌లో కిరణ్ కొర్రపాటి మాట్లాడుతూ– "'విమానం' లాంటి చిత్రాలు అరుదుగా వస్తాయి. ఇలాంటి చిత్రాలను ఆదరిస్తే కొత్త దర్శకులకు ఇంకా మంచి ఉత్సాహం వస్తుంది" అన్నారు. "'విమానం' చిత్రం చూశాక 'మా నాన్న గుర్తుకొచ్చాడు' అంటూ మా నాన్న, అమ్మ చెప్పడంతో చాలా ఆనందం వేసింది" అన్నారు శివప్రసాద్ యానాల. నటుడు ధనరాజ్, మ్యూజిక్ డైరెక్టర్ చరణ్ అర్జున్, రైటర్ హను, సినిమాటోగ్రాఫర్ వివేక్, అనసూయ భరద్వాజ్, మాస్టర్ ధ్రువన్ మాట్లాడారు.

ఇకపై నవ్వించే సినిమాలే చేస్తాను

- 'డైమండ్' రత్నబాబు



రత్నబాబు, సన్నీ, రజిత్ రావు


"ప్రేక్షకులను నవ్వించాలనే ఉద్దేశంతో 'అన్‌స్టాపబుల్' చేశాను. ఈ సినిమా చూసిన ప్రేక్షకులు హాయిగా నవ్వుకున్నామంటూ ఫోన్ చేస్తున్నారు. ప్రేక్షక దేవుళ్లు ఇచ్చిన తీర్పే రియల్ బ్లాక్ బస్టర్.. ఇకపై నేను అన్నీ నవ్వించే సినిమాలే చేస్తాను" అని డైరెక్టర్ 'డైమండ్' రత్నబాబు అన్నారు. వీజే సన్నీ, సప్తగిరి హీరోలుగా, నక్షత్ర, అక్సాఖాన్ హీరోయిన్లుగా 'డైమండ్' రత్నబాబు దర్శకత్వం వహించిన చిత్రం 'అన్‌స్టాపబుల్'. రజిత్ రావు నిర్మించిన ఈ సినిమా గత శుక్రవారం విడుదలైంది. ఈ సందర్భంగా శనివారం నిర్వహించిన సక్సెస్ మీట్‌లో వీజే సన్నీ మాట్లాడుతూ– "ఒక సినిమా తీసి, థియేటర్‌లో రిలీజ్ చేయడం తేలికైన విషయం కాదు. రజిత్ రావుగారు సినిమాపై ప్యాషన్‌తో ఎక్కడా రాజీపడకుండా ఈ సినిమా చేశారు" అన్నారు. "'అన్‌స్టాపబుల్ 2'ని రత్నబాబు దర్శకత్వంలోనే చేస్తున్నాం" అన్నారు రజిత్ రావు.

సాక్షి పెళ్ళిచూపులు

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను



కాపు/49y/M.Sc, B.Ed/Govt. జాబ్/ స్కూల్ హెడ్‌మాస్టర్/1,50,000/- (pm)/ అందమైన వరుడికి తగిన (Any OC, BC) అందమైన వధువు కావలెను. సంప్ర: 8688671906 [H-797700]

SC మాల/B.Tech/C.Govt. ఎలక్ట్రికల్ ఇంజనీర్ / రైల్వే / 90,000/-PM / 5'10" ఎత్తు /29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 8341650195 [HA-14668]

కుల పట్టింపు లేదు/ 2వ పెళ్లి / పిల్లలు లేరు/ 44/5'9"/ MBA/ SWE/ TCS కోట్ల ఆస్తి గల వరునికి తగిన వధువు కావలెను. Ph: 8367619529 [H-14666]

కురుమ/ కట్నప్రసక్తి లేదు / గుడ్ లుకింగ్ / 27/ 5'8"/ MBA/ గుడ్ జాబ్/ 60,000/-Pm/ వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ వరునికి వధువు కావలెను. Ph: 8367619529 [H-14666]

రెడ్డి: కట్నప్రసక్తి లేదు /హ్యాండ్‌సమ్/ 28/ 5'10"/ B.Tech/ IIT, MBA IIM/ SWE/ 3 Lakhs pm/ కోట్ల ఆస్తి గల వరునికి వధువు కావలెను. Ph: 8367619529 [H-14666]

రెడ్డి: 2nd మ్యారేజ్/40/6"/డాక్టర్, 1Lac. PA గల వరునికి 1వ, 2వ, లేట్ అందమైన వధువు కావలెను. కులకట్న ప్రసక్తి లేదు. Ph: 8143256692 [H-14666]

క్రిస్టియన్ మాల: కట్న ప్రసక్తి లేదు/ 28/5'9"/ M.Tech/ C.Govt. Jr.ఇంజనీర్/రైల్వే/ 75,000/- pm/ అందమైన వరునికి వధువు కావలెను. Ph: 6309258463 [H-14670]

క్రిస్టియన్ : కుల ప్రసక్తి లేదు/ 50/5'9"/ C.Govt. VRS. ఎంప్లాయి/ 48,000/- pm/ ఒంటరి వరునికి వధువు/ కావలెను. Ph: 9550650024 [H-14670]

కమ్మ/ CNB/ 2వ పెళ్లి / పిల్లలు లేరు / Own House/ 70,000/- pm/ 1Cr. ఆస్తి/37/5'9"/ B.Sc/ వరునికి 1వ/ 2వ వధువు కావలెను. వెరీవెరీ అర్జెంట్. Ph: 6303293337, Whatsapp: 8187053655 [H-14670]

యాదవ : B.Tech(EEE)/ Govt.AEE/ ట్రాన్స్‌కో/14 Lakhs PA/ 5'8" ఎత్తు/ 28 సం॥ల వరునికి తగిన వధువు కావలెను. Ph: 9515755529 [H-14670]

రెడ్డి /40/5'10"/MBA/రెండవ పెళ్లి/ Pvt జాబ్/ 60K/Own House/2 కోట్ల ప్రాపర్టీ ఉన్న వరునికి OC 1 or 2 మ్యారేజ్ పిల్లలు లేని వధువు కావలెను (డైరెక్ట్), 9133857101. [T-1148502]

K.C. రెడ్డి మ్యారేజ్ బ్యూరో ప్రై॥ లి॥

రెడ్డి మ్యారేజ్ బ్యూరో India, Abroad Matches Fast Settlement: Deals with all regions in A.P. & Telangana (For Reddy's only) Cont: K.C. Reddy, Address: 106, A K Enclave, Phase II, 8-2-350, Road No. 3, Banjara Hills (Near Furniture Mall), Hyderabad. Ph: 9849321309 / 9347807015. PLEASE CHECK MY WHATSAPP STATUS. Email: kcreddy43@gmail.com, Facebook.com/kcreddymarriagebureau

వధువు కావలెను

Reddy/Business / B.Tech/1997/ 5'11"/ 100Cr. *1994/5'11"/250Cr. *1995/6'/ 100 Cr. *1995/6'/50Cr * Cont : K.C. Reddy-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/B.Tech/MS / H1/USA/Hand some Boy/1992/5'9"/40Cr/185K/ * 1992/6'/330K/30Cr. Cont: K.C. Reddy - Hyd. Ph: 9849321309

Reddy/B.Tech/ MS/H1/ USA/Handsome Boy/1994/5'11"/120K/150Cr. * 1990/5'7"/ 120K/50Cr. * Cont : K.C. Reddy-Mar-Bureau-Hyd.Ph: 9849321309/9347807015

Reddy/Sweeden or USA/Very Hand some Boy/1997/ 5'9"/ B.Tech (JNTU Campus) MS(Sweden)/ 5L/ M/60Cr his share/Now Hyd. * Cont:K.C.Reddy-Ph: 9849321309

Reddy/Now in Hyd/B.Tech/MS/ USA/140K/400Cr (Property) Needs India or USA Alliance. * Cont : K.C. Reddy-Hyd. Ph: 9849321309

Reddy/Business/Bangalore/B.Tech /Handsome Boy/1990/6'/1000Cr. *Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd- Ph: 9849321309/9347807015

Reddy/B.Tech / MS/USA / Citizen * No Dowry/1994/5'9"/ 200Cr/ Needs a Beautiful Bride. * Cont : K.C. Reddy-Hyd. Ph: 9849321309

Reddy/USA Doctor/Very Hand Some Boy/MBBS/ MD (Cardiology) 1995/5'8"/10Cr. *Cont: K.C. Reddy. Ph: 9849321309/9347807015

Reddy/MBBS/ PG/ DM.*1994/ 5'10"/ 75Cr. *1993/5'10"/50Cr. *1989/5'9"/30 Cr. * 1995/5'10"/400Cr. *Cont: K.C. Reddy-Hyd Ph: 9849321309/ 9347807015

Reddy/IIT/BITS/ 1994/5'10"/ 35L/yr. *1992/5'9"/25L/yr. *32L/yr/1992/5'7"/USA-1992/400K. *1995/300K/5'7" *1994/5'7"/ 230K. * Cont: K.C. Reddy-Ph: 9849321309

వరుడు కావలెను

Reddy / MBBS/USMLE Cleared/ 1996/5'2"/20Cr/Needs USA Doc or good Edn person USA. *Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309

Reddy/B.Tech (NIT)/Job Hyd/Most Beautiful/70L/yr/Rich Family/ 1998/ 5'3". *Cont: K.C. Reddy-Mar-Bureau- Hyd-Ph: 9347807015

Reddy/MBBS/PG/Rich Family/ 1998/ 5'5"/25Cr *1994/5'6"/100Cr *1998/5'7"/ 50Cr *1996/5'6"/60Cr. * Cont: K.C. Reddy-Hyd- Ph: 9849321309/9347807015

Reddy/Aus Citizen/Most Beautiful/ Rich Family/1997/5'6". *1998/5'7"/ 30Cr. * Cont: K.C. Reddy- Hyd- Ph: 9849321309/9347807015

Reddy/M.Tech/Most Beautiful/ SWE/ Hyd/1992/5'7"/20Cr. *1993/5'4"/20Cr. *1998/5'5"/10Cr. * Cont: K.C. Reddy-Hyd-Ph: 9849321309/9347807015

Reddy/Most Beautiful/ BE/MS/ USA/H1/1992/5'5"/200Cr/ *Cont: K.C. Reddy -Mar-Bureau-Hyd Ph: 9849321309/9347807015

Reddy/IIT/ B.Tech/ MS/USA/1996/5'7" *1999/5'6" *1994/5'4" *BITS/1995/5'6" *1997/5'4"/200K *1990/5'8"/160K. * Cont: K.C. Reddy-Hyd- Ph: 9849321309

Reddy/(Divorcee)/B.Tech/MS/India /Business/Most Beautiful/1985/ 5'5"/ 400Cr *Cont:K.C.Reddy-Hyd- Ph: 9849321309/9347807015

Reddy/ Divorcee/ B.Tech/Interior Designer/Most Beautiful/ 1988/ 5'6"/50Cr. * Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/Most Beautiful/ V.Young/ 2001/ 5'3"/20Cr. *1998/5'4"/25Cr. *2002/ 5'7"/ 20Cr. *1998/5'7"/50Cr. *Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309/9347807015 [D-517]

మాల : B.Tech. (IIT), 5'9 / 31 Y/ Very Fair/ 5 Cr. / IRS గా చేస్తున్న వరుని కొరకు మెడిసిన్, IIT, IIM వధువులు సంప్రదించండి. సెల్ : 81065 01199, 92484 94810. [M-258]

రెడ్డి / డైవర్స్, 40 సం.లు, బిజినెస్, వెల్ సెటిల్డ్ వరుడికి అందమైన సాంప్రదాయ వధువు కావలెను. కాంటాక్ట్ : 70131 36357. (నో బ్రోకర్స్). [NA-5677]

Reddy, Now Hyd-28/5'10"/B.Tech-MS-USA. *32/5'10"/MBBS Residency USA. *28/5'10"/B.Tech IIT-MS-USA-350K/ Rich. Cont: P.P.Reddy-9391198332. [H-797646]

Reddy, 25/5'4"/M.Com. *22/ 5'4"/B.Com. *26/ 5'4"/B.Tech/ SWE-Hyd. Cont: P.P.Reddy-9391198332. [H-797646]

Reddy, 2nd Marriage-42/5'9"/ B.Tech-MS-USA Citizen. *32/5'10"/ B.Tech-MS USA. *32/5'9"/B.Tech-SWE-Hyd. Cont: P.P.Reddy-9391198332. [H-797646]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com, e-mail: avinash11818@gmail.com

వధువు కావలెను

రెడ్డి BE (NIT), MS, 27, 6' 0", Associate, 200 crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 29, 5' 11" Engineer, 50 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 28, 5' 10", SWE, 130 K, 30 Crores, USA, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 30, 5' 7", 150 K, 4 Crores, H1, USA, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి BE, MS, 24, 5' 4", 100 Crores, USA, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 25, 5' 4", Developer, 22 L P/A, 10 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 26, 5' 7", Amazon, SWE, 40 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MBA (ISB), 26, 5' 4", 28 L P/A, 10 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.



రెడ్డి BE, MS, 31, 5'7", Manager, 120 K, 25 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Germany BE, MS, 28, 6' 0", Data Architect, 84 K Ponds, 15 Crores. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Residency Doctor, 31, 5' 10", 10 Crores, USA, H1, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి UK, MBBS, MRCP, 5' 6", 42, Doctor, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MBA, 26, 5' 4", SWE, 50 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Govt MBA, 27, 5' 3", 18 L P/A, 18 Crores, Hyderabad, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MS (UK), 26, 5' 5", Product Manager, 12 L P/A, 40 Cr, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 26, 5' 8" PG Doctor, 50 Crores, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818. LETTER


★★

SC మాల, 2వ పెళ్ళి, 42 సం॥ ప్రైవేట్ టీచర్‌కు 32-38 వయస్సు గల వధువు కావలెను. కుల పట్టింపు లేదు. నో బ్రోకర్స్ డైరెక్ట్. సంప్ర : 95811 85079 [V- 794628]

రెడ్డి, డైవర్స్ A.35 H.5.7, P 10కోట్లు, వ్యాపారం అందమైన గౌరవ కుటుంబ మృదుస్వభావ యువకుడికి 25-30 సం॥ ఇంటర్ విద్య కలిగిపోగల స్వభావం కమ్మ, కాపు, రెడ్డి యువతి కావలెను. సంప్ర:94939 89284 [P-1216912]

కమ్మ 37/5'8", డిగ్రీ 1.5 L. P.M, బిజినెస్ చేయు వరుడికి కుల ప్రసక్తి లేని తగిన 2nd, విడో, డైవర్స్ వధువు కావలెను. పిల్లలు ఉన్న OK. ఫోన్ : 93470 43490 [V-778138]

వరుడు కావలెను



No Caste bar, 1,2 వ 1కోటి నుండి 100 కోట్ల ప్రాపర్టీ గల వధువులు కలరు, వారికి తగిన వరులు కావలెను. ఇల్లరికం OK త్వరగా చూసుకునే వారికోసం మాత్రమే Ph: W: 7794960803 [H-781322]

రెడ్డి/45yr/5'4"/ కుల పట్టింపులేదు/ ఫెయిర్/ Ph.D/ Govt. ఎంప్లాయ్/ 85K (pm)/ వెల్‌సెటిల్డ్ ఫ్యామిలీ & సొంత ఇల్లు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం Ok). సంప్ర: 8008474869 [H-797700]

రెడ్డి/36yr/ కుల పట్టింపులేదు/ లేట్ మ్యారేజ్/ ఫెయిర్/Govt. ఎంప్లాయ్/ 80K (pm)/ వెల్‌సెటిల్డ్ ఫ్యామిలీ, బిజినెస్ & 4 సొంత ఇల్లులు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం 1st & 2nd లేట్ మ్యారేజ్ Ok). సంప్ర: 9492081945 [H-797700]

కాపు/28yr/కుల పట్టింపులేదు/ లేట్ మ్యారేజ్/ ఫెయిర్/Govt. ఎంప్లాయ్/ 50K (pm)/ వెల్‌సెటిల్డ్ ఫ్యామిలీ & 3 సొంత ఇల్లులు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం Ok). సంప్ర: 8374802603 [H-797700]

రెడ్డి/విడో/52y/ 5'3"/ ఒంగోలు లో సొంత ప్లాట్లు/ Hyd లో / సొంత బిజినెస్, రెంట్స్/మంచి ఆస్తి గల వధువుకి కుల, ఆస్తి ప్రసక్తిలేని వరుడు కావలెను. (అర్జెంట్), (ఇల్లరికం Ok), (నో బ్రోకర్స్). Ph: 7799083500, 7386660643 [H-797700]

2వ పెళ్లి/B.Tech/C.Govt.ఇన్‌కమ్‌టాక్స్ ఆఫీసర్/ 50,000/-PM / 5'4" ఎత్తు/30 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9963757612 [HA-14668]

SC మాల/ఏకైక కుమార్తె/ B.Tech /C.Govt. ఆఫీసర్/పంజాబ్ నేషనల్ బ్యాంక్/80,000/- PM/5'4" ఎత్తు/27 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8897389698 [HA-14668]

రజక/B.Tech/C.Govt.బ్యాంక్ క్యాషియర్/ఆంధ్రాబ్యాంక్/28000/-PM/5'4" ఎత్తు/24 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9581317506 [HA-14668]

మాదిగ/ B.Tech /Govt.AE /ఇరిగేషన్ Dept/70,000/-PM/5'4" ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9642459724 [HA-14668]

రెడ్డి/విడో/56y/5'5"/V.Fair/Govt. ప్రొఫెసర్/ సొంత ఇల్లు & రెంట్స్/ 25 ఎకరాల మాగాణి గల వెల్‌సెటిల్డ్ ఏ బాదరాబందీలేని వధువుకు వరుడు కావలెను. Ph: 9492718486 [H-788901]

పద్మశాలి/60/ విడో/ 5'4"/ ఫ్యామిలీ పెన్షనర్/ 2 సొంత ఇళ్లు/ 1L pm / రెంట్స్/ పిల్లలులేని వధువుకి వరుడు కావలెను. కుల పట్టింపులేదు. Ph: 9866244690 [H-788901]

FC/విడో/58y/ తక్కువ చదువు/ సొంత బిజినెస్/ 3 ఇళ్లు గల ఒంటరి వధువుకు మంచి వ్యక్తిత్వం గల వరుడు కావలెను. కుల ప్రసక్తిలేదు. Ph: 9550629225 [H-788901]

రెడ్డి: 2nd మ్యారేజ్/కుల, ఆస్తి ప్రసక్తి లేదు/ వయస్సు: 30, చదువు: డిగ్రీ/ సొంత వ్యాపారం కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం Ok) Ph: 9848971107. [H-14666]

రెడ్డి: 60yrs/ 5'4"/ V.fair, విడో, ఫ్యామిలీ పెన్షన్, సొంత ఇల్లు, రెంట్లు, 10ఎ. పొలం గల వధువుకు కుల ఆస్తి పట్టింపు లేని వరుడు కావలెను. (ఇల్లరికం Ok). Ph 7660088694 [H-14666]

SC: మొదటి, రెండవ పెళ్లి అయిన Ok/అందమైన/ 35/5'5"/ B.Com/ Pvt. జాబ్/వెల్ సెటిల్డ్ & గుడ్ ఫ్యామిలీ గల వధువుకి వరుడు కావలెను. Ph: 8367619529 [H-14666]

కాపు: చాలా అందమైన/26/5'6"/ B.Tech/ SWE/ కోట్ల ఆస్తి & గుడ్ ఫ్యామిలీ గల వధువుకి వరుడు కావలెను. Ph: 8367619529 [H-14666]

కాపు/30yrs/5'3"/కలర్:fair/MA, B.Ed/Govt. జాబ్/75K Per Month/సొంత వ్యాపారం/2 Own Houses/ వెల్ సెటిల్, ఇల్లరికం అయినా OK. CNB వరుడు కావలెను. Ph: 85004 27582 [HA-210]

బ్రాహ్మణ: 26/5'4"/B.Tech/ *28/5'3"/ B.Sc *30/5'4"/MBA/27/5'3"/ ఇంటర్ వధువులకు వరులు కావలెను కట్నాలు ఆశించని/ మధ్యతరగతి/ పురోహితులకు ప్రత్యేకం. Ph: 7207634758 [H-14670]

హిందు మాదిగ: 27yrs/ B.Com/5'2"/ ఫెయిర్ * మాదిగ/ డైవర్స్/32/డిగ్రీ/ నో కిడ్స్ వధువులకు జాబ్/బిజినెస్ వరులు కావలెను. Ph 8523840236 [H-14670]

క్రిస్టియన్ మాల: 24/5'4"/ M.Sc/ Govt. AEO/ అగ్రికల్చర్ Dept/ 45,000/- pm/ అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 6309258463 [H-14670]

SC: 26/5'4"/ B.Tech/ SWE/ 60K. pm/ వెల్‌సెటిల్డ్ ఫ్యామిలి గల వధువుకు తగిన SWE/Govt/ డాక్టర్ వరుడు కావలెను. Ph: 8125548806, 7386715262 [H-14670]

SC మాల & క్రిస్టియన్: M.Tech(EEE)/ C.Govt. డిప్యూటి మేనేజర్/ SBI/ 65,000/- pm/5'4"ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9676995093 [H-14670]

SC మాదిగ & క్రిస్టియన్: B.Tech, MBA/ C.Govt. డిప్యూటి మేనేజర్/ SBI/ 65,000/- pm/5'4"ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9676995093 [H-14670]

రెడ్డి: విడో 40 సం॥ డిగ్రీ సొంత ఇల్లు 30 ఎకరాల పొలం పెద్ద స్థిరాస్తి కలిగి పిల్లలులేని ఒంటరి వధువుకు అర్జెంట్‌గా వరుడు కావలెను. (ఆస్తి కుల పట్టింపు లేదు) Send photos Only Whatsapp 7207516654 [H-778991]

Sunni Muslim/30/5'6"/Parents Invite Correspondence for their Beautiful Daughter, Looking for a Well Settled Groom Working in Hyd. 9949344520 [H-792895]

Reddy Br. 26/5'6"/B.Tech (Bits) MS-USA/200Cr. *24/5'5"/B.Tech- MS-USA. 20Cr. *25/5'6"/B.Tech, SWE, 20Cr. Cont: P.P.Reddy-9391198332 [H-797646]

Reddy/30/5'5"/MD (Pediatrics) 15Cr. *24/5'5"/MD (Radiology) 2nd yr. *25/5'5"/MD (Gynic). Cont : P.P.Reddy-9391198332 [H-797646]

★★

డైరెక్ట్ : HIV OC 45 Y గల వధువుకి వెల్ సెటిల్డ్/Govt జాబ్‌గల (ప్రకాశం, GNT, VJA వారికి ప్రాధాన్యత) HIV గల వరుడు అ॥ కా॥. ఫోటో+ వివరాలు వాట్సాప్ © 86887 87780 [O-785250]

వేదికలు



రజక వివాహ వేదిక (1994)/ డాక్టర్స్/ ఇంజినీర్స్/ Abroad/ USA/ UK/ B.Ed/ Govt Job సంబంధాలకై సంప్రదించండి ఫోన్: 8106303155/ 9391265304. [H-781434]

సెకండ్ మ్యారేజ్‌లకు మాత్రమే. అన్ని కులాల వారికి వయస్సుతో నిమిత్తం లేకుండా ఫాస్ట్ సెటిల్‌మెంట్ చేయబడును. సంప్ర: 8688006130 / 6302543297 [H-788901]

వడ్డెర వధువు వివాహ సంబంధాలు కుదుర్చబడును. దేశ, విదేశ తక్షణ సంబంధాల కొరకు సంప్రదించండి: 9381553423 [H-14666]

ఒంటరితనంతో విసిగిపోయిన విడో, డైవర్సి, స్త్రీ/పురుషుల కొత్త జీవితం కొరకు సంప్రదించండి. వయస్సు, కుల పట్టింపు లేదు. ఫోన్: 9848023736 [H-14666]

శుభమస్తు మ్యారేజ్ బ్యూరో TM/Est : 1995, గౌడ, ఈడిగ, శెట్టి బలిజ, 1st/ 2nd దేశ/విదేశ సంబంధాలకై సం॥ S.రాములు గౌడ్, లింగాల కాంప్లెక్స్, DSNR, Hyd. వ్యవస్థాపకురాలు: స్వర్గీయ S.శారదాగౌడ్, Ph: 8790690809 [H-781497]

ఫ్రీ రిజిస్ట్రేషన్ అన్ని కులములవారికి Govt/సాఫ్ట్‌వేర్/గెజిటెడ్/MBBS/PG/NRI /PVT/ బిజినెస్/1వ/2వ/లేట్ AP/TS 15సం॥ Exp. Ph: 8712384555 [HA-29502]

ధృవ మ్యారేజెస్. అన్ని కులాల వారికి 1/2/విడో/డైవర్స్ తగిన సంబంధాలు చూడబడును. 22 నుండి 60 సం॥ వారికి. 9949395407 [H-793686]

Brahmin పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ: Nikhil. Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14675]

Kamma-Kapu పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Nikhil. Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14675]

Reddy పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ: Nikhil. Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14675]

Christian పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ: Srinivas. Ph: 7032018248/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14675]

Madiga - Mala పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas. Ph: 7032018248/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14675]

పెళ్లి-పెళ్లి-పెళ్లి, ఎక్కడ ! ఎప్పుడు!! ఎలా!!! సాఫ్ట్‌వేర్స్, డాక్టర్స్, అబ్రాడ్,రిచ్ వారికి ప్రత్యేక శ్రద్ధతో ఫాస్ట్ సెటిల్‌మెంట్.20years, పూర్ణ మాట్రిమోని, తిరుపతి, 7093722724. [T-1455]

15 రో॥ అన్ని కులముల వారి తగిన సంబంధములు చూపించగల అతి పెద్ద సంస్థ రోహిణి. www.rohinimarriages.com © 94418 29644, 98490 59673, 94920 33897, 94407 85888 W [B-605]

★★

గాంధర్వ మ్యారేజెస్ : ఆంధ్ర మరియు తెలంగాణ అంతటా అన్ని కులముల మతముల వారికి సంబంధాలు చూడబడును. 8985611100. [C-785857]

1వ, 2వ, తోడు, ఒంటరి, రిటైర్డ్ సంబంధాలు కలవు. అన్ని కులాల వారికి ఫాస్ట్ సెటిల్‌మెంట్ చేయబడును. స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్. సంప్ర : 83095 25477 [V- 794627]

సాక్షి పెళ్ళిచూపులు ప్రకటనల కొరకు
3+2 3 ప్రకటనలకు చెల్లించండి 2 ప్రకటనలు ఉచితంగా పొందండి
AP+TS+Metros: (Chennia + Bengaluru + Delhi + Mumbai) 1800/- for 4 Lines 485/- Extra Line
Telangana: (Incl. Hyd) 1100/- for 4 Lines 300/- Extra Line
Andhra Pradesh: (Incl. Hyd) 1350/- for 4 Lines 375/- Extra Line
* Color 25% Extra
గమనిక: ప్రకటనలపై 5% GST అదనం
అనంతపూర్-9912220718 | గుంటూరు - 9912220349
కర్నూలు - 9010825556 | విజయవాడ - 9912225442
YSR కడప - 9951602932 | తాడేపల్లిగూడెం-9912220558
తిరుపతి - 9912220586 | రాజమండ్రి - 9912220358
నెల్లూరు - 9951602861 | విశాఖపట్నం - 9912220550
ఒంగోలు - 9912225431 | శ్రీకాకుళం - 9912220343

14న ఏపీ ఈఏపీ సెట్ ఫలితాలు

కర్నూలు సిటీ/అనంతపురం: జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (అనంతపురం), ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి సంయుక్తంగా ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఏపీ ఈఏపీ సెట్–2023 ప్రవేశ పరీక్ష ఫలితాలు ఈ నెల 14వ తేదీన విడుదల చేయనున్నారు. పరీక్షల మూల్యాంకనం ఇదివరకే పూర్తి కాగా.. ర్యాంకుల నిర్ణయానికి ఇంటర్మీడియెట్ లేదా తత్సమానమైన కోర్సులో, గ్రూప్ సబ్జెక్టులలో పొందిన మార్కులకు 25 శాతం వెయిటేజ్ ఇవ్వాలని తీసుకున్న నిర్ణయం మేరకు ఫలితాలు వాయిదా వేశారు. ఈ నేపథ్యంలో ఏపీ, తెలంగాణ, ఇతర రాష్ట్రాల ఇంటర్ బోర్డుల పరీక్షలు గానీ.. ఏపీ, తెలంగాణ ఒకేషనల్ కోర్సుల పరీక్షలు, రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ పరీక్షలు, రాష్ట్ర, జాతీయ స్థాయి ఓపెన్ స్కూల్, సీబీఎస్ఈ పరీక్షల ఫలితాలను పరిగణనలోకి తీసుకొని ఫలితాలను ప్రకటించనున్నారు. ఇటీవలే ఏపీలో ఇంటర్మీడియెట్ సప్లిమెంటరీ పరీక్షల మూల్యాంకనం పూర్తి కావడంతో ఏపీఈఏపీ సెట్ ఫలితాలను ఈ నెల 14న విజయవాడలో విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ చేతుల మీదుగా విడుదల చేయనున్నట్లు ఏపీ ఈఏపీ సెట్ చైర్మన్ ఆచార్య జి.రంగా జనార్దన్, కన్వీనర్ ఆచార్య శోభ బిందు శనివారం ప్రకటనలో తెలిపారు.

గ్రూప్-1 మెయిన్స్‌కు 84.05 శాతం హాజరు

సాక్షి అమరావతి: ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్–1 పోస్టుల భర్తీ కోసం నిర్వహించిన మెయిన్ పరీక్షలకు 84.05 శాతం మంది హాజరయ్యారు. ఈ నెల 3 నుంచి 10వ తేదీ వరకు గ్రూప్–1 మెయిన్ పరీక్షలను డిస్క్రిప్టివ్ విధానంలో ఏపీపీఎస్సీ నిర్వహించింది. ప్రిలిమనరీ పరీక్ష నుంచి మొత్తం 6,455 మంది అభ్యర్థులను మెయిన్ పరీక్షలకు ఎంపిక చేసింది. వారిలో 5,982 మంది అభ్యర్థులు హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోగా, 5,028 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరయ్యారు.

కుల వివక్షకు పెత్తందారుల ఆజ్యం!

- దళిత ప్రజాప్రతినిధులు వస్తుంటే ఇళ్లకు తాళాలు
- వారు వెళ్లిపోగానే పసుపు నీళ్లతో వీధులు శుభ్రం
- చిత్తూరు జిల్లాలో టీడీపీ నేతల అమానుష వైఖరి
- 'సామాజిక' వివక్ష పాటించేలా బాబు సామాజికవర్గంపై ఒత్తిళ్లు
- పూతలపట్టు, జీడీ నెల్లూరులో 'అంటరాని' దారుణాలు

నాగా వెంకటరెడ్డి – సాక్షి ప్రత్యేక ప్రతినిధి


పూతలపట్టు మండలం పేటఅగ్రహారంలో ఓ ఇంటికి వేసిన తాళం

"దళితులుగా పుట్టాలని ఎవరైనా కోరుకుంటారా?".. స్వయంగా చంద్రబాబు సందేహం ఇదీ!! "ఒరేయ్ మీకెందుకురా ఈ రాజకీయాలు? అవేవో మేం చేసుకుంటాం, మేం చూసుకుంటాం ..!" ఎస్సీలనుద్దేశించి టీడీపీ మాజీ ఎమ్మెల్యే చింతమనేని అనుచిత వ్యాఖ్యలివీ! ఆవు చేలో మేస్తుంటే దూడ గట్టున మేస్తుందా? టీడీపీ అధినేత ప్రోద్బలంతో ఆ పార్టీ నేతలు ఇప్పుడు అంతకంటే ఇంకో అడుగు ముందుకేశారు! దళిత ప్రజాప్రతినిధులు తమ గ్రామాలకు వస్తుంటే చాలు ఇళ్లకు తాళాలు వేసి వెళ్లిపోవడంతోపాటు పసుపు నీళ్లతో వీధులను శుభ్రం చేస్తున్నారు. అదీ ఎక్కడో కాదు.. స్వయంగా నారా చంద్రబాబు సొంతూరు ఉన్న మండలానికి చేరువలోనే కావడం గమనార్హం.

పసుపు నీళ్లు చల్లుతూ...

చిత్తూరు జిల్లాలో అధికారపార్టీకి చెందిన ఎస్సీ ఎమ్మెల్యేలు గ్రామాల్లోకి వస్తున్నట్లు తెలియగానే చంద్రబాబు సామాజిక వర్గీయులు తలుపులకు తాళాలు వేసుకుని ఇళ్లలో నుంచి వెళ్లిపోవడం, ఇతరులు ఎవరూ అందుబాటులో ఉండకూడదని హుకుం జారీచేయడం, ఎమ్మెల్యేలు వెళ్లిపోయిన తరువాత రోడ్లపై పసుపు నీళ్లు చల్లడం, పాలతో అభిషేకాలు చేయించడం లాంటి దారుణాలకు ఒడిగడుతున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు నేరుగా వివరిస్తూ గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు రాష్ట్రవ్యాప్తంగా కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా చిత్తూరు జిల్లాలోని గంగాధర నెల్లూరు (జీడీ నెల్లూరు), పూతలపట్టు నియోజకవర్గాల నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్న ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి, ఎం.ఎస్.బాబు తమ తమ ప్రాంతాల్లో చురుగ్గా పర్యటిస్తున్నారు. దళిత ఎమ్మెల్యేలు వచ్చే సమయానికి అందరూ ఇళ్లకు తాళాలు వేసి వెళ్లిపోవాలని, ఎవరూ స్వాగతం పలకరాదని, పర్యటనలకు అడుగడుగునా అడ్డంకులు సృష్టించాలంటూ టీడీపీ అధినేత జారీ చేసిన ఆదేశాలను స్థానిక నాయకత్వం అమలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

ఇంటికి తాళం.. పెరటిలో సర్పంచ్

ఎమ్మెల్యే ఎం.ఎస్.బాబు ఇటీవల పూతలపట్టు మండలం గుంతూరు గ్రామ సచివాలయం పరిధిలోని 170 గొల్లపల్లె పర్యటనకు వెళ్లే సమయానికి టీడీపీ నాయకులు ఇళ్లకు తాళాలు వేసుకుని వెళ్లిపోయారు. ఎమ్మెల్యే వచ్చే సమయానికి ఎవరూ ఇళ్లలో ఉండకూడదని గ్రామ సర్పంచ్, టీడీపీ నాయకుడు ప్రకాష్‌నాయుడు హుకుం జారీచేయడంతో సుమారు వంద కుటుంబాలు గ్రామం వీడి వెళ్లక తప్పలేదు. సర్పంచ్ తన ఇంటికి తాళం వేసి పెరట్లోనే ఉండటం గమనార్హం. గత నెల 24వతేదీన పేట అగ్రహారం గ్రామానికి వెళ్లినప్పుడు కూడా చంద్రబాబు వర్గం దారుణంగా వ్యవహరించింది. పంచాయతీ పరిధిలోని ఐదు గ్రామాల ప్రజలను బెదిరిస్తూ ఎవరైనా అందుబాటులో ఉంటే అంతు చూస్తామని హెచ్చరించారు. ఎమ్మెల్యే పర్యటన అనంతరం వీధులను పసుపునీళ్లతో శుభ్రం చేయడం అగ్రకుల దురహంకారానికి మచ్చు తునకగా నిలుస్తోంది.

దళిత నేతలకు దూరం దూరం...!

ఉప ముఖ్యమంత్రి కె.నారాయణస్వామి గత నెల 24వతేదీన జీడీ నెల్లూరు మండలం పాచిగుంటలో గడప గడపకూ కార్యక్రమానికి వెళ్లిన సమయంలో టీడీపీ నాయకుడు మనోహర్‌నాయుడు స్థానికులను బెదిరింపులకు గురి చేయడం విస్మయం కలిగిస్తోంది. ఇళ్లకు తాళాలు వేసి వెళ్లిపోవాలంటూ స్థానికులను హెచ్చరించారు. దళిత ఎమ్మెల్యేలను దరిచేరనివ్వకపోవడం, గ్రామాలకు రానివ్వకపోవడం చంద్రబాబు పెత్తందారీ మనస్తత్వానికి తాజా నిదర్శనమని డిప్యూటీ సీఎం నారాయణస్వామి పేర్కొన్నారు. 'చంద్రబాబు, లోకేష్ డైరెక్షన్ మేరకే మనోహర్‌నాయుడు వ్యవహరిస్తున్నారు. పాచిగుంటలో కమ్మ సామాజిక వర్గానికి చెందిన 22 కుటుంబాలు ఇళ్లకు తాళాలు వేసి వెళ్లిపోయేలా ఒత్తిడి చేశారు. తాటిమాకులపల్లెలో 10 కుటుంబాల వారు కూడా అదేవిధంగా వెళ్లిపోయారు. దళితులంటే చంద్రబాబుకు ఎందుకంత చులకన భావం?' అని నారాయణస్వామి ప్రశ్నించారు. పూతలపట్టు, జీడీ నెల్లూరు చంద్రబాబు సొంత ఊరు ఉన్న మండలానికి చేరువలో ఉండటం గమనార్హం.


సమాజంలో తప్పుడు సంకేతాలు



రాజకీయ పార్టీల మధ్య సైద్ధాంతిక విభేదాలు సహజం. దళిత ఎమ్మెల్యేలు గ్రామాల్లో కార్యక్రమాలు ముగించుకుని తిరిగి వెళ్లాక వీధులను పసుపు నీళ్లతో కడగడం, పాలాభిషేకాలు చేయడం దారుణం. దీనివల్ల ప్రజా సమస్యలు పక్కదారి పట్టడమే కాకుండా సమాజంలో తప్పుడు సంకేతాలు వెళతాయి. ఏ రాజకీయ పార్టీ కూడా ఇలాంటి వాటిని అంగీకరించకూడదు.

– వందవాసి నాగరాజు, సీపీఎం జిల్లా కార్యదర్శి, తిరుపతి

ప్రత్యక్ష కార్యాచరణకు దిగాలి..



ఇన్నేళ్ల స్వతంత్ర భారత దేశంలో ఇంతటి అవమానకర వివక్ష దారుణం. వీధుల్లో పసుపునీళ్లు చల్లడం, ఇళ్లకు తాళాలు వేసుకుని బహిష్కరించడం, హేళనగా చూడటం ఏమాత్రం సరికాదు. ఇలాంటి దుర్మార్గాలకు కారకులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు వివక్షను నిర్మూలించాలి. ప్రజా సంఘాలు స్పందించి ప్రత్యక్ష కార్యాచరణకు నడుం బిగించాలి .

– ఆంధ్ర మాల్యాద్రి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి (కేవీపీఎస్)

పథకాల పర్యవేక్షణ ప్రైవేటు కంపెనీలకు ఇవ్వడం తప్పుకాదు

- వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్ల టెండర్‌పై హైకోర్టు స్పష్టీకరణ
- కిట్ల టెండర్‌ను మార్క్‌ఫ్‌కు ఇవ్వడం చట్ట విరుద్ధం కాదు
- ఆ కంపెనీ మార్క్‌ఫెడ్ నేతృత్వంలో పనిచేసేదే
- టెండర్ నిబంధనల మార్పును చట్ట విరుద్ధంగా ప్రకటించలేం
- ఈ టెండర్‌ను జ్యుడిషియల్ ప్రివ్యూకు పంపకపోవడం చట్ట విరుద్ధం
- ఈ ఒక్క కారణంతో టెండర్ నోటిఫికేషన్ రద్దు చేస్తున్నాం
- హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మానవేంద్రనాథ్ రాయ్ తీర్పు

సాక్షి, అమరావతి: సంక్షేమ పథకాల పర్యవేక్షణ బాధ్యతలను ప్రభుత్వం ప్రైవేటు కంపెనీలు, సంస్థలకు అప్పగించడం తప్పుకాదని హైకోర్టు తీర్పునిచ్చింది. ఇదే విషయాన్ని సుప్రీంకోర్టు సైతం స్పష్టం చేసిందని గుర్తు చేసింది. వైఎస్సార్ సంపూర్ణ పోషణ, వైఎస్సార్ సంపూర్ణ పోషణ ప్లస్ కిట్ల సరఫరా బిడ్డింగ్ ప్రక్రియను ఏపీ మార్క్‌ఫెడ్ నేతృత్వంలోని మార్కప్ ప్రైవేట్ లిమిటెడ్‌కు అప్పగించడాన్ని హైకోర్టు సమర్థించింది. మార్కప్ పూర్తిగా ప్రైవేటు కంపెనీ అని, దానికి ప్రభుత్వ టెండర్ ప్రక్రియను అప్పగించడం చట్ట విరుద్ధమన్న పిటిషనర్ల వాదనను తోసిపుచ్చింది. మార్కప్‌ను మార్క్‌ఫెడ్ ఏర్పాటు చేసిందని, మార్క్‌ఫెడ్ చైర్మనే దానికి ఎండీ అని తెలిపింది. మార్కప్ ప్రైవేటు కంపెనీగా ఏర్పాటైనప్పటికీ, దాని కార్యకలాపాలన్నీ ప్రభుత్వ పర్యవేక్షణలో రాష్ట్ర ప్రభుత్వాధికారులే చూస్తుంటారని వివరించింది. అందువల్ల టెండర్ జారీ చేసే అధికారం మార్కప్‌కు లేదని చెప్పజాలమని హైకోర్టు తేల్చి చెప్పింది. టెండర్ నిబంధనలను కావాల్సిన వారికి అనుకూలంగా రూపొందించారని, ప్రభుత్వం దురుద్దేశపూర్వకంగా వ్యవహరించిందన్న పిటిషనర్ల వాదనను సైతం తోసిపుచ్చింది. టెండర్ నిబంధనలను రద్దు చేయలేమని తేల్చి చెప్పింది. టెండర్ నిబంధనలను రూపొందించుకునే స్వేచ్ఛ ప్రభుత్వం, దాని సంస్థలకు ఉందని సుప్రీంకోర్టు స్పష్టమైన తీర్పునిచ్చిందని గుర్తు చేసింది. అర్హత ప్రమాణాలు ప్రజా ప్రయోజనాలకు విరుద్ధంగా లేనప్పుడు, దురుద్దేశపూర్వకం, ఏకపక్షం కానప్పుడు న్యాయస్థానాలు జోక్యం చేసుకోవడానికి వీల్లేదని సుప్రీంకోర్టు చెప్పిందని హైకోర్టు తెలిపింది. అయితే కిట్ల సరఫరా టెండర్ నోటిఫికేషన్ జ్యుడిషియల్ ప్రివ్యూకు పంపకుండా నేరుగా జారీ చేసినందున, ఆ నోటిఫికేషన్‌ను రద్దు చేస్తున్నట్లు హైకోర్టు స్పష్టం చేసింది. కిట్ల సరఫరా బిడ్డింగ్ ప్రక్రియకు ఏపీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (ట్రాన్స్‌పరెన్సీ త్రూ జ్యుడిషియల్ ప్రివ్యూ) చట్ట నిబంధనలు వర్తిస్తాయంది. ఈ చట్టం ప్రకారం టెండర్ల ప్రక్రియను జ్యుడిషియల్ ప్రివ్యూకు పంపాల్సి ఉంటుందని తెలిపింది. అలా పంపకపోవడం చట్ట విరుద్ధం కాబట్టి, ఆ ఒక్క కారణంతో టెండర్ నోటిఫికేషన్‌ను రద్దు చేస్తున్నట్లు హైకోర్టు తెలిపింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ చీకటి మానవేంద్రనాథ్ రాయ్ ఇటీవల తీర్పు వెలువరించారు.

టెండర్ నిబంధనలను మార్చడంపై పిటిషన్లు

2022–23 సంవత్సరానికి వైఎస్సార్ సంపూర్ణ పోషణ, వైఎస్సార్ సంపూర్ణ పోషణ ప్లస్ కిట్లను అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏపీ మార్కప్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ టెండర్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఇందులో పలు అర్హత ప్రమాణాలను నిర్దేశించారు. దీనిపై అభ్యంతరాలు రావడంతో ఆ టెండర్‌ను రద్దు చేశారు. తిరిగి 2022 అక్టోబరు 14న టెండర్ నోటిఫికేషన్ జారీ చేశారు. అర్హత ప్రమాణాలను కూడా మార్చారు. ఈ నిబంధనలను సవాలు చేస్తూ అనంతపురానికి చెందిన శ్రీలక్ష్మీ వెంకటేశ్వర ఎంటర్‌ప్రైజెస్ అధీకృత ప్రతినిధి మిర్యాల రామ్మోహన్, మరికొందరు వేర్వేరుగా హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ వ్యాజ్యాలన్నింటిపై న్యాయమూర్తి జస్టిస్ మానవేంద్రనాథ్ రాయ్ ఇటీవల తుది విచారణ జరిపారు. పిటిషనర్ల తరఫు సీనియర్ న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ.. ఈ టెండర్ విలువ రూ.100 కోట్లకు మించి ఉందని, అయినా జ్యుడిషియల్ ప్రివ్యూకు పంపలేదని తెలిపారు. ముందు జారీ చేసిన నోటిఫికేషన్‌లోని అర్హత ప్రమాణాలను తరువాతి నోటిఫికేషన్‌లో మార్చారని, కావాల్సిన వారికి సరిపోయేలా నిబంధనలు రూపొందించారని అన్నారు. అసలు మార్కప్ కంపెనీకి టెండర్ నోటిఫికేషన్ జారీ చేసే అధికారం లేదన్నారు. ఈ వాదనలను అడ్వొకేట్ జనరల్ (ఏజీ) ఎస్.శ్రీరామ్, ప్రభుత్వ న్యాయవాది శ్రేయస్‌రెడ్డి తోసిపుచ్చారు. సరఫరా చేసే సమర్థతను ప్రామాణికంగా చేసుకుంటూ కొత్త నిబంధనలు రూపొందించామని, ఎలాంటి దురుద్దేశాలు లేవని చెప్పారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి జస్టిస్ రాయ్ ఇటీవల తీర్పు వెలువరించారు.

క్లుప్తంగా...

అమెరికా నాసా కాన్ఫరెన్స్‌కు 101 మంది శ్రీ చైతన్య విద్యార్థులు



విలేకరుల సమావేశంలో పాల్గొన్న శ్రీ చైతన్య స్కూల్ అకడమిక్ డైరెక్టర్ సీమ తదితరులు

మాదాపూర్(హైదరాబాద్): అమెరికాలోని డల్లాస్ నగరంలో అంతర్జాతీయ స్థాయిలో జరిగిన ఐఎస్‌డీసీ కాన్ఫరెన్స్‌కు 225 మంది విద్యార్థులు హాజరుకాగా, వీరిలో 101 మంది విద్యార్థులు తమ స్కూల్‌కు చెందిన వారేనని శ్రీ చైతన్య స్కూల్ అకడమిక్ డైరెక్టర్ సీమ తెలిపారు. మాదాపూర్‌లోని ఎన్‌సీసీలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, భారతదేశం నుంచి పాల్గొన్న 105 మందిలో 101 మంది శ్రీ చైతన్య విద్యార్థులేనని తెలిపారు. ఇండియాలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా గత 12 సంవత్సరాలుగా ఐఎస్‌డీసీ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఘనత శ్రీ చైతన్యదే అన్నారు. అమెరికాలోని టెక్సాస్ స్టేట్, డల్లాస్‌లో మే 22 నుంచి జూన్ 4వ తేదీ వరకు నిర్వహించిన నాసా, ఐఎస్‌డీసీ కాన్ఫరెన్స్‌లో 101 మంది శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు పాల్గొని, అమెరికా టూర్ విజయవంతంగా పూర్తిచేసుకుని ఈ నెల 6వ తేదీన ఇండియాకు వచ్చినట్టు తెలిపారు. విద్యార్థులు వివిధ అంశాలపై అభిప్రాయాలను పంచుకున్నారని వెల్లడించారు.. విద్యార్థులు హూస్టన్ స్పేస్ సెంటర్‌లోని లాంచింగ్ ప్యాడ్, స్టార్స్ అండ్ స్టెమ్ వర్క్‌షాప్‌లను సందర్శించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'నేతన్న నేస్తం'కు కసరత్తు

- అర్హుల ఎంపికకు షెడ్యూల్ విడుదల
- ఈనెల 20 నుంచి సచివాలయాల్లో దరఖాస్తుల స్వీకరణ
- జూలై 9న అర్హుల జాబితా ఖరారు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని చేనేత కుటుంబాలకు ఊతమిచ్చేలా ప్రభుత్వం అందజేస్తున్న 'వైఎస్సార్ నేతన్న నేస్తం' పథకానికి అర్హులైన లబ్ధిదారుల ఎంపిక కోసం కసరత్తు మొదలైంది. లబ్ధిదారుల నమోదు నుంచి అర్హుల జాబితా ఖరారు వరకు తేదీల వారీగా ప్రభుత్వం షెడ్యూల్ ప్రకటించింది. ఈ నెల 20 నుంచి గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తారు. ఈ నెల 21 నుంచి 23 వరకు ఇప్పటికే లబ్ధిదారులుగా ఉన్న వారితో పాటు కొత్త దరఖాస్తులను కూడా కలిపి పరిశీలిస్తారు. ఈ నెల 25లోగా గ్రామ, వార్డు సచివాలయాల నుంచి ఆమోదించిన, తిరస్కరించిన దరఖాస్తుల వివరాలను ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్‌లకు అందజేస్తారు. ఈ నెల 27లోగా జిల్లా హ్యాండ్లూమ్ టెక్స్‌టైల్స్ ఆఫీసర్స్‌కు వాటిని అందించాల్సి ఉంటుంది. సామాజిక తనిఖీలో భాగంగా ఈ నెల 28, 29 తేదీల్లో గ్రామ, వార్డు సచివాలయాల్లో అర్హుల జాబితాలను పరిశీలనకు ఉంచుతారు. ఈ నెల 30 నుంచి జూలై 5 వరకు అభ్యంతరాలు స్వీకరిస్తారు. జూలై 6, 7 తేదీల్లో తుది అర్హుల జాబితాను ఖరారు చేస్తారు. జూలై 8, 9 తేదీల్లో అర్హుల జాబితాలను కలెక్టర్లు ఆమోదిస్తారు. అర్హులకు సీఎం నగదు జమ చేస్తారు.

సీబీఐ విచారణకు హాజరైన ఎంపీ అవినాశ్

సాక్షి, హైదరాబాద్: మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు దర్యాప్తులో భాగంగా ఎంపీ అవినాశ్‌రెడ్డి శనివారం సీబీఐ దర్యాప్తునకు హాజరయ్యారు. కోర్టు ఆదేశాల ప్రకారం ప్రతి శనివారం అవినాశ్‌రెడ్డి సీబీఐ విచారణకు వెళ్తున్నారు. ఇందులో భాగంగానే శనివారం కూడా హైదరాబాద్‌లోని సీబీఐ కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. పలు అంశాలపై సీబీఐ అధికారులు అడిగిన ప్రశ్నలకు అవినాశ్ రెడ్డి సమాధానాలు ఇచ్చినట్లు సమాచారం.

అరవై ఏళ్లు.. 239 రకాలు..

విజయపథంలో ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం

- వర్సిటీ సాధించిన విజయాలు ఏపీకే గర్వకారణాలు..
- జాతీయ వరి ఉత్పత్తిలో 33 శాతం 'ఆంగ్రూ' రకాలదే
- హెక్టార్‌కి సుమారు 5,669 కిలోల ధాన్యం దిగుబడి,
- సన్న బియ్యం సృష్టికర్త.. తెగుళ్లు, చీడపీడలకు అడ్డుకట్ట..
- తెలుగు రాష్ట్రాల్లో ప్రతి పది మందిలో తొమ్మిది మందికి ఆహారం ఈ వర్సిటీదే
- అలాగే, దేశంలో ప్రతీ ముగ్గురిలో ఒకరికి కూడా..
- ఏటా సగటున రూ.8,073 కోట్ల విదేశీ మారక ద్రవ్యం
- యూనివర్సిటీ వ్యవస్థాపక దినోత్సవానికి ఏర్పాట్లు పూర్తి

సాక్షి, అమరావతి: దేశంలో ప్రతీ ముగ్గురిలో ఒకరు.. తెలుగు రాష్ట్రాల్లో ప్రతీ పది మందిలో తొమ్మిది మందికి ఈ విశ్వవిద్యాలయం అన్నం పెడుతోంది. అంటే.. ఆ వర్సిటీ అభివృద్ధి చేసిన రకాలనే దేశంలో మూడో వంతు ప్రజలు ఆహారంగా తీసుకుంటున్నారు. అదే మన ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం (ఆంగ్రూ) ప్రత్యేకత. దేశంలోనే పురాతనమైన వ్యవసాయ విశ్వవిద్యాలయాల్లో ఒకటైన ఈ వర్సిటీకి ఎన్నో ప్రత్యేకతలున్నాయి. అరవై ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో ఈ వర్సిటీ సాధించిన విజయాలెన్నో.. ఎన్నెన్నో. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి.. రెట్టింపు ఆదాయం లక్ష్యంగా ఏటా పదుల సంఖ్యలో కొత్త వరి రకాలను మార్కెట్‌లోకి తీసుకొస్తోంది. తెగుళ్లు, కీటకాలు, చీడపీడలు, వాతావరణ స్థితిగతులను తట్టుకునే వంగడాలను అభివృద్ధి చేయడమే కాదు.. సన్నరకాల సృష్టికర్తగా ఖ్యాతి గడించింది. ఫలితంగా దశాబ్దాలుగా వరి వినియోగంలో వర్సిటీ సృష్టించిన రకాలే ఆధిపత్యాన్ని చెలాయిస్తున్నాయి.

దేశంలో సాగయ్యే వరిలో మూడోవంతు..

దేశంలో వరి సాగవుతున్న 46 మిలియన్ హెక్టార్ల విస్తీర్ణంలో 14 మిలియన్ హెక్టార్లలో 'ఆంగ్రూ' రకాలే సాగవుతున్నాయంటే ఏ స్థాయిలో ఈ వర్సిటీ రైతుల మన్ననలు చూరగొందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. జాతీయ స్థాయి వరి ఉత్పత్తి (131 మిలియన్ టన్నులు)లో 33.15 శాతం (37.76 మిలియన్ టన్నులు) ఈ వర్సిటీ రకాలే కావడం గమనార్హం. సగటు దిగుబడి జాతీయ స్థాయిలో హెక్టార్‌కు 2,832 కిలోలు.. ఏపీలో హెక్టార్‌కు 5,048 కిలోలు ఉంటే, ఈ వర్సిటీ రూపొందించిన రకాలు ఏకంగా హెక్టార్‌కు 5,669 కిలోల దిగుబడినివ్వడమే కాదు జాతీయ స్థాయిలో రూ.62,317 కోట్ల ఆదాయాన్ని ఆర్జించి పెడుతున్నాయి.

60 ఏళ్లలో 239 రకాల సృష్టి..

1964 జూన్ 12న ఏర్పాటైన ఈ వర్సిటీ.. వ్యవసాయ, అనుబంధ రంగాలలో ఉత్పత్తి, ఉత్పాదకత, లాభదాయకతను పెంచడంలో నిరంతరం కృషిచేస్తోంది. 60 ఏళ్లలో 123 అధిక దిగుబడినిచ్చే వరి రకాలతో పాటు 47 రకాల పప్పు ధాన్యాలు, 29 రకాల నూనె గింజలు, 21 రకాల వాణిజ్య పంటలు, 19 రకాల చిరుధాన్యాలను 'ఆంగ్రూ' అభివృద్ధి చేసింది. ఈ స్థాయిలో



ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం

నూతన వంగడాలను అభివృద్ధి చేసిన వర్సిటీ దేశంలో మరొకటి లేదనే చెప్పాలి. వాతావరణ పరిస్థితులకు తగినట్లుగా, తెగుళ్లు, చీడపీడలు, కీటకాలను ఎదుర్కొనే రకాలను అభివృద్ధి చేయడంలో వర్సిటీ క్రియాశీలక పాత్ర పోషిస్తోంది. ఈ కోవలో అభివృద్ధి చేసిన ఎంటీయూ 7029 (స్వర్ణ), బీపీటీ 5204 (సాంబా మసూరి) వరి రకాలు జాతీయ స్థాయిలో ప్రజాదరణ పొందాయి. దేశంలోనే మొట్టమొదటి బూజు తెగులు నిరోధక మినుము రకం ఎల్‌బీజీ 17 (కృష్ణయ్య)తో పాటు ప్రసిద్ధి చెందిన కే6, నారాయణి, లేపాక్షి వంటి వేరుశనగ రకాలు సైతం వర్సిటీ అభివృద్ధి చేసినవే.

ఆంగ్రూ రకాలతో రూ.25వేల కోట్ల ఆదాయం..

- ఆంధ్రలో 90.29 శాతం అంటే అక్షరాల 21.78 లక్షల హెక్టార్లలో వర్సిటీ సృష్టించిన వరి రకాలే సాగవుతున్నాయి.
- సాగు విస్తీర్ణంలో 72.63 శాతం, ఉత్పత్తిలో 87.27 శాతం వర్సిటీ రకాలే.
- పప్పు ధాన్యాల సాగులో 35.63 శాతం, ఉత్పత్తిలో 32.16 శాతం వర్సిటీ రూపొందించినవే..
- వేరుశనగ ఉత్పత్తిలో 94.03 శాతం వర్సిటీ రకాలే. ఒక్క కే6 రకమే 82 శాతం అందిస్తోంది.
- నువ్వుల సాగులో కూడా 87.50 శాతం ఆంగ్రూ రకాలదే కావడం విశేషం.
- వరి రకాల ద్వారా రూ.20,243 కోట్లు, అపరాల ద్వారా రూ.2,113 కోట్లు, నూనెగింజల ద్వారా రూ.2,862 కోట్లు కలిపి.. మొత్తం రూ.25వేల కోట్లకుపైగా ఆదాయాన్ని రాష్ట్ర రైతులు ఆర్జిస్తున్నారు.

ఏటా రూ.8వేల కోట్ల విదేశీ మారకద్రవ్యం..

ఇక ఎగుమతుల్లో బాస్మతేతర బియ్యం రకాలదే సింహభాగం. వీటిలో మూడోవంతు 'ఆంగ్రూ' అభివృద్ధి చేసినవే. ఉదా.. దేశం నుంచి 2021–22లో బియ్యం ఎగుమతుల ద్వారా రూ.46,914.28 కోట్ల విదేశీ మారక ద్రవ్యం దేశానికి వచ్చింది. ఈ బియ్యం ఎగుమతుల్లో 33 శాతం (రూ.15,481.71కోట్లు) ఆంగ్రూ అభివృద్ధి చేసిన రకాలకు చెందిన బియ్యమే. అలాగే, మిగతా కాలంలో ఏటా ఆంగ్రూ రకాల బియ్యం ఎగుమతి ద్వారా సగటున రూ.8,073 కోట్ల ఆదాయం సమకూరుతోందంటే ఏ స్థాయిలో ప్రభావం చూపిస్తుందో స్పష్టమవుతోంది.

పెట్టుబడికి ఢోకాలేదు



ఆంగ్రూ అభివృద్ధి చేసిన వివిధ రకాల సాగుతో పెట్టుబడికి ఢోకాలేదని నిరూపితమైంది. ఇటీవలే ఆంగ్రూ రకాల రాబడి–ఖర్చులను విశ్లేషించాం. ఖరీఫ్ కంటే రబీలో నికర రాబడులు ఎక్కువగా ఉన్నాయి. సాగుకోసం రైతులు ఖర్చుచేసే ప్రతీ రూ.100కు, వరికి రూ.103, మినుముకి రూ.132, కందికి రూ.133, మిరపకి రూ.160, శనగకి రూ.102, వేరుశనగకి రూ. 124ల చొప్పున ఆదాయం వస్తోందని గుర్తించాం.

– డాక్టర్ జి. రఘునాథరెడ్డి, ప్రధాన శాస్త్రవేత్త, ప్రాంతీయ పరిశోధనా స్థానం, లాం

సీజన్ ఏదైనా మన రకాలదే ఆధిపత్యం..



ప్రధాన పంటలలో అధిక దిగుబడినిచ్చే రకాలను అభివృద్ధి చేసి రాష్ట్ర, జాతీయ స్థాయిలో విడుదల చేయడంలో 'ఆంగ్రూ' ముఖ్యపాత్ర పోషిస్తోంది. 'ఆంగ్రూ' వరి రకాలు హెక్టారుకు 5,669 కిలోల దిగుబడిని సాధిస్తుండగా, ఇది రాష్ట్ర సగటు దిగుబడి (హెక్టారుకు 5,048 కిలోలు) కంటే ఎక్కువ. వరిలోనే కాదు అపరాలు, నూనె గింజల సాగులో కూడా ఆంగ్రూ రకాలదే సింహభాగం. దాదాపు రెండు సీజన్‌లలోనూ వర్సిటీ రకాలకున్న డిమాండ్ ఇతర రకాలకు లేదనే చెప్పాలి.

– డాక్టర్ ఎల్. ప్రశాంతి, పరిశోధనా సంచాలకులు

ఏటా రూ.2,967 కోట్ల లాభాలు..



జాతీయ స్థాయి వరి ఉత్పత్తిలో మూడో వంతు ఆంగ్రూ రకాలదే. అలాగే, జాతీయ స్థాయిలో 40 శాతం మంది రైతులు ఈ రకాలనే సాగు చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో దాదాపు ప్రతీ రైతు ఈ వర్సిటీ రకాలపైనే ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారు. ఏటా వరితో పాటు ఇతర పంటల్లో కూడా పెద్ద సంఖ్యలో కొత్త వంగడాలను మార్కెట్‌లోకి తీసుకొస్తున్నాం. సంప్రదాయ వరి రకాల కంటే ఆంగ్రూ రకాల సాగువలన ఏటా రూ.2,967 కోట్ల లాభాలను రైతులు ఆర్జిస్తున్నారు.

– డాక్టర్ ఆదాల విష్ణువర్ధన్‌రెడ్డి, వైస్ ఛాన్సలర్

12న మెగా సీడ్ మేళా..



వర్సిటీ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 12న గుంటూరు లాంలోని వర్సిటీ ప్రాంగణంలో 'మన రైతు కోసం మన నాణ్యమైన విత్తనం' అనే నినాదంతో విత్తన మహోత్సవం నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలో సాగయ్యే, వర్సిటీ అభివృద్ధి చేసిన వ్యవసాయ, ఉద్యాన పంటలకు సంబంధించిన విత్తనాలను ప్రదర్శన, అమ్మకానికి ఉంచుతూ రైతు మహోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.







ఎనర్జీ అసిస్టెంట్ల రక్షణకు భరోసా

ఈపీడీసీఎల్ సీజీఎంలు రవికుమార్, విజయలలిత

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని విద్యుత్ సంస్థల (డిస్కం) పరిధిలో విధులు నిర్వర్తిస్తున్న ఎనర్జీ అసిస్టెంట్ల ప్రాణాలకు ప్రభుత్వం పూర్తి భరోసా కల్పిస్తోందని ఏపీ ఈపీడీసీఎల్ చీఫ్ జనరల్ మేనేజర్లు అచ్చి రవికుమార్(హెచ్‌ఆర్‌డీ), వి.విజయలలిత (ఆపరేషన్స్) స్పష్టం చేశారు. 'విద్యుత్ తీగలపై వేలాడుతున్న ప్రాణాలు' శీర్షికన ఈనాడులో శనివారం ప్రచురితమైన కథనంపై స్పందిస్తూ.. ఏలూరు సర్కిల్ జంగారెడ్డిగూడెం డివిజన్‌లోని రాజవరం సబ్‌స్టేషన్ పరిధిలో ఎనర్జీ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న మల్లాబత్తుల ధర్మరాజు ఈ నెల 1న రాజవరం–పంగిడిగూడెం 11కేవీ ఫీడర్ మరమ్మతుల కోసం లైన్ క్లియరెన్స్ తీసుకుని డబుల్ ఫీడింగ్ పోల్ ఎక్కాడని పేర్కొన్నారు. అనుకోకుండా పేరంపేట–పంగిడిగూడెం 11కేవీ ఫీడర్ పిన్ ఇన్సులేటర్ ఫ్లాష్ ఓవర్ అయి జంపర్‌తోపాటు మరమ్మతులు నిర్వహిస్తున్న ఫీడర్‌పై పడి దురదృష్టవశాత్తూ ప్రమాదం జరిగిందని వివరించారు. ప్రమాదానికి గురైన వ్యక్తికి 30 రోజులలోపు నష్ట పరిహారం చెల్లిస్తామన్నారు.

సదుపాయాలు.. ప్రయోజనాలు:

ఎనర్జీ అసిస్టెంట్లకు క్రెడిట్ కార్డుల ద్వారా వైద్య సదుపాయం, వైద్య ఖర్చులకు పూర్తి రీయింబర్స్‌మెంట్ అందిస్తున్నట్టు సీజీఎంలు తెలిపారు. నిబంధనల ప్రకారం సెలవులు మంజూరు చేస్తున్నామన్నారు. యూనియన్లు, అసోసియేషన్ల అభ్యర్థన మేరకు నోటిఫైడ్ సర్వీస్ రెగ్యులేషన్‌ల అమలును నిలిపివేయడం వల్ల ప్రొబేషన్ డిక్లరేషన్, కారుణ్య నియామకాల ప్రక్రియ ప్రారంభం కాలేదని వెల్లడించారు. తుది నోటిఫికేషన్‌కు ముందు అందరితో సంప్రదించి అభ్యంతరాలు తెలియచేసేందుకు సమయమిచ్చి సర్వీస్ నిబంధనలు రూపొందించామని చెప్పారు. కారుణ్య నియామకాలు, ఇతర సర్వీస్ ప్రయోజనాలను వెంటనే జేఎల్‌ఎం గ్రేడ్–2 కేడర్‌కు విస్తరించడానికి సర్వీస్ నిబంధనలను అమలు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈపీడీసీఎల్ పరిధిలో పనిచేస్తున్న 2,859 ఎనర్జీ అసిస్టెంట్లకు పూర్తి స్థాయిలో భద్రత, లైన్ మరమ్మతులపై శిక్షణ, అవగాహన కల్పిస్తున్నామని సీజీఎంలు తెలిపారు. సచివాలయాల పరిధిలో లైన్ మెన్ల సమక్షంలో వీరిని ఫీల్డ్‌కి పంపుతున్నామని, సెక్రటరీ ఆదేశాలతో వారు విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తున్నారని వివరించారు. ఎనర్జీ అసిస్టెంట్లు, ఇతర లైన్ సిబ్బంది అందరికీ సేఫ్టీ కిట్లు ఇచ్చామన్నారు.

నూరు శాతం పిల్లలను స్కూల్లో చేర్పించిన వలంటీర్లకు ఈ–బ్యాడ్జ్

- 100 శాతం జీఈఆర్ సాధనే లక్ష్యంగా ప్రభుత్వం పటిష్ట చర్యలు
- సచివాలయాల పరిధిలో 5 నుంచి 18 ఏళ్లలోపు పిల్లలపై సర్వే
- విద్యార్థులు ఎక్కడ చేరారో వివరాలతో ప్రత్యేక పోర్టల్
- నూరు శాతం జీఈఆర్ సాధించిన సచివాలయాలకూ ఈ–బ్యాడ్జ్
- ప్రభుత్వ ఉత్తర్వులు జారీ
- విద్యార్థుల వివరాలన్నీ పోర్టల్‌లో నమోదు చేయించాలని కలెక్టర్లకు సీఎస్ ఆదేశం

సాక్షి, అమరావతి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలోని పిల్లలందరూ చదువుకొనేలా నూరు శాతం స్థూల నమోదు నిష్పత్తి (జీఈఆర్) సాధనకు ప్రభుత్వం పటిష్ట ప్రణాళిక రూపొందించింది. ఇందుకోసం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పాటు గ్రామ, వార్డు సచివాలయాలు, వలంటీర్ల వ్యవస్థను సమర్థంగా వినియోగించాలని నిర్ణయించింది. రాష్ట్రంలో 5 నుంచి 18 సంవత్సరాల వయస్సుగల పిల్లలను గుర్తించేందుకు సచివాలయాల పరిధిలోని వలంటీర్ల ద్వారా సర్వే చేయిస్తోంది. పిల్లలు స్కూళ్లు, విద్యా సంస్థల్లో చేరారా లేదా అనే సమాచారాన్ని సేకరిస్తోంది. స్కూళ్లలో చేరని పిల్లలకు, వారి తల్లిదండ్రులకు వలంటీర్లు నచ్చజెప్పి, వారిని స్కూలుకు పంపేలా చర్యలు చేపట్టింది. ఇందుకోసం సచివాలయాలు, వలంటీర్ల మధ్య సానుకూల పోటీతత్వాన్ని తెస్తున్నారు. సచివాలయాల పరిధిలో నూరు శాతం జీఈఆర్ సాధించిన వలంటీర్లకు ప్రత్యేకంగా ఈ–బ్యాడ్జ్‌తో గుర్తింపు ఇస్తారు. నూరు శాతం జీఈఆర్ సాధించిన సచివాలయాలకు కూడా ఈ – బ్యాడ్జ్ ద్వారా గుర్తింపు ఇస్తారు. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) డాక్టర్ కేఎస్ జవహర్‌రెడ్డి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సచివాలయాల ద్వారా అమ్మ ఒడి, జగనన్న విద్యా కానుక, జగనన్న గోరు ముద్ద, నాడు–నేడు వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్న నేపథ్యంలో విద్యారంగంలో సుస్థిర ప్రగతి లక్ష్యాల సాధనలో భాగంగా 2023 –24 విద్యా సంవత్సరంలోనే నూరు శాతం జీఈఆర్ సాధించాలని నిర్ణయించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. సాధారణంగా 2030 నాటికి ఈ లక్ష్యాలను చేరుకోవాల్సి ఉంటుంది. అయితే, రాష్ట్ర ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరానికే ఈ లక్ష్యాన్ని సాధించనుంది.

నూరు శాతం జీఈఆర్ మిషన్

నూరు శాతం జీఈఆర్ మిషన్ పేరుతో ఈ సర్వే నిర్వహిస్తున్నారు. 2005 సెప్టెంబర్ 1 నుంచి 2018 ఆగస్టు 31వ తేదీ మధ్య జన్మించిన పిల్లలు, వారి గృహాల సమాచారాన్ని స్థిరమైన రిథమ్ యాప్‌లో వలంటీర్లకు అందించారు. ఈ డేటా ఆధారంగా 5 నుంచి 18 సంవత్సరాల వయస్సుగల పిల్లలు ఏదైనా స్కూళ్లలో లేదా కాలేజీలో చేరారా లేదా? ఆ సచివాలయ పరిధిలో ఉండాల్సిన పిల్లలు వేరే ప్రాంతాలకు వెళ్లారా? అక్కడ స్కూల్లో చేరారా లేదా అనే వివరాలు సేకరిస్తారు. స్కూల్లో చేరని పిల్లలకు, తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చి, ఆ పిల్లలను స్కూల్లో చేర్పిస్తారు. ఇలా స్కూళ్లు, విద్యా సంస్థల్లో చేర్పించిన పిల్లల వివరాలను ప్రత్యేకంగా రూపొందించిన విద్యార్థుల సమాచార పోర్టల్‌లో నమోదు చేస్తారు. ఆ పిల్లల పేర్లు ఎదురుగా గ్రీన్ టిక్ పెడతారు. పిల్లలు స్కూళ్లలో చేరకపోతే వారి పేర్లు ఎదురుగా ఖాళీ వదిలిపెడతారు. ఇలా పిల్లల పూర్తి సమాచారం పోర్టల్‌లో నమోదవుతుంది. దీని ద్వారా వలంటీరు వారి పరిధిలో నూరు శాతం జీఈఆర్ సాధిస్తే వారిని గుర్తిస్తూ ఈ–బ్యాడ్జ్ ఇస్తారు. అలాగే సచివాలయాల పరిధిలో వలంటీర్లందరూ నూరు శాతం జీఈఆర్ సాధిస్తే ఆ సచివాలయాలకు కూడా ఈ–బ్యాడ్జ్ ఇస్తారు. ఇటీవల సీఎస్ డా. కేఎస్ జవహర్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో నూరు శాతం జీఈఆర్ సాధించడం, సర్వేపై సమీక్షించారు. వివిధ శాఖలు నిర్వహించే విద్యార్థుల ప్రవేశాల వివరాలన్నీ పోర్టల్‌లో నమోదు చేయించాలని కలెక్టర్లను ఆదేశించారు.



Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0863-2512581 Fax: No. 0863-2512584. RNI Reg No. APTEL/2008/23794. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.